# అంతర్జాతీయ సంబంధాలు

## ఎం.ఎ. రాజనీతి శాస్త్రం

### సెమిస్టర్ - III - పేపర్ - II


**డా॥ కె.వి.ఆర్. శ్రీనివాస్**
అధ్యాపకులు
రాజకీయ శాస్త్రం మరియు ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగం.
ఆచార్యనాగార్జున యూనివర్శిటి

**ప్రొఫెసర్ మీనా ప్రసాద్**
రాజకీయ శాస్త్రం మరియు ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగం
ఆంధ్రా యూనివర్శిటీ, విశాఖపట్నం.

**డా॥ ఆకుల సోమ నరసయ్య**
అసిస్టెంట్ ప్రొఫెసర్
ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగం,
కాకతీయ గవర్నమెంట్ కాలేజ్,
హన్మకొండ.

**డా॥ ఐ. దోసగిరి రావు**
అసిస్టెంట్ ప్రొఫెసర్
రాజకీయ శాస్త్రం మరియు ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగం
ఏ.యు.ఎం.ఎస్.ఎన్. పి.జి, సెంటర్
తిమ్మాపురం, కాకినాడ

*<u>ఎడిటర్</u>*
**ప్రొఫెసర్ ఎమ్. రవిశేఖర్**
రాజకీయ శాస్త్రం మరియు ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగం
ఆచార్యనాగార్జున యూనివర్శిటి

*<u>డైరెక్టర్</u>*
**డా. నాగరాజు బట్టు**
ఎంబిఎ, యంహెచ్ఆర్ఎమ్, ఎల్ఎల్ఎమ్, ఎం.ఎ. (సై), ఎం.ఎ. (సో), ఎం.ఇడి., ఎం.ఫిల్., పిహెచ్.డి.
దూరవిద్యా కేంద్రం
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జున నగర్ - 522 510.
ఫోన్ నెం.: 0863-2346208, 0863-2346222,
0863-2346259 (స్టడీ మెటీరియల్)
వెబ్సైట్ : www.anucde.info
మెయిల్ : anucdedirector@gmail.com

**M.A (Political Science)Approaches and Theory in International Relations**

First Edition : 2023

No. of Copies :

© Acharya Nagarjuna University

This book is exclusively prepared for the use of students of **M.A. Political Science,** Centre for Distance Education, Acharya Nagarjuna University and this book is mean for limited circulation only

Published by :

**Dr. Nagaraju Battu**
Director
Centre for Distance Education
Acharya Nagarjuna University
Nagarjuna Nagar-522510

Printed at :

# ముందుమాట

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం 1976లో స్థాపించినది మొదలు నేటి వరకు ప్రగతి పథంలో పయనిస్తూ వివిధ కోర్సులు, పరిశోధనలు అందిస్తూ 2016 నాటికి NAAC చే గ్రేడ్ 'A' ను సంపాదించుకొని దేశంలోనే ఒక ప్రముఖ విశ్వవిద్యాలయంగా గుర్తింపు సాధించుకొన్నదని తెలియజేయడానికి సంతోషిస్తున్నాను. ప్రస్తుతం గుంటూరు, ప్రకాశం జిల్లాలోని 447 అనుబంధ కళాశాలల విద్యార్థులకు డిప్లమో, డిగ్రీ, పీజి స్థాయి విద్యాబోధనను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అందిస్తోంది.

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉన్నత విద్యను అందరికీ అందించాలన్న లక్ష్యంతో 2003–04లో దూరవిద్యా కేంద్రాన్ని స్థాపించింది. పూర్తిస్థాయిలో కళాశాలకు వెళ్ళి విద్యనభ్యసించలేని వారికి, వ్యయభరితమైన ఫీజులు చెల్లించలేని వారికి, ఉన్నత విద్య చదవాలన్న కోరిక ఉన్న గృహిణులకు ఈ దూర విద్యాకేంద్రం ఎంతో ఉపయోగపడుతుంది. ఇప్పటికే డిగ్రీ స్థాయిలో బి.ఏ., బి.కాం., బి.ఎస్‌సి., పీజీ స్థాయిలో ఎం.ఏ., ఎం.కాం., ఎం.ఎస్‌సి., ఎం.సి.ఏ., ఎల్.ఎల్.ఎం., ఎం.బి.ఏ., కోర్సులను ప్రారంభించిన విశ్వవిద్యాలయం గత సంవత్సరం కొత్తగా జీవన నైపుణ్యాలు అనే సర్టిఫికేట్ కోర్సును కూడా ప్రారంభించింది.

ఈ దూర విద్యా విధానం ద్వారా విద్యనభ్యసించే విద్యార్థుల కొరకు రూపొందించే పాఠ్యాంశాలు సులభంగాను, సరళంగాను విద్యార్థి తనంతట తానుగా అర్థం చేసుకునేలా ఉండాలనే ఉద్దేశ్యంతో విశేష బోధనానుభవం కలిగి రచనా వ్యాసంగంలో అనుభవం గల అధ్యాపకులతో పాఠ్యాంశాలను వ్రాయించడం జరిగింది. వీరు ఎంతో నేర్పుతో, నైపుణ్యంతో నిర్ణీత సమయంలో పాఠ్యాంశాలను తయారుచేశారు. ఈ పాఠ్యాంశాలపై విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు నిష్ణాతులైనవారు ఇచ్చే సలహాలు, సూచనలు, సహృదయంతో స్వీకరించబడతాయి. నిర్మాణాత్మకమైన సూచనలు గ్రహించి ముమ్మందు మరింత నిర్దిష్టంగా అర్థమయ్యే రీతిలో ప్రచురణ చేయగలం. ఈ పాఠ్యాంశాల అవగాహన కోసం, అభివృద్ధి కోసం సంశయాల నివృత్తి కోసం వారాంతపు తరగతులు, కాంటాక్టు క్లాసులు ఏర్పాటు చేయడం జరిగింది.

దూరవిద్యా కేంద్రం ద్వారా విజ్ఞాన సముపార్జన చేస్తున్న విద్యార్థులు, ఉన్నత విద్యార్హతలు సంపాదించి జీవనయాత్ర సుగమం చేసుకోవడమే కాక చక్కటి ఉద్యోగావకాశాలు పొంది, ఉద్యోగాలలో ఉన్నత స్థాయికి చేరాలని, తద్వార దేశ పురోగతికి దోహదపడాలని కోరుకుంటున్నాను. రాబోయే సంవత్సరాలలో దూరవిద్యాకేంద్రం మరిన్ని కొత్త కోర్సులతో దిన దినాభివృద్ధి చెంది ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని అకాంక్షిస్తున్నాను. ఈ ఆశయ సాధనకు సహకరిస్తున్న, సహకరించిన దూర విద్యాకేంద్రం డైరెక్టర్లకు, సంపాదకులకు, రచయితలకు, అకడమిక్ కోఆర్డినేటర్లకు, అకడమిక్ కౌన్సిలర్లకు మరియు అధ్యాపకేతర సిబ్బందికి నా అభినందనలు.

ప్రొఫెసర్. పి.రాజశేఖర్

ఉపకులపతి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

# M.A. POLITICAL SCIENCE

## SEMESTER - III - PAPER - II

## 302PO21 : Approaches adn Theory in International Relations

## SYLLABUS

**UNIT.I**

a) Introduction: The Nature of intemational Relations

b) Normative Approaches, Structuralism and Neo-Realism

**UNIT- II**

a) Power, Influence and Authority, Realistic Theory

b) Decision - Making Analysis

**UNIT.III**

a) Systems Approach

b) Communication Theory

**UNIT.IV**

a) Integration Theory, Marxist Perspective

b) Peace Research

## Reference Books :


| | | |
|---|---|---|
| 1. Bull H | : | Intemational Theory: The Case for Classical Approach, World Politics |
| 2. Knon, K, & Rosenau, J.N. | : | Contending Approaches to Intemational Politics |
| 3. Clude, I. | : | Power and Intemational Relations |
| 4. Herz, J.H. | : | Intemational Politics in Atomic Age |
| 5. Kaplan, M. | : | System and Process in International Politics |
| 6. Trevor Taylor(ed.) | : | Approaches and Theory in Intemational Relations |
| 7. Margot Light and A.J.R. Groom | : | lntemational Relations - A Handbook of Cunent theory |

# విషయసూచిక


| | |
|---|---|
| 1. అంతర్జాతీయ సంబంధాలు, నిర్వచనం, పరిధి, స్వభావం | 1.1 - 1.13 |
| 2. ప్రామాణిక దృక్పథం | 2.1 - 2.11 |
| 3. నిర్మాణాత్మక వాదం | 3.1 - 3.11 |
| 4. వాస్తవిక వాదం - నూతన వాస్తవిక వాదం | 4.1 - 4.14 |
| 5. శక్తి | 5.1 - 5.9 |
| 6. అధికారం | 6.1 - 6.8 |
| 7. నిర్ణయ కల్పన సిద్ధాంతం | 7.1 - 7.9 |
| 8. వ్యవస్థా సిద్ధాంతం | 8.1 - 8.10 |
| 9. ప్రసార సిద్ధాంతం | 9.1 - 9.10 |
| 10. అనుసంధాన సిద్ధాంతాలు | 10.1 - 10.15 |
| 11. మార్క్సిస్టు దృక్పథం | 11.1 - 11.6 |
| 12. శాంతి భద్రతల పరిరక్షణలో ఐక్యరాజ్యసమితి పాత్ర | 12.1 - 12.13 |

## పాఠం - 1

# అంతర్జాతీయ సంబంధాలు, నిర్వచనము, పరిధి, స్వభావము

**విషయ క్రమం**

1.1 లక్ష్యాలు

1.2 పరిచయం

1.3 ప్రత్యేక బోధనాంశంగా అంతర్జాతీయ సంబంధాలు

1.4 వెస్ట్ లియా సంధి ప్రాధాన్యత

1.5 అంతర్జాతీయ సంబంధాలు - నిర్వచనాలు.

1.6 శాస్త్రము యొక్క వికాసము

1.7 అంతర్జాతీయ సంబంధాలు - పరిధి

1.8 అంతర్జాతీయ సంబంధాలు - స్వభావము

1.9 అంతర్జాతీయ సంబంధాల అధ్యయనం.

1.10 సారాంశం

1.11 నమూనా పరీక్షా ప్రశ్నలు

1.12 చదవదగిన పుస్తకాలు

## 1.1 లక్ష్యాలు

ఈ భాగాన్నీ అధ్యయనం చేయటం వలన మీరు మన శాస్త్రం యొక్క వికాసము దశల వారీగా ఎలా జరిగింది, దీని పరిధి, స్వభావాలు ఏ విధంగా మారుతూ వస్తున్నవి. శాస్త్రం యొక్క అధ్యయనం వలన ఒనగూడే ప్రయోజనాలను గురించి తెలుసుకుంటారు.

## 1.2 పరిచయం

అంతర్జాతీయ సంబంధాలు అనబడే శాస్త్రం రాజ్యాల మధ్యగల సంబంధాలను, ప్రత్యేకించి రాజకీయ, ఆర్థిక, భూభౌతిక సంబంధాలను, అధ్యయనం చేయడానికి ఏర్పడింది. ఇటీవలి కాలంలో ఇది సాంస్కృతిక, రాజ్యేతర అంశాలను కూడా తన పరిధిలోనికి స్వీకరిస్తోంది. మొదటి భాగంలో చదువుకున్నట్లుగా, స్వతంత్ర జాతీయ రాజ్యాలు ఏర్పడిన నాటి నుంచీ వాటి మధ్యన గల సంబంధాలపై సామాజిక శాస్త్రవేత్తలు దృష్టి సారించారు. రాజనీతిశాస్త్రం, చరిత్ర, న్యాయశాస్త్రాలు ఈ సంబంధాలను తమ శాస్త్ర పరిధిలో భాగంగా చదివేవారు. అయితే ఒక ప్రత్యేక శాస్త్రంగా ఎదగడం, స్వతంత్ర ప్రతిపత్తిని సంపాదించుకోవడం, ఇరవయ్యవ శతాబ్దంలోనే సాధ్యపడింది.

## 1.3 ప్రత్యేక బోధనాంశంగా అంతర్జాతీయ సంబంధాలు

సర్వసాధారణంగా శాస్త్రజ్ఞులందరూ 1900వ సంవత్సరంలో పాల్ రీవ్ ప్రచురించిన వరల్డ్ పాలిటిక్స్ ఎట్ ది ఎండ్ ఆఫ్

ది నైన్టీన్త్ సెంచురీ ఆస్ ఇనుఫుయెన్స్ బైది ఓరియంటల్ సిచ్యువేషన్ గ్రంథాన్ని అంతర్జాతీయ సంబంధాల అధ్యయనానికి, ప్రత్యేక బోధనాంశంగా ప్రారంభించబడటానికి నాందిగా పరిగణిస్తారు. రేన్ష్ గ్రంథం సామ్రాజ్యవాదాన్ని, శక్తి భావనను విస్తృతంగా చర్చించింది. ఆపై, జె.ఎ. హాబ్సన్ వ్రాసిన ఇంపీరియలిజం : ఎ స్టడీ'' (1905) పెట్టుబడిదారీ వ్యవస్థను విపులంగా అధ్యయనం చేస్తేనేగాని అంతర్జాతీయ సంబంధాల అధ్యయనం అవగతం కాదని స్పష్టం చేసింది. అటు తరువాత మన శాస్త్రాన్ని బాగా ప్రభావితం చేసిన గ్రంథం నార్మన్ ఏంజెల్ వ్రాసిన "ది గ్రేట్ ఇల్యూషన్: ఏ స్టడీ ఆఫ్ ది రిలేషన్ ఆఫ్ మిలిటరీ పవర్ ఇన్ నేషన్స్ టు దెయిర్ ఎకనమిక్ అండ్ సోషల్ ఎడ్వాంటేజ్.'' ఇది 1908-14 మధ్య కాలంలో రెండు మూడు సార్లు పునఃప్రచురించబడింది. వివిధ రచయితలు, శాస్త్రజ్ఞుల ఆలోచనలు ఎలా ఉన్నా మన శాస్త్రానికి ప్రత్యేకత మొదటి ప్రపంచ యుద్ధం తరువాతనే ఏర్పడింది. ఆనాటి అగ్రరాజ్యమైన ఇంగ్లండ్‌లో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ వేల్స్ (1919 నాటికి ఈ శాస్త్రానికి ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయటం జరిగింది. 1920ల తరువాత అమెరికన్ యూనివర్సిటీలు కూడా ఈ శాస్త్రానికి నిర్దిష్టతను కల్పించాయి. ఇందులో ప్రథమ స్థానం జార్జిన్ మరియు సదరన్ కాలిఫోర్నియా విశ్వవిద్యాలయాలకి దక్కుతుంది. అయితే మొట్టమొదటగా ఈ శాస్త్రానికి పాఠ్యాంశాలను తయారు చేసిన ఘనత (కొలంబియా యూనివర్సిటీకి చెందిన ప్రొ? మూన్‌కి లభిస్తుంది.

1. పరిచయం
2. జాతీయతా భావం, సరిహద్దు వివాదాలు, యుద్ధాలు,
3. సామ్రాజ్యవాదము - ప్రపంచ రాజకీయాలు,
4. సైనికీకరణ, ఆయుధాలు,
5. 1914 వరకూ అంతర్జాతీయ సంబంధాల చరిత్ర
6. మొదటి ప్రపంచ యుద్ధం. తరువాత అంతర్జాతీయ సంబంధాల చరిత్ర
7. అగ్ర రాజ్యాల విధానాలు - పరిశీలన
8. ఆర్థిక సమస్యలు,
9. దౌత్యనీతి - సమస్యలు
10. అంతర్జాతీయ సంస్థలు, నానాజాతి సమితి, ప్రపంచ న్యాయస్థానము

అన్ని అంశాలను ప్రొ॥ మూన్ రూపొందించాడు. భారతదేశం స్వాతంత్ర్యానికి పూర్వమే, 1943లో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ వరల్డ్ ఎఫైర్స్‌ను స్థాపించింది.

సోషలిస్టు రాజ్యాలు ఈ శాస్త్రానికి ప్రత్యేక స్థాయి వెంటనే కల్పించలేదు. 1960ల వరకూ మాస్కో విశ్వవిద్యాలయం మన శాస్త్రానికి సరైన గుర్తింపు కలిగించలేదు. ఇక చైనాలో కూడా 1960లకు పూర్వం అంతర్జాతీయ సంబంధాల ప్రత్యేక అధ్యయన కేంద్రాలున్నట్లుగా దాఖలాలు లేవు. 1948లో యునెస్కో సంస్థ నిర్వహించిన అంతర్జాతీయ సదస్సు విశ్వవిద్యాలయాలు అంతర్జాతీయ సంబంధాలనబడే శాస్త్రాన్ని నిశితంగా అధ్యయనం చేయాలని, బోధించాలని, పరిశోధించాలని పిలుపునిచ్చింది. 1954 నాటికి యునెస్కో అంతర్జాతీయ సంబంధాలను గురించి నిర్వహించిన ఒక సర్వేను ప్రకటించింది. ప్రపంచ యుద్ధాల తరువాత నుండీ ప్రత్యేకత సంతరించుకున్న ఈ శాస్త్రం, స్వతంత్ర శాస్త్రంగా కొన్ని విశ్వవిద్యాలయాల్లో, రాజనీతి శాస్త్రంలో భాగంగానే ఎక్కువ చోట్ల, విపులంగా చర్చించబడుతోంది. ప్రపంచ రాజకీయాలు, విదేశీ విధానాలు, ఏ విధంగా అర్థశాస్త్రము, చరిత్ర, సమాజ శాస్త్రాలతోను భూభౌతిక పర్యావరణ అంశాలతోను ముడిపడి ఉన్నాయో మన శాస్త్రం చెపుతుంది. వర్తక,

వాణిజ్య సంబంధాలు, జాతుల వివాదాలు, %వీ%. సరిహద్దు సమస్యలు, దౌత్యనీతి, యుద్ధము, మైత్రీ ఒప్పందాలు, అంతర్జాతీయ, ప్రాంతీయ సహకార సంఘాలలో సభ్యత్వము, ఇలా అనేక అంశాలను సంఘర్షణ దృష్టితోను, సహకార దృష్టితోను మన శాస్త్రం అధ్యయనం చేస్తుంది. ఖురాజ్యాల మధ్య సంబంధాలను పరిశీలిస్తుంది. కాని ఇతర రాజ్యాల అంతరంగిక, అంతర్గత వివరాలను వివరించదు. ఈ పని రాజనీతిశాస్త్రంలో మరొక విభాగమైన కంపారటివ్ పాలిటిక్స్ అనే శాస్త్రం చేస్తుంది.

ప్రస్తుతం ఈ అంతర్జాతీయ సంబంధాలుగా పిలువబడుతున్న శాస్త్రం అనేక పరిణాక్షు దశలుగా ఎదిగి బహుళ శాస్త్రాల సమ్మేళనంగా కనపడుతోంది. దీని పరిధి నిరంతరం విస్తరిస్తున్న కారణంగా, ఇది ఒక్క అత్యంత శాస్త్రంగా మనం పరిగణించాలి.

## 1.4 వెస్ట్ ఫాలియా సంధి - ప్రాధాన్యత

విద్యార్ధులు మొదటి భాగంలో రాజ్యవ్యవస్థ - అవతరణకు సంబంధించిన విశేషాలు విపులంగా చదివారు. వాటిని స్మరించుకుంటూ మన శాస్త్ర అధ్యయనానికి ఈ నాటికీ రాజ్యమే ప్రధాన కేంద్రబిందువుగా గుర్తించండి. ఈ శాస్త్రం బాగా అభివృద్ధి చెందింది, పరిశోధించబడేది అమెరికాలో ఐనప్పటికీ, ఇది యూరపు రాజకీయ ధోరణులకు, దృక్పథాలకు లోబడి తన విశ్లేషణ కొనసాగిస్తున్నదని కొందరు, యూరపేతర ప్రాంతాలకు కూడా ఈ శాస్త్ర విశ్లేషణలో భాగమున్నదని మరికొందరు విశ్వసిస్తున్నారు. అయితే ఆధునిక రాజ్యవ్యవస్థ ప్రారంభమైనది యూరపులో, సెక్యులర్ వ్యవస్థ ఆరంభమైనది యూరపులో, వలసాధిపత్యం ప్రారంభించినది యూరపులోని రాజ్యాలు, పారిశ్రామికాభివృద్ధిబీ శాస్త్రసాంకేతిక ప్రగతి ప్రారంభమై విశ్వవ్యాప్తమైనది యూరపు నుండి, ఈ శాస్త్రము యొక్క పరిధి శాఖోపశాఖలుగా ఎదగడానికి పనికి వచ్చినవి యూరపులోని రాజకీయాలు, మార్పులు. రెండు ప్రపంచ యుద్ధాలను ప్రారంభించిన కీర్తి, ఫలితాలను అనుభవించిన దుస్థితి యూరపియన్లదే. ఈ కారణాలుగా యూరపు మన శాస్త్రానికి కేంద్ర బిందువుగాను, రాజ్య వ్యవస్థ ప్రధాన లక్షణంగాను కొనసాగుతోంది.

ప్రచ్ఛన్న యుద్ధం తరువాత కాలంలో రాజ్యేతర అంశాలకు కొంత ప్రాధాన్యత పెరిగినా రాజ్యము, రాజ్య వ్యవస్థ. అంతర్జాతీయ సంబంధాల అధ్యయనంలో ఇవ్వాల్టికీ ప్రధాన పాత్ర నిర్వహిస్తున్నాయి.

## 1.5 అంతర్జాతీయ సంబంధాలు - నిర్వచనాలు

అంతర్జాతీయ సంబంధాలను జోషువా గోల్డ్ స్టీన్ "ప్రభుత్వాల మధ్య సంబంధాలుగా నిర్వచిస్తున్నాడు". అయితే ఈ సంబంధాలను అంతర్జాతీయ సంస్థలు, బహుళ జాతి సంస్థలు, వ్యక్తులు ఎలా ప్రభావితం చేస్తారో అన్నది కూడా. ప్రధాన అంశమే. ప్రభుత్వాల మధ్య గల సంబంధాలను వీటికి అతీతంగా అధ్యయనం చేయలేము. ఇవికాక ఆర్థిక అంశాలు, సంస్కృతి, అంతర్గత వ్యవహారాలు (ఒకప్పుడు వీటిని కంపారటివ్ పాలిటిక్స్ వదిలివేశారు) భూభౌతిక, చారిత్రక అంశాలు కూడా ప్రభావితం చేస్తాయి. గ్రోల్డెన్ అభిప్రాయంలో అంతర్జాతీయ సంబంధాలపై ఇతర శాస్త్రాల ప్రభావం ఉన్నప్పటికీ నాటిని చూసేది మాత్రం రాజకీయ దృష్టితోనే.

అంతర్జాతీయ రాజకీయాలను, అంతర్జాతీయ సంబంధాలను చాలా మంది శాస్త్రవేత్తలు విడదీసి ప్రస్తావించారు. ఛార్లెస్ శ్రీకర్ అన్ని అంతర్జాతీయ సంబంధాలని అంతర్జాతీయ రాజకీయాలలో భాగమని నిర్వచించాడు. హాన్స్ మార్గెంథో అంతర్జాతీయ రాజకీయాలు జాతీయ రాజ్యాలు శక్తి కోసం చేస్తే పోరాటమని నిర్వచించాడు.

అయితే 1960ల తరువాత ఎక్కువ మంది శాస్త్రవేత్తలు అంతర్జాతీయ రాజకీయాలకు బదులు, సంబంధాలన్న శీర్షికని ఆమోదించసాగారు. 1960ల కంటే ముందు వ్రాసిన రచయితలలో అంతర్జాతీయ సంబంధాలను ప్రస్తావించిన వారిలో క్విన్సీ రైట్ ప్రముఖుడు. అంతర్జాతీయ సంబంధాలు- జాతుల మధ్య సంబంధాలను సంధాన పరుస్తాయి. వాస్తవానికి వివిధ వర్గాల మధ్యగల - జాతులు, రాజ్యాలు, ప్రభుత్వాలు, ప్రజాసమూహాలు, ప్రాంతాలు, మిత్రవర్గాలు, సమాఖ్యలు, అంతర్జాతీయ సంస్థలు, పారిశ్రామిక సంస్థలు, సాంస్కృతిక సంస్థలు, మత సంస్థలు - సంబంధాలను అంతర్జాతీయ సంబంధాలు

అధ్యయనం చేయాలి. క్విన్సీ రైటే మరొక నిర్వచనం అంతర్జాతీయ రాజకీయాలు, అంతర్జాతీయ న్యాయం, అంతర్జాతీయ సంస్థలు, అంతర్జాతీయ అర్థవ్యవస్థ, నైతికత, సామాజిక, మానసిక అంశాలు, ప్రపంచ చరిత్ర, రాజకీయ భూగోళ శాస్త్రము, సాంకేతిక అంశాలు వంటి పాక్షికమైన విభాగాలను, అంశాలను కూడా సమగ్రంగా చర్చించే అంతర్జాతీయ సంబంధాలు.

ప్రపంచం అనేక భాగాలుగా విభజించబడి ఉంది. ఆ విభాగాల శక్తిని, నాటి విదేశీ విధానాలని ఏ కారకాలు, చర్యలు. ప్రభావితం చేస్తాయో వాటి అధ్యయనమే అంతర్జాతీయ సంబంధాలని స్టాన్ల హాఫ్‌మన్ నిర్వచనం.

అంతర్జాతీయ సంబంధాలు కేవలం జాతీయ రాజ్యాల మధ్య, అంతర్జాతీయ సంస్థల సుధ్య, వర్గాల మధ్య గల సంబంధాలతో మాత్రమే సరిపుచ్చుకోదు. జాతీయ రాజ్యాల స్థాయి కంటే తక్కువ స్థాయిలోను ఎక్కువ స్థాయిలోను గల వివిధ వర్గాల మధ్య గల సంబంధాలను కూడా ఈ శాస్త్రం అధ్యయనం చేస్తుంది - పామర్ %డ% పెర్కిన్స్.

రాజనీతి శాస్త్రంలో భాగంగా అభివృద్ధి చెందిన ఈ విభాగం శాస్త్రస్థాయిని సంతరించుకున్న తరువాత ఎక్కువమంది. దీనిని అంతర్జాతీయ సంబంధాలు అని సంబోధిస్తున్నారు. జోసెఫ్ ఫ్రాంకెల్ అభిప్రాయంలో ఈ శాస్త్రం కేవలం వివిధ రాజ్యాల విదేశీ విధానాల అధ్యయనానికి, చరిత్ర చదవడానికి పరిమితం కాలేదు. అంతర్జాతీయ సమాజము, అందులోని వివిధ సంస్థలు, వాటి కార్యకలాపాలు, రాజ్యాల ఆంతరంగిక, బహిరంగ రాజకీయాలను సమగ్రంగా చదివేదే అంతర్జాతీయ సంబంధాలు.

ట్రెగ్వీ మాథీసన్ మాటలలో "అంతర్జాతీయ సంబంధాలు. రాజ్యాల మధ్యన గల ఆర్థిక, న్యాయ, రాజకీయ సంబంధాలను అధికారికమైన లేదా అనధికారికమైన సంబంధాలను కూడా సరిహద్దులకు అధ్యయనం చేస్తుంది".

అయితే క్రమేపీ ఈ రెండు అంతర్జాతీయ రాజకీయాలు, అంతర్జాతీయ సంబంధాలు అన్న శీర్షికలని వదిలేసి శాస్త్రవేత్తలు ప్రపంచ రాజకీయాలనే శీర్షికతోనే శాస్త్రాన్ని సంబోధిస్తున్నారు.

## 1.6 శాస్త్రము యొక్క వికాసము

ముగ్గురు యూరపియన్లు జెరెమీ బెంథామ్, ఆడంస్మిత్, రాబర్ట్ మాల్టస్ అంతర్జాతీయ అనే శబ్దానికి ప్రాముఖ్యత కల్పించారు. వీరిలో బెంథామ్) ఈ పదానికి ప్రజాదరణ కల్పించాడు. జాతీయ రాజ్యాల మధ్యగల సంబంధాలలో ఆర్థిక, రాజకీయ అంశాలకు, జనాభాకి సంబంధించిన అంశాలకు ప్రాధాన్యత కల్పించింది ఈ ముగ్గురే. 'బెంథామ్ 1789లో ఏన్ ఇన్ట్రడక్షన్ టు ది ప్రిన్సిపుల్స్ ఆఫ్ మోరల్స్ అండ్ లెజిస్లేషన్ గ్రంథాన్ని, ఆడం స్మిత్ 1776లో వెల్త్ ఆఫ్ / నేషన్ని, రాబర్ట్ మాల్టన్: ఏన్ ఎస్సే ఆన్ ది ప్రిన్సపుల్స్ ఆఫ్ పాపులేషన్ అన్న గ్రంథాలను వ్రాశారు. వీరితోపాటుగా 1795లో ఇమ్మాన్యువల్ కాంట్ పర్కెచ్చువల్ పీస్ " అనే వ్యాసాన్ని ప్రచురించి రాజ్యాలు యుద్ధాన్ని త్యజించాలని శాంతికి ప్రాధాన్యత పెరగాలని వాదించాడు.

ఇక మన శాస్త్రం వికసించడంలో పైన చెప్పిన గ్రంథాలు, రచయితల ఆలోచనలకు తోడుగా నాలుగు ప్రధాన. సంవాదనలు) కూడా దోహదం చేశాయి. అంతర్జాతీయ సంబంధాలు ప్రత్యేక విభాగంగా ప్రారంభమై దాదాపు 100 సంవత్సరాలు కావస్తోంది. ఈ శతాబ్ద కాలంలో ఇది ఒక చిన్న విభాగం నుంచి ఒక విశాలమైన బహుళ శాస్త్రాలతో సంబంధం గల స్వతంత్ర అధ్యయన శాస్త్రంగా (discipline) రూపుదిద్దుకుంది. ఈ నూరు సంవత్సరాల సర్వే ద్వారా నిర్దేశించబడిన నాలుగు సంవాదనా కాలాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

**1. ఊహాజనిత ఉదారవాదం (ఉటోపియన్ లిబరలిజం)** కాలంగా పరిగణించబడుతున్న 1920లలో ఈ శాస్త్రం అంతర్జాతీయ న్యాయానికి, అంతర్జాతీయ సంస్థలకీ, సహకారానికీ, శాంతికాముకతకు ప్రాధాన్యత నిచ్చింది. దీనిని వ్యతిరేకించినది వాస్తవ

వాదము. వీరి ధ్యాస (శక్తి) రాజకీయాల మీద, భద్రతా అంశాల మీద, వివాదము, ' ఘర్షణ యుద్ధము మొదలైన భావనల మీద ఉండింది. కాబట్టి మొదటి సంవాదము ఆదర్శవాదానికి, వాస్తవవాదానికి మధ్య జరిగింది.

**2. ఇక రెండవ సంవాదము** అధ్యయన పద్ధతులపై, ప్రక్రియలపై జరిగింది. ప్రవర్తనావాదం ఈ కాలాన్ని చాలా మట్టుకు ప్రభావితం చేసింది. యూరపియన్ విశ్వవిద్యాలయాల కంటే అమెరికన్ విశ్వవిద్యాలయాలే ఈ కాలంలో శాస్త్రంలో ఎక్కువ పరిశోధనలు, ప్రచురణలు చేశాయి. అగ్రరాజ్యమైన అమెరికా, యుద్ధానంతర ప్రపంచం పై ఆధిపత్యాన్ని చెలాయించడానికి గల సమర్ధనలను, వాదనలను ఈ శాస్త్రం శాస్త్రీయ పద్ధతుల ద్వారా ప్రకటించ సాగింది.

**3. మూడవ సంవాదానికి** కారణం తృతీయ ప్రపంచ అవతరణ, వారి ఆర్థిక సమస్యలు. 1960ల నుంచి మన శాస్త్రం యొక్క ధ్యాస శక్తి రాజకీయాలు, భద్రతా అంశాల నుంచీ అంతర్జాతీయ అర్థ వ్యవస్థకు మళ్ళింది. పెట్టుబడిదారీ వ్యవస్థను ఉదారవాదులు, వాస్తవవాదులు, మార్క్సిస్టులు, నూతన మార్క్సిస్టులు తమ తమ ధోరణులలో విమర్శించారు. కాబట్టి మూడవ సంవాదం వాస్తవవాదానికి - నూతన వాస్తవవాదానికి ఉదారవాదానికి - నూతన ఉదారవాదానికి) మార్క్సిజంలోని వర్గాలకి మధ్యన జరిగింది.

**4.ఇక నాలుగవ సంవాదము** ప్రస్తుత కాలాన్ని ప్రభావితం చేస్తోంది. ఇంతవరకూ ప్రచారంలో నున్న వివిధ దృక్పథాలను విమర్శిస్తూ, వ్యతిరేకిస్తూ ఏర్పడిన ప్రత్యామ్నాయాలను కలిపి పోస్ట్ పాజిటివిజంగా పేర్కొంటున్నారు. ఇందులో క్రిటికల్ థియరీ, పోస్ట్ మాడర్నిజం కన్స్ట్రక్టివిజం మరియు నార్మేటివ్ థియరీ ముఖ్యమైనవి. ప్రపంచ రాజకీయాలలో ప్రచ్ఛన్న యుద్ధం ముగియటంతో అగ్రరాజ్యాల మధ్యన సిద్ధాంత విభేదాలు, అణ్వాస్త్ర వ్యాప్తి, నిరాయుధీకరణ మొదలైన వివాదాలు అంతగా తలయెత్తటం లేదు కాబట్టి మన శాస్త్రాన్ని ఏ దృష్టితో అధ్యయనం చేయాలి అన్న మీమాంస ప్రస్తుతం కొనసాగుతోంది. రాజ్యాల విభజన, రాజ్యాల పునరేకీకరణ పట్ల ఆసక్తి, ప్రజా పోరాటాలు, ఆంతరంగిక యుద్ధాలు, ప్రజాస్వామ్య ధోరణుల విస్తరణ, మానవతా ధోరణుల రీత్యా ఇతర రాజ్యాలలో సైనికంగా - జోక్యం చేసుకోవడం, వలసలు, కాందిశీకుల సమస్య, పర్యావరణభద్రత, లింగ వివక్ష, అణ్వాస్త్ర వ్యాప్తి, ప్రాంతీయ సహకార సంఘాలు మొదలైన అంశాలు మన శాస్త్రం యొక్క పరిధిని విస్తృతపరుస్తున్నాయి. సాంస్కృతిక అంశాలు రాజకీయాలలోకి ప్రవేశించడంతో, భాష, ఆచార వ్యవహారాలు, మత విశ్వాసాలు, విద్యాబోధన పద్ధతులు, విభిన్న మతాల మానసిక ధోరణులు ప్రపంచ రాజకీయాల పట్ల వారి అభిప్రాయాలు అంతర్జాతీయ సంబంధాలని ప్రభావితం చేస్తున్నాయి. మార్కెట్ల వ్యాప్తి, ప్రపంచీకరణ కొత్త పంథాలను, కొత్త సమస్యలను కూడా సూచిస్తోంది. అన్నిటినీ మించి అత్యంత చైతన్యవంతమైన ఈ శాస్త్రం, దీని విస్తృతి పరిధి విధాన రూపకల్పనకు కూడా ఈనాడు ఎంతో ఉపయోగకరంగా ఉంటోంది.

## 1.7 అంతర్జాతీయ సంబంధాలు - పరిధి

నూరు సంవత్సరాల కాలంలో అంతర్జాతీయ సంబంధాలనబడే శాస్త్రం తన పరిధిని ఇదమిద్దంగా నిర్ణయించుకోలేక పోతోంది. దీనికి కారణం ఎంతో చైతన్యవంతమైన ఈ శాస్త్రం మారుతున్న ప్రపంచంలోని మార్పులను తరచుగా తన పరిధిలోనికి స్వీకరిస్తూ ఉండటమే. అయితే, రాజనీతి శాస్త్రంలోని ఒక విభాగం స్థాయి నుండి స్వతంత్రతని, శాస్త్రమనే స్థాయిని సాధించిన అంతర్జాతీయ సంబంధాలు ఈ క్రింది ప్రధాన అంశాలను క్రమంగా అధ్యయనం చేస్తుంది. పరిశోధకులు, అధ్యాపకులు తమకు తోచిన అంశాలను అధ్యయనం చేస్తూ వస్తున్న తరుణంలో శాస్త్ర పరిధి పట్ల ఏకాభిప్రాయం లేదు. కాని క్రింద పేర్కొన్న అంశాలను ఈ శాస్త్రం అధ్యయనం చేయవచ్చు అన్న అభిప్రాయంలో అంగీకారమున్నది. ఏ దృక్పథంతో చేయాలో అన్న విషయంలో మళ్ళీ వైవిధ్యాలున్నాయి.

### 1.7.1 రాజ్య వ్యవస్థ

వివిధ నిర్వచనాలను పరిశీలించాక రాజ్య వ్యవస్థ ఈ శాస్త్రంలో ప్రధాన అంశం కావటం నిర్వివాదాంశం, జాతులు, వర్ణాలు, ప్రజాసమూహాలు తమనితాము స్వతంత్ర రాజ్యాలుగా ప్రకటించుకొని, దాని ద్వారా తమ ఆసక్తులను సాధించుకుంటున్నారు. అయితే ఒక రాజ్యం ఆసక్తి మరొక రాజ్యం ఆందోళనకి అనాసక్తతకి కారణం అవుతోంది. కాబట్టి వ్యత్యాసాల వలన ఉద్రిక్తతలు, ఘర్షణలు ఏర్పడుతున్నాయి. రాజ్యాల మధ్యనగల సంబంధాలు, అంతర్జాతీయ సంబంధాలు ప్రధాన అంశం. అవి ఆర్థిక, సైనిక, సహకార, సంఘర్షణాపూరిత సంబంధాలు కావచ్చును, లేదా సామాజిక, సాంస్కృతిక, న్యాయ పరమైన సంబంధాలు కావచ్చును. రాజ్యము యొక్క ప్రాధాన్యత తగ్గాలని కొంతకాలం కొంతమంది శాస్త్రవేత్తలు వాదించారు. వీరు బ్రహుతావాదులవటం విద్యార్థులు గమనించాలి. అయితే, థెడా స్కోక్పోల్, పీటర్ ఇవాన్స్, డీట్రిచ్ రుషిమయర్లు తమ రచనల ద్వారా రాజ్యం యొక్క ప్రాధాన్యతను కొనసాగిస్తున్నారు.

### 1.7.2 యుద్ధం / ఘర్షణ / వివాదము / ఉద్రిక్తతలు

వీటిని పర్యాయపదాలుగా వాడటానికి కారణం వివిధ రాజ్యాల మధ్యన గల విభేదాల స్థాయి సమయానుకూలంగా మార్పు చెందడమే. ఈ పదాలకి రాజ్యాలు సందర్భాన్ని బట్టి వివిధ స్థాయిలను కల్పిస్తున్నాయి. విభేదాలు వివాదమవచ్చు. వివాదము ఉద్రిక్త వాతావరణంగా మారవచ్చు. ఉద్రిక్తలు ఘర్షణగా రూపాంతరం చెందవచ్చు. ఘర్షణలు యుద్ధానికి దారితీయవచ్చు. రాజ్యాల మధ్య సంబంధాలలో మన శాస్త్రం ఈ వివిధ స్థాయిలను తన పరిగణనలోకి స్వీకరిస్తోంది. యుద్ధం జరిగితేనే దానిని పరిగణించటం, ఉద్రిక్తతలని పట్టించుకోకపోవడం చేయటం లేదు.

### 1.7.3 సహకారము / సంఘీభావము

రాజ్యాలు మూడు రకాలైన సంబంధాలను ఏర్పరచుకుంటాయి. మిత్రత్వం, శత్రుత్వం, తటస్థవైఖరి. ఇందులో రమిత్రత్వానికి సహకారము, సంఘీభావము రెండూ ప్రాతిపదికలు. సహకార సంబంధాలు సమస్యల, విభేదాల పరిష్కారానికి దోహదం చేస్తాయి. సహకారం శాంతికి కూడా సోపానమవుతుంది.

### 1.7.4 యుద్ధము, శాంతి

పైన చెప్పిన రెండు అంశాలు యుద్ధాలుగాను, శాంతిగాను రూపుదిద్దుకుంటాయి. రెండవ ప్రపంచ యుద్ధం వరకూ మానవాళి అనేక చిన్న, పెద్ద, తాత్కాలిక, దీర్ఘకాలిక యుద్ధాల ద్వారా నష్టపోయింది. ప్రతీసారి యుద్ధాల తరువాత శాంతికి ప్రయత్నాలు చేసింది. శాంతికి సవాళ్ళు ఎదురైనప్పుడూ మళ్ళీ యుద్ధాలు ప్రారంభమైనవి. ఇలా మనుష్యజాతి, రాజ్యాలు, అంతర్జాతీయ వ్యవస్థ యుద్ధము శాంతి అనే చక్రంలో సతమతమవుతున్నాయి. మన శాస్త్రం ఈ వృత్తాన్ని అధ్యయనం చేసి యుద్ధాన్ని నివారించడానికి ప్రయత్నాలు చేస్తుంది. అట్లాగే శాంతిని కొనసాగించడానికి పరిరక్షించడానికి కూడా ప్రయత్నాలు చేస్తుంది. ఈ రెండు ప్రక్రియల కారకాలను, ఫలితాలను, లక్షణాలను, స్వభావాలను అధ్యయనం చేస్తుంది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత క్విన్సీరైట్ ప్రచురించున ఏ స్టడీ ఆఫ్ వార్ యుద్ధంపై గల సమగ్రమైన అధ్యయనాలలో ఒకటిగా ఇవాల్టికీ గుర్తించబడుతోంది.

### 1.7.5 వివాదాల యాజమాన్యము, వివాద పరిష్కారము

వివాదాలు, వాటి యాజమాన్య పద్ధతులు, కారణాలు, ప్రభావాలు, పరిష్కారమార్గాలు శాస్త్ర పరిధిలోని ప్రధానాంశాలు. ప్రవర్తనావాదం ఈ అంశాలను కూలంకుషంగా పరిశోధించ గలిగింది. వివాద పరిష్కారాలు సులభంకాని సందర్భాలలో యాజమాన్య పద్ధతులు పుట్టుకు వచ్చాయి. మధ్యవర్తిత్వం, ద్వైపాక్షిక, త్రైపాక్షిక, బహుళ పక్ష సంబంధాల ద్వారా వివాదాల పరిశీలన పర్యవేక్షణలు జరుగుతున్నాయి. పరిశీలనకు వచ్చిన విభేదము అంశమా? వివాదమా? అన్న భాషాపరమైన భేదాలు కూడా ఏర్పడుతాయి. భారత పాకిస్థాన్ల మధ్య గల కాశ్మీర్ ఉదంతం అంశమా? వివాదనూ అనేది.ఒక పెద్ద విషయం. శ్రీలంకలోని

ప్రభుత్వానికి, ఎల్.టి.టి.ఇ.కి మధ్య సంపద, వెసులుబాటు పుష్కలంగాగల నార్వే దేశం శాంతికి చొరవ తీసుకుంటోంది. జోక్యం కల్పించుకోవటంలేదు. నార్వే తీసుకున్నది చొరవ. కారణంగా ఇరాక్లో అమెరికా చేస్తున్నపని జోక్యం కల్పించుకోవడం - అదీ సైనికపరంగా. భాషా, పద ప్రయోగం ద్వారా కూడా శాస్త్ర పరిధి విస్తరిస్తోంది.

**1.7.6 చరిత్ర, దౌత్యనీతి**

శాస్త్ర వికాసాన్ని అధ్యయనం చేసేటప్పుడు చరిత్ర' యొక్క ప్రాధాన్యతని, చారిత్రక సంఘటనల ప్రభావాన్ని అధ్యయనం చేశాము. ప్రస్తుతం అంతర్జాతీయ సంబంధాలు ప్రపంచ రాజకీయాలుగా పిలవబడటానికి కారణం చరిత్ర యొక్క ప్రభావమే. గత చరిత్ర ఐనా, సమకాలీన చరిత్ర అయినా దాని ప్రభావం మన శాస్త్రం మీద ఎక్కువ. ప్రారంభ దశలలో శాస్త్రం తన పరిధిని దౌత్యవర్గాలకి, దౌత్యవేత్తలకి, దౌత్యనీతికి పరిమితం చేసుకుంది. అలవర్చుకున్న దృక్పథం చారిత్రక దృక్పథం. అసలు అంతర్జాతీయ సంబంధాలను మొదటగా అధ్యయనం చేసిన వారంతా చరిత్రకారులే.

**1.7.7 శక్తి**

నిర్వచనాలలో చదువుకున్నట్లు మార్గెంథో కాలం నుంచీ శక్తి భావన, శక్తి రాజకీయాలు, వాటి కారకాలు, లక్షణాలు, రకాలు, పరిమితులు శాస్త్రాన్ని విశేషంగా ప్రభావితం చేశాయి. అంతర్జాతీయ సంబంధాలు రాజ్యాలు చేసే శక్తిపోరాటమే'' అన్నది అతిశయోక్తికాదు. శక్తి, దాని రకాలు రాజ్యాల విధివిధానాలను నియంత్రిస్తున్నవి, నిర్దేశిస్తున్నవి. ప్రపంచ దేశాల ప్రజాభిప్రాయం, ప్రాబల్య సమతౌల్యం, సమిష్టి భద్రత, అంతర్జాతీయ సంస్థలు, న్యాయము ఇవన్నీ కూడా -శక్తిని పరిమితం చేస్తున్నాయి. వీటి అధ్యయనం పట్ల మన శాస్త్రం చాలా శ్రద్ధ కనపరుస్తుంది.

**1.7.8 అంతర్జాతీయ న్యాయం**

అంతర్జాతీయ న్యాయం పైన చెప్పినట్లు శక్తిపై పరిమితులు విధిస్తుంది. రాజ్యాల ప్రవర్తనని యుద్ధకాలంలోను, శాంతి కాలంలోను, రాజ్యాల మధ్య గల వివాదాలకు పరిష్కారమార్గాలను సూచించడంలోను, అవి సరిహద్దులకి సంబంధించిన వైనా, వాణిజ్యపరమైనవైనా ఈ న్యాయం ఎంతో ఉపయోగకరమైనది. సర్యావరణానికి సంబంధించి, సముద్రజలాలకి కూడా అంతర్జాతీయ న్యాయం దిశానిర్దేశం సంబంధించి చేస్తోంది.

**1.7.9 అంతర్జాతీయ సంస్థలు :**

SAARC, ASEAN, OAS, EU వంటివి, ఆర్థిక సహకారం కోసం ఏర్పడిన ప్రాంతీయ సంస్థలు. ఇక NATO, రద్దైన వార్సా సైనిక ఒప్పందం, CENTO, SEATO వంటి సైనిక ఒప్పందాలు, ఒకప్పటి నానాజాతి సమితి, నేటి ఐక్యరాజ్య సమితి ఇవన్నీ అంతర్జాతీయ సంస్థలకు చక్కటి ఉదాహరణలు. అంతర్జాతీయ సంబంధాలను ప్రభావితం చేయగల సంస్థలు.

**1.7.10 అంతర్జాతీయ వ్యవస్థలు**

ప్రవర్తనావాదం ప్రభావం వలన రాజ్యాన్ని వ్యవస్థగా పరిగణించటం) ప్రారంభమైంది. అట్లాగే ప్రపంచ రాజకీయాలని వ్యవస్థాగత రాజకీయాలుగా అధ్యయనం చేస్తున్నారు. ప్రాచీన చైనా, గ్రీకు నగర రాజ్యాలు, రోమన్ సామ్రాజ్యము, ఇటాలియన్ రాజ్య వ్యవస్థ, మొగలాయీల సామ్రాజ్యము ఇవన్నీ గత చరిత్రల్లోని అంతర్జాతీయ వ్యవస్థలు. 20వ శతాబ్దంలో ద్విధృవ, ఏకధృవ, బహుళ ధృవ రాజకీయాలను అధ్యయనం చేయడం జరుగుతోంది.

**1.7.11 భౌగోళిక రాజకీయాలు**

రాజకీయాలపై భౌగోళిక పరిస్థితుల ప్రభావాన్ని ఈ శాస్త్రం అధ్యయనం చేస్తుంది. ఈ ప్రభావం జాతీయస్థాయిలోనే కాక, అంతర్జాతీయ స్థాయిలో కూడా జరుగుతుంది. ప్రపంచ రాజకీయాలలో సరిహద్దు సమస్యలన్నీ భౌగోళిక సమస్యలే కదా!

నదీ జలాలు, ఎల్లలు, సముద్ర జలాలు, వాటి వనరులు, వానిపై అధికారాలు, హక్కులు, ఉత్తర, దక్షిణ ధృవాలపై మానవాళికి గల హక్కులు, విధులు, అంతరిక్షంపైన, దానికి సంబంధించిన పరిజ్ఞానం పైన రాజ్యాల విధి విధానాలు, అంతర్జాతీయ సంబంధాలపై వాటి ప్రభావం మన శాస్త్రంలో ప్రాధాన్యత సంపాదించుకుంటున్నాయి.

### 1.7.12 సిద్ధాంతాలు

వివిధ రకాలైన వాదోపవాదనలు, సిద్ధాంతాలు ప్రబలటం 20 శతాబ్దపు ముఖ్య లక్షణాలలో ఒకటి. పెట్టుబడిదారీ సిద్ధాంతం, సామ్యవాదము, నాజిజం, ఫాసిజం, కమ్యూనిజం, డొటాలి టేరియనిజం, ఉదారవాదం మొదలైన సిద్ధాంతాలు గత శతాబ్దపు ప్రథమార్ధంలో ప్రతిపాదించబడ్డాయి. వీటిలో పెట్టుబడిదారీ వ్యవస్థకు సామ్యవాద వ్యవస్థకు మధ్యగల విబేధాలు రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ప్రచ్ఛన్న యుద్ధానికి దారితీశాయి. అంతకంటే ముందుగా 1917 రష్యాలో బోల్షివిక్ విప్లవంతో ప్రారంభమైన సోషలిస్టు (సామ్యవాద వ్యవస్థపై అంటే సోవియట్ యూనియన్పై అమెరికా జపాన్లు సంయుక్తంగా దాడి చేశాయి. అయితే అమెరికా, రష్యాలు 1945 తరువాత అగ్రరాజ్యాలుగా గుర్తించబడటం తో సిద్ధాంతపరమైన విబేధాలు ప్రపంచ రాజకీయాలను కొంతకాలం కుదిపివేసినాయి. చైనా, సోవియట్ రష్యాల మధ్య గల సిద్ధాంత సామీప్యతను తగ్గించడానికి అమెరికా వేసిన ఎత్తుగడలు కౌటిల్య రాజనీతికి ప్రతీకలు. రెండు రాజ్యాలు. సోషలిస్టు ఐక్యతను పాటించినంత కాలం అమెరికా చైనాను గుర్తించను కూడా యూనియన్లు కొద్ది వారాల పాటు లేదు. 1969లో చైనా, సోవియట్ యుద్ధం చేయటంతో 1971 నాటికి అమెరికా ఎర్రచైనాను ఆకస్మికంగా గుర్తించింది. శత్రువు యొక్క శత్రువు మిత్రుడైనాడు. ఈ మూడు శక్తివంతమైన రాజ్యాల రాజకీయాలను అధ్యయనం చేయడం సిద్ధాంతాలను అర్థం చేసుకోవడం ద్వారానే సాధ్యపడుతుంది. అట్లాగే చైనా-వియత్నాం సంబంధాలు, రష్యా-తూర్పు ఐరోపా రాజ్యాల సంబంధాలు సిద్ధాంతాల లోతుపాతులను చదవడం ద్వారానే సాధ్యం.

### 1.7.13 జాతీయతావాదం, వలసవాదం, సామ్రాజ్యవాదం

ప్రపంచ చరిత్రలో జాతీయతావాదం వినూత్నమైన మార్పులు చేసింది. 17వ శతాబ్దంలో రోమన్ సామ్రాజ్యం పతనమవ టానికి దోహదం చేసింది. 20వ శతాబ్దంలో వలసవాదం అంతమవడానికి కారణమైంది. వలసవాదము, దాని ఆర్థిక, సామాజిక స్వరూపాలు, వలసవాద వ్యతిరేక ఉద్యమాలు ఇవన్నీ మన శాస్త్ర పరిధిని 20వ శతాబ్దంలో విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇవేకాక, సామ్రాజ్యవాద ధోరణులు వివిధ ప్రత్యామ్నాయాలు కూడా శాస్త్రం యొక్క ఆసక్తిని రేకెత్తిస్తున్నవి. ఇజాలలోని నిజాలను శాస్త్రం నిరంతరం అధ్యయనం చేస్తోంది. వాస్తవవాదం, నూతన వాస్తవవాదం, ఉదారవాదం, నూతన ఉదారవాదం. మార్క్సిజం, నూతన మార్క్సిజం, ఆధునికతావాదం, ఉత్తర, ఆధునికతావాదం, స్త్రీవాదం, ఉత్తర స్త్రీవాదం, ఉదార స్త్రీవాదం, మార్క్సిస్టు, స్త్రీవాదం మొదలైన వైవిధ్యాలను అంతర్జాతీయ సంబంధాలు ప్రపంచాన్ని మరింత బాగా అర్థం చేసుకునేందుకు వినియోగిస్తోంది.

### 1.7.14 విదేశాంగ విధానము

స్వతంత్ర రాజ్యాలు అంతర్జాతీయ వ్యవస్థలో పాల్గొనే తీరు, విదేశాంగ విధానం ద్వారానే. జాతీయ భద్రత పట్ల, జాతీయ ఆసక్తుల పట్ల, విధాన రూపకల్పన పట్ల అవగాహన అంతర్జాతీయ సంబంధాలు రూపొందించే వారికి, అమలుపరచే దౌత్యవేత్తలకు, పరిశోధకులకు మొదలైన వారికి ఎంతో అవసరం. జాతీయ ఆసక్తుల పట్ల అవగాహన లోపించినట్లైతే చుట్టూతా ఉన్న ప్రపంచాన్ని అర్థం చేసుకోలేము. రాజ్యాలు, సమాజాలు ఉద్రిక్తతలకు ఎందుకు లోనవుతున్నాయో తెలుసుకోలేము. సంక్షిప్తంగా చెప్పాలంటే శక్తి రాజకీయాలు, జాతీయ ఆసక్తులు, జాతీయ భద్రత, విదేశాంగ విధానము అన్నీ ఒకదానితో ఒకటి పెనవేసుకున్నాయి. ఈ కారణంగానే విదేశీ విధానాల రూపకల్పనను, దాని యొక్క నిర్ణయాత్మకాలను కొత్తగా శాస్త్రవేత్తలు మరింత నిశితంగా పరిశీలిస్తున్నారు,

### 1.7.15 దేశ నాయకులు వారి మానసిక, సామాజిక స్థితిగతులు

వివిధ రాజ్యాల నాయకులు వారి పుట్టుపూర్వోత్తరాలు రాజ్యాల విదేశీ విధానాలని ప్రభావితం చేస్తూ వస్తున్నవి. జోసెఫ్ స్టాలిన్ లేనట్టైతే సోవియట్ చరిత్ర ఎలా ఉండేది? ఎడోల్ఫ్ హిట్లర్ జర్మనీని పాలించకపోతే రెండవ ప్రపంచ యుద్ధం జరిగేదా వంటి ప్రశ్నలు, ప్రపంచ యుద్ధాలు జరగడానికి వ్యక్తులు ఎంతవరకు కారణం, వారి మానసిక స్థితి ఎంతవరకు కారణం వంటి అంశాలను మన శాస్త్రం ప్రస్తుతం నిశితంగా పరిశీలిస్తోంది..

### 1.7.16 సైనిక అంశాలు / అణ్వస్త్రాలు / భద్రతా అంశాలు

శక్తి కోసం కాంక్ష, భద్రతారాహిత్యం, రాజ్యాలను సైనికశక్తి సాధనకు ప్రేరేపిస్తాయి. అందులో భాగంగా అవి అణ్వస్త్రాలను, వాటికి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని సాధించుకుంటూ ఉంటాయి. ఈ శక్తిని సాధించిన రాజ్యాలు ఇతరులకు ఈ పరిజ్ఞానం దక్కకుండా ఉండే ప్రయత్నాలు చేస్తూ ఉంటాయి. ప్రచ్ఛన్న యుద్ధం కాలంలో సైనిక అంశాలకు,్ర ప్రాధాన్యత ఉంటే తరువాత కాలంలో భద్రతా అంశాలకు చాలా ప్రాధాన్యత కలుగుతోంది. నిరాయుధీకరణ, ఆయుధ నియంత్రణ, వాటి చట్టాలు, వాటి పట్ల రాజ్యాల నిబద్ధత, ఇవన్నీ పాఠ్యాంశాలే. యుద్ధాలను, ఉద్రిక్తలను నివారించే ప్రక్రియలలో భాగాలే.

సైనిక అంశాలు తదితర సంబంధిత అంశాలు ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న కారణంగా అనేక విశ్వవిద్యాలయాల్లో ప్రస్తుతం రక్షణ వ్యవహారాలు, కీలక అంశాలు, భద్రతా అంశాలు అనే పేరిట ప్రత్యేక శాస్త్ర విభాగాలు, పరిశోధనా సంస్థలు ఏర్పడుతున్నాయి. అణు పరిజ్ఞానానికి సంబంధించి పౌర అణు ఇంధనం వేరు, సైనిక అంశాలకు ఉపయోగపడే అణు పరిజ్ఞానం వేరు. అణ్వస్త్ర విస్తరణ అమెరికా వంటి రాజ్యాల సాంకేతిక ప్రగతితో ముడిపడి ఉంటే, అణ్వస్త్ర వ్యాప్తి నిషేధమే ఒక పెద్ద శాస్త్రం. అందులో అణ్వస్త్రాలను వ్యాపించే రాజ్యాలు, NPT మీద సంతకాలు చేయని రాజ్యాలు అణ్వస్త్ర వ్యాప్తి. ఇందులో మన దేశం కూడా ఉన్నది. NPT మీద సంతకాలు చేసి వ్యాప్తికి పాల్పడే చేసే రాజ్యాలు,. దొంగచాటుగా పరిజ్ఞానాన్ని మార్పిడి చేసే రాజ్యాలు, వ్యక్తులు, సంస్థలు, ప్రాంతీయ, అంతర్జాతీయ రాజకీయాలపై వీరి ప్రభావం, పరిణామాలు NPT, SALT I, II, START, CFE మొదలైన ఒప్పందాలు, వాటి ప్రభావం, విస్ఫోటక పదార్థాల తయారీ, వాటి దుష్పరిణామాలు కూడా మన శాస్త్రం పరిశీలిస్తోంది. ఈ అంశాలకు పర్యావరణంతో, గల సంబంధం, సమస్యలు, యురేనియం వంటి పదార్థాల రవాణా, అమ్మకాలు, కొనుగోళ్ళు కూడా శాస్త్ర పరిధిలో భాగమే.

ఇక భద్రత అనేది 'సైనిక' రక్షణ లేదా భద్రతగా ప్రారంభమై నేడు పర్యావరణ పరిరక్షణ, వ్యక్తిగత, సామాజిక, జాతీయ, ప్రాదేశిక మొదలైన భద్రతలుగా అధ్యయనం చేయబడుతోంది. సమగ్ర భద్రతల్లో (కాంప్రెహెన్సివ్ సెక్యూరిటీ) భాగంగా ఆరోగ్య అంశాల నుంచీ, పర్యావరణ సమస్యల గురించి, బ్యాంకింగ్ కుంభకోణాల గురించి, సైబర్ నేరాల గురించి వ్యవసాయ రంగ సమస్యలు, ఆహార భద్రతపై ప్రభావం వరకూ స్థూల దృష్టి నుంచీ సూక్ష్మ దృష్టి నుంచి అన్నీ పరిశీలింపబడుతున్నాయి.

### 1.7.17 ఆయుధ పోటీ, నియంత్రణ, నిషేధం, నిరాయుధీకరణ

అగ్రరాజ్యాలు, వారి కూటములు సైనికశక్తి కోసం చేసిన పోరాటం ఆయుధ పోటీగా రూపుదిద్దుకుంది. అమెరికా రష్యాలు సాంకేతికంగా పోటీపడి ఆయుధ పోటీకి తలపడ్డాయి. కొంతకాలానికి ఆయుధాలు, సాంప్రదాయక, అణ్వస్త్ర, జీవ, రసాయనిక ఆయుధాలుగాను, క్షిపణులు - భూమి నుంచి ఆకాశానికి, ఆకాశం నుంచి భూమిపైకి, సముద్ర జలాల నుంచి 'గగనతలానికి, భూమి నుంచి సముద్రపు లోతులకు వెళ్ళే వివిధ రకాలుగా ఏర్పడినవి. ఆయుధ - నియంత్రణ, క్షిపణుల పరిజ్ఞానం యొక్క నియంత్రణ సాంకేతిక, భౌతిక, న్యాయ భూభౌతిక, ఆర్థిక శాస్త్రాలతో ముడిపడి ఉన్నది. ఈ అంశాలపై చట్టాలను రూపొందించటం అంత సులభతరం కాదు. ఒకవేళ రూపొందించినా వాటిని అమలు చేయటం సులభతరం కాదు.

చట్టాలను ఉల్లంఘించే రాజ్యాలను నమోదు చేయటం, ఆపై ఉల్లంఘన లను నిర్ధారించి రాజ్యాలను శిక్షార్హాలుగా ప్రకటించటమూ అంతతేలికకాదు. ఈ పనులు చేయగల నిబద్ధత, చిత్త శుద్ధిగల అంతర్జాతీయ సంస్థలు ఇప్పుడిప్పుడే రంగ ప్రవేశం చేస్తున్నవి. వీటికి చాలా సందర్భాలలో ధన సదుపాయం ఉండదు, ఉంటే సాంకేతిక నిపుణత ఉండదు. అన్నీ ఉన్నా రాజ్యాలు వాటి పరిశోధనా ఫలితాలను పట్టించుకోకపోవచ్చును. ఈ అంశాలన్నీ అర్థం చేసుకునేందుకు రాజనీతి, చరిత్ర విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక రంగాలతో పరిచయం ఉండాలి. దానిని అంతర్జాతీయ సంబంధాలకు అన్వయించుకోగలిగే సామర్థ్యం ఉండాలి. ఇటువంటి లోటుపాట్లే ప్రస్తుతం భారతదేశం అమెరికాలు చేసుకున్న 123 ఒప్పందం పట్ల అనుమానాలను, ఆందోళనలను కలిగిస్తున్నవి. ఈ విషయం పట్ల పరిజ్ఞానం, అవగాహన కలిగేందుకు లేదా పెరిగేందుకు అంతర్జాతీయ సంబంధాల కంటే తగిన శాస్త్రం మరొకటి లేదు అనడం అతిశయోక్తి కాదు.

**1.7.18 ఉగ్రవాదము :**

ఇతర వాదనలకి ఉగ్రవాదానికి గల వ్యత్యాసమేమిటో పరిశీలించటంతో ఈ అంశం ప్రారంభమౌతుంది. అతివాదము, తీవ్రవాదము, ఉగ్రవాదము, మిలిటెన్సీ సందర్భాన్ని బట్టి పర్యాయపదాలుగా వాడబడుతున్నాయి. వీటి పట్ల స్పష్టత లోపించడానికి కారణం నిర్వచనాలలోని అస్పష్టతే. ఈ అంశాలను కొందరు సిద్ధాంతపరంగా చూచినట్లైతే, మరికొందరు సామాజికపరంగా చూస్తున్నారు. మరికొందరు మతపరంగా పరిశీలిస్తున్నారు. కారణాలను కొందరు, లక్షణాలను కొందరు, ఉగ్రవాదానికి గల ఆర్థిక మద్దతును, వ్యవస్థను ఇంకొందరు అధ్యయనం చేస్తున్నారు.. ఉగ్రవాదంలోని రకాలుగా ఈ క్రింది అంశాలను ప్రకటిస్తున్నారు. ఆత్మాహుతి దళాలు, సైబర్ ఉగ్రవాదులు, మాదక ద్రవ్యాలతో ప్రేరేపిత ఉగ్రవాదులు, సముద్ర ప్రాంతాలను, తీర ప్రాంతాన్ని వినియోగించే ఉగ్రవాదులు (దీనిమీద సమగ్ర అధ్యయనాలు ప్రస్తుతానికి ప్రపంచ స్థాయిలోను, మన దేశంలో కూడా లేవు) అర్థ వ్యవస్థను లక్ష్యంగా ఉపయోగించే ఉగ్రవాదులు తదితరులు. మతఛాందసవాదులు, పిడివాదులు కూడా ఉగ్రవాదులుగా పేరు మోస్తున్నారు. ఇందులో దాడుల వల్ల ప్రసిద్ధికెక్కిన వారు దురదృష్టవశాత్తు ఇస్లాంమతస్తులు. ప్రత్యేకించి 2001లో WTC పై దాడి జరిగిన తరువాత, క్రైస్తవ ప్రపంచంలోను, బౌద్ధమతం ప్రచారంలో గల తూర్పు ఆసియాలోను, ఆగ్నేయ ఆసియాలోను కూడా ఉగ్రవాదము, ఉగ్రవాదులు, వారికి ప్రేరణ కల్పించే పరిస్థితులు ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా జాతీయ రాజ్యాలు పోయి వలసల కారణంగా బహుళ సంస్కృతులు, భాషలు గల సమాజాలుగా రాజ్యాలు రూపాంతరం చెందుతున్నాయి. ఇవి తప్పనిసరిగా సెక్యులర్ వ్యవస్థను, ప్రజాస్వామ్యాన్ని సమర్థిస్తున్నవి. అటువంటి సందర్భంలో మతఛాందస ధోరణులు రాజ్యాలను ప్రగతివేపు నడిపించలేవు. సంకుచిత ధోరణులతో సమాజాలు సమస్యల వలయంలో పడతాయి. అంతర్జాతీయ సంబంధాలు ఈ సందర్భంలో ఉగ్రవాదికి, ఉగ్రవాదానికి గల తేడాలను ఉన్మాదులైన ఉగ్రవాదుల పట్ల రాజ్యాలు ప్రవర్తించ వలసిన తీరును స్పష్టం చేయగలదు. విధానాలను సూచించగలదు. రక్షణ, పోలీసు వ్యవస్థలపై దృష్టి సారించగలదు. మతసామరస్యాన్ని పెంపొందించేందుకు, ప్రాదేశిక సమగ్రతకు భంగం వాటిల్లని విధానాల రూపకల్పనకు, విద్యాలయాల స్థాయి నుంచీ మార్గదర్శకాలను సూచించగలదు. ఇంత బాధ్యత, అవగాహన ఏ ఇతర శాస్త్రాలలోనూ కనపడదు.

**1.7.19 ప్రపంచీకరణ :**

ఇక ప్రచ్ఛన్న యుద్ధానంతవ ప్రపంచ రాజకీయాలలో మన శాస్త్రం పేటలో కూడా మార్పు కనపడుతోంది. అంతర్జాతీయ సంబంధాలనే శీర్షిక బదులు ప్రపంచ రాజకీయాలనే శీర్షిక ఇటీవల ప్రచురిస్తున్న పుస్తకాలలో కనపడుతున్నది. ప్రపంచీకరణ ఏవిధంగా నిర్వచించబడుతోంది? ఒక స్థాయిలో పెట్టుబడి, సరిహద్దు లను లెక్కచేయక, నిరాటంకంగా ఒక రాజ్య నుండి మరొక రాజ్యానికి మార్పు చెందటమే'' ప్రపంచీకరణ. ఇంకొక స్థాయిలో వివిధ సమాజాల మధ్య క్రమేపీ పెరుగుతున్న బహుముఖి సంబంధాలు, ప్రపంచంలో ఏదో ఒక మూల జరిగిన సంఘటనలు సుదూరప్రాంతాలను కూడా ప్రభావితం చేయటం

ప్రపంచీకరణ. ఈ బహుముఖ సంబంధాలను రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక, సామాజిక సంబంధాలుగా మనం అర్థం చేసుకోవాలి. వీటి వలన ప్రపంచానికి మంచి జరుగుతోందా, హాని జరుగుతోందా? విశ్లేషణాక్రమం ఈ క్రింది విధంగా ఉన్నది.

**ప్రపంచీకరణ - సత్ఫలితాలు :**

1. ఆర్థిక స్థితిగతులలో వేగంగా ఏర్పడుతున్న మార్పులు. కొత్త ప్రపంచాన్ని సృష్టిస్తున్నాయి. అంతర్జాతీయ అర్థ వ్యవస్థ మరింత పరస్పరాధారిత వ్యవస్థగా ఏర్పడుతోంది.

2. మార్షల్ మాక్ లూహన్ అనే బ్రిటిష్ పరిశీలకుడు 1964లో "అండర్ స్టాండింగ్ మీడియా" అని ప్రసార సాధనాల మాధ్యమాల గురించి వ్రాశాడు. సాంకేతిక పరిజ్ఞానంలోని మార్పులు రాజ్యాల మధ్య దూరాన్ని తుడిచి వేస్తాయన్నది మాక్ లూహన్ వాదన. ఇతని అంచనాలకు సమర్థన ఇటీవల 2002లో జరిగిన గల్ఫ్ యుద్ధంలో కనబడుతుంది. క్రికెట్ మ్యాచ్లాగా, యుద్ధాన్ని కూడా (అమెరికా ఇరాక్, అఫ్ఘానిస్తాన్లపై చేసిన దాడి) అమెరికా యూరపు టి.వి. కేంద్రాలు ప్రత్యక్ష ప్రసారాలు చేశాయి. ప్రసార మాధ్యమాలలోని విప్లవాత్మకమైన మార్పులు వివిధ సామాజిక్న వర్గాల పట్ల అవగాహనలో మార్పులు తెచ్చాయి. భారతదేశం వంటి పెద్ద రాజ్యాలలో కమ్యూనికేషన్స్ రంగంలోని మార్పులు దేశంలోని వివిధ ప్రాంతాల పట్ల అవగాహన పెంచుతున్నాయి. సమాజాలని, ప్రాంతాలని మరింత దగ్గరికి తీసుకువస్తున్నాయి. ఒకేరకమైన తిండి (పిజ్జాలు, బర్గర్లు, కోకాకోలాలు) ఒకే రకమైన బట్టలు. (జీన్ ప్యాంట్లు, డిజైనర్ దుస్తులు) పాశ్చాత్య సంగీతం, సినిమాలు సంప్రదాయాలను సవాలు చేస్తున్నాయి. ఈ కారణంగా సమాజాల ఆహార వ్యవహారాలలో, అలవాట్లలో వ్యత్యాసాలు తగ్గిపోతున్నవి. అయితే వలసవాదం రోజులలో పాశ్చాత్యుల అభిరుచులు, అలవాట్లు, చట్టాలు, కట్టుబాట్లు ఇతర రాజ్యాలను / వలసలను ప్రభావితం చేశాయి. ప్రస్తుతం మాత్రం పాశ్చాత్య దేశాలు కూడా ఇతర సంస్కృతీ సంప్రదాయాల ప్రభావాలకు లోనవుతున్నవి. అమెరికా సెనేట్ సభలు ఋగ్వేదంలోని శ్లోకాలతో ప్రారంభించబడటం, అమెరికాలో భారతీయులు, చైనా, జపాన్ దేశస్తులు వారి వంటకాలు తయారు చేయటం, విరివిగా అమ్మటం ఈ సమగ్రతకు నిదర్శనం. ప్రపంచంలో - సారూప్యత, సమగ్రత పెరుగుతున్నవి.

ఈ కారణంగా రాజ్యానికంటే ఉపజాతులకి, సీమాంతర వ్యవస్థలకీ, ప్రజలు మద్దతు ప్రకటించుకుంటున్నారు. 'ఈ-టీవీ' ప్రసారాలు, 'జీ' ఛానెల్ ప్రసారాలు గల్ఫ్ రాజ్యాలకీ, అమెరికాకీ ప్రసారాలు చేయగల్గుతోంది. పాశ్చాత్య దేశాలలో గల భారతీయులు తమ భాషా, ప్రాంతీయ, సాహిత్య అంశాలలో తమ ఆసక్తిని కొనసాగించ కలుగుతున్నారు. అట్లాగే AIDS వంటి భయానక దీర్ఘ రోగాలు త్వరగా వ్యాపించడానికి కూడా ప్రపంచీకరణ, సంబంధిత అంశాలే కారణం.

**ప్రపంచీకరణ దుష్ఫలితాలు :**

ప్రపంచీకరణను ఎక్కువ మంది శాస్త్రవేత్తలు పెట్టుబడిదారీ వ్యవస్థలోని ఒక దశగా పరిగణిస్తున్నారు. జె.హర్స్ట్ & జి.థామ్సన్లు 2000 సంవత్సరం గ్లోబలైజేషన్ ఇన్ క్వశ్చన్ అనే గ్రంథంలో ప్రపంచీకరణను విస్తృతంగా విశ్లేషించారు. వీరి అభిప్రాయంలో ప్రపంచీకరణ మానవ చరిత్రలో ఒక నూతన పోకడకానే కాదు. వీరి అభిప్రాయంలో బహుళజాతి సంస్థలుగా చెలామణి అవుతున్నవన్నీ నిజంగా బహుళజాతీయత కలిగి ఉన్న సంస్థలు కావు. జాతీయస్థాయి సంస్థలు అంతర్జాతీయంగా వ్యాపారం చేస్తున్నవి. ఇటువంటి సంస్థలు బహుళ జాతీయతని కానీ, అంతర్జాతీయతని కానీ సంతరించుకోబోతున్న దాఖలాలు కనపడటం లేదు. విత్తంకాని, పెట్టుబడి కాని అభివృద్ధి చెందిన రాజ్యాల నుండి. వికసిస్తున్న రాజ్యాలకు చేరుతున్న దాఖలాలు లేవు. పెట్టుబడి నిరాటంకంగా, సరిహద్దులను దాటగలదని ప్రపంచీకరణ ను మనం నిర్వచించినా, వాస్తవంలో ఇలాంటి స్థితి లేదన్నది హర్స్ట్, థామ్సన్ల వాదన. ఇది జపాన్, ఉత్తర -అమెరికా, యూరపులను వాటి అర్థ వ్యవస్థలను అధ్యయనం చేశాక వాణిజ్యము, పెట్టుబడులు, విత్తము ఈ మూడు ప్రాంతాల మధ్యనే అంతర్జాతీయ స్థాయిలో సంచరిస్తున్నవి కాని ప్రపంచమంతా వ్యాపించాయనటం (అంటే ఆఫ్రికా, ఆసియా) అతిశయోక్తి. అసలు, ప్రపంచీకరణ, వివిధ రాజ్యాల ప్రభుత్వాలను ప్రభావితం చేస్తోందనటం ఒక పెద్ద భ్రమ. వాస్తవంలో ప్రపంచీకరణ ప్రపంచాన్నంతా ఊహించినంత స్థాయిలో ప్రభావితం చేయటం లేదు

అన్నది వీరి వాదన. ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రభుత్వాలు తమ చైతన్యాన్ని కోల్పోతున్నాయన్నది సత్యదూరం. కారణం ప్రపంచీకరణ అనుకున్నంతగా వ్యాపించలేదు కాబట్టి ప్రపంచీకరణ అన్ని దేశాలను, ప్రాంతాలను ఒకేలాగ, ఒకేస్థాయిలో ప్రభావితం చేయటంలేదు. ఇది ప్రస్తుత కాలంలో పాశ్చాత్య రాజ్యాలకే పరిమితమైనట్లు కనబడుతోంది. ఇది ప్రపంచాన్నంతా వ్యాపించింది అనటం ఒక మిధ్య. ఈ మిధ్యను విశ్వసించటమంటే సామ్రాజ్యవాదంలోని సరికొత్త దశగా ప్రపంచీకరణను విశ్వసించటమే. కాని ఇందులో. పాశ్చాత్య ప్రభావాన్నీ అంగీకరించినట్లైతే, ఇతర మతాల, విశ్వాసాల, సంస్కృతుల ప్రభావాల మాటేమిటి? అన్న ప్రశ్న ఉదయిస్తోంది.

ప్రపంచీకరణతో పాటుగా వచ్చే సాంకేతిక పరిజ్ఞానం పాశ్చాత్య రాజ్యాలకు ఉపయోగకరమైనది, వికసిస్తున్న రాజ్యాలకు -అందుబాటులో లేనిది. ఈ కారణంగా అసమానతలు కొనసాగటానికి ప్రపంచీకరణ కారణమౌతోంది. పెట్టుబడి ద్వారా వ్యవస్థలో స్వభావ సిద్ధంగా ఉన్న దోపిడీతత్వం, అది పెంపొందించే అసమానతలు, ప్రపంచీకరణ ద్వారా వేగవంతం అవుతున్నాయి కనుక ఈ ప్రక్రియ ప్రపంచానికి హాని కలిగిస్తోంది.

ప్రపంచీకరణ వలన కలిగే దుష్ఫలితాలు కొన్ని మెల్లిగా తెలియవస్తుంటే, మరికొన్ని బాహాటంగా, స్పష్టమౌతున్నాయి. మాదక ద్రవ్యాల రవాణాకాని, ఉగ్రవాదుల కార్యక్రమాలు కాని ఎక్కువ అవటానికి, వేగం పుంజుకోటానికి ప్రపంచీకరణ కూడా దోహదం చేస్తోంది.

ప్రపంచీకరణ వలన ఏర్పడుతున్న ఏకీకరణ. ముఖ్యంగా కంప్యూటర్ రంగంలో స్పష్టంగా కనపడుతోంది. వరల్డ్ వైడ్ ప్రఖ్యాతి చెందిన www అనబడే సెర్చి ఇంజన్ అనేక అంశాల గురించి ప్రపంచానికి సమాచారాన్ని అందిస్తోంది. ఇందులో మళ్ళీ పాశ్చాత్యరాజ్యాల ప్రభావము, ఆధిపత్యము, ఇతర ప్రాంతాలకు ప్రాధాన్యత లోపించడము కనపడుతోంది. సాంకేతికంగా అసమానతలు కనపడుతున్నవి. వికసిస్తున్న రాజ్యాలు వీటిపై ఆంక్షలు విధించలేకపోతున్నాయి. వీటి ప్రసారాన్ని నియంత్రించలేక పోతున్నాయి.

## 1.8 అంతర్జాతీయ సంబంధాలు - స్వభావము

ఈ శాస్త్రం పరిధిని అధ్యయనం చేయటంలో దీని స్వభావం స్పష్టమౌతోంది. చాలా చైతన్యవంతమైన శాస్త్రమే కాక కాలానుగుణ్యంగా మార్పులు, చేర్పులు చేసుకోగలిగే సరళత్ర కల్గిన శాస్త్రమని అర్థమౌతోంది. కొత్త అంశాలను, విషయాలను, పరిధిలోకి స్వీకరించటం, విశ్లేషణ ప్రక్రియలలో మార్పులు చేయటం, అధ్యయన పద్ధతులలో కొత్తదారులు తొక్కటం ఇవన్నీ శాస్త్రం యొక్క విశాల దృక్పథాన్ని సూచిస్తున్నవి. శాస్త్రం విస్తరిస్తున్నకొద్దీ పాత లేదా చారిత్రక విషయాలను కూడా కొత్త దృష్టితో అధ్యయనం చేయడం జరుగుతోంది. ఇటీవలి కాలంలో (జాన్ స్టోసింజర్ వ్రాసిన హై నేషన్స్ గో టు వార్) గ్రంథం మొదటి ప్రపంచ యుద్ధం నుంచీ మధ్యాసియా, దక్షిణాసియాలలోని యుద్ధాలను సామాజిక, మనోవైజ్ఞానిక దృక్పథాలతో అధ్యయనం చేసి చరిత్రలోని కొత్త విషయాలను ప్రకటించింది. చరిత్రను సాంస్కృతిక దృష్టితోను, సంస్కృతిని రాజకీయ దృష్టితోను, రాజ్యాన్ని ఆర్థిక సాంస్కృతిక దృష్టితోను అధ్యయనం చేస్తున్న శాస్త్రం అంతర్జాతీయ సంబంధాలు / ప్రపంచ రాజకీయాలు అని మనం తీర్మానించవచ్చును. శాస్త్ర పరిధి శాస్త్రం యొక్క స్వభావాన్ని స్పష్టం చేస్తుంది.

## 1.9 సారాంశం

ఈ వ్యాసం చదివిన తరువాత విద్యార్థులలో శాస్త్రం పట్ల అవగాహన, దాని పుట్టుపూర్వోత్తరాలు, వివిధ దశలలో దాని వికాసం పట్ల స్పష్టత కలగడమే కాక సమకాలీన ప్రపంచ సమస్యల పట్ల అవగాహన కూడా పెరుగుతుంది. ఎక్కడో ఉన్న ఇరాక్ పై మరెక్కడో ఉన్న అమెరికా దాడి జరిపితే మన దేశంలోని పెట్రోలు ధరవరలు ఎందుకు పెరుగుతాయో, భారతీయ

పౌరులు ఉపాధి కోసం గల్ఫ్ రాజ్యాలకు వెళితే వీరిని తాలిబన్లు ఎందుకు అపహరించి హతమారుస్తారో, చైనా వేగంగా శక్తి సామర్థ్యాలు పెంచుకుంటూ ఉంటే భారతదేశం ఎందుకు మౌనం వహించకూడదో మొదలైన ప్రశ్నలకు సమాధానాలు ఈ శాస్త్రం చదివితేనే అర్థం అవుతాయి. మెరుగైన ప్రపంచం స్థాపించడంలో వ్యక్తి త తన వంతు సహాయం చేయడానికి ఈ శాస్త్రం ఎంతో ఉపయోగపడుతుంది.

ఇరవయ్యవ శతాబ్దంలో అనేక కొత్త రాజ్యాలు ఏర్పడటం, ప్రపంచ రాజకీయాలలో పౌర సమాజానికి, వివిధ వర్గాల ప్రజలకు వారి ఆసక్తులకు అవకాశాలు పెరగటం, ప్రపంచీకరణ వలన అంతర్జాతీయ సమాజము, అర్థవ్యవస్థ మరింతగా ఏకీకరణ చెందటము, సమైక్యత పట్ల ఆదరణ పెరగటము మొదలైన కారకాలు ఈ శాస్త్ర అధ్యయనానికి ఉపయోగపడే ప్రోత్సాహకాలు.

**1.10 నమూనా పరీక్షా ప్రశ్నలు**

**I. ఈ క్రింది ప్రశ్నలకు 40 పంక్తులలో సమాధానాలు వ్రాయండి**

1. అంతర్జాతీయ సంబంధాలను నిర్వచించి, దాని ప్రయోజనాలను తెలియజేయండి.
2. అంతర్జాతీయ సంబంధాల పరిధిని గురించి వ్రాయండి.
3. అంతర్జాతీయ సంబంధాల అధ్యయనంపై ప్రపంచీకరణ యొక్క ప్రభావాన్ని వివరించిండి..
4. అంతర్జాతీయ సంబంధాలు అత్యంత చైతన్యవంతమైనవని దీని పరిధి స్పష్టం చేస్తోంది" - విశదీకరించండి.

**II. ఈ క్రింది ప్రశ్నలకు 20 పంక్తులలో సమాధానాలు వ్రాయండి**

1. శాస్త్రంలోని పాఠ్యాంశాలు
2. అంతర్జాతీయ సంబంధాలు - నిర్వచనాలు
3. అంతర్జాతీయ సంబంధాలు - స్త్రీవాద ధోరణులు
4. అంతర్జాతీయ సంబంధాలు సంవాదనములు

## 1.11 చదవదగిన పుస్తకాలు


1. John Baylis and Steve Smith - The Globalization of World Politics. An introduction to International Relations. New Delhi: Oxford University Press Indian Edition 2005.
2. Vinay Kumar Malhotra - International Relations. Third Revised Edition 2004, Reprint 2006. New Delhi: Anmol Publications - 2006.
3. William Olson. C & A.J.R. Groom - International Relations Then and now. Origins and trends in Interpretation. London: Harper Collins Academic 1991.
4. Quincy Wright - The Study of International Relations. Ist Indian Edition 1970, New Delhi.



రచయిత

**డా. కె.వి.ఆర్. శ్రీనివాస్**

## పాఠం - 2

# ప్రామాణిక దృక్పథం

**విషయ క్రమం**

2.0 లక్ష్యం

2.1 ప్రామాణిక దృక్పథం. - పరిచయం

2.2, ప్రామాణికత పట్టిక మరియు అర్థవివరణ

2.3 ప్రామాణిక దృక్పథం ప్రధానమైన కేంద్రాంశం.

2.4 సాప్రమాణిక దృక్పథంలోని కారకాలు/మూలకాలు

2.5 నార్మేటివ్ దృక్పథం - అద్యయన రకాలు

2.5.1 తాత్విక దృక్పథం

2.5.2 చారిత్రక దృక్పథం

2.5.3 న్యాయ పరమైన దృక్పథం

2.5.4 సంస్థాగత దృక్పథం,

2.6. నార్మేటివ్ దృక్పథం యొక్క ప్రాముఖ్యత

2.7 ప్రామాణిక దృక్పథం యొక్క పరిమితులు లేదా విమర్శ

2.8 సారాంశం

2.9. ప్రశ్నలు

2.10 సంప్రదించిన గ్రంథాలు

## 2.0 లక్ష్యం

ఈ పాఠ్యాంశాన్ని అధ్యయనం చేయడం ద్వారా ప్రామాణిక దృక్పథం అర్థవివరణను, దాని ప్రాచీనతను విద్యార్థులు గ్రహించగలుగుతారు. నార్మేటివ్ దృక్పథంలోని మౌలిక ఆలోచనలను, కారణాలను విద్యార్థులు గుర్తించగలుగుతారు. సామాజిక దృక్పథాన్ని అధ్యయనం చేసే నాలుగు విధానాలను గురించి అవగాహన చేసుకుంటారు. రాజనీతి శాస్త్రంలో, ప్రామాణిక దృక్పథ ప్రాముఖ్యాన్ని గుర్తించి, సూత్రాలను, విలువలను గ్రహిస్తారు.

## 2.2 ప్రామాణికత పుట్టుక మరియు అర్థవివరణ.

Normative అనే పదం లాటిన్ భాషా పదమైన norma నుండి ఉద్భవిచింది. దీని అర్థం ప్రత్యేకమైన నియమం . ఈ పదం సాధారణ అర్థం విలక్షణమైన లేదా ప్రామాణికమైన అనే పదాలు ఉన్నాయి. నార్మేటివ్ అనే ప్రమాణానికి లేదా కట్టుబాటుకు

సంబందించినది. ప్రామాణిక దృక్పథం యొక్క కేంద్రాంశం ఏమిటంటే ఒక అధ్యయన విషయాన్ని కొన్ని ప్రమాణాలు నియమాలు మరియు సూత్రాల ప్రకారం దృష్టి కోణాన్ని మరియు విశ్లేషణను చెప్పడం. అలాగే రాజనీతిశాస్త్ర అధ్యయనంలో వాటి అన్వాయాన్ని గుర్తించడం జరగాలి. రాజనీతి శాస్త్రాన్ని ఆచరణ రీత్యా చూస్తే భిన్నంగా అనిపిస్తుంది. పైన పేర్కొన్న నియమాలు, ప్రమాణాలు మరియు సూత్రాలు ఆచరణలో పెట్టడాన్ని రాజ్యం ప్రాథమిక లక్ష్యం అయిఉండాలి. ఈ ప్రమాణాలు విజయం లేదా వైఫల్యం అనేది రాజ్యం లేదా ప్రభుత్వం యొక్క స్వభావం, విశ్వసనీయత, అనుసరణీయతలు నిర్ధారిస్తాయి. అందువలన ప్రమాణాలు అనేవి అధికారాన్ని కాదనలేని సూత్రాలను కలిగి ఉంటాయి. అధికారం యొక్క జవాబుదారీతనం కూడా ఈ ప్రమాణాలు మరియు సూత్రాలపై ఆధారపడి ఉంటుంది. నియమం కట్టుబాటు లేదా నియమానుసరణీయత అనేది లేదా ఖచ్చితంగా అనే పదాల కట్టుబాటు పరంగా వివరించబడింది. దీని అర్థం ఏమిటంటే రాజ్యం లేదా అధికారం ఈ పనిని చేపట్టాలి లేదా ఒక విధానంగా పెట్టుకోవాలి. నిర్ణయీకరణలో నియమాలను పరిగణనలోనికి తీసుకొని ప్రవర్తించాలి. వాటిని అమలు పరచాలి అనుకోవాలి. అందువల్ల ప్రామాణికత ఎక్కువగా ప్రాథమ్యాలను గురించి మాట్లాడుతుంది.

## 2.2 ప్రామాణిక దృక్పథం పరిచయం.

నార్మేటివ్ అంటే సాధారణంగా మూల్యాంకన ప్రమాణానికి సంబంధించినది. నార్మేటివిటి అనేది మానవ సమాజాలలో కొన్ని చర్యలు లేదా ఫలితాలను మంచివి, కావాల్సినవి లేదా అనుమతించదగినవిగా మరియు మరికొన్ని చెడుగా, అవాంఛనీయమైనవిగా లేదా అనుమతించదగినవిగా పేర్కొనే దృగ్విషయం. ఈ నియమావళి అర్థంలో ఒక ప్రమాణం అంటే ప్రవర్తన లేదా ఫలితాల గురించి అంచనా వేయడానికి లేదా తీర్పులు ఇవ్వడానికి ఒక ప్రమాణం. నార్మేటివ్ అనేది కొన్నిసార్లు కొంత గందరగోళంగా, వివరణాత్మక ప్రమాణానికి సంబంధించి అర్థం చేసుకోవడానికి ఉపయోగించబడుతుంది. సాధారణంగా చేసేది చేయడం లేదా చాలా మంది ఇతరులు ఆచరణలో ఏమి చేయాలని భావిస్తున్నారు. ఈ కోణంలో ఒక ప్రమాణం మూల్యాంకనం కాదు, ప్రవర్తన లేదా ఫలితాలను నిర్ధారించడానికి ఒక ఆధారం ఇది తీర్పులేకుండా ప్రవర్తన లేదా ఫలితాల గురించి కేవలం వాస్తవం లేదా పరిశీలనలో చాలా మంది పరిశోధకులు సైన్స్, శాసనం మరియు తత్వశాస్త్రం మూల్యాంకనం భావానికి నార్మేటివ్ అనే పదాన్ని ఉపయోగించడాన్ని పరిమితం చేయడానికి ప్రయత్నిస్తాయి. అలాగే ప్రవర్తన మరియు ఫలితాల వర్ణనను సానుకూలంగా, వివరణాత్మకంగా, ఊహాత్మకంగా లేదా అనుభవికంగా సూచిస్తాయి. తత్వశాస్త్రం, సాంఘిక శాస్త్రాలు మరియు చట్టం వంటి వివిధ విద్యా విభాగాలలో నార్మేటివ్ ప్రత్యేక అర్థాలను కలిగి ఉంది. చాలా సందర్భాలలో, నార్మేటివ్ అంటే మూల్యాంకనం లేదా విలువ తీర్పుకు సంబంధించినది. సాధారణ ప్రతిపాదనలు కొన్ని వస్తువులు లేదా కొన్ని చర్యలను మూల్యాంకనం చేస్తాయి. సాధారణ కంటెంట్ వివరణాత్మక కంటెంట్ నుండి భిన్నంగా ఉంటుంది.

ప్రామాణికతను ఎలా అర్థం చేసుకోవాలి అనేదాని గురించి తత్వవేత్తలు ఏకీభవించనప్పటికీ, నార్మేటివ్ క్లెయిమ్‌లను కారణాల గురించి వాదనలుగా అర్థం చేసుకోవడం సర్వసాధారణంగా మారింది. డెరెక్ పర్ఫిట్ వివరించినట్లు మనం దేనినైనా విశ్వసించడానికి, ఏదైనా చేయడానికి, కొంత కోరిక లేదా లక్ష్యాన్ని కలిగి ఉండటానికి మరియు భయం, విచారం మరియు ఆశ వంటి అనేక ఇతర వైఖరులు మరియు భావోద్వేగాలను కలిగి ఉండటానికి కారణాలు ఉండవచ్చు. ఎవరైనా తుపాకీపై వేలిముద్రలు పడటం లేదా అంబులెన్స్‌కు కాల్ చేసి ఎవరైనా ప్రాణాలను కాపాడటం వంటి వాస్తవాల ద్వారా కారణాలు ఇవ్వబడ్డాయి. ఒక కారణం యొక్క భావన లేదా ' ఒక కారణం ' అనే పదానికి అర్థం ఏమిటో వివరించడం కష్టం, వాస్తవాలు మనకు కారణాలను ఇస్తాయి, అవి మన వైఖరికి అనుకూలంగా లేదా మన నటనకు అనుకూలంగా లెక్కించినప్పుడు మనం చెప్పవచ్చు. కాని 'కౌంట్స్ ఇన్ఫేవర్' అంటే స్థూలంగా 'కారణాన్ని ఇస్తుంది. ఒక కారణం యొక్క భావన ఉదాహరణ ద్వారా ఉత్తమంగా వివరించబడింది. ఒక ఉదాహరణ ఏమిటంటే, వేదనలో ఉండకూడదనుకోవడానికి మనకు ఎల్లప్పుడూ కారణం ఉంటుంది.

## 2.3 ప్రామాణిక దృక్పథం -ప్రధాన ఇతివృత్తాలు

తత్వశాస్త్రంలో, నార్మేటివ్ దృక్పథం లేదా ప్రామాణిక దృక్పథం వివిధ సంఘటనలపై నైతిక తీర్పులు ఇవ్వడం, వారు నైతికంగా మంచిదని భావించే వాటిని భద్రపరచడం లేదా అధ్వాన్నంగా ఉన్నవాటిని నిరోధించడంపై దృష్టిసారించే లక్ష్యాన్ని పెట్టుకుంటుంది. ఈ దృక్పథం యొక్క మూలాలన్నీ గ్రీస్‌లో ఉన్నాయి. సంస్థలను ఎలా రూపొందించాలి లేదా ఎలా రూపొందాలి, వాటికి ఎలా విలువ ఇవ్వాలి, ఏవి మంచివి లేదా చెడ్డవి మరియు ఏ చర్యలు సరైనవి లేదా సరికానివి అనే అంశాల గురించి సాధారణ ప్రకటనలు చేస్తుంది. ఈ దృక్పథం గూర్చిన మొదటి వివరణ ప్లేటో యొక్క రాజకీయ తత్వశాస్త్రంలో కనిపిస్తుంది. ఆదర్శ రాజ్యం లేదా ఉత్తమ సమాజం యొక్క భావనను గురించిన ఆలోచనలన్నీ రాజ్య నిర్మాణ క్రమాలన్నీ తప్పకుండా 'కట్టుబాటు', ప్రాధామ్యాలు అనే నియమాల మీద ఆధారపడి ఉంటాయి. ప్లేటో తన రిపబ్లిక్ అనే రచనలో ఆదర్శ లేదా ఉ మ్మడి రాజ్యం గురించిన తన అభిప్రాయాలను మరియు ఆ రాజ్యం తప్పకుండా కలిగి ఉండాల్సిన లక్షణాలను వర్ణించాడు.

## 2.4 ప్రామాణిక దృక్పథంలోని మౌలికాంశాలు

1. సాధారణంగా ప్రామాణిక దృక్పథం ఏది మంచి, ఏది మంచి కాదు అనే అంశాలను వివరిస్తుంది. అలాగే విధాన నిర్ణయకర్తలు కూడా వాటిని రూపొందించడంలో మరియు నిర్ణయాలను తీసుకోనేటప్పుడు అంతిమ ఫలితాల మంచి, చెడులను దృష్టిలో ఉంచుకోవాలి. మంచితనం లేదా ఫలితం అంచనాలతో ముడి పడి ఉండాలి.

2. రాజకీయ వ్యవస్థలోని సభ్యులు అనేక విధులను, పనులను నిర్వర్తించేటప్పుడు అధికారాన్ని నియమానుసారుగా ఉ పయోగించి అంతిమ ఫలితాలను సాధించాలి. ఇప్పటికే ఈ అంశం వర్తిస్తుంది.

3. నార్మెటివ్ దృక్పథం బాధ్యత భావనను నెలకొల్పుతుంది. కొన్ని సందర్భాలలో నియమాలు ముందు ఏర్పాటు చేయబడి, అధికారం వాటి అమలుకు బాధ్యత వహించేటట్లు చేస్తుంది. అలాగే ప్రజలు ఆ అధికారం సద్వినియోగం చేయబడిందా లేదా దుర్వినియోగం చేయబడిందా అనే అంశాన్ని తీర్పునిస్తారు. ఇంకొక మాటలో చెప్పాలంటే నియమాలతో బాధ్యతను స్థాపించడం చాలా సులభం.

4. సాంప్రదాయ దృక్పథం సూత్రాలు లేదా నియమాలను విధానాల మరియు నిర్ణయాలను నిర్ధారించడంలో మరియు వాటిని అమలు చేయడంలో ఇతోధికమైన విలువను మరియు ప్రాముఖ్యతను నెలకొల్పుతుంది. నియమాలు లేదా సూత్రాల అమలులో ఏమి జరుగుతున్నది లేదా జరగాలి అనే విషయాలు మాత్రమే ముఖ్యం.

5. ప్రామాణిక దృక్పథం ద్వారా ఏమి జరిగింది లేదా ఏమి జరగాలి మరియు ఎలా జరగాలి అనే అంశాల మధ్య సమతుల్యత లేదా సయోధ్య స్థాపించబడుతుంది. రాజ్యం, యంత్రాంగం పనితీరులో మరియు నిర్ణయీకరణ ప్రక్రియలలో ఎటువంటి పక్షపాతాన్నైనా, విభేదాన్నైనా ఈ దృక్పథం పక్కకు పెడుతుంది.

6. అధికార యంత్రాంగం సాధారణం సంక్షేమ లక్ష్యాలను సాధించడంలో ఏం చేయాలి లేదా ఎలా చేయలి అనే అంశాలలో నిర్లక్ష్యం చేయవద్దని ఈ దృక్పథం చెబుతుంది. సమతౌల్యం అనేది నిలకడగా ఉండేదికాదు, ఒక దశ నుండి మరొక దశకు జరుగుతాయి.

7. ప్రామాణిక దృక్పథం ప్రకారం ఏ అంశమయిన పూర్తిగా నిర్ధారింపబడదు లేదా స్థాపించబడదు. నార్మేటివ్ ప్రకారం నియమాలు, సూత్రాలు, విలువలు సాధారణంగా వాదించినప్పటికీ, శాశ్వతం అనే పదాన్ని తీవ్రంగా పరిగణించవలిసిన అవసరం లేదని స్కాలర్‌ల అభిప్రాయం.

8. నిబంధనలు, విలువలు ఎప్పుడూ మార్పుకు లోబడి ఉంటాయని మరియు బాధ్యతాయుతమైన అధికారి ఎల్లప్పుడూ

ఈ మార్పును పరిగణనలోకి తీసుకోవాలి మరియు తదనుగుణంగా వ్యవహరించాలి. పై అంశాలు మార్పులకు అనుగాకంగా వ్యవహరించాలి.

## 2.5 ప్రామాణిక దృక్పథం (నార్మేటివ్ అప్రోచ్, రకాలు)

ప్రామాణిక దృక్పథం విలువల ఆధారితమైనది, అలాగే రాజనీతి అధ్యయనానికి విలువలు చేర్చడం పై దృష్టి పెడుతుంది. నార్మేటివ్ దృక్పథాన్ని అనుసరించే వారి రాజకీయ శాస్త్ర అధ్యయనం కేవలం వాస్తవాలపై మాత్రమే ఆధారపడి ఉండకూడదు. ఎందుకంటే వాస్తవాలు మరియు విలువలు ఒకదానితో ఒకటి దగ్గరి సంబంధాన్ని కలిగి ఉంటాయి. గ్రీకు రాజనీతి తత్వవేత్త కాలంనుంచి (ప్లేటో, అరిస్టాటిల్‌లు) నేటివరకు రాజనీతిశాస్త్ర అధ్యయనంలో విరివిగా ఉపయోగిస్తున్న దృక్పథంగా చెప్పవచ్చు. నార్మేటివ్ లేదా ప్రామాణిక దృక్పథాన్ని ఈ క్రింది విధంగా అద్యయనం చేయవచ్చు అవి (1) తాత్విక పద్దతి లేదా దృక్పథం (2) చారిత్రక దృక్పధం లేదా పద్దతి (3) లీగల్ (న్యాయపరమైన) దృక్పథం లేదా పద్ధతి (4) సంస్థాగత దృక్పథం లేదా పద్దతి

**2.5.1 తాత్విక దృక్పథం** (Philosophical Approach) : సాంప్రదాయ లేదా ప్రామాణిక కాలంలో రాజకీయాల అధ్యయనం నియమాలు లేదా సూత్రాలను నిగమన పద్దతిని అనుసరించి వివరిస్తుంది. ఇది సాధారణ అంశాలనుండి వివిధ అంశాలపై నిర్దిష్టమైన ముగింపులను ప్రతిపాదిస్తుంది.

ఈ దృక్పథం ప్రభుత్వం యొక్క సరైన రూపం మరియు బాధ్యతలను రాజకీయ స్వభావంగా ఊహించింది. విలువలపై అధిక ప్రాధాన్యతను మరియు ఆసక్తిని కనబరుస్తుంది. తాత్విక పద్ధతి, నైతిక మరియు హేతుబద్ధమైన ప్రమాణాలకు ప్రాముఖ్యతనిస్తుంది. రాజకీయ దృగ్విషయాలను వ్యాఖ్యానించడానికి విలువలు అనేవి ఆహ్వానించ తగ్గవి మరియు తప్పనిసరి అయినవి అని తాత్విక దృక్పథం నమ్ముతుంది. తాత్విక రాజనీతి తత్వవేత్తలు విలువలను సమర్థిస్తూ న్యాయం స్వేచ్ఛ మరియు బాధ్యతల, యొక్క సయోధ్యతో అధ్యయనం చేశారు. ఉదాహరణకు ప్లేటో తన ఆదర్శ రాజ్యం గురించి రిపబ్లిక్ గ్రంథంలో న్యాయం అనే ప్రశ్నను చర్చించాడు. ప్లేటో, అరిస్టాటిల్, బెంథామ్ మరియు హెగెల్ వంటి రాజనీతి పండితులు రాజకీయ సమూహం యొక్క విశ్లేషణను నైతిక ఆధారిత మరియు నైతిక ప్రయోజనం ప్రాతిపదికగా వివరించారు. అందుకే తాత్వికత ప్రాతిపదికగా గల యుగం న్యాయం, స్వేచ్ఛ మరియు ఆనందం వంటి విలువల ప్రాతిపదికగా సాధారణ ప్రమాణాలను నెలకొల్పింది -

సమాజంలో కొనసాగుతున్న సంస్థలు, చట్టాలు మరియు విధానాల యొక్క క్లిష్టమైన మూల్యాంకనాల ద్వారా తప్పు మరియు ఒప్పు ప్రమాణాలను (మంచి - చెడు) నెలకొల్పడం లక్ష్యంగా తాత్విక విధానం పెట్టుకుంది. నిజాన్ని చేరుకోవడానికి హేతువు మార్గాన్ని ఉపయోగించడానికి ఈ దృక్పథం ప్రయత్నిస్తుంది. వెర్నాన్ వ్యాన్ డైక్ ప్రకారం తాత్విక చింతన యొక్క లక్ష్యం ఇక్కడ మంచి, ఉత్తమ, న్యాయ ప్రమాణాలను రాజకీయ సంస్థల మరియు ప్రవర్తనల అంచనాలలో నెలకొనేలా ప్రయత్నించడం. ఈ దృక్పథం యొక్క థీమ్‌లు నైతికతకు సంబంధించినవి, అవి శాస్త్రీయ పరీక్షకు లోబడి పనిచేయలేవు.

తాత్విక దృక్పథం లియో స్ట్రాస్ ద్వారా పునరుద్ధరింపబడింది. ఈ దృక్పథం యుగయుగాలుగా రాజకీయ దృక్పధానికి చాలా ఉపయోగపడింది. ఇప్పటికీ ఈ దృక్పథం చూపిన విలువలే చాలా మార్గదర్శకంగా ఉన్నాయి. తత్వశాస్త్ర సిద్ధాంతం లేకుండా రాజకీయ సిద్దాంతం ఉనికిని ఆశించదు. భవిషత్తు మీద దృష్టి లేకుండా వర్తమానం నిలబడదు. గతం పునాది సరిగ్గా ఉంటేనే వర్తమానం కొనసాగుతుంది. రాజకీయ సిద్ధాంతం ఒక తత్వశాస్త్రం ఎందుకంటే వివిధ విషయాల స్వభావాన్ని తెలుసుకోవడమేకాదు, ఆవిషయాలు ఎందుకు ఉన్నాయో వివరించడానికి ప్రయత్నిస్తుంది. ఒక వ్యక్తి యొక్క చర్యను లేదా ఆలోచనను దానికి మూల్యాంకనం చేయడం ద్వారా మాత్రమే అర్థంచేసుకోవచ్చు. మూల్యాంకనం అనేది అవగాహనలో ఒక భాగం.

తత్వశాస్త్రంవలె రాజకీయ సిద్ధాంతం కూడ రాజకీయ విషయాల యొక్క స్వభావాన్ని గురించిన అభిప్రాయాలు/ ఊహలను రాజకీయ జ్ఞానం ద్వారా రాజకీయ విషయాలను భర్తీ చేస్తుందని స్ట్రాస్ అభిప్రాయం. ప్రతిరాజకీయ తత్వవేత్త ఒక ఉపాధ్యాయుడిగాత తన హక్కులో భాగంగా ఉంటూ, ప్రకటిస్తూ, భోదిస్తూ తనను తాను ఒప్పించుకోవాలి. అందుకే ప్రొఫెసర్ వర్మ ప్రకారం అంగీకార వస్తువు ఎల్లప్పుడూ రాజకీయ సిద్ధాంతకర్త ముందుంటుంది. అలాగే మరొక ముఖ్యమైన విషయం రాజకీయ సిద్ధాంతం వివిధ అంశాలను వివరించడమే కాకుండా, అనుకూలంగా లేదా ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది.

**తాత్విక విధానం పై గల విమర్శ :**

రాజకీయాల అధ్యయనానికి తాత్విక విధానం యొక్క అపారమైన ప్రాముఖ్యత ఉన్నప్పటికీ, విమర్శకులు దాని యోగ్యత గురించి అనేక ప్రశ్నలను లేవనెత్తారు. రాజకీయ తత్వశాస్త్రం యొక్క ప్రధాన ఆలోచనలలో ఒకటి ఆదర్శవాదం మరియు ఇది ప్లేటో యొక్క ది రిపబ్లిక్‌లో ప్రముఖమైనది. ఆదర్శవాదం చాలా మంచిదని విమర్శకులు చెబుతారు. అయితే దాని ఆచారణాత్మక అనువర్తనం తలెత్తినప్పుడు అది ఒక పురాణంగా కనిపిస్తుంది.

ఆదర్శవాదం ప్లేటోకు ఇష్టమైన సిద్ధాంతం, కాని దానికి ఆచరణాత్మక ప్రాముఖ్యత లేదు మరియు ఆదర్శవాదం ఎప్పటికీ వాస్తవికతలోకి అనువదించబడదని పూర్తిగా గ్రహించాలి. ఇది పూర్తిగా కల్పనకు సంబంధించిన విషయం. మాకియవెల్లి మరియు హబ్స్ యథాతథ స్థితికి మద్దతు ఇచ్చే ఏకైక ఉద్దేశ్యంతో రాశారు. హబ్స్ నిరంకుశ దృక్పథం మరియు వ్యక్తిత్వ వ్యతిరేక వైఖరిని మనం క్షమించలేము.

పూర్వయుగాల తాత్విక ఆలోచనా పరులు ఆచరణ సాధ్యం కాని ఆలోచనా పరులు సమాజాన్ని మార్చగల ఆలోచనలను ప్రచారం చేయాలనే ఉద్దేశ్యం వారికి లేదు. వారు ప్రజల ఇష్టం మరియు అయిష్టత, స్వేచ్ఛ కోసం వారి ప్రేమ, వారి బాధలు మరియు బాధల పట్ల ఉదాసీనంగా ఉన్నారు. మరియు వారు రోగ నిరోధక పరికరాలను అందించడంలో విఫలమయ్యారు. ఒక అకడమిక్ క్రమశిక్షణగా తాత్వికవాదం రాత్రంతా ఉంటుంది. కాని చర్య కోసం ఆచారణాత్మక మార్గదర్శిగా దీనికి ఎటువంటి ప్రాముఖ్యత లేదు.

**మూల్యాంకనం :**

ప్లేటో మరియు హెగెల్ నిస్సందేహంగా ఆచరణ సాధ్యం కాని తత్వవేత్తలు. వారి తత్వశాస్త్రం మనల్ని ఆకట్టుకోవచ్చు కానీ మనల్ని నడిపించదు. ఈ కోవలోకి రాని ఇతర తత్వవేత్తలు కూడా ఉన్నారు. ఉదాహరణకు మార్క్స్, ఎంగెల్స్, లెనిన్ తత్వాలు మనకు మార్గనిర్దేశం చేస్తాయి. మరియు సమాజాన్ని మార్చడమే లక్ష్యం. ఈ తత్వవేత్తలు సమాజాన్ని వాస్తవిక దృక్పథాన్ని తీసుకున్నారు. వారు భౌతికవాద దృక్కోణం నుండి చరిత్రను అర్థం చేసుకున్నారు. మార్క్స్, ఎంగెల్స్ మరియు మరికొందరి ఆదర్శవాదం మరియు తత్వశాస్త్రం భౌతిక ప్రపంచంతో సంబంధం కలిగి ఉన్నాయి.

పూర్వకాలాల్లోని ఆదర్శవాద తత్వవేత్తలు కొన్ని నైతిక, నైతిక మరియు ఆదర్శ విలువలను గట్టిగా సమర్ధించార. వాస్తవానికి ఈ విలువలు ఎప్పటికీ గ్రహించబడవ. కాని ఆదర్శం అది మనకు మార్గనిర్దేశం చేస్తంది. రాజకీయాల్లో ప్లేటో యొక్క ఆదర్శవాద తత్వశాస్త్రం యొక్క శాశ్వతమైన విలువ నైతికత మరియు ఆదర్శవాదం నుండి విడాకులు తీసుకోబడలేదు.

నిర్దిష్ట తత్వవేత్తల తాత్విక ఆలోచనలు నేపథ్యంలో నిర్ణయించబడతాయి. సమకాలీన సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ పరిస్థితులు మాకియవెల్లి రాయల్‌కు మద్దతు ఇచ్చాడ. ఇటలీ ఏకీకరణ కోసం సంపూర్ణవాదం, హాబ్స్ ఇంగ్లండ్‌ను రుగ్మత నుండి కాపాడాలని కోరుకున్నాడు మరియు అతని కాలంలో బ్రిటిష్ సొసైటీని చుట్టుముట్టిన వీరంతా గొప్ప దేశభక్తులు. నాగరికత, కళలు మరియు సాహిత్యం పురోగతిలో మనిషి సమాజం నుండి దూరం కావటం మరియు స్వేచ్ఛను కోల్పోవడాన్ని

రూసో సహించలేకపోయాడు. తనకి రాష్ట్రం ఒక ప్రజానైతిక వ్యక్తి, దీని ప్రధాన విధి స్వేచ్ఛ మరియు నైతికతను నిర్ధారించడం అలాగే ప్రజలను సంస్కరించడం. రాజకీయాల అధ్యయనానికి సంబంధించిన తాత్విక విధానం రాజకీయాలక సంబంధించిన ఈ అంశాలపై వెలుగునిస్తుంది.

నైతిక విలువల క్షీణత మరియు విపరీతమైన అవినీతి విశిష్ట లక్షణాలు 21వ శతాబ్దపు ఆవరణలో ఉన్న సమాజం, వీటి నుంచి రాజకీయాలకు విముక్తి కల్పించాలంటే ప్లేటో చాలా కాలం క్రితం మాట్లాడిన నైతిక విలువలు మరియు ఆదర్శవాదాన్ని పునరుద్ధరించడానికి మనం ప్రయత్నించాలి. మేము ఒక తత్వవేత్త రాజ గురించి ఆలోచించడం లేదు. కాని మనం ఒక నిజాయితీ గల సమర్థుడైన, నైతిక మరియు ఆదర్శవంతమైన పాలకుడి గురించి ఆలోచించాలి. అతను ప్రధానమంత్రి లేదా అధ్యక్షుడు ప్లేటో యొక్క ప్రధాన ఆందోళన న్యాయం మరియు ఆదర్శవంతమైన రాష్ట్రం. మార్క్స్ శ్రమజీవుల విముక్తి గురించి మాట్లాడాడు. ద్రవ్యరాశి ఇవన్నీ ఆదర్శవాదం యొక్క మూలకాలను ఏర్పరుస్తాయి. మరియు మనం వాటిని చాలా తక్కువగా పరిగణించలేము. భారతరాజ్యాంగ పీఠికలో న్యాయం అనే పదం ఉంది. సంక్షేమ రాజ్యం యొక్క ఉద్దేశ్యం విముక్తిని నిర్ధారించడం. లాక్ యొక్క ఉదారవాదం కనిపిస్తుంది. మరియు మళ్లీ కనిపిస్తుంది. అతని రాజ్యాంగవాదానికి బ్రిటీష్ మరియు భారతీయ వ్యవస్థలలో ముఖ్యమైన స్థానం ఉంది. రాజకీయాల అధ్యయనానికి తాత్విక విధానం యొక్క మా విశ్లేషణలో మనం ఈ అంవాలను గుర్తుంచుకోవాలి.

**2.5.2 చారిత్రక దృక్పథం :**

చారిత్రక కారకాలైన వయస్సు, ప్రదేశం, పరిస్థితులు వంటి అంశాల ద్వారా రాజకీయ దృగ్విషయాలను మరింత సమగ్రంగా అర్థం చేసుకోవచ్చునని చారిత్రక దృక్పథం నమ్ముతుంది. మాకియవెల్లి, సబీన్ మరియు డాన్నింగ్ వంటివారు రాజకీయాలు మరియు చరిత్ర, సంక్లిష్టమైన సంబంధం కలిగి ఉంటాయని పేర్కొంటూ, రాజకీయాల అద్యయనం ఎల్లప్పుడూ, చారిత్రక దృష్టి కోణాన్ని కలిగి ఉండాలన్నారు. జార్జ్. హెచ్. సబీన్ వ్రాసిన ఎ హిస్టరీ ఆఫ్ పొలిటికల్ థియరీ, రాజకీయ రంగంలో చారిత్రక విధానానికి ఉత్తమ ఉదాహరణగా చెప్పవచ్చు. రాజకీయ తత్వవేత్తైన ప్లేటో, అరిగేటిల్, హాబ్స్, లాక్, రూసో, బెంథామ్, మిల్, హెగెల్ లేదా మార్క్ వంటి వారు లేవనెత్తిన ప్రశ్నలకు ఉత్తమ ఉదాహరణలుగా ఈ క్రింది వాటిని చెప్పవచ్చు. రాజ్యం ద్వారా ఏ ఏ ఆదర్శాలను సాధించాలని కోరుతున్నారు, సేత్వచ్ఛ మరియు సమానత్వం యొక్క అర్థం ఏమిటి, రాజకీయ బాధ్యతల యొక్క మార్గాలు మరియు పరిమితులు ఏమిటి వంటి ప్రశ్నలు ఉన్నాయి.

జార్జ్ సబీన్ వంటి ముఖ్య పండితులచే సమర్థించబడిన చారితక దృక్పథం, చరిత్ర అంతా రాజకీయ సిద్ధాంతం కాదు, అలాగే రాజకీయ సిద్దాంతం అంతా చరిత్ర కాదు. చరిత్రలేని రాజకీయ సిద్దాంతం పునాదులు లేని నిర్మాణ ప్రాకారం వంటిది . రాజకీయాలను అధ్యయనం చేయడం మరియు విశ్లేశించడం ద్వారా రాజకీయ దిశ మరియు ప్రవర్తన యొక్క నిర్దిష్ట మార్గాలను తెలుసుకోవచ్చు. కాబట్టి రాజకీయాలను అధ్యయనం చేయడం అనేది తప్పనిసరిగా చారిత్రకంగా ఉండాలి. చరిత్ర అనేది చనిపోయిన మరియు దహనం చేయబడిన కథ కంటే గొప్పదని మనం తెలుసుకోవాలి . చరిత్ర అనేది అనుభవం మరియు జ్ఞానం యొక్క నిక్షిప్త నిధి సాదించిన విజయాలు ఏమిటి మరియు కోల్పోయిన అంశాలు లేదా విషయాలు ఏమిటి అనేది తెలిసి ఉండాలి. ప్రొఫెసర్ L.S. రాథోల్ చెప్పినట్లు "మానవ జాతి యొక్క శాశ్వత పురోగతిలో సమకాలీనత అనేది శాశ్వత ప్రాతిపదకమైన మరియు బోధించే అంశాల్లో విడదీయరాని అనుబంధాన్ని కలిగి ఉంది. చరిత్రను విస్మరించే రాజకీయ సిద్ధాంతం తన ఆనందాన్ని (ఉన్నతిని) తిరిగి పొందలేదని రాథోర్ హెచ్చారించాడు.

చారిత్రక దృక్పథం తాను కోల్పోయిన విలువ గురించి ఆలోచించదు. ప్రకృతిలో రాజ్యం ఏర్పాటు దైవిక సృష్టి లేదా సామాజిక ఒప్పందం ఫలితంగా ఏర్పడిందని ఇప్పుడు ఎవరూ విచారించడం లేదు. చరిత్ర ఏ ప్రాముఖ్యత కలిగి ఉందో, అటువంటి దానిని రాజకీయ సిద్ధాంతం ఆదరించడానికి భావితరాలకు ఉపయోగపడుతుంది. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం,

బాధ్యత వంటి భావనలు కాలానుగుణంగా పరిణామం చెంది, రాజకీయ దృక్పథం చేత మార్పులు చేయబడి, భవిష్యత్తులో కూడా కొనసాగుతాయి. నిజానికి చరిత్ర పునరావృతం కాదు. చాలా అరుదుగా పునరావృతం జరుగుతుంది. కాని దానిని పట్టించుకోదు. సీలే చాలా క్రితం చెప్పినట్లు మూలాలు లేకుండా పండ్లు లేవు. ఈ అంశాన్ని చరిత్ర ద్వారా రాజకీయ సిద్ధాంతం వివరిస్తుంది. ప్లేటో కమ్యూనిజాన్ని, మార్క్స్ కమ్యూనిజాన్ని వారి కాలాల చరిత్రను బట్టి అర్థం చేసుకోవచ్చు. అందుకే చరిత్ర రాజకీయ ఆకృతిని రూపొందిస్తుంది. అలాగే పునర్నిర్మిస్తుంది. అలాంటప్పుడు ఒక రాజ్య సిద్ధాంతాల సిద్ధాంతం దాని చారిత్రక పునాదులను ఎలా విస్మరించగలదు. ఇక్కడ సబైన్ వ్రాసిన గొప్ప రాజకీయ సిద్ధాంతం ప్రస్తుత పరిస్థితిని గురించిన ఒక విశ్లేషణ మరియు భిన్నమైన పరిస్థితుల కోసం సూచినాత్మకత ఇక్కడ వర్తిస్తుంది.

కార్ల్ పాప్పర్ ఈ వాదాన్ని 'చారిత్రక వాదం'గా అభివర్ణించారు. ఈయన చారిత్రక వాదాన్ని ముఖ్యంగా మార్క్సిజంను విమర్శిస్తూ కోరుకున్నదానిని సాధించడానికి బలవంతం చేస్తూ, వాస్తవికతను సాధిచడానికి నిరంకుశ పద్ధతులను ఎంచుకుంటుంది. మరికొంత మంది విమర్శకారులు గత యుగాల ఆలోచనలను సమకాలీన ఆలోచలను మరియు భావనల పరంగా అర్థం చేసుకోవడం సాధ్యం కాదని విమర్శించారు. అంతేకాకుండా, ప్రస్తుత ప్రపంచంలోని సమకాలీన ఆలోచనలు మరియు సంక్షోభాలను పరిష్కరించడానికి గతంలోని ఆలోచనాపరుల గ్రహణశక్తి యొక్క పరిధి దాటి భావనలు ఉన్నాయి. ఈ విధమైన విద్యను చారిత్రక దృక్పథంపై గల ఈ విధమైన విమర్శ ప్రవర్తనా దృక్పథం అభివృద్ధి పురోగమించడానికి తోడ్పడింది.

### 2.5.3 న్యాయపరమైన దృక్పథం (Legal approach) :

రాజకీయాలను చట్టపరంగా అర్థంచేసుకునే ప్రయత్నాన్ని చేసేది న్యాయ దృకృథం. చట్టపరమైన మరియు రాజ్యాంగ పరమైన నిర్మాణ చట్రంలో ప్రభుత్వ రంగాలు వాటి విధులను మరియు అధికారాలను, అలాగే చట్టపరంగా చెల్లుబాటుకావడానికి వారు అనుసరించే ప్రక్రియను వంటి అంశాలపై ఈ దృక్పథం దృష్టి పెడుతుంది.

**న్యాయదృక్పథం :**

భారత రాజకీయాలకు చట్టపరమైన విధానం భాగంగా రాజ్యాంగంలోని వివిధ నిబంధనల యొక్క చట్టపరమైన చిక్కులను విశ్లేషించడానికి కొనసాగుతుంది. బారత సుప్రీంకోర్టు నిర్ణయాల ద్వారా అలాగే చట్టపరమైన ప్రముఖుల అభిప్రాయాలు ఏర్పాటు ప్రక్రియ మరియు చట్టపరమైన స్థితి ద్వారా డాక్యుమెంట్ చేయబడింది. భారత ప్లామెంటు ఉభయ సభలు మరియు రాష్ట్ర శాసనసభలు, ఎన్నికల ప్రక్రియ లేదా నియామకం, రాష్ట్రపతి, ప్రధానమంత్రి, గవర్నర్లు, ముఖ్యమంత్రులు, కేంద్ర మరియు రాష్ట్ర మంత్రివర్గాల అధికారాలు మరియు స్థానం మొదలైనవి. భారత సర్వోన్నత న్యాయస్థానం యొక్క పాత్ర మరియు అధికారాలు మరియు ఉన్నత న్యాయస్థానాలు, ఫెడరల్ సెటప్ యొక్క పూర్తి చట్టపరమైన చిక్కులు, ప్రాథమిక హక్కులు మరియు రాష్ట్ర విధాన నిర్దేశక సూత్రాల స్థానం మొదలైనవి. అదే విధంగా, అంతర్జాతీయ రాజకీయాలకు చట్టపరమైన విధానం అంతర్జాతీయ చట్టం యొక్క అవసరాల పరంగా ఎక్కవ విశ్లేషించడానికి మొగ్గు చూపుతుంది.

చట్టపరమైన అధికారిక ఫ్రేమ్‌వర్క్ వెలుపల పనిచేసే సంక్లిష్టమైన రాజకీయ శక్తులు, ప్రక్రియల మరియు ప్రవర్తనను అర్థం చేసుకోవడంలో చట్టపరమైన విధానం సరిపోదని నిరూపించవచ్చు. అయినప్పటికీ ఇది పూర్తిగా ముఖ్యమైనది కాదు. వెర్నాన్ వాన్ డైక్ సరిగ్గా గమనించినట్లు.

చట్టపరమైన విధానాన్ని కూడా కించపరచకూడదు. అన్నింటికంటే ప్రతిస్థాయిలో రాజకీయ చర్య యొక్క విధానాలు మరియు పదార్థం రెండూ తరచుగా చట్టం ద్వారా నియంత్రించబడతాయి. దేశీయ మరియు అంతర్జాతీయ రాజకీయాల రంగంలో ఇచ్చిన ఆకస్మిక పరిస్థితుల్లో తీసుకోవలసిన చర్యను చట్టం తరచుగా నిర్దేశిస్తుంది. ఇది చర్యను నిషేధిస్తుంది లేదా అనుమతించదగిన చర్య యొక్క పరిమితులను కూడా నిర్ధారిస్తుంది(రాజకీయ శాస్త్రం ఒక తాత్విక విశ్లేషణ : 1960)

అంతేకాకుండా ప్రభావవంతంగా మరియు స్థిరంగా మారడానికి ప్రతి రాజకీయ ప్రక్రియ తప్పనిసరిగా చట్టపరమైన

నిబంధనలతో ముగుస్తుంది. అది వలసరాజ్యంలో ఉన్న దేశంలో స్వాతంత్ర్య ఉద్యమం అయినా లేదా పౌర హక్కుల కోసం ఆందోళన అయినా లేదా సమాజంలోని ఏ వర్గానికి అయినా కొన్ని రాయితీలు, అంతేకాకుండా, రాజకీయాలను అర్థం చేసుకోవడంలో పరిమిత ఉపయోగం ఉన్నప్పటికీ రాజ్యాంగ చట్టం మరియు అంతర్జాతీయ చట్టం మొదలైన వాటి అధ్యయనం కీలకపాత్ర పోషిస్తుంది. దాదాపు ప్రతి దేశం యొక్క సామాజిక మరియు రాజకీయ జీవితంలో ముఖ్యపాత్ర వహిస్తుంది.

ఉదాహరణకు, భారత రాజకీయాలకు న్యాయ దృక్పథాన్ని అనువర్తింప చేసినట్లయితే రాజ్యాంగం లోని వివిధ నిబంధనల యొక్క చట్టపరమైన చిక్కులను భారత సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యానాల ద్వారా, విశ్లేషణల ద్వారా వాటిని అర్థం చేసుకోవచ్చు. వాటిలో లోకసభ మరియు రాజ్య సభ, రాష్ట్ర శాసన సభలు, ఎన్నికల ప్రక్రియ, రాష్ట్రపతి అధికారాలు మరియు విధులు వంటి అంశాల చట్టపరమైన ఏర్పాట్లు మరియు స్థానాలను గురించి అవగాహన చేసుకోవచ్చు. చట్టపరమైన నిర్మాణ క్రమానికి దాని పరిధికి వెలుపల పనిచేసే రాజకీయ మిశ్రమ శక్తులు, ప్రక్రియలు మరియు ప్రవర్తనలు అధ్యయనం చేయడానికి న్యాయ దృక్పథం ఒక్కటే సరిపోదని చెప్పవచ్చు. అందుకే ఎక్కువ ప్రాముఖ్యత గలది కాదు. రాజ్యాంగ శాసనం మరియు అంతర్జాతీయ శాసనాల అధ్యయనాలు జరుగుతున్నప్పటికీ రాజకీయాలను అవగాహన చేసుకోవడంలో పరిమితమైన పాత్రను కలిగి ఉన్నప్పటికీ ప్రతి దేశంలోని సామాజిక రాజకీయ జీవితాల్లో మరియు న్యాయ దృక్పథం ముఖ్యమైన పాత్రను కలిగి ఉందని చెప్పవచ్చు.

**2.5.4 సంస్థాగత దృక్పథం :**

సంస్థాగత దృక్పథం చట్టపరమైన దృక్పథంతో దగ్గరి సంబంధాన్ని కలిగి ఉన్నప్పటికీ ఇది భిన్నమైనది. తసంస్థాగత దృక్పథం రాజనీతి శాస్త్రం యొక్క అద్యయనాన్ని మరియు రాజకీయ సంస్థలను సమగ్ర పరిశోధనల ద్వారా ఒక క్రమ పద్దతిలో అధ్యయనం చేస్తుంది. రాజకీయ దృక్పథాల అధ్యయనంలో చాలా ప్రాచీనమైనప్పటికీ, రాజ్యం మరియు ప్రభుత్వాల అధ్యయానికి దృక్పథాన్ని పరిమితం చేశారు. (అరిస్టాటిల్ కాలం నండి ఈ దృక్పథం యొక్క ప్రత్యేక లక్షణం తత్వశాస్త్రం, చరిత్ర మరియు న్యాయ శాస్త్రాల వలె వివిధ అంశాలను అధ్యయనం చేయదు. అందువల్లనే ఈ దృక్పథం రాజనీతి శాస్త్రాన్ని ఒక స్వతంత్ర మరియు ప్రత్యేకమైన వ్యవస్థీకృత అధ్యయనాలను చేపడుతుంది. రాజకీయాలను అధ్యయనం చేయడంలో ఈ దృక్పథం రాజ్యానికి మౌలికమైన హెూదా ఇస్తూ, దాని ప్రతినిధి అయిన ప్రభుత్వం మరియు ప్రభుత్వ అంగాలైన శాసనసభ, కార్యనిర్వాహక శాఖ, న్యాయ శాఖ మరియు ఉద్యోగి స్వామ్య సంస్థలను కూడా రాజ్యానికి సన్నిహితమైన సంస్థలుగా భావిస్తూ పరిశీలిస్తుంది. ఇంకా అనేక సంస్థలైన రాజకీయ పార్టీలు, ట్రేడ్ యూనియన్లు, ప్రభుత్వేతర సంస్థలు, విద్యా సంస్థలు, మత మరియు సాంస్కృతిక సంస్థలు వంటివి అన్నీ పరిశోధన అభ్యర్థులు సంస్థాగతంగా అధ్యయనం చేయడం వల్ల రాజకీయ ప్రక్రియలపై కొంత ప్రభావం ఉంటుంది. ఈ సందర్భంలో మనం ముందుగా వాస్తవంగా సంస్థ అంటే ఏమిటో తెలుసుకోవాలి. సంస్థ అనగా స్థాపించబడిన లేదా వ్యవస్థీకృతమైన సమాజంగా స్థూలంగా పేర్కొనవచ్చు. ఒక వ్యవస్థ, కార్పోరేషన్ లేదా సమాజ స్వభావాన్ని ప్రభావితం చేస్తూ ఏర్పాట చేయబడిన ప్రత్యేక సమూహంగా చెప్పవచ్చు. స్వచ్ఛంద సంస్థ, స్పోర్ట్స్ క్లబ్ లేదా సాహిత్య సంఘం కూడా సంస్థలుగా చెప్పవచ్చు. వెర్నాన్ వాన్ డైక్ మాటల్లో చెప్పాలంటే సంస్థ అనగా నిరంతరంగా కొనసాగే కార్యకలాపాల వ్యవస్థ మరియు అంచనాలు లేదా ఏదైనా స్థిరమైన సమూహం యొక్క ప్రవర్తన. అలాగే మనం రాజకీ సంస్థ నిర్వచనం కోసం ప్రత్యేకంగా చూసినట్లయితే రాజకీయ సంస్థ అనేది ఆర్థిక మరియు సామాజిక సంస్థలకు సంబంధించిన వ్యవతస్థలను అమలు పరుస్తూ మరియు ప్రభుత్వ విధానాలను తయారుచేసే అంశంగా చెప్పవచ్చు.

రాజనీతి శాస్త్ర అధ్యయనంలో సంస్థాగత దృక్పథం ప్రభుత్వం, దాని నిర్మాణాలు మరియు అది పనిచేయడానికి అవసరమైన నియమాల విభాగం మరియు ప్రభుత్వాంగాల పనితీరును క్షుణ్ణంగా పరిశీలన వంటి అంశాల అధ్యయనాన్ని సూచిస్తుంది. అంతేగాకుండా రాజకీయ పార్టీలు, వాటి నిర్మాణం, రాజకీయ ప్రక్రియలతో సంబంధం కలిగి ఉన్న సిద్ధాంతాలు

మరియు వాటి పనితీరు సంస్థాగత సమిక్ష వంటి విషయాలు సంస్థాగత విధానంలో భాగం. సారూప్య రాజకీయ సంస్థలైన ట్రేడ్ యూనియన్లను, సివిల్ సొసైటి సంస్థలను కూడా అధ్యయనం చేయడం దీనిలో ఒక భాగం. అలాగే అన్ని రకాల ప్రభుత్వాల అధ్యయనం మరియు ప్రభుత్వ స్థాయిలైన కేంద్ర, రాష్ట్ర మరియు స్థానిక సంస్థలను కూడా సంస్థాగత విధానం విశ్లేషిస్తుంది. ఇది ముఖ్యంగా ఎక్కువ లేదా తక్కువ విలువల స్థాయి గురించి కాకుండా, రాజకీయ సంస్థలకు సంబంధించిన వాస్తవాలను పరిశీలిస్తుంది. ఈ లక్షణమే ఈ దృక్పథానికి ఆధునిక స్వభావాన్ని తెచ్చి పెట్టింది. అయినప్పటికీ రాజకీయ శాస్త్రవేత్తలు ఆధునిక దృక్పథాల్లో చేర్చడానికి ఒప్పుకోలేదు. అంతేకాక ఈ దృక్పథానికి సంబంధించిన పరిమితలు లేదా లోపాలను ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1. సంస్థాగత దృక్పథం రాజకీయ సంస్థలపై ప్రత్యేకంగా దృష్టిసారించడం వలన, రాజకీయ ప్రక్రియలలో ప్రాథమిక కారకం అయిన పౌరుడిని పాత్ర పూర్తిగా తగ్గించబడింది. తద్వారా పౌరుని ఓటింగ్ ప్రవర్తన మరియు రాజకీయ ప్రాధాన్య రాజకీయాలను అధ్యయనం చేసే సంస్థాగత రాజనీతి శాస్త్రవేత్తలు విడిచిపెట్టినట్లయింది.

2. అంతర్జాతీయ రాజకీయాల అధ్యయనంలో సంస్థాగతవాదులు, వారి అనుచరులు ఈ దృక్పథాన్ని కేవలం UNO మరియు దాని యొక్క సంస్థల అంతర్జాతీయ రాజకీయ సంస్థల అధ్యయనానికే పరిమితం చేశారు. విదేశాంగ విధానం, దౌత్యపరమైన మరియు అంతర్జాతీయ న్యాయం వంటి అంతర్జాతీయ రాజకీయ అంశాలను పూర్తిగా ఈ దృక్పథం విస్మరించింది.

3. సంస్థాగత దృక్పథం కేవలం అప్పటికీ స్థాపించబడిన రాజకీయ సంస్థల అధ్యయనానికే పరిమితమై , ఇతర రాజకీయ దృగ్విషయాలపైన హింస, రాజకీయ ఉద్యమాలు, ఆందోళనలు, యుద్ధాలు విప్లవం మరియు దాని వలన కల్గిన శాపాలు, ఉగ్రవాదం వంటి రాజకీయాలను ప్రభావితం చేసే అంశాలను ఈ దృక్పథం పూర్తిగా విడిచిపెట్టింది. చివరగా మరొక పరిమితి ఏమిటంటే అన్ని రాజ్యాల రాజకీయాలను ప్రభావితం చేసే లాంఛన ప్రాయం కాని సంస్థల స్థానం మరియు ప్రాముఖ్యతను పూర్తిగా విస్మరించింది.

## 2.6 ప్రామాణికత దృక్పథం ప్రాముఖ్యత :

1. ప్రమాణాత్మక దృక్పథం విలువలను జోడించిన విధానం. సమాజంలో ఉండాల్సిన విలువలు, ఆలోచనలు, ప్రమాణాలు, పద్ధతలు వంటి వాటి గురించి చెబుతుంది.

2. రాజనీతి శాస్త్రవేత్త కూడా చరిత్రను ప్రామాణిక విధానంలో అధ్యయనం చేస్తాడు.

3. ఈ విధానం యొక్క మద్దతుదారులలో పురాతన కాలం మొదలుకొని నేటి వరకు ఉన్న ఆధునిక రాజకీయ శాస్త్రవేత్తలు ఉన్నారు కాబట్టి ప్రామాణిక దృక్పథాన్ని అత్యంత సుదీర్ఘమైనదిగా చెప్పవచ్చు.

4. శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలు, రాజకీయ పార్టీలు ఆసక్తి సమూహాల మధ్య అనుసంధానం ఏర్పడటానికి ప్రామాణిక దృక్పథం యొక్క సూత్రాల, విలువలు తోడ్పడతాయి.

5. రాజనీతి సిద్ధాంతాలలో వివిధ అంశాలపై చర్చలకు, వాదాలకు ఈ దృక్పథం అవకాశం కల్పిస్తుంది.

6. ప్రమాణాత్మక దృక్పథం చెప్పిన లేదా పేర్కొన్న అంశాలకు సమాజంలో చాలా మంది నుంచి లేక అనేక మంది నుంచి ఆదరణ, మద్దతు లభించింది.

## 2.7 ప్రమాణిక దృక్పథం - పరిమితుల / విమర్శ

1. ప్రామాణిక వాదుల ఆలోచనలు, భావనలను ప్రస్తుత యుగాల పరంగా అర్థం చేసుకోవడం సాధ్యం కాదని నార్మేటివ్ విధానం యొక్క విమర్శకులు పేర్కొన్నారు.

2. వాస్తవ సమాచారానికి మరియు గణాంకాలకు ఈ దృక్పథంలో చోటు లేదు.

3. ప్రమాణాలు, శాస్త్రీయత కంటే ఎక్కువ పురాతన అంశాలకు ప్రాధాన్యతనిస్తుంది.

4. ఈ దృక్పథం సైకాలజీ, ఆంత్రోపాలజీ, జియోగ్రఫి మరియు సోషియాలజీ వంటి అంశాల అధ్యయనం తక్కువ. కొన్ని వాటిని అధ్యయనం చేయదు మరియు సాధ్యం కాదు. కాబట్టి అంతర్ శాస్త్రాల అధ్యయనానికి ఈ దృక్పథం ద్వారా తక్కువ అవకాశం ఉంటుంది.

5. వ్యక్తుల, సమూహాల, సంస్థల, సంఘాల ప్రవర్తనను పరిపూర్ణంగా అధ్యయనం చేయడం అనేది నార్మేటివ్ విధానంలో అవకాశం తక్కువగా ఉంటుంది.

6. ఈ దృక్పథం వర్తమాన మరియు భవిష్యత్ రాజకీయ వ్యవస్థను అంచనా వేయడంలో సహాయం చేయదు.

## 2.8 ప్రామాణిక దృక్పథం - ఒక పరిశీలన

ప్రామాణిక దృక్పథం విలువ ఆధారితమైనది. రాజకీయ దృగ్విషయాల అధ్యయనానికి విలువలు చేర్చడంపై దృష్టి పెడుతుంది. ఉదాహరణకు ప్లేటో మరియు హెగెల్‌లు ఇద్దరూ అనితర సాధ్యమైన గొప్ప తత్వవేత్తలని నిస్సందేహంగా చెప్పవచ్చు. వారి తత్వశాస్త్రం మనల్ని చాలా వరకు ప్రభావితం చేస్తుంది. కాని మార్గనిర్దేశం మాత్రం చేయదు. ఈ వర్గానికి / తరగతికి చెందకుండా విజ్ఞులైన ఇతర తత్వవేత్తలు కూడా ఉన్నారు. ఉదాహరణకు మార్క్స్, ఏంజిల్స్, లెనిన్‌లో బోధనలు, రచనలు మనకు మార్గనిర్దేశనం చేస్తూ, సమాజాన్ని ఎందుకు మార్చాలో కూడా తెలియజేస్తాయి. ఈ తత్వవేత్తలు సమాజాన్ని వాస్తవిక కోణంతో అర్థం చేసుకున్నారు.

ప్రాచీనకాలంలోని ఆదర్శవాద తత్వవేత్తలు కొన్ని నిర్దిష్టమైన ఆదర్శవిలువలను ధృడంగా సమర్థించారు. కాన వాస్తవ విషయం ఏమిటంటే ఈ విలువలు ఎప్పటికీ గ్రహించబడలేవు అనేది మాత్రం నిజం. ఆదర్శం అనేది ఎప్పుడూ మనకు మార్గనిర్దేశం చేస్తుంది. పాలిటిక్స్ ప్లేటో యొక్క ఆదర్శవాద తత్వశాస్త్రాన్ని నైతికత మరిఉ ఆదర్శవాదం నుండి వేరు చేయలేము.

ప్రాచీన తత్వవేత్తల తాత్విక ఆలోచనలు అప్పటి యుగాలలో వర్తిస్తాయి. సమకాలీన సామాజిక రాజకీ మరియు ఆర్థిక పరిస్థితలకు వాటిని అనువర్తింపచేయలేము. మాకియవెల్లి ఇటలీ ఏకీకరణ కోసం సంపూర్ణ వాదానికి మద్దతిచ్చాడు. హాబ్స్ బ్రిటీష్ రాయల్ సొసైటీని చుట్టుముట్టిన అక్రమమైన మరిఉ అరాచకం నుండి ఇంగ్లండ్‌ను రక్షించడం కోసం ఆదర్శాలను ప్రతిపాదించాడు.

ఈ తత్వవేత్తలందరూ గొప్ప దేశబక్తులు. నాగరికత కళలు మరియు సాహిత్యం యొక్క పురోగతితో సమాజం యొక్క పరాయీకరణ మరియు స్వేచ్ఛను కోల్పోవడాన్ని రూసో సహించలేకపోయాడు.

రాజ్యం ఒక ప్రజానైతిక సంస్థ. దీని ప్రధాన విధి, స్వేచ్ఛ మరియు నైతికతను నిర్ధారించడం. అలాగే ప్రజలను సంస్కరించడం రాజకీయాల అధ్యయనానికి సంబంధించిన తాత్విక విధానం, రాజకీయాలకు సంబంధించిన వివిధ అంశాలపై వెలుగునిస్తుంది.

నైతిక విలువల క్షీణత మరియు విపరీతమైన అవినీతి 21వ శతాబ్దపు ఆవరణలో ఉన్న సమాజం యొక్క ప్రత్యేక లక్షణాలు. రాజకీయాలను వీటి నుండి విముక్తి చేయాలంటే ప్లేటో చాలాకాలం క్రితమే మాట్లాడిన నైతిక విలువలను మరియు ఆదర్శవాదాన్ని పునరుద్ధరించడానికి ప్రయత్నించాలి. మనం తత్వవేత్త-రాజు గూర్చి గరించి ఆలోచించడం లేదు. కానీ మనం ఒక అధ్యక్షుడు లేదా ప్రధానమంత్రి అయిన నిజాయితీ గల సమర్ధుడైన నైతిక మరిఉ ఆదర్శవంతమైన పాలకుడి గురించి ఆలోచించాలి.

ప్లేటో యొక్క ప్రదాన ఆందోళన ఆదర్శవంతమైన మరియు న్యాయ ప్రసాదించే రాజ్యం ఏర్పాట. మార్క్స్ శ్రమించే ప్రజల విముక్తి గురించి మాట్లాడాడు. ఇవన్నీ ఆదర్శవాదం యొక్క మూలకాలను ఏర్పరుస్తాయి. అలాగే మనం వాటిని తక్కువగా చాలా తక్కువగ పరిగణించలేము. మన రాజ్యాంగ పీఠికలో న్యాయం అనే పదం ఉంది.

సంక్షేమ రాజ్యం యొక్క ఉద్దేశం విముక్తిని నిర్ధారించడం, జాన్‌లాక్ యొక్క ఉదారవాదం మనకు ఒకేసారి కాకుండా మళ్ళీ మళ్ళీ కనిపిస్తుంది. లాక్ యొక్క రాజ్యాంగవాదానికి బ్రిటీష్ మరియు భారతీయ వ్యవస్థలలో ముఖ్యమైన స్థానం ఉంది. రాజకీయాల అధ్యయనానికి మనం చేసే తాత్విక విధానం విశ్లేషణలో ఈ అంశాలను ఖచ్చితంగా గుర్తుంచుకోవాలి.

## 2.9 సారాంశం :

నార్మేటివ్ లేదా ప్రమాణాత్మక దృక్పథం అనేది మూల్యాంకన అంశాలకు సంబంధించినది. గ్రీకు నగర రాజ్యాలలో పుట్టిన ఈ దృక్పథం ప్లేటో రచన రిపబ్లిక్‌తో ఎక్కువగా వ్యాప్తిలోనికి వచ్చింది. మంచి, చెడు వాటి విలువలను ఆధారంగా చేసకొని ఏర్పాటు చేయబడినది. ఈ దృక్పథాన్ని అనుసరించడం వలన రాజనీతి శాస్త్రానికి పరిధి పెరిగింది. నాలుగ ముఖ్య పద్ధతుల ద్వారా ఈ దృక్పథాన్ని అధ్యయనం చేయవచ్చు. అందులో మొదటిది తాత్త్విక దృక్పథం, రెండవది చారిత్రక దృక్పథం, మూడవది న్యాయ దృక్పథం మరియు సంస్థాగత దృక్పథం. క్రీ.పూ. నుంచి నేటి వరకు అలాగే భవిష్యత్తులో కూడా కొనసాగే దృక్పథంగా ఈ విధానం తన ప్రత్యేకతను కలిగి ఉంది. విలువలు, సూత్రాలు మరియు ప్రమాణాల అన్ని సామాజిక శాస్త్రాలలో నెలకొల్పబడటానికి ఈ దృక్పథం కారణం అయింది. వ్యక్తిగత ప్రవర్తన నుండి మొదలుకొని ఐక్యరాజ్య సమితి వరకు దీనిని వర్తింపచేసకోవచ్చు.

## 2.10 మాదిరి పరీక్ష ప్రశ్నలు :

1. ప్రామాణిక దృక్పథాన్ని నిర్వచించి, దానిలోని రకాలను వివరించండి.
2. తాత్విక విధానం, నార్మేటివ్ దృక్పథానికి చాలా మేలు చేసింది. చర్చించండి.
3. చారిత్రక దృక్పథంపై ఒక వ్యాఖ్య వ్రాయుము.
4. నార్మేటివ్ దృక్పథం యొక్క ప్రయోజనాలు, పరిమితులను చర్చించండి.
5. రాజనీతి శాస్త్రంలో న్యాయ దృక్పథం ఆవశ్యకతను తెలుపుము.
6. సంస్థాగత దృక్పథంపై ఒక వ్యాఖ్య వ్రాయుము.

## 2.11 సంప్రదించిన గ్రంథాలు :


1. ఆధునిక రాజనీతి సిద్ధాంతం - యస్.పి. వరలక్ష్మి
2. ఆధునిక రాజకీయ విశ్లేషణ - రాబర్ట్ ధాల్
3. రాజనీతి శాస్త్రం ఒక తాత్విక విశ్లేషణ - వాన్ డైక్



రచయిత

**డా॥ ఆకుల సోమనర్సయ్య**

సహాయ ఆచార్యులు

కాకతీయ ప్రభుత్వ కళాశాల, హన్మకొండ

**పాఠం - 3**

# నిర్మాణాత్మకవాదం (Constructivism)

## పాఠ్య నిర్మాణం క్రమం


3.0 లక్ష్యం

3.1 పరిచయం

3.2 నిర్మాణాత్మకత %--% నిర్వచనం

3.3 నిర్మాణాత్మకత యొక్క తాత్విక పునాదులు

3.4 నిర్మాణాత్మకవాదం ఏర్పడుటకు కారకాలు

3.5 నిర్మణాత్మకవాదుల ముఖ్యమైన ఊహలు

3.5.1 సామాజిక నిర్మాణాత్మకత యొక్క వాస్తవికత

3.5.2 నిర్మాణాత్మకతపై ఆదర్శవంతమైన కారకాల ప్రభావం

3.5.3 నిర్మాణం మరియు ప్రతినిధుల భాగస్వామ్య వ్యవస్థాపన

3.5.4 అంతర్జాతీయ అరాచకం

3.6 నిర్మాణాత్మకవాదం యొక్క భిన్నమైన రూపాలు

3.6.1 ఆధునికాత్మక నిర్మణాత్మకత

3.6.2 ఆధునిక భాషాపరమైన నిర్మాణాత్మకత (లేదా) నియమ ఆధారిత నిర్మాణాత్మకత

3.6.3 రాడికల్ నిర్మాణాత్మకత

3.6.4 విమర్శనాత్మక నిర్మాణాత్మకత

3.7 ముగింపు

3.8 నమూనా పరీక్షా ప్రశ్నలు

3.9 చదువదగిన గ్రంథాలు


### 3.0 లక్ష్యం :

ఈ పాఠ్యాంశం అధ్యయనం ద్వారా అంతర్జాతీయ సంబంధాలలో నిర్మాణాత్మకవాదం గురించి అవగాహన కల్పించి, దాని తాత్విక పునాదులను వివరించడం, దానిపై గల ముఖ్యమైన ఊహలను తెలియజేయడం, విద్యార్థి నిర్మాణాత్మకవాదానికి సంబంధించిన వివిధ రకాల రూపాలను తెలుసుకొని, అంతర్జాతీయ సంబంధాలలో నిర్మాణాత్మక వాదానికి ఉన్న స్థానాన్ని లేదా ప్రాముఖ్యతను తెలుసుకుంటాడు.

## 3.1 పరిచయం :

అంతర్జాతీయ సంబంధాలలో సామాజిక నిర్మాణాత్మకత లేదా నిర్మాణాత్మకవాదం అనేది ఒక సామాజిక సిద్ధాంతం. ఈ వాదం ప్రకారం అంతర్జాతీయ సంబంధాల ముఖ్యమైన అంశాలు కేవలం భౌతిక కారకాలే కాకుండా భావజాల కారకాల ద్వారా (చారిత్రాత్మకంగా మరియు సామాజికంగా నిర్మించబడినవి) రూపొందించబడతాయి. సమిష్టిగా నిర్వహించబడే అత్యంత ముఖ్యమైన ఆలోచనాపరమైన అంశాలు, విశ్వాసాలు, ఆసక్తులు, గుర్తింపులను నిర్మిస్తాయి. కొన్ని ఇతర ప్రముఖ అంతర్జాతీయ విధానాలు మరియు సిద్ధాంతాలకు విరుద్ధంగా (అనగా వాస్తవిక మరియు హేతుబద్ధమైన ఎంపిక వంటివి) పుట్టిన లేదా ఏర్పడిన వాదమే నిర్మాణాత్మకవాదం. నిర్మాణవాదులు వ్యక్తుల గుర్తింపులు మరియు ఆసక్తులు సామాజికంగా నిర్మించబడినవిగా మరియు మార్చదగినవిగా చూస్తారు. వ్యక్తుల గుర్తింపులు స్థిరంగా ఉండవు మరియు ఖాయంగా ఊహించలేం. హేతుబద్ధమైన ఎంపికవలె నిర్మాణాత్మకవాదం అంతర్జాతీయ సంబంధాల గురించి విస్తృత మరియు నిర్దిష్టమైన అంచనాలను చేయదు. నిర్మాణాత్మకవాదం అంతర్జాతీయ రాజకీయాలను అధ్యయనం చేసే వాస్తవిక సిద్ధాంతం కాదు. అలాగే అంతర్జాతీయ సంబంధాలలోని ప్రతి ప్రధాన విధానం వలె నిర్మాణాత్మకత అనేది ఏకీకృత ఆలోచనా విధానాన్ని సూచించదు. నిర్మాణాత్మక విశ్లేషణలు సంబంధిత వ్యక్తులు మరియు వారి ఆసక్తులు, అలాగే సామాజిక నిర్మాణాల అంశాన్ని గుర్తించిన తర్వాత మాత్రమే వాస్తవిక వివరణలు లేదా అంచనాలను అందించగలవు.

## 3.2 నిర్మాణాత్మకవాదం అంటే ఏమిటి? (What is constructionism)

అలెగ్జాండర్ వెండ్ట్ నిర్మాణాత్మకవాదాన్ని ఈ క్రింది విధంగా నిర్వచించాడు. "అంతర్జాతీయ సంబంధాలలో నిర్మిత సిద్ధాంతంగా చెప్పబడే నిర్మాణాత్మకవాదం ఈ క్రింది ప్రధాన కేంద్ర అంశాలను కలిగి ఉంటుంది. (1) అంతర్జాతీయ రాజకీయ విశ్లేషణ సిద్ధాంతంలో రాజ్యాలు ప్రధానమైన కారకాలుగా ఉంటాయి. (2) అంతర్జాతీయ సంబంధాల నిర్మాణం అనేది పదార్థం కంటే సామాజిక దృక్పథం మరియు నియమాలపై ఆధారపడి ఉంటుంది. (3) అంతర్గత రాజకీయాలు లేదా మానవ స్వభావం ద్వారా వ్యక్తీకరించబడిన అంశాలకంటే రాజ్యాల గుర్తింపులు మరియు ఆసక్తులు, అభిప్రాయాల ద్వారా నిర్మించబడిన అంశాలే సామాజిక నిర్మాణాలలో భాగాలుగా ఉంటాయి.

ప్రచ్ఛన్నయుద్ధం తరువాత అంతర్జాతీయ రాజకీయాలలో నిర్మాణాత్మకవాదం అనే నూతన సిద్ధాంతం కనిపించింది. ఈ సిద్ధాంతం అంతర్జాతీయ సంబంధాల గూర్చి హేతువాదం మరియు సానుకూలవాదంల అవగాహనను ప్రతిపాదనలను సవాలు చేసింది. అంతర్జాతీయ సంబంధాల పరిస్థితులను రాజకీయ సమస్యల విశ్లేషణ చేయడంలో నిర్మాణాత్మకత తన స్వంత మార్గాన్ని కలిగి ఉంటుంది.

## 1.3 నిర్మాణాత్మకత యొక్క తాత్విక పునాదులు :

నికోలస్ ఒనుఫ్ అనే సామాజిక శాస్త్రవేత్త అంతర్జాతీయ సంబంధాల సామాజిక నిర్మిత లక్షణాన్ని నొక్కి చెప్పే సిద్ధాంతాలను వివరించడానికి 'నిర్మాణాత్మకత' అనే పదాన్ని 1989లో రూపొందించిన ఘనత పొందారు. 1980ల చివరి నుండి మరియు 1990ల ఆరంభం నుండి, అంతర్జాతీయ సంబంధాలలో నిర్మాణాత్మకత అనేది ప్రధాన ఆలోచనా విధానాలలో ఒకటిగా రూపొందింది. పీటర్ జె. కాట్జెన్ స్టైయిన్ సంపాదకత్వం వహించిన గ్రంథం 'ది కల్చర్ ఆఫ్ నేషనల్ సెక్యూరిటీలో అనేక మంది నిర్మాణాత్మకవాదుల ఆలోచనలు అభిప్రాయాలు పేర్కొన్నది.

నిర్మాణాత్మకవాదం అనేది అంతర్జాతీయ సంబంధాల్లో ఇటీవల ప్రవేశించినప్పటికీ, దాని పుట్టుకను మాత్రం జర్మన్ తత్వవేత్త ఇమ్మాన్యుయేల్ కాంట్ (1724-1824) యొక్క తాత్వికతలో గుర్తించబడింది. కాంట్ జ్ఞాన పుట్టుక అనేది ఎరుక/తెలివి (consciousness) చేత ప్రభావితం చేయబడుతుందని చెప్పి, జ్ఞాన శాస్త్రంలో నిర్మాణాత్మకవాది దృక్కోణాన్ని చెప్పి,

ఒక కొత్త ఆలోచనను ప్రవేశపెట్టాడు. కాంట్ చేత ప్రభావితం చేయబడిన నయా కాంటియన్‌లు (19 మరియు 20వ శతాబ్దం ప్రారంభానికి చెందినవారు) లక్ష్యాత్మక వ్యాఖ్యానశాస్త్రాన్ని ప్రతిపాదించి, చైతన్య తెలివి స్థితిని అర్థం చేసుకోవడంపై దృష్టి పెట్టాలని ఆ శాస్త్రం చెప్పింది. ఇదే సమయంలో అనేక మంది జర్మన్ ఆలోచనాపరులు ముందుకు వచ్చి, సహజ శాస్త్రాల వలె మానవ శాస్త్రాలు (చరిత్ర, సాహిత్యం, న్యాయం, రాజకీయాలు వంటివి) అధ్యయనం చేయకూడదన్నారు. ఈ తత్వవేత్తలందరూ సామాజిక శాస్త్రాల అధ్యయనం కోసం ప్రత్యేక పద్ధతి ఉండాలని వాదించారు. అటువంటి వారిలో ముఖ్యంగా విల్హెల్మ్ దిల్తే, ఎడ్మండ్ హుస్సర్ల్, మాక్స్‌వెబర్, ఫ్రెడరిక్ నీషేలు ప్రభావితం చేశారు. ఈ రచయితలు చేసిన చింతనాత్మక ఆలోచనలన్నీ అంతర్జాతీయ సంబంధాలలో నిర్మాణాత్మకవాదం పుట్టుకకు అపారంగా దోహదం చేశాయి. ఉదాహరణకు దిల్తే ప్రకారం మానవశాస్త్రాల యొక్క అధ్యయన అంశం మానవ మనస్సు (human mind), అది మానవ భాషలు, చర్యలు మరియు సంస్థలలో ప్రతిబింబిస్తుంది. హుస్సర్ల్ అనే తత్వవేత్త తెలివిని వర్ణించడానికి మరియు విశ్లేషించడానికి దృగ్విషయాన్ని ఒక పద్ధతిగా ప్రవేశపెట్టాడు. మాక్స్ వెబర్ నిర్మాణాత్మకవాదానికి చేసిన కృషి ఏమిటంటే, మానవ ప్రేరణను అర్థం చేసుకోవడానికి మరియు విశ్లేషించడానికి తద్వారా ఏర్పడే చర్యలను తెలుసుకోవడానికి verstehen (వెర్‌స్టెన్ - మానవ ప్రవర్తనపై సానుభూతితో కూడిన అవగాహన)ను ఒక పద్ధతిగా ప్రవేశపెట్టాడు. నీషే సామాజిక శాస్త్రాలలోని లక్ష్యత్మకత మరియు విలువల తటస్థతలను సవాలు చేశాడు. ఇతని ప్రకారం ప్రపంచాన్ని గురించి మన ఊహలు మరియు నేరారోపణలు, ప్రపంచం చేత అత్యంత ప్రభావితం చేయబడుతుంది. అందువలన, ఒక శాస్త్రవేత్త చేత కనుగొనబడిన జ్ఞానంలోని ఒక భాగం, విషయాత్మక (subjective) అంశాన్ని కాకుండా, లక్ష్యాత్మక (Objective) విశ్లేషణను మాత్రమే ఆహ్వానించాలి.

నిర్మాణత్మకత పుట్టుకకు దోహదపడిన మరొక ప్రభావయుతమైన వ్యక్తి ఆస్ట్రియన్ తత్త్వవేత్త ఆల్ఫ్రెడ్ షుట్జ్ (1899-1959) ఈయన ప్రకారం మనుషులను ముందుగా వర్గీకరించి, తర్వాత వారిని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలి. ఇంకా షుట్జ్ వాదన ఏమిటంటే ప్రజల గురించి మన జ్ఞానం మరియు విషయాలు, మనకు వారితో ఉన్న అవగాహన మరియు పరస్పర చర్యల ద్వారా అత్యంత ప్రభావితం చేయబడుతాయి. షుట్జ్ మాటల చేత ప్రభావితమైన అమెరికన్ సామాజిక శాస్త్రవేత్తలు పీటర్ లుడ్విగ్ బెర్గర్ (1929-2017) మరియు థామస్ లక్‌మాన్ (1927-2016)లు సంయుక్తంగా "సామాజిక నిర్మాణం యొక్క వాస్తవికత" (Social Construction of reality) భావనను ప్రవేశపెట్టారు. వీరి అభిప్రాయం ప్రకారం సమాజంలో ప్రజల మధ్య జరిగే పరస్పర చర్యలు, మానవ ప్రవర్తన సంస్థాగతీకరించబడుతాయి. సమాజంలో వాస్తవికత అనేది మన అనుభవాలు మరియు పరస్పర చర్యల ద్వారా ఏర్పడిన ఫలితాల మీద నిర్మించబడుతుంది. బెర్గర్ మరియు లక్‌మాన్‌లు ఈ సమయంలో The Social Construction of Reality : A Treatise in the Sociology of Knowledge (1966) అనే గ్రంథాన్ని ప్రచురించారు.

ఫ్రెంచి తత్వవేత్తల యొక్క రచనలు కూడా నిర్మాణాత్మకవాదం యొక్క పరిణామాన్ని ఎక్కువగా ప్రభావితం చేసింది ఎమైల్ డర్క్ హీమ్ ప్రకారం సామాజిక దృగ్విషయాలు పదార్థ వస్తువుల వలె (material objects) వాస్తవమైనవి మరియు అలాగే అని అధ్యయనం చేయబడాలి. నిర్మాణాత్మకవాదం అంకురోత్పత్తిని ప్రభావితం చేసిన ఇతర ముఖ్య ఫ్రెంచ్ తత్వవేత్తలలో మిచెల్ ఫాకాల్ట్ (1926-1984) మరియు జాక్వెస్ డెరిడా (1930-2004) ఉన్నారు. పోస్ట్ మాడర్నిజం ప్రతిపాదించిన ఫాకల్ట్, ఉద్దేశం చెబుతూ పూర్తికాని వాగ్దానాలు మరియు శక్తి స్వరూపాలు సమాజంలో ఆచరణలను నియంత్రిస్తాయి అని అన్నాడు. జాక్వెస్ డెరిడా ప్రతిపాదించిన 'పోస్ట్ స్ట్రక్చరలిజం' ఉద్దేశం ఏమిటంటే వాస్తవికత యొక్క ఆధిపత్య అధ్యయనాలను పునర్‌నిర్మాణం వద్ద గురిపెట్టారు.

నిర్మాణాత్మకవాదం ఉనికిలోనికి వచ్చింది మాత్రం అంతర్జాతీయ సంబంధాలపై జరిగిన మూడవ చర్చలో జరిగిన ప్రతిస్పందనకు బదులుగా వచ్చింది. నయా యదార్థవాదం మరియు నయా ఉదారవాదాల మధ్య జరిగిన మూడవ చర్చ, అంతర్జాతీయ సంబంధాలను మరింత శాస్త్రీయం చేయడానికి జరిగిన ఒక సంశ్లేషణ ఉద్యమంగా చెప్పవచ్చు. నిర్మాణాత్మకవాదం

అనేది నయా యదార్థవాదం మరియు నయా ఉదారవాదం సాధారణ ప్రత్యామ్నాయ సత్తావాదంగా మరియు జ్ఞాన సంబంధమైన స్థానాన్ని చేరుకోవడంలో విజయం సాధించింది.

ఎప్పుడైనా నిర్మాణాత్మకవాదం యొక్క పుట్టుకను వర్ణించడం ప్రారంభిస్తామో, అప్పుడు ప్రతి ఒక్కరు ఆంగ్ల పాఠశాల ప్రభావాన్ని కాదనలేరు. అంతర్జాతీయ సంబంధాలలో నిర్మాణాత్మకతకు పూర్వగామిగా పరిగణించబడింది.

## 1.4 సిద్ధాంతం పుట్టుకకు కారకాలు (Origin Factors)

అంతర్జాతీయ సంబంధాలలో నిర్మాణాత్మకవాదం ఏర్పడటానికి నాలుగు కారకాలు ముఖ్యమైన పాత్రను కలిగి ఉన్నాయి. వాటిని ఈ క్రింది విధంగా పేర్కొనవచ్చు.

**మొదటిది :** అంతర్జాతీయ సంబంధాలలోని రాజకీయ సమస్యలను విశ్లేషించడంలో తాము అనుసరించే మార్గాన్ని మరియు తమ భావాలను నిరూపించుకోవాలనే బలమైన ప్రేరణ నిర్మాణాత్మకవాదులలో నెలకొని ఉంది. అందువల్లనే నిర్మాణాత్మకవాదులు ఇతర సిద్ధాంతాలను సవాలు చేశారు. నయా వాస్తవికవాదులను మరియు నయా ఉదారవాదల వంటి హేతువాదులు బలపరిచారు.

**రెండవది :** ప్రచ్ఛన్న యుద్ధం ముగిసిపోయి, నూతన లేదా కొత్త ప్రపంచ వ్యవస్థ ఏర్పడటం ఆకస్మికంగా జరిగిన సంఘటనగా చెప్పవచ్చు. ఈ పరిస్థితిని నయా రియలిస్టులు మరియు నయా ఉదారవాదులు ఎవరూ ఊహించి ఉండరు. కొత్తగా కనిపిస్తున్న నూతన ప్రపంచ వ్యవస్థ చూపిస్తున్నదేమిటంటే, విమర్శనాత్మక సిద్ధాంతకారులు ఈ ప్రపంచంలో తాము ఎటువంటి నమూనానైనా ఆచరించవచ్చునని వారు పేర్కొన్నారు. నిజానికి అంతర్జాతీయ సంబంధాలలో ప్రచ్ఛన్నయుద్ధం తరువాత నిర్మాణాత్మకవాదం ఏర్పడటానికి ఒక మంచి అవకాశం, పరిస్థితులు సృష్టించబడినాయని చెప్పవచ్చు.

**మూడవది :** ప్రచ్ఛన్న యుద్ధం తరువాత అంతర్జాతీయ సంబంధాలకు సంబంధించిన సిద్ధాంతాలకు, నూతన రాజకీయ పరిస్థితులకు మరియు ప్రభుత్వేతర సంస్థలకు (NGOs) సంబంధించి చాలా మంది యువసిద్ధాంతకర్తలు తమ ఆలోచనలతో మరియు అభిప్రాయాలతో (వ్యాఖ్యలతో) ముందుకు రావడం జరిగింది. నిజానికి ఈ నూతన సిద్ధాంతకర్తలు, నూతన ప్రపంచ పరిస్థితిని అర్థం చేసుకోవడం మరియు విశ్లేషించడంలో విఫలమైన హేతువాదుల స్థానాన్ని ఆక్రమించారు.

**నాల్గవది :** అంతర్జాతీయ రాజకీయాలలో ముఖ్యమైన హేతువాద సిద్ధాంతాలు విఫలమవడం వలన, నూతన నిర్మాణాత్మకవాదులు తమ ఆలోచనలను మెరుగుపరిచారు. అలాగే వారు ఉత్సాహవంతమైన మార్గంలో వారి పద్ధతులను అనుసరించి చర్చలలో పాల్గొనడం ప్రారంభించారు.

## 3.5 నిర్మాణాత్మకత యొక్క ప్రధాన ఊహలు :

### 3.5.1 సామాజిక నిర్మాణం యొక్క వాస్తవికత :

స్థిరమైన నిర్మాణం ప్రాతిపదికగా రూపొందించబడే ప్రాజెక్టులో వాస్తవికత ఉంటుంది అని నిర్మాణాత్మక వాదులు నమ్ముతారు. సామాజిక ప్రపంచం ముందుగా ఏర్పడి ఉన్న లేదా ఇవ్వబడిన సంస్థకు బదులుగా, నిర్మణాత్మకవాదులు "ఈ ప్రపంచం ఉనికిలోకి వస్తుంది" అనే అంశంగా పరిగణిస్తారు. సామాజిక వాస్తవికత అనేది ఈ ఖగోళ సంబంధమైన శరీరానికి ఇది విరుద్దంగా పనిచేస్తుంది. ఉదాహరణకు సూర్యుడు, చంద్రుడు, భూమి మరియు పోలార్ వ్యవస్థలోని ఇతర గ్రహాలు కొన్ని నిర్ధారిత లక్ష్య నియమాల ప్రకారం ఖచ్చితంగా పయనిస్తున్నాయి. విశ్వం గురించి మనకున్న అవగాహన మరియు వ్యాఖ్యానం, దాని పనితీరు ప్రభావితం చేయలేవు మరియు విధులను మార్చలేవు. అలాగే సామాజిక వాస్తవికత అనేది కూడా వివిధ అంతర్ విషయాల సామాజిక ప్రపంచ విజ్ఞానం మరియు వివరణలతో స్థాపించబడింది.

ఈ విధంగా సామాజిక వ్యవస్థ ప్రభావితం అయి తద్వారా మన సామాజిక సంబంధాలు మార్పు చెందుతాయి. విజ్ఞానం అనేది అంతర్ విషయాల ఆధారంగా నిర్మించబడింది, అనగా దీని అర్థం ఏమిటంటే జ్ఞానం అనేది ఇక్కడ ప్రజల మధ్య ఏర్పడిన పర్సర అంతఃచర్యల ఫలితంగా ఉద్భవించింది. ఉదాహరణకు అలెగ్జాండర్ వెండ్ట్ తాను రాసిన ప్రభావయుతమైన వ్యాసం "Anarohy is what states make it : The Social Construction of Power Politics"లో ఎలా జ్ఞానం అంతర్విషయాల ఆధారంగా నిర్మించబడుతుందో 'మార్పు' మరియు 'అహం'ల కథ ద్వారా వర్ణించాడు. 'అహం' మరియు 'మార్పు' రెండు ఊహాజనిత పాత్రలు మొదటిసారి ఒకరినొకరు కలుసుకుంటారు. అందువల్ల వారిద్దరికి మరొకరి స్వభావం గూర్చి ఎటువంటి ఆలోచన లేదు. అనగా కలుసుకోవడానికి ముందు వారికి మధ్య స్నేహమూ లేదు, శత్రుత్వం కూడా లేదు. ఇటువంటి పరిస్థితిలో వారి పరస్పర చర్యలు ఇతర స్వభావం గురించి వారికి తెలియజేస్తాయి. ఇక్కడ భాగస్వామి నమ్మదగిన లేదా నమ్మదగని అలాగే స్నేహపూర్వికమైన లేదా విరుద్ధమైన ప్రతిరూపాన్ని కలిగి ఉంటాడు. ఇదే అంశం అంతర్జాతీయ సంబంధాలకు కూడా వర్తిస్తుంది. అంతర్జాతీయ సంబంధాలలో రాజ్యాల పరస్పర చర్యల స్వభావం, ఎవరు మిత్ర దేశాలలో, ఎవరు శత్రుదేశాలలో తెలియజేస్తాయి. నిర్మాణాత్మకవాదుల ప్రకారం పరస్పర చర్యల మరియు వ్యాఖ్యానాల నియతకాలంలో ఇతరుల గురించి ఒకరి నొకరు ఊహాత్మకం చేసుకొని మారవచ్చు. ఇంకొక విధంగా చెప్పాలంటే, పరస్పర చర్యలు మరియు వ్యాఖ్యానాలు శత్రుత్వాన్ని స్నేహంగా మార్చవచ్చు. కాయిట్జెన్ స్టెయిన్ (1996) సంపాదకత్వం వహించిన గ్రంథం "The Culture of National Security Norms and Indemnity in World Politics" ద్వారా చెప్పేవాదమేమిటంటే అంతర్జాతీయ సంబంధాలు స్వతంత్ర మానవ చర్యలతో మరియు జ్ఞానంతో పనిచేయవు. అంతేగాక, ఈ గ్రంథం వాదన ఏమిటంటే, నిబంధనలు మరియు ఆలోచనలు గుర్తింపు కారకాలను నిర్ధారించే సరియైన ప్రవర్తనకారులు చాలా ముఖ్యమైన పాత్రను కలిగి ఉంటారని తెలుపుతుంది. ఇక్కడ క్లుప్తంగా చెప్పాలంటే తర్కపర్యవసానాలకి విరుద్ధమైన లదా నియోరియలిజం మరియు నియో ఉదారవాదం ప్రతిపాదించిన హేతుబద్ధమైన ఎంపికగా సూచించారు.

### 3.5.2 ఆదర్శవంతమైన కారకాల పలుకుబడి :

ఎప్పుడైతే సామాజికంగా నిర్మాణాత్మకత వాస్తవం అవుతుందో, అంతర్జాతీయ సంబంధాలతో సహా సామాజిక వాస్తవాలను మనం అర్థం చేసుకోలేము. భౌతికశక్తులను మాత్రమే పరిశీలించగల్గుతాం. ఉదాహరణ : సైనిక శక్తి, ఆర్థిక వనరులు మాత్రమే గుర్తించగలుగుతాం. కాని నిర్మాణాత్మకవాదుల నమ్మకం ఏమిటంటే సామాజిక వాస్తవాలను అవగాహన చేసుకోవాలంటే రెండు రకాల భావాలను పరిశీలించవలసిన అవసరం ఉంది. ఉదాహరణకు గుర్తింపు, సంస్కృతి, నియమాలు వంటి గుర్తింపు కారకాలను మరియు భౌతిక కారకాలను అర్థం చేసుకోవాలి. ఉదాహరణకు ఉత్తర కొరియా అణ్వాయుధం పదార్థ గుణం మరియు విధ్వంసక ప్రభావం రీత్యా, ఫ్రాన్స్ అణ్వాయుధాన్ని పోలి ఉంటుంది. అయితే అమెరికా సంయుక్త రాష్ట్రాలు (USA) అర్థం చేసుకున్న దాని ప్రకారం ఉత్తర కొరియా అణ్వాయుధం, ఫ్రాన్స్ అణ్వాయుధం కంటే ప్రమాదకరమైనది. ఇక్కడ అమెరికాకు ఆ రెండు దేశాలతో ఉన్న సంబంధాల స్వభావం రీత్యా అణ్వాయుధాలు కలిగిఉన్న అర్థం మరియు సందర్భం భిన్నమైనదిగా ఉంటుంది. ఇక్కడ అమెరికా దేశం ఇచ్చే గుర్తింపు (Indentify) కారకం, అణ్వాయుధాల కలిగి ఉన్న దేశాలు భిన్నమైన అర్థాలను ఇస్తాయి. అమెరికా దేశం ఫ్రాన్స్‌ను మిత్రదేశంగా, ఉత్తర కొరియాను శత్రుదేశంగా భావించి, దాని వలన అమెరికా భద్రతకు ముప్పు ఉందని భావిస్తుంది. ఇక్కడ (గుర్తింపు Indentify) కారక నియమం అనేది ద్వంద్వ పదాలైన (binary) మేము (We) మరియు ఇతరులు (others) అర్థాల సంబంధాలను తెల్పుతుంది. చరిత్ర, సంస్కృతి, రాజకీయ ప్రక్రియలు మరియు సామాజిక అంతర్ చర్యలు ద్విరాజ్ (binary states) సంబంధాలను రూపొందించడంలో ప్రధాన పాత్రను పోషిస్తున్నాయి. ఉదాహరణపరంగా చూసినట్లయితే అమెరికా, ఫ్రాన్స్ దేశాల పూర్వీకుల యొక్క ఉమ్మడి చరిత్ర, భాగస్వామ్యంగా లేదా ఉమ్మడిగా కలిగి ఉన్న ఉదారవాద విలువలు, పరస్పర అవగాహనతో కూడిన స్నేహపూర్వక సంబంధాలు రెండు దేశాలకు మేము అంశాలలో ఉమ్మడి భావాలను కలిగి ఉన్నామనే భావనను కల్పిస్తాయి. అందువలన రెండు దేశాలు ఒక దానికొకటి మిత్రదేశంగా పరిగణిస్తాయి. అలాగే అమెరికా మరియు ఉత్తర కొరియా దేశాలు ఇతరుల (others) కారకం పరిగణనలోనికి

తీసుకొని శత్రుదేశంగా పరిగణించుకుంటారు. నిర్మాణాత్మక వాదుల వాదన ప్రకారం సామాజికంగా ఏర్పడిన పరస్పర చర్యల ద్వారా గుర్తింపులు (Indemnities) ఏర్పడుతాయి. నాకు ఇంకా సూచించేదేమిటంటే అంతర్జాతీయ వ్యవస్థలో జాతీయ రాజ్ల ప్రవర్తన ఒక్కరిచేతనే అధికార పంపిణీ నడుపబడదు. అది అధికార పంపిణీ యొక్క గుర్తింపులపై కూడా ఆధారపడి ఉంటుంది. అంతర్జాతీయ రాజకీయాల వ్యవస్థలో రాజ్యాలు తమని తాము మరియు ఇతరులతో కలిపి పనిచేసే సహకార మరియు సందిగ్ధతల మీద ఆధారపడి ఉంటుంది. కాని వ్యక్తిగతంగా భౌతిక కారకాలపై ఆధారపడి కాదు.

### 3.5.3 నిర్మాణం మరియు ప్రతినిధుల భాగస్వామ్య వ్యవస్థాపన :

నిర్మాణాత్మక సిద్ధాంతం గూర్చి ప్రముఖ సామాజిక శాస్త్రవేత్త ఆంథోని గిడ్డెన్స్ తన విస్తృత రచనలలో మొదటి నుంచి సోదాహరణంగా చిత్రీకరించాడు. ఆ రచనలలో ముఖ్యమైనవి New Rules of Sociological Method (1976), The Constitution of Society : Offline of the Theory of Structuration గిడ్డెన్స్ యొక్క నిర్మాణాత్మక సిద్ధాంతం చెప్పేదేమిటంటే వివిధ నిర్మాణాలు మరియు వాటి ప్రతినిధులు పరస్పర వ్యవస్థాపక భాగస్వాములు. నికోలస్ ఒనుఫ్ ప్రకారం "ప్రజలు మరియు సమాజాలు ఒకరినొకరు కలిసి నిర్మించుకుంటారు లేదా నిర్మాణాలేర్పరుస్తారు. ఇదే సమయంలో వెండ్ట్ నియో రియలిస్టును సవాలు చేయడానికి గిడ్డెన్స్ నిర్మాణపరమైన సిద్ధాంతాన్ని ఉపయోగించారు. నియోరియలిస్టు అయిన కెన్నెత్ వాల్ట్జ్ ప్రతిపాదన ప్రకారం అంతర్జాతీయ వ్యవస్థ నిర్మాణం దాని యొక్క యూనిట్లు అయిన జాతి రాజ్యాలు లేదా ప్రతినిధుల ప్రవర్తనను ప్రభావితం చేస్తుంది. ఇది ఇంకొక విధంగా సాధ్యంకాదని కెన్నెత్ వాల్ట్జ్ పేర్కొన్నాడు. పైన చెప్పిన దానికి భిన్నంగా వెండ్ట్ వాదన ఏమిటంటే జాతిరాజ్యాలు మరియు అంతర్జాతీయ వ్యవస్థల నిర్మాణాలు పరస్పరం కలిసి స్థాపిస్తారు. అంతేకాకుండా, వెండ్జ్ తన 'Anarchy is what states make of it : The Social Construction of Power Politics' వ్యాసంతో ఎక్కువ ప్రాధాన్యతను పరస్పరం ప్రభావితం చేసుకునే అంశాలలో (అంతర్జాతీయ రంగంలో) నిర్మాణం కంటే ప్రతినిధులకు (జాతీయ రాజ్యాలకు) ప్రాముఖ్యతను ఇచ్చాడు. ఒక ముక్కలో చెప్పాలంటే వెండ్జ్ యొక్క ప్రతినిధి - నిర్మాణపరమైన సంబంధం నియోరియలిస్టులు మరియు నయా ఉదారవాదులు అవగాహన చేసుకున్న ప్రతినిధి - నిర్మాణపరమైన సంబంధంతో విభేదిస్తుంది.

### 3.5.4 అంతర్జాతీయ అరాచకం :

అంతర్జాతీయ సంబంధాలలో చట్టబద్ధమైన సంస్థలలో అధికారం లోపించడం వలన అరాచకం ఒక సామాజిక వ్యవస్థగా గర్భం దాల్చింది. నయారియలిజం మరియు నయా ఉదారవాదం మధ్య గొప్ప సంవాదం (neo-neo debate) లేదా చర్చ జరిగినప్పుడు అరాచకం యొక్క స్వభావం గురించి ఏకాభిప్రాయానికి వచ్చారు. అంతర్జాతీయ అరాచకానికి ప్రధాన కారణం ప్రపంచ ప్రభుత్వం లేకపోవడమే ప్రధాన కారణమని నియోరియలిస్టులు మరియు నయా ఉదారవాదులు అభిప్రాయపడ్డారు. ఈ పరిస్థితి జాతి రాజ్యలకి బయట ఒక స్వభావంతో కూడిన రాజ్యాన్ని సృష్టించింది. అందువలన, అంతర్జాతీయ అరాచకాన్ని ఎదుర్కొవడానికి స్వయం సహాయక యంత్రానికి నియోరియలిస్టులు ప్రాధాన్యత నిచ్చారు. వీరికి వ్యతిరేకంగా, నయా ఉదారవాదలు పరస్పర ఆధారపడటాన్ని తగ్గించడం ద్వారా అరాచకాన్ని తగ్గించడం మరియు అంతర్జాతీయ రంగంలో అభద్రతాభావాన్ని అధిగమించడం ద్వారా అరాచకాన్ని ఎదుర్కోవచ్చని పేర్కొన్నారు.

అయితే నిర్మాణాత్మకవాదులు మాత్రం అంతర్జాతీయ అరాచకం గురించి భిన్నమైన అభిప్రాయాన్ని కలిగి ఉన్నారు. ఉదాహరణకు నికోలస్ బనుఫ్ ప్రకారం ప్రపంచ ప్రభుత్వం లేకపోవడం హింస మరియు అతిక్రమణలకు దారితీయదని అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయ సంబంధాలను స్థాపించడానికి మరియు క్రమబద్ధీకరించడానికి మూడు రకాలైన నియమాలు ఉన్నాయి. అవి ఒకటి సూచనాత్మక నియమాలు, రెండు నిర్దేశనాత్మక లేదా ఆదేశాత్మక నియమాలు మూడు నిబద్ధతా నియమాలు, సూచనాపరమైన నియమాలు అంతర్జాతీయ సంబంధాల సాధారణ సూత్రాలై ఉండి (ఉదాహరణకు సార్వభౌమాధికారం, మానవ హక్కులు, అంతర్జాతీయ న్యాయం మొదలగునవి) అంతర్జాతీయ శాంతిని స్థాపించడంలో తగిన

ప్రాముఖ్యతను కలిగి ఉంటాయి. నిర్దేశక నియమాలు అనే సూత్రాలను రక్షించడానికి మరియు నేరస్థులను శిక్షించడానికి కావలసిన నిబంధనలను కలిగి ఉన్న. ఉదాహరణకు ఒక జాతి రాజ్యంపైత మరొక జాతిరాజ్యం దండెత్తడం అది సార్వభౌమాధికార నియమ ఉల్లంఘన అవుతుంది. అప్పుడు, అంతర్జాతీయ సమాజం అంతా ఆక్రమణదారునికి వ్యతిరేకంగా ఏకమవుతుంది. జాతిరాజ్యాలు మానవ హక్కులు మరియు పర్యావరణానికి సంబంధించిన ఒప్పందాలలో పాల్గొంటున్నాయంటే, వాటిని కాపాడుతానని ప్రమాణ పూరక వాగ్దానం చేయడం అని అర్థం. అంతర్జాతీయ సంబంధాల్లో నిబద్ధత సూత్రాలకు ఎక్కువ ప్రాధాన్యత ఉంది. అందువల్ల, ఒనుఫ్ ప్రకారం అంతర్జాతీయ సంబంధాలు నియమాల చేత క్రమబద్ధీకరించ బడుతున్నాయి. అలాగే అంతర్జాతీయ అరాచకం సార్వభౌమాధికారం లేని సంస్థ చేత పాలించబడుతుంది. అందువల్లనే ప్రతి ఒక్కరు ముందు చెప్పిన నియమాల ప్రకారం అనువదించబడాలి. అంతర్జాతీయ అరాచకం ఊహ గురించి నియోరియలిస్టుల మరియు నయా ఉదారవాదుల అభిప్రాయాలతో వెండ్ట్ కూడా వ్యతిరేకిస్తాడు. వెండ్ట్ ప్రకారం జాతి రాజ్యాలకు సంబంధించిన ఆచరణలు మరియు పరస్పర చర్యల మధ్య అరాచకం భాగం వరకు మాత్రం ఎటువంటి హేతువు లేదు. జాతిరాజ్యల మధ్య భావజాల కారకాలు, ఆచరణలు మరు పరస్పర చర్యల ద్వారా అరాచకం యొక్క స్వభావం నిర్ధారించబడుతుంది. అరాచక రాజ్యంలో స్నేహితుల మధ్య సంబంధం చాలా సహృదయంగా ఉంటుంది. అపరిచితులు మాత్రం కొంచెం కోపంగా, అలాగే శత్రువులు మాత్రం రెడీగా వుంటారు. అందువలన అరాచకం యొక్క ఫలితం మాత్రం జాతిరాజ్యాల అంతచర్యలను బట్టి మరియు భాగస్వాముల అవగాహనను బట్టి ఉంటుందని చెప్పవచ్చు.

## 3.6 నిర్మాణాత్మకవాదం యొక్క వివిధ రూపాలు :

అడ్లర్ ఇమ్మాన్యుయేల్, నిర్మాణాత్మకవాదం యొక్క రూపాలను ఉపయోగించే అర్థాన్ని బట్టి అనగా లక్ష్యాత్మక లేదా విషయాత్మక, మరియు మనోజ్ఞ ఆసక్తిని అనుసరించేవారు అనగా నియంత్రణ లేదా విముక్తిని బట్టి వర్గీకరించారు. ఈ ప్రమాణాల ప్రకారం నిర్మాణాత్మకతను నాలుగు ప్రధాన రకాలుగా వర్గీకరించవచ్చు. ఒకటి ఆధునిక నిర్మాణాత్మకత, రెండవది భాషాపరమైన ఆధునికత లేదా నియమ ఆధారిత నిర్మాణాత్మకత, మూడవది రాడికల్ నిర్మాణాత్మకత మరియు చివరిది సంక్లిష్ట నిర్మాణాత్మకత.

**3.6.1 ఆధునిక నిర్మాణాత్మకత :** ఈ వాదం లక్ష్యాత్మక వ్యాఖ్యానాన్ని బట్టి సాంప్రదాయవాద అభిరుచిని సమాజ వాస్తవికతను అర్థం చేసుకోవడం మరియు వ్యాఖ్యానించడం ద్వారా లక్షణీకరించబడుతుంది. వ్యాఖ్యానం చేయడం (హెర్మనెటిక్స్) ద్వారా అనేది వివరణ యొక్క పద్ధతి మరియు లక్ష్యాత్మక వ్యాఖ్యానం అనేది ఇమాన్యుయేల్ కాంట్ పేర్కొన్న విజ్ఞాన ఉత్పత్తిని అనుసరించి నయా కాంటియన్లు ప్రతిపాదించిన పద్ధతిగా చెప్పవచ్చు. కాంట్ ప్రకారం జ్ఞానం అనేది లక్ష్యాత్మక వాస్తవికతను కలిగి ఉన్నప్పటికీ, అది మన చైతన్యత (consciousness) చేత వడపోయాలి. ఇంకొక అర్థంలో చెప్పాలంటే ఒక వస్తువు గురించిన మన జ్ఞానం మన ఎరుక లేక తెలివిచేత ఎక్కువగా ప్రభావితం చేయబడుతుంది. జ్ఞానం అనే భావన కాంటియన్ చేత ప్రభావితం చేయబడుతున్నప్పటికి నయాకాంటియన్స్ వాదన ఏమిటంటే ఒక వస్తువును / విషయాన్ని అధ్యయనం చేయడానికి నేర్చుకోవడం అనే ప్రక్రియకు ముందుగా ప్రాధాన్యత రూపం కల్పించాలి. అందవలన, లక్ష్యాత్మక వ్యాఖ్యాన శాస్త్రం కోరుకునేది ఏమిటంటే స్పృహ మరియు ప్రేరణలను అవగాహన ద్వారా చర్యలకు దారితీస్తుంది. అలాగే ఇది ప్రత్యేక సంఘటనలను అర్థం చేసుకోవడానికి కారణం మరియు ప్రభావం విశ్లేషణ సంఘటనలను అర్థం చేసుకోవడానికి కారణం మరియు ప్రభావం విశ్లేషణ మరియ చారిత్రక ప్రక్రియల యొక్క పునర్నిర్మాణాలను నమ్ముతుంది. "లక్ష్యాత్మక వ్యాఖ్యానశాస్త్రం ఆధారంగా ఆధునిక నిర్మాణాత్మకవాదుల నమ్మకమేమిటంటే అంతర్జాతీయ సంబంధాలలోని అభివృద్ధులను అవగాహన చేసుకోవడానికి అనుకూలవాద పద్ధతులు వర్తింపచేయాలి. ఆధునికవాద నిర్మాణాత్మకత యొక్క ముఖ్యలక్షణం ఏమిటంటే మానవుని విముక్తికి బదులుగా సామాజిక వాస్తవికతను అర్థం చేసుకోవడానికి మరియు వివరించడానికి సంప్రదాయవాద

ఆసక్తిని చూపిస్తుంది. ఇదే విషయాన్ని అలెగ్జాండర్ వెండ్జ్ తన నిర్మాణాత్మక సిద్ధాంతంలో నియమాలు, గుర్తింపులు అనే మౌలిక విషయాల ద్వారా తెలియజేశాడు. వెండ్జ్ యొక్క నిర్మాణాత్మకవాదానికి మరొక పేరు నిర్మాణాత్మకత, నయాయదార్థవాదం మరియు నయా ఉదారవాదం కలిసి ప్రతిపాదించిన సవరించిన అంతర్జాతీయ రూపం. వెండ్జ్ యొక్క నిర్మాణాత్మకవాదానికి మరొక పేరు ఆకృతి నిర్మాణాత్మకత, నయాయదార్థవాదం మరియు నయాఉదారవాదం కలిసి ప్రతిపాదించిన సవరించిన అంతర్జాతీయ రూపం. వెండ్ట్ ప్రకారం నయాయదార్థవాదం మరియు నయాఉదారవాదంలు రెండు కూడా అంతర్జాతీయ వ్యవస్థ ఆకృతిని పదార్థకోణంలో నుండే చూశాయి. నయా యదార్థవాదులు ప్రకారం అంతర్జాతీయ వ్యవస్థ యొక్క ఆకృతి పదార్థ సామర్థ్యాల యొక్క పంపిణీ లక్షణంగా భావించారు. నయా ఉదారవాదులు ఆకృతిని (నిర్మాణాన్ని) సామర్థ్యాలు మరియు సంస్థలుగా భావిస్తారు. అయితే వెండ్ట్ మాత్రం ఆకృతిని ఆలోచనల పంపిణీగా భావిస్తాడు. ఆధునిక నిర్మాణాత్మక వాదాన్నే సాంప్రదాయిక నిర్మాణాత్మకవాదం మరియు నయాక్లాసికల్ నిర్మాణాత్మకవాదం అనే పేర్లతో పిలుస్తారు.

### 3.6.2 భాషాపరమైన ఆధునికత లేదా నియమ ఆధారిత నిర్మాణాత్మకత :

ఆధునిక భాషాపరమైన నిర్మాణ వాదులు (నికోలస్ బనుఫ్) వంటి వారి వాదన ప్రకారం అంతర్జాతీయ సంబంధాలు నియమాల ద్వారా క్రమబద్ధీకరించబడుతాయి లేదా నియంత్రించబడుతాయి. ఈ నియమాలు భాష నిర్మాణం ద్వారా రూపొందించబడి స్థాపించబడుతాయి. ఈ కారణం చేత ఆధునిక భాషాపరమైన నిర్మాణాత్మకవాదులు ఆత్మాశ్రయమైన వ్యాఖ్యానం (Subjective Hermeneutics) ప్రకారం చెప్పేది ఏమిటంటే భాష సృష్టి వాస్తవం కానంతవరకు లక్ష్యాత్మక విజ్ఞానం వాస్తవం కూడా కాలేదు. బనుఫ్ ప్రకారం అంతర్జాతీయ రాజకీయాలలో ఏమి చేయాలి అనే ప్రకటనతో ముడిపడి ఉంటాయి. ఇందులో ఏమిటి (What) అనే పదం అంతర్తీయ సంబంధాలలో సందర్భాన్ని అనుసరించి కావాల్సిన "ప్రమాణాత్మక ప్రవర్తనను" గురించిన కారకాలను తెలుపుతుంది. తప్పక (should) అనేది అంతర్జాతీయ సంబంధాలలో ప్రతి కారకం ప్రమాణాత్మక ప్రవర్తనను తప్పక అనుసరించాలి అని తెలుపుతుంది. ఈ నియమాలు మూడు రకాల పనితీరు ప్రవర్తన నుండి మరియు వాటి విధుల ప్రకారం అభివృద్ధి పర్చబడినాయి. ఆ నియమాలు వరుసగా సూచనాత్మక నియమాలు, నిర్దేశక / ఆదేశక నియమాలు మరియుత నిబద్ధత నియమాలుగా ఉన్నాయి. ప్రసంగ చర్యలు అనే పదం యొక్క సాధారణ అర్థం ఏమిటంటే భావాపరమైన పనితీరు అనేది ఒక ఆదేశ రూపం, అభ్యర్థన రూపం, వాగ్దాన రూపం మొదలగునవి. ఇక్కడ ప్రసారకుడు తన ప్రవర్తన చర్యల ద్వారా ప్రేక్షకులను ఒకటి చేయమని ప్రభావితపరుస్తాడు. అలాగే ప్రవర్తన చర్యల వలె పైన పేర్కొన్న నియమాలు అంతర్జాతీయ సంబంధాలను ప్రభావితం చేయడం నేర్చుకుంటాయి. నిర్దేశనాత్మక నియమాలు అంతర్జాతీయ సంబంధాలలోని విలువలు మరియు ఆలోచనలు లేదా భావన గూర్చి వాటిని పాటించడం ద్వారా జరిగే మేలు గూర్చి, అలాగే ఉల్లంఘించడం వలన ఏర్పడే పరిణామాల గూర్చి తెలుపుతాయి. ఉదాహరణను చూసినట్లయితే, నిర్దేశక నియమం ప్రకారం "రాజ్య సార్వభౌమాధికారాన్ని గౌరవించాలి", అర్థం ఏమిటంటే అంతర్జాతీయ రాజకీయ వ్యవస్థలో జాతిరాజ్యాలు ఒకరినొకరి సార్వభౌమాధికారాన్ని గౌరవిచుకోవాలి. సార్వభౌమాధికారాన్ని అగౌరవపర్చడం లేదా అవమానించడం అనేది ఒక చెడు సంప్రదాయం, అది ఒక్కొక్కసారి యుద్ధాలకు దారి తీస్తుంది. ఆదేశాత్మక ప్రకటనలోని నియమాలు ప్రత్యక్షంగా ఏమి చేయాలో తెలుపుతూ, ఒక వేళ వాటిని ముందుకు తీసుకువెళ్ళకపోతే ప్రత్యేక పరిణామాలు (ఉల్లంఘనల ద్వారా) ఎలా ఉంటాయో చెబుతాయి. ఉదాహరణకు, 'రాజ్యసార్వభౌమాధికారాన్ని' గౌరవించడం అనే నిర్దేశక నియమాన్ని ఉల్లంఘించినట్లయితే నిబంధనల ప్రకారం సైనిక జోక్యం ద్వారా నేరస్థులను శిక్షించే అవకాశం ఉంటుంది. అలాగే వాణిజ్య ఆంక్షలు కూడా విధిస్తారు. నిబద్ధత నియమాలు అనేవి అంతర్జాతీయ సంబంధాలలోని ఒక ప్రత్యేక విధానానికి సంబంధించి జాతి రాజ్యాలు చేసే వాగ్దానాలుగా చెప్పవచ్చు. జాతి రాజ్యాలు పాటించే అంతర్జాతీయ ఒప్పందాలలో పర్యావరణాన్ని మరియు మానవ హక్కులను రక్షించడం అనేది నిబద్ధత నియమాన్ని ఉత్తమ ఉదాహరణగా చెప్పవచ్చు.

నికోలస్ బనుఫ్ ఆధునిక భాషా నిర్మాణాత్మకతతో సంబంధం ఉన్న పండితులలో ఫ్రెడరిక్ క్రాటోచ్విల్, కరెన్ లిట్ఫిన్,

నెతా క్రఫోర్డ్, క్రిష్టియన్ రియన్ స్మిత్, జుట్ వెల్డెన్, మరియు టెడ్ హాప్ఫ్ వంటి ముఖ్యులు ఉన్నారు. వీరందరూ ఉపన్యాసం మరియు ప్రసంగం ఎలా సామాజిక వాస్తవాన్ని నిర్మించునో పరిశీలించారు. ఆధునిక నిర్మాణవాదులవలె వీరు కూడా సంప్రదాయ అభిజ్ఞాన ఆసక్తులను కలిగి ఉంటూ, మానవత్వం యొక్క విముక్తి కాకుండా అంతర్జాతీయ సంబంధాల అభివృద్ధి వ్యాఖ్యానాలపై ఆసక్తి చూపారు.

### 3.6.3 రాడికల్ నిర్మాణాత్మకత (Radical Constructivism)

జర్మన్ తత్వవేత్తల రచనల చేత రాడికల్ నిర్మాణాత్మకత ఎక్కువగా ప్రభావితమైంది. వారిలో ముఖ్యమైన వారు మార్టిన్ హైడెగర్ **(1889-1976)**, లుట్విగ్ విట్‌జెన్ స్టెయిన్ **(1889-1951)** ఫ్రెంచి తత్త్వవేత్తలైన మిచెల్ పౌకాల్ట్ **(1926-1984)** మరియు జాక్వెస్ డెరిడా **(1930-2004)**. హైడెగర్ మరియు విట్‌జెన్ స్పెయిన్ భాష నిర్మాణాల ద్వారా సామాజిక వాస్తవాలు ఏర్పడినట్లు వీరిరువురూ అభిప్రాయపడ్డారు. అందువల్ల వీరిద్దరూ సామాజిక వాస్తవాల అధ్యనంలో సానుకూలవాదాన్ని మరియు లక్ష్యాత్మకతను సవాలు చేశారు. అదే సమయంలో, మిచెల్ పౌకాల్ట్ సూచించిన పోస్ట్ మాడర్నిజమ్ (ఆధునికానంతర దశ) పై దృష్టి పెట్టారు. ఈ వాదం శక్తి మరియు జ్ఞానం మధ్య గల సంబంధాలను తెలుపుతుంది. జాక్వెస్ డెరిడా ప్రతిపాదించిన పోస్ట్ స్ట్రక్చరలిజం వాస్తవికత యొక్క ఆధిపత్య అధ్యయనాలు పునర్‌నిర్మించడానికి ప్రయత్నించింది. ఈ విధమైన తత్త్వవేత్తల ప్రభావం కారణంగా సామాజిక వాస్తవాన్ని అర్థం చేసుకవోడానికి ఒక ఆత్మాశ్రయ వ్యాఖ్యానాన్ని అనుసరించారు. అలాగే సత్యం మరియు శక్తి మధ్య గల సంబంధాన్ని తొలగించారు. అంతర్జాతీయ సంబంధాల యొక్క ప్రధాన సిద్ధాంతాలు అరాచకాన్ని (Amarchy) అంతర్జాతీయ సంబంధాల యొక్క శాశ్వత లక్షణంగా భావించి, దానిని పరిష్కరించడానికి చర్యలను చేపట్టాలని భావించారు. అయితే, రాడికల్ నిర్మాణాత్మకవాదులు మాత్రం ప్రధాన సిద్ధాంతం యొక్క దృక్కోణాన్ని లేదా మూల అంశాన్ని సవాలు చేశారు. ఉదాహరణకు, రిచర్డ్ యాష్లే ప్రకారం అరాచకత్వం అనేది జాతిరాజ్యాలు తమ సార్వభౌమాధికారాన్ని వదులుకొని లొంగిపోవడమేనని వాదించాడు. అరాచకాన్ని సమర్థించడం ద్వారా, ప్రధాన స్రవంతి సిద్ధాంతాలు ప్రస్తుత అంతర్జాతీయ వ్యవస్థను నిలుపుకోవచ్చువని భావించాయి. అందువల్ల యాష్లే, ప్రధాన స్రవంతి సిద్ధాంతవాదులను వాస్తవంగా ఒక ప్రత్యామ్నాయ వ్యవస్థకు గల అవకాశాన్ని అణగదొక్కేశారని ఆరోపించాడు. RBJ వాకర్ ప్రకారం అంతర్జాతీయ సంబంధాల యొక్క ప్రధాన స్రవంతి సిద్ధాంతాలు, జాతీయ సరిహద్దులను నిర్వహించే క్రమశిక్షణ నియమం పేరుతో దాని పరిధిని కుదించేశాయి. వాకర్ అంతర్జాతీయ సంబంధాలను ప్రపంచ ప్రాధాన్యత గల సమస్యలను కలుపుకొని సమ్మిళితంగా తయారు కావాలని కోరుకున్నాడు. వాకర్ యొక్క రాడికల్ నిర్మాణాత్మకవాదం, వాస్తవికవాదాన్ని దానికున్న నిరాశాతత్వం చేత విమర్శించాడు. వాకర్ ప్రకారం సిద్ధాంతం మరియు ఆచరణ ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. ముందు సిద్ధాంతాలు సంక్షిప్తంగా నిర్ణయించబడాలి. ఎప్పుడైతే వాస్తవవాదంగా నిరాశావాదం మారుతుందో అప్పుడు అది భయంకర మరియు విధ్వంసకరమైన ఆచరణలను ఎంచుకుంటుంది. స్త్రీవాద పండితులు అయిన స్పైక్ పీటర్‌సన్, జె.ఆన్. టిక్నర్, సింధియా ఎన్‌లో మరు క్రిస్టీన్ సెల్వెస్టర్‌లు రాడికల్ నిర్మాణాత్మకతకు చెందినవారు, అంతర్జాతీయ సంబంధాలలో పురుషజాతి సంభాషీకరణను ప్రశ్నించి, అంతర్జాతీయ సంబంధాల కేంద్ర భావాలలో సంస్కరణలు కావాలని వాదించారు. ఉదాహరణకు రాజ్యం, శక్తి, అభిరుచి, మరియు రక్షణ రూపాలలో పురుషజాతి సంభావీకరణ చెందడం వల్ల, విదేశాంగ విధానం ఒక ప్రత్యేక విధానంతో ప్రవర్తిస్తుంది. ఉదాహరణకు యుద్ధం చేయగల సామర్థ్యం మరియు పురుషుడు క్రమానుగత శ్రేణి నాయకుడని చెప్పే సార్వభౌమాధికార లక్షణాలు గలదే రాజ్యం అని వాస్తవవాదం (Realism) వివరిస్తుంది.

స్త్రీవాద పండితుల ప్రకారం పైన పేర్కొన్న భావన ప్రకారం అంతర్జాతీయ సంబంధాల సంభావీకరణ యుద్ధం మరియు దౌత్య విధానాల ఆచరణను రూపొందిస్తాయి. అందువలన స్త్రీవాద పండితులు అంతర్జాతీయ సంబంధాలను పునర్ నిర్వచించటానికి మరియు సంస్కరించటానికి ప్రయత్నిస్తారు. అంతర్జాతీయ సంబంధాల గూర్చి మరింత ఎక్కువ అవగాహనను కలిగి ఉన్న రాడికల్ నిర్మాణాత్మకవాదులు మానవజాతిని విముక్తి నుండి అణిచివేసే జాతీయ మరియు అంతర్జాతీయ రూపాలు గల వ్యవస్థలు కోరుకుంటారు.

### 3.6.4 సంక్లిష్ట నిర్మాణాత్మకవాదం (Critical Constructivism)

సంక్లిష్ట నిర్మాణాత్మకవాదం మనోజ్ఞదృక్పథం మరియు లక్ష్యాత్మక వ్యాఖ్యానాలను విముక్త మిషన్‌తో మిళితం చేస్తుంది. మన అనుభవాలు మరియు పరిశీలనలు మనం వ్యాఖ్యానించడంలో సంక్లిష్ట దృక్పథం ప్రకారం మన మనస్సుక్రియాశీల పాత్ర వహిస్తుంది. అలాగే మన అనుభవాల ప్రకారం మన నమ్మకాలను సవరించుకోవాలని నమ్ముతుంది. ఈ సిద్ధాంతం ప్రకారం సిద్ధాంతం ఎల్లప్పుడూ అనుభవాల చేత ప్రభావితమవుతుంది. అలాగే సాక్ష్యం లేదా రుజువు ఎప్పుడూ అనుభవాల చేత ప్రభావితమవుతుంది. అలాగే సాక్ష్యం లేదా రుజువు ఎప్పుడూ మునుపటిదానితో అనుకూలంగా ఉండాలి. ఆండ్రూ లింక్లేటర్, రాబర్ట్ కాక్స్, హీథర్ రే మరియు పాల్ కీల్ వంటి రచయితలంతా సంక్లిష్ట నిర్మాణాత్మకవాదానికి చెందినవారు. అంతర్జాతీయ సంబంధాలను ఉన్నది ఉన్నట్లుగా వివరించే బదులు, సంక్లిష్ట నిర్మాణాత్మకవాదులు అది ఎలా ఒక మార్గంగా అయింది మరియు అది ఆ విధంగా ఎలా తయారయింది అని పరిశీలిస్తున్నారు. ఇంకా వీరి విముక్తి మిషన్ ప్రస్తుత అంతర్జాతీయ మార్గం లేదా ఆర్డర్ రూపాంతరం చెందడంలో గల అవకాశాలు ముందుకు సాగేలా చేస్తుంది. రాడికల్ నిర్మాణాత్మకవాదులవలె, సంక్లిష్ట నిర్మాణాత్మకవాదులు కూడా ప్రస్తుత అంతర్జాతీయ వ్యవస్థ ఒకరు ఇచ్చినది కాదు. అంతర్జాతీయ చారిత్రక ప్రక్రియ ఫలితమే ప్రస్తుత అంతర్జాతీయ వ్యవస్థ మరియు ఈ ప్రక్రియ కొంతమంది ప్రజలను చేర్చుకోవడం మరియు పరిమితం చేయడం వంటి ఫలితాలతో ఉంటుంది. సంక్లిష్ట నిర్మాణాత్మకవాదులైన ఆండ్రూ లింక్లేటర్ ప్రకారం చారిత్రక ప్రక్రియలో మానవాళి విముక్తి కోసం ఒక విచారణ అవసరం అని పేర్కొన్నాడు. రాబర్ట్ క్రాక్స్ కూడా ఈ దృక్కోణంతో ఏకీభవిస్తాడు. హీథర్ రే మరియు పాల్ కోల్ ఆధునిక సార్వభౌమాధికార రాజ్యం, ప్రత్యేకమైన ప్రాదేశిక అధికార పరిధితో ఎలా పరిణామం చెందినది అనీ వివరిస్తున్నారు. ఒక రాజకీయ భౌతిక శరీరం నుండి ప్రత్యేకమైన అసంబద్ధమైన మైనార్టీల గుర్తింపులు వచ్చిన విషయాన్ని రే విషయాన్ని మరియు కాక్స్ వివరించారు.

## 3.7 ముగింపు :

నిర్మాణాత్మకవాదం ఒక సిద్ధాంతంగా అంతర్జాతీయ సంబంధాలలో వాదించేది ఏమిటంటే, అంతర్జాతీయ సంబంధాలు అనేవి కొన్ని సామాజిక ఆచారాల ద్వారా నిర్మించబడతాయి. ఈ దృక్కోణం మాత్రం ప్రధాన అంతర్జాతీయ సిద్ధాంతాలు చెప్పిన అంతర్జాతీయ సంబంధాలు అనేవి అంతర్జాతీయ వ్యవస్థ యొక్క ఆకృతి లేదా రూపం ద్వారా క్రమబద్ధీకరించబడుతాయనే విషయానికి వ్యతిరేకమైనది. నిర్మాణాత్మకవాదం యొక్క ఒక ముఖ్య లక్షణం ఏమిటంటే ఇది అంతర్జాతీయ సంబంధాలలోని సామాజిక కోణంపై దృష్టి పెడుతుంది. భౌతిక కారకాలైన సైనిక సామర్థ్యం మరియు ఆర్థికవనరులకంటే ఆదర్శకారకాలైన గుర్తింపులు, నియమాలు, భాష, మొదలగునవి అంతర్జాతీయ అభివృద్ధిని ప్రభావితం చేస్తాయని నిర్మాణాత్మకవాదం చెబుతుంది. ఈ సిద్ధాంతం కూడా అనేక విమర్శలను ఎదుర్కొంది. ఈ సిద్ధాంతాన్ని ఒక ఖాళీ పాత్రగా కొందరు అభివర్ణించారు. మరికొందరు దీనిని ఒక సిద్ధాంతంగా కాకుండా ఒక విధానంగా పరిగణిస్తారు. అంతర్జాతీయ సంబంధాలలో ఈ సిద్ధాంతం మార్పు సంకేతాలను సూచిస్తుంది.

## 3.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు

### I. వ్యాస రూప ప్రశ్నలు

1) నిర్మాణాత్మకవాదం గురించి నీవేమి అవగాహన చేసుకున్నావు?

2) నిర్మాణాత్మకవాదం యొక్క ప్రధాన ఊహలు చర్చించండి.

3) నిర్మాణాత్మవాదం యొక్క రూపాలను వివరించండి.

**II. సంక్షిప్త వ్యాసరూప ప్రశ్నలు**

1. నిర్మాణాత్మకత అంటే ఏమిటి

2) నియమ ఆధారిత నిర్మాణాత్మకత గురించి క్లుప్తంగా వ్రాయండి.

3) క్లిష్టమైన నిర్మాణాత్మకత

## 3.9 సంప్రదించిన గ్రంథాలు


1. Adler, Emmanuel (2013), Constructivism in International Relations.
2. Barnett, Michael (2011), - Social Constructivism in the Globalization of World Politics
3. Fierke K.M. (2013) - Constructivism in International Relations Theories : discipline and Diversity.
4. Wendt, Alexander (1999). Social Theory of International Politics.



రచయిత

**డా॥ ఆకుల సోమనర్సయ్య**

సహాయ ఆచార్యులు

కాకతీయ ప్రభుత్వ కళాశాల, హన్మకొండ

# పాఠం - 4

## వాస్తవిక వాదం - నూతన వాస్తవిక వాదం (REALISM - NEO REALISM)

### పాఠ్య నిర్మాణం క్రమం

4.0 లక్ష్యం

4.1 పరిచయం

4.2 లక్షణాలు (Characteristics)

4.3 సంప్రదాయ వాస్తవ వాదం (Traditional Realism)

4.4 వ్యవస్థీకరించబడిన వాస్తన వాదం

4.5 వాస్తవవాదుల మధ్య ఉన్న సాధారణ లక్షణాలు

4.6 నూతన వాస్తవిక వాదం (Neo - Realism)

4.7 నూతన వాస్తవిక వాదం - లక్షణాలు

4.8 హేన్స్.జె. మార్గెంతో రాజకీయ వాస్తవిక వాదం

4.9 చదువదగిన పుస్తకాలు (Reference Books)

### 4.0 లక్ష్యం:

ఈ పాఠం చదివిన తరువాత వాస్తవికవాదం ఎందుకు రెండు ప్రపంచ యుద్ధాల మధ్య కాలంలో ప్రాధాన్యత పొందిందో మరియు ఈ సిద్ధాంతాన్ని మార్గెంతో, మాఖియో వెల్లి, రూసో ఏ విధంగా ప్రభావితం చేశారో తెలుసుకోవచ్చు.

### 4.1 పరిచయం (Introduction) :

రెండు ప్రపంచ యుద్ధాల మధ్య కాలంలో ఆదర్శవాదులు యుద్ధాలకు గల కారణాలను వెతకనారంభించారు. వీరి లక్ష్యం కారణాలను తెలుసుకోవడం ద్వారా యుద్ధం అనే ప్రక్రియను నివారించవచ్చుని, ఆదర్శవాదుల, విశ్లేషణలు, విశ్వాసాలు, అంచనాలు లోపభూయిష్టమైనవని రెండవ ప్రపంచ యుద్ధం నిరూపించింది. వీరిని విమర్శిస్తూ ప్రారంభమైనదే వాస్తవవాదం. ఇ.హెచ్. కార్, హాన్స్ మార్గెంథో, రెయిన్ హెూల్డ్ నైబుర్, ఫ్రెడరిక్ షూమన్, జార్జ్ కెన్నన్ తదితరులు థామస్ హాబ్స్, నికోలో మాకియవెల్లి సిద్ధాంతాలను సమర్థిస్తూ రచనలు చేశారు. శక్తి జాతీయ ఆసక్తి జాతీయ భద్రత అన్న భావనలు వీరి ప్రధాన విశ్వాసాలు, విలువలు., వీరి మాటల్లో అంతర్జాతీయ వ్యవస్థ ఒక అరాచక వ్యవస్థ) ఆ స్థితిలో రాజ్యాలు తమని తాము రక్షించుకునేందుకు శక్తిని సంపాదించుకోవటం, తమ ఉనికిని అవసరమైతే (బలప్రదర్శన), యుద్ధం ద్వారా కాపాడుకోవటం చేయాలి. భద్రత, రాజ్యపరిరక్షణ వీరి ప్రధాన లక్ష్యాలు. రాజ్యానికి, దాని మనుగడ కొనసాగడానికి అవసరమైన శక్తికి, రాజ్యాలు స్వశక్తిపై ఆధారపడటానికి వాస్తవవాదులు ప్రాధాన్యతనిస్తున్నారు.

మన దేశంలో కౌటిల్యుడి కాలం నుంచీ, గ్రీస్‌లో థ్రుసిడైడిస్, కాలం నుంచీ వాస్తవ వాద ధోరణులు కనపడుతున్నాయి. మాకియవెల్లి నుండీ రూసో వరకూ, హాన్స్ మార్గెంథో నుంచీ జాన్ మార్షీమర్ వరకూ వాస్తవవాదం ప్రపంచాన్ని ప్రభావితం చేసిందనడంలో సందేహం లేదు.

## 4.2 లక్షణాలు (CHARACTERISTCS)

1. పుట్టుకతోనే మానవుడు కొన్ని దుర్లక్షణాలతో పుడతాడు. ఈర్ష్య, దుందుడుకు స్వభావం, హింసను ప్రవృత్తిగా కలిగి ఉండటం మనిషికి సహజ స్వభావాలు.
2. శక్తిని, ఆధిపత్యాన్ని, ఇతరులపై అధికారాన్ని కాంక్షించటం మనుషులు స్వతఃసిద్ధంగా చేసేపని.
3. ఈ ఆధిపత్య ధోరణులు వ్యక్తి స్థాయిలోను, అంతర్జాతీయ స్థాయిలోను గూడా సహజంగా కనపడతాయి. దీనిని తొలగించడం అసాధ్యం.
4. అంతర్జాతీయ స్థాయిలో మనుగడ కొనసాగిస్తున్న రాజ్యాలన్నీ శక్తి కోసం పోటి పడుతున్నాయి.
5. ప్రతీ రాజ్యానికి తప్పనిసరిగా జాతీయ ఆసక్తులనేవి ఉండి తీరాలి.
6. రాజ్యాలు తమ ఉనికిని సదా పరిరక్షించుకుంటూ ఉంటాయి.
7. రాజ్యాలు ఒకరినొకరు నమ్మటం అనేది సాధ్యం కాని విషయం.
8. విశ్వసనీయత లోపించిన అంతర్జాతీయ సంబంధాలలో రాజ్యాలు తమ సంరక్షణ భారాన్ని అంతర్జాతీయ చట్టానికి, సంస్థలకి అప్పగించలేవు.
9. స్వయం సంరక్షణ, జాతీయ ఆసక్తిని పరిరక్షించుకోవడాలు సైనిక శక్తి లేకుండా సాధ్యంకాదు.
10. సైనిక శక్తి అనేది రాజ్యాల ఆయుధ సంపత్తి మీద అవి రాజ్యాల సాంకేతిక, శాస్త్ర పరిజ్ఞానం మీద ఆధారపడి ఉంటాయి. వీటికి అదనంగా రాజ్యాలు శక్తి కోసం మైత్రి ఒప్పందాల పై ఆధారపడతాయి.
11. ప్రపంచంలోని ప్రతి రాజ్యమూ ఈ లక్షణాలను కలిగి ఉంటుంది కాబట్టి శక్తి కోసం పోటీ, పోరాటం ప్రాబల్యానికి, ప్రాబల్యం సమతౌల్యానికి దారితీస్తాయి. పర్యవసానంగా యుద్ధాలు తగ్గి శాంతి ఏర్పడుతుంది.

ఈ లక్షణాలను విస్తృతంగా అధ్యయనం చేశాక వాస్తవవాదంలో వివిధ రకాలు ఉన్నవని శాస్త్రజ్ఞులు అభిప్రాయపడు తున్నారు. రకాలే కాదు దశలలో కూడా వైవిధ్యమున్నదని మరికొందరి విశ్లేషణ, 20వ శతాబ్దపు ఆరంభం వరకూ ప్రచారంలో ఉన్నది. సంప్రదాయ వాస్తవవాదం. రెండవ ప్రపంచ యుద్ధ కాలం నుంచీ సయోధ్య (1970వ దశకం) కాలం వరకూ ఆధునిక వాస్తవవాదం, 1980వ దశకం నుంచీ నూతన వాస్తవవాదం. విపులంగా పరిశీలిద్దాం.

## 4.3 సంప్రదాయ వాస్తవ వాదం

థుసిడైడిస్ కాలం నుంచీ (క్రీ.పై. 460- 406) శక్తికైజరిగే రాజకీయాలు వాస్తవ వాద ధోరణులకు ఉదాహరణలే. గ్రీకులు రాజ్యం వ్యక్తి యొక్క విరాట్ స్వరూపమని విశ్వసించారు. మనిషి వ్యక్తిగత స్థాయిలో చేసే ఆలోచనలే రాజ్యాల విధానాలుగా, సిద్ధాంతాలుగా రూపొందుతాయని గ్రీకుల నమ్మకం. వ్యక్తికి గల ఆధిపత్య ధోరణి, పోటీతత్వం, రాజ్యాలు శక్తికై

జరిపే రాజకీయాలుగా రూపాంతరం చెందుతాయి. మనిషి స్వభావం యొక్క పరిశీలన ద్వారా రాజ్యాల మధ్య గల పోటీని, యుద్ధాలను, అశాంతిని అధ్యయనం చేయవచ్చు. థుసిడైడిస్ వ్రాసిన పెలోపొనీషయన్ వార్ అన్న గ్రంథం వాస్తవ వాదానికి ఆది గ్రంథంగా ప్రస్తావించబడుతోంది. ఈ గ్రంథం ప్రధాన అంశం ఏథెన్స్, స్పార్టాల మధ్య జరిగిన యుద్ధం.శక్తి పెరిగిన కొద్దీ ఏథెన్స్ తన ఆధిపత్యాన్ని కాపాడుకోవటానికి ప్రయత్నించింది. ఏథెన్స్ ఆధిక్యత, తన ఉనికికి భంగకరం కాబట్టి (స్పార్టా తననుతాను పరిరక్షించుకునేందుకు యుద్ధ చేయవలసి వచ్చింది. తన ఆసక్తిని, ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు ఏథెన్స్ కూడా యుద్ధం చేసింది. ఏథెన్స్ నాయకులలో శ్రేష్టుడు - పెరికిలీస్ మాటలలో ఏథెన్స్ స్పార్టాతో యుద్ధం చేయడానికి గల కారణం లేదా కారణాలు వ్యక్తులకు ప్రేరణ కలిగించే మహత్యాకాంక్ష, భయం, స్వీయరక్షణ, ఆసక్తి, యుద్ధంలో భాగంగా థుసిడైడిస్ మిలియన్ డయాలాగ్స్ను వ్రాశాడు. మెల్లోస్ ద్వీపంపై నివసించేవారు మిలియన్లు, వీరిపై ఏథెన్స్ యుద్ధం ప్రకటిస్తుంది. 700 సంవత్సరాల ఉనికిని కోల్పోడానికి మీలియన్లు నిరాకరిస్తారు. తమ ఆధిపత్యాన్ని విడిచి పెట్టడానికి ఎథీనియన్లు నిరాకరిస్తారు. డయాలాగ్ - సంభాషణ సారాంశమిది. బలవంతులు, శక్తిమంతులు వారు చేయగలిగింది, చేయదలచుకున్నది చేస్తారు. బలహీనులు, శక్తిహీనులు తమ దుస్థితిని, చేతగాని / నిస్సహాయ స్థితిని భరిస్తూ ఉంటారు. శక్తి, బలహీనతలు, సామర్థ్యం వీటిమీద ఎంత చర్చ జరిగినా, చివరికి ఎథీనయన్లు శక్తి కోసమే ఆధిపత్యపోరాటం చేసినా, పెలోపొనీషియన్ యుద్ధంలో ఓడిపోతారు.

థుసిడైడిస్ తరువాత కాలంలో మాకియవెల్లి. ఆ తరువాత 20వ శతాబ్దంలో (మార్గెంథో వంటి రచయితలు మానవ నైజం గురించి థుసిడైడిస్ వాదనలు సబబేనని ప్రదేపదే తీర్మానించారు. 20వ శతాబ్దంలో మార్గెంథోతో పాటుగా, ఇ.హెచ్.కార్, ఆర్నాల్డ్ వోల్ఫర్స్ తదితరులు వాస్తవ వాద ధోరణులను మరింతగా విశ్లేషించారు. అంతర్జాతీయ వ్యవస్థ అరాచకమైనదేననీ, దానిని మార్చటం కోసం రాజ్యాలు, శక్తిని సాధించి, సమతౌల్యాన్ని పాటించినట్లైతే యుద్ధాలు నివారించబడటము, రాజ్య వ్యవస్థకు పద్ధతి, క్రమానుగతి (ఆర్డర్) / క్రమశిక్షణ, ధర్మపరిరక్షణ సాధ్యమని అభిప్రాయ పడ్డారు.

## 4.4 వ్యవస్థీకరించబడిన వాస్తవ వాదం

వాస్తవవాదులకి వీరికి గల తేడా ఈ క్రింది విధంగా ఉన్నది. అంతర్జాతీయ సంబంధాలు శక్తికై జరిగే పోటీయే కాని దానికి మూలం మాత్రం. మానవ నైజం కాదు. పోటీకి కారణం రాజ్యాలను నియంత్రించగల అంతర్జాతీయ వ్యవస్థ లేకపోవడం, భద్రత, రక్షణలకై రాజ్యాలు పోటీపడటం, శక్తివంతమైన రాజ్యాలకు, శక్తి లేమితో సతమతమౌతున్న రాజ్యాల మధ్యగల వ్యత్యాసాలు / అసమానతలు: కెన్నెత్ వాల్ట్ వ్రాసిన "థియరీ ఆఫ్ ఇంటర్నేషనల్ పాలిటిక్స్" (1979) దీనికి ప్రాతిపదిక. వాల్ట్ మూడు ప్రధాన సూత్రాలుగా వాస్తవ వాదానికి రూపునిచ్చారు.

1. అంతర్జాతీయ వ్యవస్థలో అరాచకత ఉన్నది. అట్లాగే జాతీయ స్థాయిలో ఎక్కువ, తక్కువ, ఉన్నత, మధ్య, నిమ్న స్థాయిలుగా వర్గీకరణ (hierarchy - హైరార్కీ) కనపడుతోంది.
2. అంతర్జాతీయ వ్యవస్థను నడిపించే రాజ్యాలన్నీ సమాన హోదా, విధులు. కలిగిన రాజ్యాలే.
3. సార్వభౌమాధికారం వలన కలిగే హోదా రాజ్యాలకు సమానత్వాన్ని కల్పిస్తోంది. కాని శక్తి సామర్థ్యాల దగ్గరికి వచ్చే సరికి రాజ్యాల మధ్య అసమానతలు ప్రస్ఫుటంగా కనబడుతున్నాయి.

యుద్ధాల కారణాలను నష్టం యొక్క ప్రభావాన్ని శాంతికి గల ప్రాధాన్యతను, దాని లాభాలను, ప్రాబల్యం సమతౌల్యం యొక్క ప్రభావాన్ని మైత్రీ ఒప్పందాల శక్తిని, బలహీనతలని అంతర్జాతీయ సంబంధాలపై వీటన్నిటి ప్రభావాన్ని అంచనాలు వేయాలంటే రాజ్యాల శక్తి సామర్థ్యాలలో గల తేడాలను గురించి సరియైన అవగాహన అవసరం. అగ్ర... రాజ్యాలెన్ని ఉన్నాయి, అవి అంతర్జాతీయ వ్యవస్థ పట్ల ఏ విధంగా ప్రవర్తిస్తున్నాయి. వాని వెంబడి గల మధ్యస్థాయి, తక్కువ స్థాయి రాజ్యాలెన్ని, వాటి

తీరు తెన్నులు ఎలా ఉన్నాయి తెలియాలన్నది వాల్ష్ వాదన. ఈ అధ్యయనమంతా రాజ్యాల శక్తి, సామర్థ్యాలను అంచనా వేయడంపై కేంద్రీకరించబడుతుంది. శక్తి సముపార్జనలో ఏ రాజ్యమైన 'బలప్రయోగము / బలప్రదర్శనకు దిగితే ఇతర రాజ్యాలు దానిపట్ల ఎట్లా స్పందించాలి. తమని తాము ఏ విధంగా కాపాడుకోవాలో కూడా వాల్ట్ విశ్లేషణ్యాలో ప్రాధాన్యత సంతరించుకుంటుంది. శక్తి మహాత్యాకాంక్ష, ఆధిపత్య ధోరణులు) రాజ్యాలు కోరుకోవటానికి కారణం భద్రతని కోరుకోవటమే. అంతేకాని, నాయకులు వారి వ్యక్తిగత, మానసిక, సహజ గుణగణాల వలన కాదు. వాల్ట్ రాజ్యాలకు దురాలోచనలను, దుర్నడతను, దురుద్దేశ్యాలను ఆపాదించడానికి అంగీకరించడు. ఇతని అభిప్రాయంలో రాజ్యాలు సదా భద్రతను కోరతాయి. శక్తిని గూడా కోరతాయి కాని ఆ శక్తి, భద్రతకి, రక్షణకి ఉపయోగపడాలనే కాని ఇతర రాజ్యాలను కబళించడానికి కాదు. ఇందుకని హేల్జ్ యొక్క వాస్తవవాదానికి (డిఫెన్సివ్ రియలిజమని అంటే రక్షణార్థమై భద్రతని కాంక్షించే వాస్తవ వాదమవి) పేరు వచ్చింది.

వాల్ష్ వాదనలకి కొద్దిగా భిన్నంగా జాన్ మర్షిమర్ 2001వ సంవత్సరంలో ది ట్రాజెడీ ఆఫ్ గ్రేట్ పవర్ పాలిటిక్స్ అనే గ్రంథాన్ని ప్రచురించాడు. మర్షిమర్ కూడా అంతర్జాతీయ వ్యవస్థ అరాచక వ్యవస్థ అని అంగీకరిస్తాడు. ఈ కారణంగా ప్రతి రాజ్యము శక్తి కోసం, శక్తిని పెంపొందించడం కోసం తాపత్రయ పడుతుంది. ఈ ప్రయత్నాలు నిరంతరం కొనసాగుతున్నాయి కాబట్టి రాజ్యాలు తమకు లభ్యమైన శక్తితో తృప్తి పడటం అసంభవం. ఏ సందర్భంలో తమకు దొరికిన శక్తి సామర్థ్యాలను ఇతర రాజ్యాలు అధిగమించరాదనే ప్రయత్నంలో కొట్టుమిట్టాడుతూ ఉంటాయి. ఐనా సరే, ఈ పోటీ నిరంతరం సాగుతూనే ఉంటుందని మర్షిమర్ అభిప్రాయం. కాబట్టి అంతర్జాతీయ వ్యవస్థలో స్థబ్దత, స్థిరత్వాలు లేవు, ఎప్పుడూ పోటీయే. ఎల్లప్పుడూ ఎంత ఎక్కువ వీలైతే అంత ఎక్కువ శక్తి, సామర్థ్యాలకై తాపత్రయమే స్థిరత్వాలు అందుకు ఇతని అభిప్రాయంలో అంతర్జాతీయ వ్యవస్థ అగ్ర రాజ్యాల మధ్య పోటీతో నలుగుడు పడుతూ ఉంటోంది. ఇందుకు మర్షిమర్ వాదనలని అఫెన్సివ్ రియలిజమని అంటే వాంఛనీయ వాస్తవ వాదం / లేదా కాంక్షాపూరిత వాస్తవ వాదమని మనం అన్వయించుకోవాలి. ఇక్కడ రాజ్యాలకి ఉన్న వాంఛ /, కాంక్ష శాంతి, సుస్థిరతలను కావాలను కోవడం. శక్తిని కోరుకోవటం శాంతి కోసం. యుద్ధాలు చేసేది ఆధిపత్యం కోసం కాదు. అఫెన్సివ్ అన్న ఆంగ్ల పదానికి దాడి ఆక్రమణ అన్నవి భాషాపరమైన అర్థాలు. ఈ సందర్భంలో మర్షిమర్ వాడుతున్న అర్థం కాంక్ష, వాంఛ అన్న భావనతో.

2001 నుంచీ డబ్ల్యూ.టి.సి. పై దాడి, ఇరాక్, ఆఫ్ఘానిస్తాన్లపై అమెరికా దాడులు, ఉగ్రవాదం పై అమెరికా సంకల్పించిన. బహుముఖ పోరు ప్రారంభం కాకముందు మర్షిమర్ విశ్లేషణ రూపొందించబడింది. రాజ్యాలలో శక్తిని బాగా ఎక్కువగా సాధించిన అమెరికా వంటి ఆధిపత్య రాజ్యాలు గూడా హెగెమొనిక్) ప్రపంచ శాంతిని పరిరక్షిస్తాయని లేదా ఆధిపత్యం వలన, అమెరికన్ ప్రభుత్వ అభిప్రాయంలో ధర్మరక్షణ కోసం ఇరాక్పై దాడి వంటివి జరుగుతాయన్నది మర్షిమర్ విశ్లేషణలో లేదు, ఆధిపత్య ధోరణి గల రాజ్యాలు తాము విశ్వసించిన రాజకీయ ధర్మాన్నీ, విలువలను రక్షించుకొనేందుకు ఐక్యరాజ్య సమితికి అతీతంగా, సమితి ఉపయోగితను లెక్క చేయకుండా ఇరాక్, అఫ్ఘనిస్తాన్లపై దాడి చేశాయి. ఇది ప్రపంచ వ్యాప్తంగా అటు ప్రశంసకి, ఇటు విమర్శకి కూడా కారణమైంది. మన దేశంలో విద్యార్థులు ఈ విశ్లేషణని మన దేశ కాల పరిస్థితులకి అన్వయించుకోవాలి. ఉగ్రవాదం యొక్క సమస్యలతో, దాడులతో వేధింపబడుతున్న భారతదేశం ఉగ్రవాదులని ప్రోత్సహిస్తున్న సరిహద్దు రాజ్యాలపై దాడి చేసినట్లైతే ప్రపంచ రాజ్యాలు మన చర్యను . ఏ విధంగా స్వీకరిస్తాయి? స్వీకరిస్తాయా? అహ్వానిస్తాయా? విమర్శిస్తాయా? సానుభూతి కనపరుస్తాయా? సమర్థిస్తాయా? అన్న ప్రశ్నలకు జవాబులు సందేహమే, స్పష్టతలేదు. మనకి పొరుగు రాజ్యాల కంటే అధిక స్థాయిలో సైనికశక్తి ఉన్నప్పటికీ, అమెరికా చేసిన పనిని మన దేశం చేయలేకపోతోంది. దీనికి కారణం యుద్ధం తీవ్రరూపం దాల్చితే, అది అణు యుద్ధంగా మారితే పరిణామాలు విపరీతంగా ఉంటాయనే ఆలోచన. 1998లో పాకిస్తాన్ అణ్వస్త్ర రాజ్యంగా రూపొందక ముందు కూడా. ఉగ్రవాద దాడులకు, పొరుగురాజ్యాల పరోక్ష యుద్ధానికి తిరిగి జవాబు చెప్పకపోవడానికి కారణం అంతర్జాతీయ వ్యవస్థ కల్పిస్తున్న పరిస్థితులు, పరిమితులు. రెండవది అంతర్జాతీయ చట్టాలను

భారతదేశం గౌరవించడం. శత్రు వర్గాలు బాహాటంగా కాక పరోక్ష యుద్ధానికి పాల్పడుతున్నాయి కాబట్టి దాడి ఎవరిమీదా? ఎలా? ఎప్పుడు? చేయాలో నిర్ణయించుకోలేక పోవటం. కొన్నిసార్లు రాజకీయ, శిష్టవర్గాలలో ఇటువంటి అంశాల పట్ల అవగాహన లోపించటం. ఇలా ఎన్నో కారణాలు కనపడతాయి. 1990వ దశకం నుంచి మన దేశం ఉగ్రవాద సమస్యని ఎదుర్కొంటున్నా, ప్రాంతీయ స్థాయిలో శక్తివంతమైన రాజ్యంగా గుర్తింపు పొందినా, పై సమస్య పట్ల మన దేశం స్పందించిన తీరు నిరుత్సాహాన్ని కలిగిస్తుంది. పైన చెప్పిన కారణాలు, 1990వ దశకంలో అంతర్జాతీయ వ్యవస్థలో వచ్చిన మార్పులు (ద్విధృవ రాజకీయాలు ఏక ధృవ రాజకీయాలుగాను, ఐరోపాలో సామ్యవాద మడుగంటి స్వేచ్ఛా వాణిజ్యానికి పెద్దపీట వేయబడటం, పశ్చిమ ఆసియా ప్రాంతమంతా వివిధ సమస్యలతో (పాలస్తీనా సమస్య. ఇరాక్ కువైటు ఆక్రమించడం, యుద్ధం చేసి అంతర్జాతీయ వ్యవస్థ కువైట్ను రక్షించటం, ఇంధన సరఫరా సమస్య, ఇరాన్ ఒంటరితనం, ఆఫ్ఘనిస్తాన్లో తాలిబన్ల ఘాతుకాలు మొదలైనవి) అశాంతిగా తయారవటం, చైనా మరింతగా ప్రపంచ రాజకీయాలలో ప్రవేశించటం, సోవియట్ యూనియన్ అంతరించి ప్రచ్ఛన్న యుద్ధం ముగియటం), ప్రపంచ రాజకీయాలను మన దేశంలాటి ప్రాంతీయ శక్తుల రాజకీయాలను ఒక విధంగా అనిశ్చిత పరిస్థితిలో పడవేశాయి. అంతర్జాతీయ స్థాయిలో ఏర్పడిన సంచలనాలకు తోడుగా మన దేశం వంటి రాజ్యాలు యుద్ధాలు ప్రారంభించడం చేస్తే సమస్యలను మరింత జటిలం చేయడం జరుగుతుంది. 1990వ దశకంలో మన దేశ అంతర్గత వ్యవహారాలు ఇక్కడ మనం జ్ఞప్తికి తెచ్చుకోవాలి. మిశ్రమ ఆర్థిక విధానాలను సరిగా పాటించకపోయిన కారణంగా అర్థ వ్యవస్థ క్షీణదశకు చేరుకుంది. సరళీకృత ఆర్థిక . విధానాలకు ప్రారంభం జరిగింది. శ్రీ పి.వి. నరసింహారావు ప్రభుత్వం మెజారిటీ లేకపోయినప్పటికీ పూర్తి పదవీకాలం ముగించటమే కాక అనేక కీలకమైన విధాన నిర్ణయాలను, మార్పులను చేసింది. (అందులో కొన్ని : చైనాతో సత్సంబంధాలు, అమెరికాతో సన్నిహిత సంబంధాలు ఆదీ సోవియట్ యూనియన్ కనుమరుగైన సందర్భంలో, ఆగ్నేయ ఆసియా రాజ్యాల పట్ల, ఆసియాన్ పట్ల భారత్ వైఖరిలో అనేక క్రియాశీలక మార్పులు, జపాన్, ఇజ్రాయిల్ దేశాలతో (ఇవి రెండూ అమెరికాకి మిత్ర రాజ్యాలన్నది మనం విస్మరించరాదు) మన దేశం వివిధ రంగాలలో సానుకూలంగా స్పందించటం, విదేశీ పెట్టుబడులకు అర్థ వ్యవస్థను ప్రోత్సహించడం మొదలైనవి) నరసింహారావు ప్రభుత్వం తరువాత భారత రాజకీయాలలో సంకీర్ణ ప్రభుత్వాల యుగం ప్రారంభమైంది. నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (NDA), శ్రీ అటల్ బిహారి వాజ్పేయి. నేతృత్వంలో ప్రభుత్వాన్ని నడిపిస్తూ, రెండవ పోఖారన్ విస్ఫోటం చేసి దేశానికి అణ్వస్త్ర సామర్థ్యాన్ని పెంచింది. అటు తర్వాత అధికారంలోకి వచ్చిన యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ (UPA) మన్మోహన్ సింగ్ నేతృత్వంలో గడచిన ప్రభుత్వాల విధానాలను, ప్రత్యేకించి విదేశాంగ విధానాలను కొనసాగిస్తోంది.

ఈ చరిత్రని స్మరించుకోవడానికి గల కారణాలు ప్రభుత్వాలు మారినా కొన్నిసార్లు విధానాలు మారటం లేదని మనం గుర్తించడానికే. NDA అయినా UPA అయిన ఉగ్రవాదం పట్ల మన స్పందనలో మార్పులు లేవు. పై పెచ్చు ఎన్.డి.ఏ. ప్రభుత్వం పోటా చట్టాన్ని తయారు చేస్తే దానిని యు.పి.ఏ. తొలగించింది. అంతర్జాతీయ సమాజం, వ్యవస్థ భారత్‌ను సాఫ్ట్ స్టేట్ గా ఆవేశపూరిత చర్యలకు పాల్పడని రాజ్యం, అనాలోచితంగానే కాక, ఆలోచించిన తరువాత కూడా స్పందించని రాజ్యాలకు ఈ కితాబు నిస్తున్నారు ముద్రవేశాయి.

మన అంతర్గత పరిధిలోని అంశాలకు, వ్యవస్థీకరించిన వాస్తవ వాదానికి గల సంబంధాలేమిటి? అన్న ప్రశ్నకు జవాబు ఈ క్రింది విధంగా ఉన్నది.

ప్రచ్ఛన్న యుద్ధం తరువాత 21వ శతాబ్దంలోకి అడుగుపెడుతున్న ప్రపంచాన్ని విశ్లేషిస్తూ స్టీఫెన్ వాల్ట్ వంటి రచయితలు -ఆంతరంగిక వ్యవహారాలు, విధానాలు, విదేశీ వ్యవహారాలను ప్రభావితం చేయగలవని, అంతేకాక అంతర్జాతీయ శక్తిని, సామర్థ్యాన్ని పంపిణీ చేయడాన్ని కూడా ప్రభావితం చేయగలవని వ్యవస్థలో తీర్మానిస్తున్నారు. వాల్ట్ వ్రాసిన వ్యాసం ది ఎన్‌డ్యూరింగ్ రిలవెన్స్ ఆఫ్ ది రియలిస్ట్ ట్రడిషన్ 2002లో ప్రచురితమైన ప్రొలిటికల్ సైన్స్ : ది స్టేట్ ఆఫ్ ది డిసిప్లిన్ గ్రంథంలో ముద్రించడం విశేషం. మీరు రెండవ భాగంలో పరిధిని చదువుతూ ఆంతరంగిక వ్యవహారాలు కూడా అంతర్జాతీయ సంబంధాల పరిధిని

విస్తరిస్తున్నవని చదివారు. ఈ విస్తరణకి ప్రేరణ స్టీ.వాల్ట్, గిడియన్' రోజ్' మొదలైన రచయితలు, ఆంతరంగిక వ్యవహారాలు, నాయకులు - వారి ఆలోచనలు, పౌర ఆలోచనలు, రాజ్యాల ప్రవర్తనను ప్రేరేపించే అంశాలు మొదలైనవి అంతర్జాతీయ వ్యవస్థని కూడా ప్రభావితం చేస్తాయని దించటమే. వీరందిరిని నూతన సాంప్రదాయ వాస్తవవాదులుగా పేర్కొంటున్నారు.

వీరికి మల్లేనే, వాస్తవవాదనకు కొత్త అంశాలను జోడించి ఈ వాదనను హేతుబద్ధంగా సమర్ధించే వర్గం మొదలైంది. వీరిని మనం సహేతుక వాస్తవవాదంగా ప్రస్తావిద్దాం. ఈ వాదన అంతర్జాతీయ సంస్థలకు ప్రాధాన్యతనిస్తుంది. శక్తివంతమైన రాజ్యాలను, బలహీనమైన రాజ్యాలను కూడా అంతర్జాతీయ సంస్థలు వివిధ ప్రక్రియల ద్వారా కట్టడి చేయగలవు. కీలకమైన రక్షణ పరిజ్ఞానం కోసం, సాంకేతిక పరిజ్ఞానం కోసం రాజ్యాలు చేసే ప్రయత్నాలు అంతర్జాతీయ వ్యవస్థను, దాని క్రమశిక్షణను తారుమారు చేయవచ్చు. అగ్రరాజ్యాలకు ఇటువంటి మార్పులు అనుకూలంగా ఉండక పోవచ్చును. అటువంటి సందర్భంలో క్రమాన్ని తప్పుతున్న రాజ్యాలను ప్రాంతీయ, అంతర్జాతీయ సంస్థలు వివిధ రకాలైన ఒప్పందాలు, చట్టాలు, ప్రక్రియల ద్వారా వాటిని దారిలోకి తేవచ్చును. ఎన్.పి.టి. మీద సంతకం చేయకుండా భారత్ అ రాజ్యంగా గుర్తింపు కోరడం అంతర్జాతీయ సమాజానికి అంగీకారం కాదు.. భారత్తో అణు ఇంధన చేయాలంటే ఇంధన సరఫరా వర్గాలు (ఎన్.ఎస్.జి. న్యూక్లియర్ సప్లయర్స్ గ్రూప్), ఐ.ఏ,ఇ.ఏ.లు పరిజ్ఞానంలో వాణిజ్యం తమ ఆమోదాన్ని తెలిపాలి. ప్రస్తుత కాలంలో భారత్ - అమెరికాల మధ్య సంప్రదింపులన్నీ 123 ఒప్పందం పేరిట మన దేశంను ఏదో ఒక విధమైన అణు పరిజ్ఞానపు కట్టుబాట్లకు అంటే అంతర్జాతీయ క్రమశిక్షణకు లోను చేయటమే.

సంస్థలకు, వాటి ఉనికికి, సూత్రాలకు హేతుబద్ధత, నిబద్ధత కల్పించడం ద్వారా సహేతుక వాస్తవవాదం చిన్న, బలహీన రాజ్యాలకు కూడా వాస్తవవాద లక్షణాలను (అంటే శక్తి కోసం ప్రయత్నించడం, భద్రతను ఆశించటం, ఆసక్తులను పెంపొందించుకోవటం) ఆపాదించటం చేస్తోంది. స్వతంత్ర ప్రతిపత్తి, సార్వభౌమాధికారం గల రాజ్యాలు అన్నీ, అగ్రరాజ్యాలకి మల్లేనే ప్రవర్తించే అవకాశం కల్పించబడాలని వీరి వాదన. అయితే అంతర్జాతీయ క్రమాన్ని కట్టుబాట్లను "రాజ్యాలు ఉల్లంఘించకుండా ఉండేందుకు సంస్థలకు ప్రాధాన్యత కల్పించాలని వీరి అభిప్రాయం.

## 4.5 వాస్తవవాదుల మధ్య ఉన్న సాధారణ లక్షణాలు

ఆ వైవిధ్యాలు భేదాలు ఎట్లా ఉన్నా, వాస్తవవాదులు అందరూ కొన్ని సాధారణ లక్షణాలను కలిగి ఉన్నారు. అవి ఈ క్రింది విధంగా ఉన్నాయి.

**1. రాజ్యము - దాని సిద్ధాంత రూపము :** వాస్తవవాదులకి సార్వభౌమాధికారము గల రాజ్యము అంతర్జాతీయ సంబంధాలలో అత్యంత ప్రాధాన్యం గల పాత్రధారి. సార్వభౌమాధికారం రాజ్యానికి బలప్రయోగం చేయడానికి, శక్తిని ప్రదర్శించడానికి అధికారాన్ని ఇస్తుంది. ఆంతరంగికంగా, సార్వభౌమాధికారం కారణంగా రాజ్యం చట్టాలను రూపొందించడం, అమలు చేయడం చేస్తుంది. అంతర్గతంగా, శాంతి సుస్థిరతలను ఏర్పాటు చేసుకోగలుగుతోంది. కాని అంతర్జాతీయంగా అభద్రతను, అశాంతిని, ఆందోళనలను తొలగించుకోలేకపోతోంది. అరాచక వ్యవస్థను మార్చలేకపోతోంది. ఈ స్థితిని మార్చటం కోసమే రాజ్యాలు శక్తిని కోరుతున్నాయి. అయితే శక్తిని అంచనా వేయటంలో కాని, శక్తిని సమీకరించుకునే పద్ధతులను గురించి కాని, శక్తి యొక్క లక్ష్యాన్ని గురించి కాని, ఎంత శక్తి ఉంటే రాజ్యాలకు భద్రతాభావం భావం కలుగుతుందని నిర్ణయించడంలో కాని ఏకాభిప్రాయం లేదు. అందుకనే కెన్నెత్ వాల్ట్ శక్తిని గురించి కాక సామర్థ్యం గురించి ప్రస్తావించాలని వాదిస్తాడు. శక్తి కంటే సామర్థ్యాన్ని అంచనా వేయటం సాధ్యమని వాల్ట్ అభిప్రాయం.

సమకాలీన ప్రపంచంలో రాజ్యానికి, దాని వ్యవస్థకు అనేక బహుళజాతి సంస్థలు, అంతర్జాతీయ సంస్థలు, ఉగ్రవాద సంస్థలు సవాళ్ళు విసురుతున్నాయి. అయితే రాజ్యం ఈ సవాళ్ళకు నిలదొక్కుకుని తన ఆధిక్యతని, ఉపయోగితని నిరూపించుకుంటూనే ఉన్నది.

ప్రపంచీకరణ నేపథ్యంలో అంతర్జాతీయ అర్థవ్యవస్థ రాజ్య వ్యవస్థకు అతీతంగా పని చేస్తున్నట్లు కనిపిస్తున్నా, దానికి మద్దతునిస్తున్నది, వెనకనుంచి నడిపిస్తున్నది మాత్రం రాజ్యమే. అందునా అత్యంత శక్తి వంతమైన అమెరికా రాజ్యం. ఈ విశ్లేషణ వాస్తవవాదం యొక్క ప్రధాన లక్షణమైన రాజ్య వ్యవస్థను ప్రతిష్టించడానికి దోహదం చేస్తోంది.

**2.** రాజ్యాలు తమ ఉనికిని, మనుగడను సర్వవేళలా కొనసాగించాలనుకోవటం, వాస్తవవాదం యొక్క రెండవ లక్షణం. భద్రత, మనుగడని కొనసాగించడం రాజ్యాల ప్రధాన లక్ష్యాలు, మర్షిమర్ వంటి రచయితలు రాజ్యాలు నిరంతరం తమ శక్తిని, సామర్థ్యాలను పెంచుకోవడానికి కృషి చేస్తాయని వాదిస్తే, హల్జ్ వంటి రచయితలు రాజ్యాలు భద్రతను మాత్రమే కోరుతున్నాయి, కాబట్టి ఎంత శక్తిని సంపాదిస్తే మనుగడకు భంగం వాటిల్లదో అంతమాత్రంతోనే తృప్తి పడతాయని అభిప్రాయపడతారు.

జాతీయ భద్రత, జాతీయ ఆసక్తి వాటి పరిరక్షణ కోసం రాజ్యాలు చాలాసార్లు నైతిక, సైద్ధాంతిక సూత్రాలను అతిక్రమించడం తమ మనుగడ కొనసాగింపు కోసమే. తమ ఉనికిని కాపాడుకోవటం రాజ్యాల ప్రధాన కర్తవ్యం.

కాని వాస్తవాదులు అభిప్రాయంలో (స్వశక్తిపై ఆధారపడటం) రాజ్యవ్యవస్థ యొక్క మూడవ లక్షణం. అంతర్జాతీయ స్థాయిలో రాజ్యాలు ఎప్పుడుపడితే అప్పుడు తమ శక్తిని వినియోగించి ఇతర రాజ్యాలను చికాకు పెట్టవచ్చును. ఇటువంటి పరిస్థితిని ఎదుర్కోవాలంటే రాజ్యాలకు స్వీయశక్తి అవసరం. అయితే ఒకరి శక్తి వేరొకరికి ఆందోళన కలిగిస్తుంది కాబట్టి ఒక రాజ్యం భద్రత మరొక రాజ్యం అభద్రతకు పునాది అవుతోంది. రాజ్యాల ప్రవర్తనలో విశ్వసనీయత లోపిస్తోంది. భద్రతా రాహిత్యం ఏర్పడుతోంది. ఇటువంటి వాతావరణంలో రాజ్యాల మధ్య సహకారం, స్నేహపూర్వక వాతావరణ అసాధ్యం.

కాని వాస్తవంలో రాజ్యాలు పూర్తిగా స్వీయశక్తిపై ఆధారపడటం లేదు. సమిష్టి భద్రతకి ప్రాముఖ్యతనిస్తున్నాయి. ప్రాంతీయ సంస్థలకు సమస్యలను పరిష్కరించమని వివాదాల యాజమాన్యాన్ని చేయమని సూచిస్తున్నాయి.

వాస్తవవాదం, దాని లక్షణాలు సమకాలీన రాజకీయాలను అర్థం చేసుకునేందుకు ఉపయోగపడుతున్నవా? నూతన వాస్తవవాదాన్ని కూడా పరిశీలించాక అంచనా వేయవచ్చు.

## 4.6 నూతన వాస్తవికవాదం

పాశ్చాత్య రాజ్యాలలో శాస్త్రం యొక్క ప్రగతి దశల వారీగా ఎదుగుతూ, చిన్న తేడాలు కూడా ప్రత్యేక ధోరణిగా, - దృక్పథంగా రూపాంతరం చెందుతూ వస్తోంది. అందరి ప్రయోజనం మాత్రం యుద్ధాన్ని నివారించటం, శాంతిని స్థాపించటం.

ప్రచ్ఛన్న యుద్ధం ముగియటంతో, పాశ్చాత్య విశ్వవిద్యాలయాలలో శాస్త్రజ్ఞులు, కొత్త దృక్పథాలతో శాస్త్రం యొక్క అధ్యయనాన్ని, పరిధిని విస్తరించసాగారు. నూతనత్వానికి ప్రయత్నించారు. 1993లో డేవిడ్ బాల్డ్ విన్ తన "నియో- రియలిజం అండ్ నియో-లిబరలిజం : ది కంటెంపరరీ డిబేట్" అనే గ్రంథంలో ఉదారవాదాన్ని సమీక్షిస్తూ అందులోని రకాలను వాణిజ్య, రిపబ్లికన్, సామాజిక, సంస్థాపరమైనవిగా విభజించాడు. వీటిలో సంస్థాపరమైన ఉదారవాదము వాస్తవవాదాన్ని, నూతన వాస్తవవాదాన్ని కూడా సవాలు చేస్తుంది. వివిధ ప్రాంతాలలోని రాజ్యాలు తమ సార్వభౌమాధికారాన్ని కొంతమేరకు తగ్గించుకొని, ప్రాంతీయ సహకారానికి, ఆర్థిక వ్యవస్థలను సమీకరించడానికి ప్రయత్నించడమే సంస్థాపరమైన ఉదారవాదం. యూరోపియన్ కోల్ అండ్ స్టీల్ కమిషన్ ప్రారంభమైన (1950లలో) నేటి యూరోపియన్ యూనియన్ ఇందుకు నిదర్శనం. క్రమంగా వృద్ధి చెందే ప్రాంతీయ సహకారం, వాణిజ్యం, రవాణా రంగాల ద్వారా సంఘీభావంను సృష్టించడమే కాక, శాంతిని కొనసాగిస్తుంది. ఇందుకు యూరపు ఖండము, అందులో 1970, 80, 90 దశకాలలో వచ్చిన అనూహ్యమైన మార్పులే కారణం. ప్రచ్ఛన్న యుద్ధం కాలంలోని విభేదాల నుంచీ, ఉద్రిక్తత నుంచీ బయటపడి, తూర్పు పశ్చిమ యూరపులు సయోధ్యకు శాంతికి చిహ్నాలైనాయి. అయితే అర్థ శతాబ్ది కాలంలో వచ్చిన ఈ మార్పులు యూరప్పకే పరిమితమవటం, యూరపేతర ప్రాంతాలలో ఉద్రిక్తతలు కొనసాగటం అధ్యయన పద్ధతులలో స్పష్టత లోపించడానికి కారణమైంది. దీనిని అధిగమించడానికే ఫ్రీ కెన్నెత్ వాల్జ్ 1979లో తన "థియరీ ఆఫ్ ఇంటర్నేషనల్ పాలిటిక్స్" గ్రంథాన్ని ప్రచురించాడు.

## 4.7 వాస్తవికవాదం - లక్షణాలు :

**1.** నూతన ఊరూరవాదం అంతర్జాతీయ వ్యవస్థకు ప్రాధాన్యతనిస్తూ ఇది అరాచక వ్యవస్థ అని అంగీకరిస్తుంది. అందుకే రాజ్యాలు తమని తాము రక్షించుకోడానికి శక్తిని, ఆయుధ సంపత్తిని సమీకరించుకుంటాయి. అంతర్జాతీయ స్థాయిలో ప్రపంచాన్ని శాసించగల ప్రభుత్వం రాజ్యాలు. స్వీయశక్తి పై ఆధారపడక తప్పదు. భారత్ లేకపోవటంతో పాకిస్తాన్లు **1998**లో అణ్వాస్త్ర రాజ్యాలుగా అవతరించడానికి నూతన వాస్తవవాదం చేసే విశ్లేషణ సమర్ధనీయంగా ఉన్నది.

**2.** రాజ్యాల విధులు సమానమే అయినా, వారి శక్తి, సామర్థ్యాలలో ఎప్పుడూ వ్యత్యాసాలు ఉంటాయి. ఈ కారణంగా అంతర్జాతీయ వ్యవస్థలో శక్తివంతమైన, బలహీనమైన రాజ్యాలు ఏర్పడటం, తమకున్న సామర్ధ్యాన్ని బట్టి ప్రపంచాన్ని ద్విధృవ - ఏకధృవ లేదా బహుళధృవ వ్యవస్థలుగా కట్టుబాటు చేయటం జరుగుతుంది. ఒక వ్యవస్థ నుంచి ఇంకొక వ్యవస్థకు మారటం రాజ్యాల శక్తి సామర్ధ్యాల మీద ఆధారపడి ఉంటుంది. కాబట్టి అంతర్జాతీయ వ్యవస్థ రాజ్యాలను కట్టడి చేస్తుంది కాని, రాజ్యాలు వ్యవస్థను కట్టడి చేయవు. వ్యవస్థలో మార్పులకు శక్తిలో మార్పులు కారణమైనా వ్యవస్థ రాజ్యాలను, వాటి పనితీరును శాసిస్తోంది.

**3.** రాజ్యాలు స్వీయ శక్తిపై ఆధారపడుతున్నాయి. కాబట్టి, అంతర్జాతీయ వ్యవహారాలలో సహకారం, సంఘీభావం కంటే నూతన ఉదారవాదం యొక్క లక్షణం ప్రత్యేకించి వ్యవస్థాపరమైన ఉదారవాదం, పోటీ ఎక్కువ.

**4.** రాజ్యాలు, సదా తమ లాభాలను పెంపొందించుకోవటానికి, నష్టాలను తగ్గించుకునేందుకు తమ విధానాలను రూపొందిస్తూ ఉంటాయి.

**5.** అరాచక స్థితి రాజ్యాల మనుగడను మారుస్తుంది. తమ ఉనికిని కాపాడుకునేందుకు రాజ్యాలు స్వీయశక్తిని సమీకరించుకోవడంలో సామర్ధ్యాలను పెంచుకోవడంలో నిమగ్నమై ఉంటాయి.

**6.** వ్యవస్థ యొక్క అరాచకత కారణంగా రాజ్యాలు ఒకరినొకరు విశ్వసింపలేక, భద్రత కోసం సామర్థ్యాన్ని పెంచుకుంటూ పోయి ఇతరులకు అభద్రతా భావం కలిగిస్తున్నారు. ఈ భద్రతా - అభద్రతా వలయం విషవలయంగా మారి అటు రాజ్యాలను ఇట్లు వ్యవస్థను కూడా చికాకు పెడుతుంది. మరింత అరాచకతకు, అనిశ్చిత పరిస్థితికి, అస్థిరతకు దారితీస్తోంది.

ఈ విశ్లేషణ, శాస్త్రీయ అధ్యయనాలు ప్రపంచాన్ని అర్ధం చేసుకోవడానికి మనలాంటి విద్యార్థులకి కాని, విధాన నిర్ణయాలు చేసే వారికి కాని ఏ విధంగా లాభదాయకం? ప్రపంచీకరణ కాలంలో వాస్తవవాదం యొక్క అధ్యయనం ఎంతవరకు ఉపయోగకరం?

అ రాజ్యము రాజ్యం యొక్క మనుగడ, స్వీయ శక్తి ఇవి వాస్తవవాదం యొక్క ప్రధాన లక్షణాలు. రాజ్యం ప్రాధాన్యతను సమర్ధించేవారు ఎక్కువే అయినా రాజ్యం పరిమితమైన ఉపయోగం కలదని విమర్శకుల వాదన. మానవ హక్కుల ఉల్లంఘన విషయంలోను, పర్యావరణ సమస్యలను ఎదుర్కొనడంలోను రాజ్యాలు విఫలమవుతున్నాయన్నది వాస్తవం. వాస్తవవాదం ఎలా మనకి సమస్యలని పరిష్కరించగలదు. అధికారాన్ని, శక్తిని ఎక్కువసార్లు ఇక రాజ్యానికే ప్రాధాన్యతనిచ్చే దుర్వినియోగ పరచడానికి, కొన్ని సార్లు ఆధిపత్యాన్ని స్థాపించటానికి మరికొన్నిసార్లు కొద్దిగా మంచి పనులు చేయడానికి మాత్రమే రాజ్యం ప్రనికి వస్తోంది.

ఇక రెండవ లక్షణం మనుగడ కొనసాగింపు ఇటీవల కాలంలో అమెరికా తన జాతీయ ఆసక్తి పేరిట ఇరాక్‌పై దాడి చేయటం, డబ్ల్యూ.టి.సి. దాడి తర్వాత ఆఫ్ఘనిస్తాన్లో అల్‌కైదా వర్గాలు ఉన్నాయని ఆ దేశాన్ని బాంబుల వర్షంతో చిందరవందర చేయడం జరిగింది. ఈ విధానాలకి మూలం జాతీయ ఆసక్తి, మనుగడ కొనసాగింపు. డబ్ల్యూ.టి.సి. తరువాత మిగతా దేశం మీద కూడా అల్‌కైదా దాడులు చేసి తన ఉనికికి భంగం కలిగిస్తుందేమో అని భయపడిన అమెరికా ఈ దురాక్రమణకి పాల్పడింది. వాస్తవవాదాన్ని సమర్ధించే శాస్త్రవేత్తలెవ్వరూ ఈ చర్యలని సమర్ధించలేదు. పైగా **34** మంది కలిసి న్యూయార్క్ టైమ్స్ పత్రికలో "వార్ విత్ ఇరాక్ ఈజ్ నాట్ ఇన్ అమెరికాస్ ఇంట్రెస్ట్" అని ఈ యుద్ధం అమెరికాకు ఏ విధంగాను

ప్రయోజనాన్ని చేకూర్చదని వ్రాశారు. వ్యాసం రాసిన 34 మందీ అమెరికన్ పౌరులే, వాస్తవవాదులే. తమ ఉనికి ఇతరులకి (ఈ సందర్భంలో ఇరాక్, అఫ్ఘానిస్తాన్లకు) అభద్రతకి కారణమౌతోందని. . వీరు అర్థం చేసుకోగల్గుతున్నారు. కేవలం ఈ యుద్ధంలోనే కాదు, హాన్స్ మారెందో అంతటి మహాపండితుడు కూడా వియత్నాంపై అమెరికా చేసిన యుద్ధాన్ని ప్రయోజన రహితమని నిరసించాడు. ఎమ్.జె.స్మిత్ వ్రాసిన 1986వ సంవత్సరపు ప్రచురణ రియలిస్ట్ థాట్ ఫ్రమ్ వెబర్ టు కిసింజర్ లోని వ్యాసాలు వాస్తవవాద సమీక్షకు, విమర్శకు చక్కగా పనికి వస్తాయి.

ఇక మూడవ లక్షణమైన శక్తి ప్రస్తావనకి వస్తే ఇంతకుముందే చెప్పినట్లు రాజ్యాలు కేవలం తమ స్వశక్తి మీదనే ఆధారపడటం లేదు. సమిష్టి భద్రతని, ప్రాంతీయ సహకారాన్ని, ఇతర రాజ్యాల జోక్యాన్ని ఉపయోగిస్తున్నాయి. శ్రీలంక సమస్యలో నార్వే జోక్యం, యూరపులోని జాతుల సమస్యలు, యూరపులో మారణకాండను ఆపటానికి అమెరికా తన డేటన్ ఒప్పందాలు రాజ్యాలు జోక్యాన్ని ఆహ్వానిస్తున్నాయనడానికి నిదర్శనాలు. మన దేశంలో కూడా కాశ్మీర్ సమస్య పరిష్కారానికి అమెరికా జోక్యం ఆహ్వానించి పని పూర్తి చేసుకోవచ్చనే విశ్లేషణ తరచుగా కనపడుతోంది.

అన్నిటికంటే వాస్తవవాదుల మీద పెద్ద విమర్శ ప్రచ్ఛన్న యుద్ధం ముగింపునీ, సోవియట్ యూనియన్ పతనాన్ని వాస్తవవాదులు ముందుగా ప్రకటించలేకపోయారు అని. ఇక్కడ మనం తెలుసుకోవల్సిన విషయం ఏమిటంటే వాస్తవ రాజకీయాలు సిద్ధాంతాలకు, దృక్పథాలకు అతీతంగా కొనసాగుతాయి. సామాజిక శాస్త్రాలు కూడా శాస్త్రాలే అనిపించు కునేందుకు అనేక సిద్ధాంతాలు, దృక్పథాలు, అధ్యయన పద్దతులు ఏర్పడ్డాయి. వాస్తవాలని సిద్ధాంతాలు విశ్లేషణకి కుదించడం కాని, సిద్ధాంతాలకు వాస్తవాలని ఆపాదించడం కాని అన్ని సందర్భాలలోను సాధ్యం కాదు. ఇది చైతన్య వంతమైన మానవ సమాజం. ఇందులోని వింతలు విశేషాలు నిత్యనూతనం. వీటిని సిద్ధాంతీకరించడం ఒక ప్రయత్నం మాత్రమే అవుతుంది. కాని అందులోంచి శాస్త్రీయత అనేది ఉత్పన్నమవటం నూటికి నూరు పాళ్ళు జరగటం అసంభవంగా కనబడుతుంది. కాబట్టి వాస్తవవాదం కూడా వాస్తవానికి కొద్దిగా దూరంగానే ఉన్నది కాని, దగ్గరగా లేదు.

ఆదర్శవాదులకు భిన్నంగా వాస్తవిక వాదులు సమకాలీన పరిస్థితులకు, భద్రత మరియు శక్తి అంశాలకు ఎక్కువ ప్రాధాన్యత నిచ్చారు. వీరి ధృక్పథం మానవ స్వభావం పట్ల వీరికున్న అభిప్రాయాలను ఆధారంగా చేసుకొని రూపుదిద్దుకోవటం జరిగింది. వీరి అభిప్రాయంలో మానవుడు హాబ్స్ ప్రాకృతిక వ్యవస్థలోని మానవుని లాగా అభద్రతా భావనకు లోనై ఉంటాడు. సమాజంలోని ఇతర వ్యక్తులు తనను నాశనం చేయటానికి ప్రయత్నిస్తూ ఉంటారనే భావనతో, తనను రక్షించుకోవటానికి అవసరమైతే ఇతరులను చంపటానికి ప్రతిమానవుడు సిద్ధంగా ఉండాలని వాస్తవిక వాదులు అభిప్రాయపడ్డారు. ఇదే అభిప్రాయాన్ని అంతర్జాతీయ సమాజానికి అన్వయించినప్పుడు, అంతర్జాతీయ రంగంలో ప్రతి రాజ్యం 'తన జాతీయ ప్రయోజనాన్ని పరిరక్షించు కోవటానికి, పెంపొందించుకోవటానికి'' "సిద్ధంగా ఉండాలని వీరు అభిప్రాయపడ్డారు. ఆవిధంగా అంతర్జాతీయ సమాజంలో శతృత్వం, సంఘర్షణ అనేవి సాధారణ విషయాలుగా వీరు భావించారు. అంతేగాక వీరి అభిప్రాయంలో శక్తినిగురించి పోరాటం (Struggle for Power) అనేది అంతర్జాతీయ సమాజంలో ఒక శాశ్వతమైన, మరియు సర్వవ్యాప్తమైన అంశము.

ఈ కారణంగానే వాస్తవిక వాదులు రాజ్య ప్రయోజనాలకు, వివిధ ప్రక్రియలు తమ రాజ్యప్రగతికి ఏవిధం ఉపయోగకరంగా ఉండగలవు అన్న విషయాలకు ప్రాధాన్యత ఇస్తారు. ఈ సందర్భంలో వీరు నైతిక సూత్రాలప ఉదాసీన వైఖరి (Indifference)ని వ్యక్తీకరించారు. రాజ్య ప్రయోజనాలను పరిరక్షించలేని నైతిక సూత్రాలక ఆధిక్యత ఇవ్వటాన్ని వీరు ఖండించారు. రాజ్యం యొక్క పరిస్థితులకు, అవసరాలకు, ప్రయోజనాలకు అనుగుణంగ ఉండాలనేగాని, కేవలం నైతిక ధృక్పథంలోనే ఉండటానికి వీలులేదని వీరి భావన. జార్జీ ఎఫ్. కెన్నెన్ దృష్టిలో ఒక్కరు తమనైతిక సిద్ధాంతాలను ఇతరుల పై రుద్దే ప్రయత్నం చేయరాదు. హేన్స్ జె. మార్గ్గంతా "రాజ్య అవసరాలక అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, విదేశాంగ నీతి అనేది నైతిక సూత్రాలకు కాక 'రాజ్య అవసరాలకు అనుగుణంగ ఉండాలని వాదించాడు.

## 4.8 హేన్స్ జె. మార్గాంథో - రాజకీయ వాస్తవిక వాదం

వాస్తవిక వాద సిద్ధాంతాన్ని ఎందరో రచయితలు సమర్థించినప్పటికీ, వాస్తవిక వాదానికి ఒక సిద్ధాంత రూపకల్పనను, ప్రాచుర్యాన్ని కలిగించిన ఘనత అమెరికన్ రాజనీతిజ్ఞుడు హేన్స్ జె మార్గాంథోకు చెందుతుంది. వాస్తవానికి మార్గాంతౌ సిద్ధాంతాన్ని ఒక ప్రత్యేకమైన భావనా సాంప్రదాయం (School of Thought) గా మలచి, దానికి నూతన జీవాన్ని ప్రసాదించాడు. అందువల్లే, సిద్ధాంతాన్ని కొందరు అతని పేరు మీద, మార్గాంతాయిజమ్ (Morgenthauism) అని పర్యాయపదంతో కూడా పిలుస్తాడు. మార్గాంతో అభిప్రాయంలో జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, శక్తిని అధీనం చేయటమే సిద్ధాంతంలోని ప్రధానాంశము. దీనిని, వాస్తవిక వాద సిద్ధాంతం, అనటానికి ప్రధాన కారణం ఇది'' జాతీయ ప్రయోజనాలతో, ముడిపడి ఉండటమే. వివిధ రాజ్యాల రాజకీయ నాయకులు తమ తమ జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి లేదా సాధించడానికి, శక్తిని ఆధారం చేసుకొని ఏరీతిగా వ్యవహరిస్తారో సిద్ధాంత పరంగా తెలియపరచటమే ఈ సిద్ధాంత ముఖ్య లక్షణము. శక్తికి, ఇందులో -కీలకమైన స్థానం ఇవ్వటం వలన సిద్ధాంతాన్ని శక్తి ఆధార సిద్ధాంతమని (Power approach) అని కూడా అంటారు. మార్గాంథో ఉద్దేశంలో శక్తి అనగా 'ఇతర మనుష్యల యొక్క ఆలోచనలు, చర్యలపై ఒక మనిషికలిగి ఉన్న నియంత్రణ.

మార్గాంతౌ వాస్తవిక వాద సిద్ధాంతాన్ని 'జాతి రాజ్యాల మధ్య రాజకీయాలు' (Politics Among Nations) అన్న తన ప్రసిద్ధ గ్రంథంలో వివరించారు. గ్రంథము మొదట అధ్యాయంలో మార్గాంథో తన సిద్ధాంతాన్ని వాస్తవిక వాదం అనడానికి ప్రధాన కారణం 'మానవ స్వభావాన్ని, చారిత్రక ప్రక్రియలను యధార్థంగా చిత్రీకరించటానికి ప్రయత్నం చేయటమే'నని పేర్కొన్నాడు. అంతేగాక అతడు తన సిద్ధాంతాన్ని అనుభవ పూర్వక (Empirical) మరియు ఆచరణాత్మక (Pragmatic) సిద్ధాంతముగా పేర్కొన్నాడు. మార్గాంతా సిద్ధాంతంలోని సారాంశము రాజనీతి వాస్తవిక వాదానికి సంబంధించి అతడు వివరించిన ఆరుమేలికాంశాలె. వాటిని మనం సంక్షిప్తంగా చర్చిద్దాం. అవి :

1) నవ స్వభావం పై ఆధారపడిన వస్తుపరమైన సూత్రాల (Objective laws)చే రాజనీతి శాసించబడుతోంది. సాంఘిక ప్రపంచములో మానవుని స్వభావాన్ని శాసించే నియమాలు శాశ్వతమైనవి. కాబట్టి మానవ స్వభావం ఆధారంగా రూపొందించిన రాజకీయ సిద్ధాంతాలు కూడ శాశ్వతత్వాన్ని కలిగి ఉంటాయి. అందువలన మానవ స్వభావానికి సంబంధించిన వాస్తవాలను జాగ్రత్తగా పరిశీలించి, రాజకీయ సిద్ధాంతాల రూపకల్పనలో వాటిని హేతుబద్ధంగా అన్వయించటమే మనం చేయవలసింది.

2) రాజకీయ వాస్తవిక వాదంలో ముఖ్యమైంది జాతీయ ప్రయోజనం (National Interest). రాజ్యాధి నేతలయొక్క ఆలోచన, చర్యలు జాతీయ ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని శక్తి పై ఆధారపడి ఉంటాయి. అంతర్జాతీయ సంబంధాలలో ఏది వాంఛనీయమో, ఏదీ సాధ్యమో అనేదానికి ప్రాధాన్యత నీయదు. వాస్తవిక వాదం దృష్టిలో ఒక రాజ్యంయొక్క విదేశాంగ విధానం ఆరాజ్యం రాజకీయంగా విజయం సాధించటానికీ ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వాలి. ఇందు పాల్గొను రాజకీయ నాయకుల భావాలకు, సిద్ధాంతాలకు ఇది దూరంగా ఉండాలి.

3) వాస్తవిక వాదం 'ప్రయోజనం' అనే పదానికి నిర్దిష్టమైన అర్థాన్ని ఆపాదించడం. 'ప్రయోజనం' అనేది రాజకీయాలలో శాశ్వతమైన అంశం అయినప్పటికీ, 'ప్రయోజనం' స్వభావాన్ని నిర్ణయించడంలో పరిసరాలు (Environment) చాలా ప్రధాన పాత్ర నిర్వహిస్తాయి. మారిన, మారుతున్న పరిసరాలను బట్టి జాతీయ ప్రయోజనం, స్వభావం కూడ మారుతూ ఉంటుంది. అంతేకాకుండా వాస్తవిక వాదంలో, దృష్టిలో పరిస్థితుల ప్రభావాన్నిబట్టి ఒక రాజ్య జాతీయ ప్రయోజనం, రాజ్య జాతీయ ప్రయోజనానికి భిన్నంగా ఉంటుంది.

4) రాజకీయ వాస్తవిక వాదం నైతిక సూత్రాలపట్ల ఉదాసీన వైఖరిని అవలంభించినప్పటికీ, అంతర్జాతీయ సంబంధాలలో విశ్వజనీనమైన నైతిక సూత్రాలను రాజ్యాల ప్రవర్తనకు నిష్కర్షగా అపాధించలేమని భావిస్తుంది. పరిస్థితులను బట్టి, కొన్ని

సందర్భాలలో రాజ్యాధిపతులు వ్యవహరించే తీరుకు అనుకూలంగా నైతిక సూత్రాలను మలచుకోవలసి ఉంటుంది. వాస్తవిక వాదం అభిప్రాయంలో 'దూరదృష్టి'తో కూడిన వివేచన (Providence) అనేది రాజకీయాలలో చాల ఉత్కృష్టమైనది.

5) విశ్వాన్నంతటినీ శాసించే నైతిక సూత్రాలకు, ఒక రాజ్యం అనుసరించే నైతిక సూత్రాలకు మధ్య పోలికను ఆపాదించడం అనవసరము. అంతర్జాతీయ సంబంధాలలో ప్రతిరాజ్యం 'శక్తి' ఆధారంగా తన అంతర్జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా ప్రవర్తిస్తుంది.

6) ఆర్థిక శాస్త్రం ఏవిధంగా తన ప్రయోజనాన్ని, పరిధిని సంపద ద్వారా సూచిస్తుందో, అదేవిధంగా రాజనీతి శాస్త్రం తన పరిధిని, ప్రయోజనాన్ని 'శక్తి' ద్వారా వ్యక్త పరుస్తుంది.

మార్గాంతౌ తన రాజకీయ వాస్తవికవాద సిద్ధాంతాన్ని మూడు మౌలిక అంశాల (Basic Assumptions) పై ఆధారపడి రూపొందించాడు. అవి : 1.రాజనీతిజ్ఞులు తమ జాతీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వ్యవహరిస్తారు. 2. ప్రతి రాజ్యం జాతీయ ప్రయోజనం ఆరాజ్యం ప్రాదేశిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక ప్రభావాల వ్యాప్తిని పెంపొందించుకోవటానికి తన శక్తిని ఉపయోగిస్తుంది. దీనిని బట్టి వాస్తవికవాదం దృష్టిలో ఒక రాజ్యం విదేశాంగ విధానం 'శక్తి' లేక 'ప్రభావం' ఆధారంగానే రూపొందించబడుతుంది.

అంతర్జాతీయ సంబంధాలలో మార్గాంథో 'శక్తి'ని ఒక సాధనం (Means) గాను, లక్ష్యం (end) గాను కూడ పరిగణించాడు. అతని ఉద్దేశంలో శక్తి ద్వారానే జాతీయ ప్రయోజనం కాపాడబడుతుంది. అదేవిధంగా జాతీయ ప్రయోజనాన్ని పరిరక్షించటానికి శక్తి అవసరమౌతుంది.

మార్గాంథో అభిప్రాయంలో జాతీయ, అంతర్జాతీయ రాజకీయాలకు మూలం శక్తి. అందుచేతనే అతడు అంతర్జాతీయ రాజనీతిని, సాధారణ రాజనీతి సిద్ధాంతంలో ఒక ప్రత్యేక భాగంగా పరిగణించాడు. ఈకారణంగానే సాధారణ రాజకీయాలకు, అంతర్జాతీయ రాజకీయాలకు మధ్య ఎటువంటి భేదం లేదని మార్గాంథో అభిప్రాయపడ్డారు. ఇతని భావనలో వివిధ వ్యక్తుల మధ్యగాని, రాజకీయ పక్షాల మధ్యగాని ఏర్పడే పోటీలేక సంఘర్షణ శక్తి కోసమే. ఇదే రాజ్యాల మధ్య జరిగినప్పుడు అది అంతర్జాతీయ సంబంధాల పరిధిలోకి వస్తుంది.

మార్గాంథో పదే పదే అంతర్జాతీయ సంబంధాల సారాంశం 'శక్తి'గా చెప్పడం జరిగింది. అయితే 'శక్తి' అనేది జాతీయో ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వ్యవహరిస్తుంది. విదేశాంగ విధానాన్ని అత్యంత ప్రభావితం చేసేది. జాతీయ ప్రయోజనమే. కానీ జాతీయ ప్రయోజనాల దృష్ట్యా, మారుతున్న పరిస్థితులను గుర్తించి, వాటికి అనుగుణంగా వ్యవహరించడం విదేశాంగ విధానపు ప్రాథమిక కర్తవ్యమని మార్గాంథో నొక్కి చెప్పాడు.

మార్గాంథో జాతీయ ప్రయోజనాలకు ఎక్కువ ప్రాధాన్యమిచ్చినప్పటికీ నైతిక సూత్రాల విలువను గుర్తించారు. రాజకీయ చర్యల వెనుక నైతిక లక్ష్యం ఉండాలని భావించారు. కానీ అదే సమయంలో నైతికపరమైన సానుభూతికి, జాతీయ ప్రయోజనాలకు మధ్య ఘర్షణ వచ్చినప్పుడు జాతీయ ప్రయోజనాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని మార్గాంతౌ వాదించాడు.

మార్గాంథో అంతర్జాతీయ రంగంలో శాంతిని నెలకొల్పటానికి అనువైన వివిధ మార్గాలను క్షుణ్ణంగా పరిశీలించి వాటిని మూడు తరగతులుగా వర్గీకరించాడు. అవి : 1. నియంత్రణ ద్వారా శాంతి (Peace Through Limitation) నిరాయుధీకరణ, ఆయుధాల నియంత్రణ, సమిష్టి భద్రత మొదలయినవి. 2. పరివర్తన (మార్పు) ద్వారా శాంతి (Peace through transpermation) ప్రపంచ ప్రభుత్వం ఏర్పాటు, ప్రపంచ రాజ్యం లేదా విశ్వసమాజం స్థాపన మొదలగునవి3.సర్దుబాటు ద్వారా శాంతి (Peace through accommodation), దౌత్యనీతి. ఈమూడు మార్గాలలో మార్గాంతా సర్దుబాటు ద్వారా రాజకీయ దౌత్యనీతి ద్వారానే అంతర్జాతీయ సమాజంలో శాంతిని సమర్థవంతంగా నెలకొల్పటానికి అవకాశముంటుందని భావించాడు. ఇతని అభిప్రాయంలో

దౌత్యనీతి ప్రత్యక్షంగాను, పరోక్షంగాను అంతర్జాతీయ సంఘర్షణలను, వివాదాలను సర్దుబాటు చేయటానికి, తగ్గించటానికి, పరోక్షంగా ప్రపంచ ప్రజల మధ్య సదవగాహనను పెంపొందించి ప్రపంచ రాజ్యం వైపు సముఖులుగా మార్చటానికి దోహదం చేస్తుందని అభిప్రాయ పడినాడు. అదే సమయంలో మార్గంతౌ ప్రపంచశాంతిని స్థాపించటానికి అనువైన వివిధ మార్గాలను ప్రాబల్య సమతుల్యము, అంతర్జాతీయ న్యాయం, అంతర్జాతీయ నైతిక సూత్రాలు, ప్రపంచ ప్రజాభిప్రాయం మొదలగునవి గురించి కూడ వివరించాడు.

## 4.9 సంప్రదింపు మరియు చదవాల్సిన గ్రంథాలు

1. Q. Write - The Study of Investment on Relations

2. Vinay Kumar Malhotra - International Relations

3. Mahendra Kumar - International Relations

పాఠం - 5

# శక్తి

# (Power)

## 5.0. లక్ష్యం :

అంతర్జాతీయ రాజకీయ అధ్యయనంలో 'శక్తి' భావన చాలా ప్రధానమైనది, వివాదాస్పదమైనది. అత్యవసరమైనది. శక్తి యొక్క మూలకాన్ని, సమతౌల్యాన్ని, సమతౌల్యపు లక్షణాలను తెలుసుకొనుట ఈ పాఠం యొక్క లక్ష్యం.

## పాఠ్యాంశ విషయసూచిక :

5.1. శక్తి

5.1.1. శక్తి మూలకాలు

5.1.2. జాతీయశక్తి మూల్యాంకనము.

5.2. జాతీయ ప్రయోజనం

5.2.1. జాతీయ ప్రయోజనపు అంతస్సూచనలు

5.3. శక్తి సమతౌల్యం

5.3.1. శక్తి సమతౌల్య లక్షణాలు.

5.3.2 శక్తి సమతౌల్య భావన - అంచనా

5.4. శక్తి శూన్యత

5.5. సారాంశం

5.6. నమూనా ప్రశ్నలు

5.7. చదువదగిన గ్రంథాలు

## 5.1. శక్తి (Power) :

అంతర్జాతీయ రాజకీయాల అధ్యయనంలో 'శక్తి' భావన అత్యంత ప్రధానమైనది. అదేవిధంగా అత్యంత వివాదాస్పదమైనది. శక్తి అనేది రాజకీయాలకు అత్యవసరమైన మూలకము. శక్తి కొరకై పోరాటాలు సర్వకాలాలకు సార్వజనీనము. ఇది వాస్తవ పూర్వక అనుభవమని, కాదనలేని సత్యమని Morgenthau అభిప్రాయం. ఇతరుల మనస్సుపై, వారి చర్యలపై ప్రభావితం చేయగల సమర్థతయే శక్తి అని అతని భావన. Palmer and Perkins శక్తి అనే పదం వాడటంలో ప్రభావం, బల ప్రయోగం, సామర్థ్యాలను సూచించడం జరిగింది. తాము కోరుకునే విధంగా అవతల వ్యక్తులు పనిచేసేటట్లు నియంత్రించగల యోగ్యత లేక సమర్థతయే 'శక్తి' అని విశాల దృక్పథంలో వివరించవచ్చు.

ఇతర రాజ్యాలను లేక భవిష్యత్ పరిణామాలను అంతర్జాతీయ సంబంధాలలో నియంత్రించగల లేక

ప్రభావితం చేయగల సమర్థతయే 'శక్తి' అని నిర్వచింపవచ్చు. దేశీయంగ లక్ష్యాలకు అనుకూలంగా ఇతర నటుల ప్రవర్తనను ప్రభావితం చేయగల సమర్థతను సాధించగల బలము లేక యోగ్యత పొందే మార్గమే 'శక్తి' అని అనేకమంది మేధావులు యోచించారు. జాతి ప్రతిష్ట, ప్రాదేశిక పరిరక్షణ, దేశ భద్రత వంటి లక్ష్యాల సాధనకు లేక పరిరక్షణకు ద్రవ్యము మాదిరిగా శక్తి అనేది ఒక సాధనమని మరికొందరు భావించారు. అనునయింపు, పారితోషికం, బెదిరింపు, బలప్రయోగం వంటి ప్రభావితాయుత సాంకేతిక యుక్తులను రాజ్యం ప్రదర్శించి తన గమ్యాలను చేరే ప్రయత్నం చేస్తుంది.

### 5.1.1. శక్తి మూలకాలు (Elements of Power) :

ఇతర నటుడు లేక నటుల సందర్భంగా శక్తి వినియోగించే పరిస్థితులను బట్టి శక్తి మూలకాలన్నింటినీ – అనగా సైనికపర సమర్థత, ఆర్థిక వనరులు, జనపరిమాణం మొదలైనవి సందర్భానుచితంగా తీసుకుని జాతీయశక్తి అంచనా వేయబడుతుంది. సైనిక శక్తి అధికంగా ఉంటే ఆ రాజ్యం చాలా శక్తివంతంగా తోచవచ్చు. శతృరాజ్యం మరింత బలమైనదైనపుడు లేక సంఘర్షణ స్వభావం వేరే విధంగా ఉన్నపుడు ఈ శక్తి చాలకపోవచ్చు లేక అసందర్భంగా తోచవచ్చు. ఎవరిపైన శక్తి? ఎందుకొరకు శక్తి? అనే ప్రశ్నలకు దొరికే జవాబులే ఆ శక్తి పరిమాణాన్ని నిర్ధారిస్తాయి.

శక్తి అనేది చారిత్రక పరంగా సైనిక సమర్థతతో అనుసందింపబడింది. అయితే ఒకే ఒక శక్తి మూలకంతో జాతీయశక్తిని నిర్ధారింపలేము. ఒక పని చేయటానికి గల సమర్థత, వాస్తవంగా అట్టి సమర్థతను వినియోగించటం అనే రెండు సందర్భాలలోను శక్తి అనే పదాన్ని వాడటమే అసలు సమస్య. రాజకీయపరంగా ఒక దేశంలో ఉన్న ప్రభుత్వం యొక్క సమర్థత మనస్తత్వపరంగా జాతీయ ఏకతలు – ఈ రెంటికి గల పరస్పర సంబంధాలవంటి అనేక విషయాలపై వాస్తవంగా రాజ్యం తన శక్తిని వినియోగించే సమర్థత ఆధారపడుతుంది.

శక్తి మూలకాలు అనేక తీరనదులుగా విభజింపబడినాయి. విశాల దృక్పథంలో శక్తిని మూడు తరగతులుగా విభజింపవచ్చు. 1. సహజశక్తి 2. సాంఘిక శక్తి 3. భావాత్మక శక్తి. మొదటి తరగతి శక్తికి చెందేవి: భౌగోళికత, వనరులు, జనాభా, రెండవ తరగతికి చెందేవి : ఆర్థికాభివృద్ధి, రాజకీయ నిర్మాణం, జాతీయ సాంస్కృతి – సుస్థితి. మూడవ వర్గానికి చెందేవి : భావసంపద, మేధా సంపత్తి, జ్ఞానవంతమైన నాయకత్వం. ఎంత విపులంగా జాతీయశక్తి మూలకాలను వివరించినప్పటికి వాటిని ఒక దాని నుండి ఒకదానిని వేరుచేయటం కృత్రిమంగా ఉంటుంది. జాతీయ లక్ష్యాల సాధనలో ఈ మూలకాలన్నీ సమిష్టి వనరులుగా పనిచేస్తాయి.

పై విషయాలన్నింటితో అతి సన్నిహితంగా ఉండే విషయం జాతీయ శక్తి నిరంతరం చలనం పొందుతుందే గాని స్థిరంగా ఉండదు. శక్తి సంబంధాలు, శక్తి కారకాలు ఏవైనా మార్పుల కతీతం కావు. గత శతాబ్దిలో ముఖ్యంగా సైనికపర సాంకేతికతలలో వచ్చిన శీఘ్రమైన మార్పుల వలన ఈ చలనం అనేది మరింత వేగవంతం అయింది. U.S.A జరిపిన అణువిస్ఫోటనతో ఆ రాజ్యం శక్తి స్థాయిలో గొప్ప మార్పు వచ్చింది. యుద్ధ స్వభావం మారింది. అంతర్జాతీయ సంబంధాల నిర్వహణలో మార్పులొచ్చాయి. అదేవిధంగా ఒక యుద్ధంగాని, విప్లవం గాని శక్తి స్థాయిలో మార్పులు తేవచ్చు. రెండు ప్రపంచ యుద్ధాలు ఐరోపా రాజ్యాలలో భీభత్సాన్ని కలిగించాయి. అవే యుద్ధాల ఫలితంగా U.S.A., USSR లు అగ్రరాజ్యస్థాయికి చేరుకున్నాయి. అభివృద్ధి చెందుతున్న ప్రపంచ

రాజ్యాలను వలస విధాన నిర్మూలన దిశగా నడిపించాయి. మూడు వందల సంవత్సరాల పైబడి స్థిరంగా బలపడిపోయిన ఈ వలస విధానం 50 సంవత్సరాలలోపే పూర్తిగా పెకలించబడింది. ఆర్థికాభివృద్ధి కూడా ఒక రాజ్యపు శక్తి స్థాయిలో వేగవంతంగా మార్పులు తేగలదు. 1945 అనంతరం జర్మనీ, జపాన్ దీనికి ఉదాహరణలు. నూతన వనరుల అన్వేషణ లేక విచక్షణారహిత వనరుల వినియోగం వలన కూడా శక్తి సమతౌల్యం మారుతుంది. తరిగిపోతున్న చమురు నిల్వలపై నియంత్రణ ద్వారాను, చమురు ఉత్పత్తిదారుల సంఘముగాను తన సమర్థతతో నాటకీయపరమైన మార్పులకు OPEC ప్రదాన కారణంగా నిలిచింది

## 5.1.2. జాతీయశక్తి మూల్యాంకనం (The Evaluation of National Power) :

జాతీయశక్తి మూల్యాంకన చేయుట చాలా కష్టమైన పని. అనేక అస్పష్టమైన కారణాల వలన, ఒక రాజ్యము యొక్క శక్తిని అంచనా వేయడం ఎలా? అనే ప్రశ్నకు తగిన జవాబు లేదు. ఎలా అంచనా వేయాలన్నా కొన్ని అవాంతరాలున్నాయి: 1. శక్తి సాపేక్షికత 2. శక్తిపరంగా అంచనాలకు – వాస్తవాలకు గల అంతరం 3. శక్తి స్పష్టత. ప్రపంచ రాజకీయాలలో ఒక రాజ్యం పూర్తి సామర్థ్యం దాని జాతీయ శక్తితో సమం అని భావించడమైనది.

శక్తి మూలకాలన్నీ పరస్పరం కలిసిపోయి ఉండటం ఒక ప్రధాన సమస్య. జాతీయ శక్తి మూలకాల విషయంలో రెండు ముఖ్యమైన ప్రశ్నలున్నాయి. విభిన్న మూలకాల సాపేక్షిక ప్రాధాన్యత ఎట్టిది? అనేది మొదటి ప్రశ్న. రాజ్యపు శక్తికి ఏది సూచిక? అనేది రెండవ ప్రశ్న. శక్తిని అంచనా వేయటంలో మూడు చిత్రమైన పొరపాట్లు జరుగుతాయని Morgenthau అన్నాడు. కేవలం ఒకే ఒక్క రాజ్యపు శక్తి సాపేక్షికత అంచనాకు అందదు. శక్తి కూడా అన్నింటి మాదిరిగా సందర్భానుసారంగాను, సాపేక్షికంగాను ఉంటుంది. గతంలో ఏదో ఒక సమయంలో నిర్ధారిత పాత్ర పోషించిన ఏదో ఒక శక్తికారకం అనునిత్యం స్థిరంగా, శాశ్వతంగా ఉంటుందని భ్రమపడటం రెండవ పొరపాటు. భౌగోళికపర కారకానికి తిరుగులేదని కొందరు రచయితలు భావించారు. ఈ శక్తి కూడా సమయానుకూలంగా మార్పు చెందుతుంది. మొదటి ప్రపంచ యుద్ధ ప్రారంభం నాటికి సముద్రజలాలపై బ్రిటన్కు తిరుగులేని ఆధిపత్యం ఉండేది. రెండవ ప్రపంచ యుద్ధ సమాప్తికి రెండవ స్థానానికి బ్రిటన్ దిగజారింది. ఏదో ఒక కారకానికి నిర్ధారిత స్థానాన్ని (పాత్రను ఆపాదిస్తూ మిగిలిన ఇతర కారకాలను విస్మరించటం మూడవ పొరపాటు. అన్ని కారకాలకు ఒకే స్థానం ఉండదు. ఏ ఒక కారకం తనంతట తానుగా సంపూర్ణం కాదు. శక్తి కారకాలన్నీ పరస్పరాధారితాలు, పరస్పర సంబంధితాలు. ఉదాహరణకు, అధిక జనసంఖ్య కల దేశంలో ఆర్థికాభివృద్ధి లోపించినపుడు అది ఆ రాజ్యపుశక్తి హీనత అనవచ్చు. అయినా విభిన్న శక్తి మూలకాల సాపేక్షిక ప్రాధాన్యతను సార్వత్రీకరించడం అసాధ్యమేమీ కాదు. జనసంఖ్య. రాజకీయ నిర్మాణం, ఆర్థికపర ఉత్పత్తి, సామర్థ్యాలతో సరిపోల్చితే జాతీయ వనరులు, భౌగోళికత, సుస్థితులు దిగువ స్థాయిలో ఉంటాయని Organski భావించాడు. రాజకీయ నిర్మాణ ఆధునికీకరణ, పారిశ్రామికీకరణలు ఒక రాజ్యం యొక్క శక్తిని పెంచగలవు. ఆర్థిక పురోభివృద్ధి కొనసాగింపు, ప్రభుత్వపు సమర్థత, రాజకీయ సంబంధంగా ఏర్పరచుకొనే మైత్రులు, సంపదలు ద్వారా రాజ్యం తన శక్తిని అధికం చేసుకోవచ్చు.

రాజ్యాలు శక్తిని పొందటానికి, పోగొట్టుకొనటానికి ప్రత్యేకంగా నిర్ధారిత నియమం అంటూ ఏమీ లేదు. దేశాల ఉన్నతి. పతనాలపై నియంత్రణ అంటూ ఏమీ లేదు. నూతన పరిస్థితులు, సవాళ్ళను ఎదుర్కొనే సందర్భంలో

తన వ్యవస్థలలో సర్దుబాట్లు చేసికునే సమర్థత, విధానాలను సరిచూచుకునే సమర్ధత, భావాలను మార్చుకొనే సమర్ధతలపై ఒక రాజ్యం ఖ్యాతి కొనసాగటం అనేది ఆధారపడుతుంది. అదేవిధంగా శక్తి సంబంధితం చలనం చెందుతుందేకాని ఎప్పుడు ఒకేలా స్థిరంగా ఉండజాలదు.

కేవలం జాతీయశక్తి మూలకాల ప్రస్తావనతోనే జాతీయ శక్తిని నిర్వచింపడం సాధ్యపడదని Palmer and Perkins అభిప్రాయం. సైనికపరంగా వ్యక్తం అయ్యేదే శక్తి అని Herold Sproot and Margaret భావించారు. Morgenthau రాజకీయశక్తినే శక్తిగా సూచించాడు. ఈ కారణంగా ఒక నిర్దిష్ట పదజాలంలో శక్తి నిర్వచింపబడదు. అది సరిపోల్చతగినది. నిత్యం మార్పులకు లోనవుతుంది. అది ఒక సాపేక్షిక భావన. ఇతర కారకాలతో సరిపోల్చవచ్చు.

## 5.2. జాతీయ ప్రయోజనం (National Interest) :

జాతీయ ప్రయోజనం అనే పదము అంతర్జాతీయ విధానంలో అత్యంత ప్రధానమైన భావన. "మనకు శాశ్వత మిత్రులు లేరు. మనకు శాశ్వత శత్రువులు లేరు. మన ప్రయోజనాలు శాశ్వతం. ఆ ప్రయోజనాలను అనుసరించడం మన బాధ్యత" అని Lord Palmerston ఉద్దేశించాడు. ఈ భావనకు Morgenthau and Arnold వంటి రాజనీతి శాస్త్రజ్ఞులు, రాజకీయవేత్తలు అత్యంత ప్రాధాన్యతనిచ్చారు. అయితే ఈ భావాన్ని వ్యతిరేకించేవారిలో అతి ముఖ్యుడు అమెరికా అధ్యక్షుడు Woodrow Wilson అతని మాటలలో, "జాతీయ ప్రయోజనాల ఆధారంగా రాజ్యపు విదేశాంగ విధానాన్ని నిర్ధారించటం ప్రమాదకరం. మనలను నిర్దేశించగలిగేది సుస్థిరతే కాని ఆవశ్యకతలు కాదు" అనే నియమాన్ని నిర్లక్ష్యం చేసే సాహసాన్ని చేయలేము. చేరవలసిన ఏ స్వార్థపూరిత గమ్యాలు మనకు లేవు".

### 5.2.1. జాతీయ ప్రయోజనం అతస్సూచనలు (Implications of National Interest) :

జాతీయ ప్రయోజనం ఒక సందిగ్ధమైన భావన అని అనేక మంది రచయితలు పేర్కొన్నారు. అది ఒక అసాధారణ, నిరాకార, అస్పష్ట భావన. సందర్భాన్ని బట్టి ఆ భావన అర్థం మారుతూ ఉంటుంది. దీని స్పష్టమైన అర్థము నిర్ధారించుటలో రచయితలలో ఏకాభిప్రాయం లేదు. జాతీయ ప్రయోజనం అనే భావన నిష్పక్షపాతంగా, శాస్త్రీయపరంగా వాస్తవంలో నేటివరకు నిర్వచింపబడలేదు. అయితే రచయితలు ఈ భావనను వివరించే ప్రయత్నాలు చేసారు. Padelford, Lincoln, Olvey మొదలగు రచయితలు అభిప్రాయంలో జాతిసంక్షేమం, రాజకీయ విశ్వాసాలకు తగు భద్రత, జాతీయ జీవన విధానం, ప్రాదేశిక సమగ్రత – దాని పరిరక్షణ మొదలగు ప్రాథమిక సామాజిక విలువలలో జాతీయ ప్రయోజనాలు కేంద్రీకరింపబడి ఉంటాయి. ఏ రాజకీయ సాంప్రదాయాల ఆధారంగా, సంపూర్ణ సాంస్కృతిక సందర్భాల పరిధిలో తన విదేశాంగ విధానం రూపొందించుకుంటుందో అ ఆ రాజ్యం యొక్క జాతీయ ప్రయోజనాలను నిర్ణయిస్తాయని Morgenthau వివరించాడు. భిన్న రచయితలు, భిన్న భావాలతో జాతీయ ప్రయోజనం భావనను ఉదహరించారు. ఈ భావనను అనేక విధాలుగా వర్గీకరించారు. Joseph Frankel తన రచన '"National Interest" లో 4 రకాల వర్గీకరణ వివరించారు. 1. అభిలాషాత్మకం 2. నిర్వహణాత్మకం 3. వివరణాత్మకం 4. వివాదాత్మకం. మంచి జీవన విధానంపై ఆసక్తి, ఆదర్శాత్మక లక్ష్యాలను వీలైనంతవరకు సాధించాలనే తపన జాతీయ ప్రయోజనం యొక్క అభిలాషాత్మక రూపకం అనవచ్చు. వాస్తవికంగా

అనుసరణలో ఉన్న మొత్తం ప్రయోజనాలు, విధానాలే నిర్వహణాత్మకం అని భావించవచ్చు. విదేశాంగ విధానం వివరణ, అంచనా, హేతుకత లేక విమర్శలను జాతీయ ప్రయోజన భావన యొక్క వివరణాత్మక లేక వివాదాత్మక వర్గీకరణ అనవచ్చు.

అర్థం, విషయ సూచికలపై ఉన్న భిన్నత్వాలపై విసుగు పొందిన Raymond Aron జాతీయ ప్రయోజనం అనే భావన ఉనికినే పూర్తిగా నిరాకరించాడు. ఇదే అపనమ్మకవాదాన్ని James Rosenau కొనసాగించాడు. నిర్వచించటంలో అనేక కష్టాలున్నప్పటికీ, జాతీయ ప్రయోజనం భావనపై విదేశాంగ విధాన రూపకల్పన జరుగుతుందనే ఒక సార్వత్రిక భావన వ్యాప్తిలో ఉంది. అంతర్జాతీయ ప్రవర్తన వర్ణించుటలో, వివరించుటలో, భవిష్యత్తును సూచించుటలో, నిర్ధారించుటలో జరిగే ప్రయత్నాలన్నింటికి జాతీయ ప్రయోజనం అనే భావనే ప్రధాన బిందువుగా ఉంటుంది.

జాతీయ ప్రయోజనం వివరణలలో భిన్నత్వం ఉన్నప్పటికి దీని అంతర్భాగం మాత్రం ఒక్కటే. అన్ని రాజ్యాలు కోరుకునేవి, అన్వేషించేది తమ జాతీయ భద్రత, రాజకీయపర స్వాతంత్ర్యం, ప్రాదేశిక సమగ్రత. ద్వితీయ స్థానంలో తమ ఆర్థిక ప్రయోజనాల పెంపుదలను కాంక్షిస్తాయి. అనగా వ్యాపార, వాణిజ్య రంగాలలో సానుకూల పరిస్థితుల సాధన, వీటి పరిరక్షణ. భద్రత, ఆర్థికాభ్యుదయాలు ప్రధాన స్థానంలో ఉంటాయి. వీటితోపాటు జాతీయ ప్రయోజనంలో ఇతర మూలకాలు కూడా కలిసి ఉంటాయి. పరస్పరం పోటీపడుతూ అనేక సవాళ్ళు ఈనాడు జాతీయ ప్రయోజనాలకు ఎదురౌతున్నాయి. అవి: ప్రాంతీయ ప్రయోజనాలు, ప్రపంచ ప్రయోజనాలు ఇంకా ఉప-జాతీయతా ప్రయోజనాలు.

## 5.3. శక్తి సమతౌల్యము (Balance of Power) :

శక్తి సమతౌల్య సిద్ధాంతం జాతీయ రాజ్యాల మధ్య సంబంధాలను సాంప్రదాయ బద్ధంగా వివరిస్తుంది. ఈ సిద్ధాంతం అంతర్జాతీయ సంబంధాలకు ప్రధాన ఆధారిత సూత్రము. రాజనీతిశాస్త్రంతోపాటు భౌతికశాస్త్రం, జీవశాస్త్రం, ఆర్థికశాస్త్రం, సామాజికశాస్త్రం వంటి అనేక విజ్ఞాన శాస్త్రాలలో ఈ సమతౌల్యతా భావన వాడబడింది. యాంత్రిక సంబంధ రంగం నుండి ఒక రూపకంగా ఈ భావం తీసుకొనబడింది.

శక్తి సమతౌల్యం ఒక పురాతన వ్యవస్థ. ఈ భావన ప్రాచీన గ్రీసులో అమలులో ఉండేదని David Hume వివరించాడు. శక్తి సమతౌల్యం ఆధునిక అభివృద్ధికి మూలం ఈనాటి అభివృద్ధితో ముడిపడి ఉంది. జాతీయ రాజ్యాల అభివృద్ధితోపాటు ఐరోపా అంతటా అది అతి త్వరగా విస్తరించింది. దౌత్య విధానానికి మౌలిక సూత్రంగా మారింది. బహుళ రాజ్య వ్యవస్థలో ఉండే శక్తి పంపిణీ వలన ఏ ఒక్క రాజ్యంకు ఏ నష్టం కలగకుండా ఇతర రాజ్యాలను విస్మయపరచలేము అని సూచించేదే శక్తి సమతౌల్య విధానం. దురాక్రమణ చేయ ప్రయత్నించిన ఏ రాజ్యమైన ఇతర రాజ్యాల నుండి సమిష్టిగా తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కొంటుందనే భావాన్ని నిరంతరం కలుగచేసేదే శక్తి సమతౌల్యమని Quincy Wright వివరించాడు. అనేక రాజ్యాల మధ్య దాదాపు సరిసమానంగా శక్తి పంపిణీ చేయబడిందనే వాస్తవ స్థితిగతులను సూచిస్తుందని ఈ సిద్ధాంత ప్రతిపాదకులలో చిరపరిచితుడైన Morgenthau అభిప్రాయం. చారిత్రకంగా ఈ సిద్ధాంత సూత్రీకరణ ఒక సార్వత్రిక నియమంగా నిలచింది. అదేవిధంగా రాజనీతికి ఈ సిద్ధాంతం ఒక ప్రాథమిక న్యాయసూత్రం అని Martin Write ఉదహరించెను. అంతర్జాతీయ

రాజకీయాలలో రాజ్య సంబంధిత నిరోధ సమతౌల్య విధానం (System of Checks and Balances) ఆచరణే శక్తి సమతౌల్య సిద్ధాంతమని చెప్పవచ్చు. "అధికారాన్ని నిరోధించటానికి అధికారముండాలి" (There should be power to check power) అనే సూత్రం పై శక్తి సమతౌల్యం ఆధారపడింది.

'శక్తి సమతౌల్యం' ఒక అస్పష్టమైన భావన. దానికి రెండు ప్రత్యేకార్థాలున్నాయి. కొన్ని సందర్భాలలో అధికార సమస్థితిని సూచిస్తుంది. మరికొన్ని సందర్భాలలో అధికార ఆధిక్యతను ((Preponderance) సూచిస్తుంది. ఏది ఏమైనా వాస్తవంలో రాజ్యాలన్నీ తమకనుకూలంగా ఉండే సమతౌల్యం పైనే ఇష్టతగా ఉంటాయి.

Quincy Wright రెండు రకాల వర్గీకరణ చేసెను 1. నిశ్చల శక్తి సమతౌల్యం 2. చంచల శక్తి సమతౌల్యం. పరస్పర సంబంధంగా కొన్ని స్వతంత్ర ప్రభుత్వాలు సహజీవనం కొనసాగించే స్థితిని తెలియచేసేది నిశ్చల శక్తి సమతౌల్యం. అట్టి నిశ్చల సమతౌల్యంను కొనసాగించటానికి తగిన విధానాల ఆచరణీయతే చంచల సమతౌల్యం. తప్పనిసరిగా రాజ్యాలు తమలో తాము ఒకరిపై ఒకరు ఆధిక్యత కొరకు, బలసంపదల వృద్ధి కొరకు నిత్యం సంఘర్షణకు లోనవుతాయనే భావమే ఈ సూత్రీకరణకు ఆధారం. Morgenthau ఈ పదానికి నాలుగు అర్థాలను వివరించెను :

ఎ. ఒక నిశ్చిత శక్తి పంపిణిని పొందటానికి ఉద్దేశించిన ఒక విధానం.
బి. అంతర్జాతీయ రాజకీయాలలో ఏ యదార్ధ పరిస్థితులనైనా తెలిపే ఒక వర్ణన.
సి. అంతర్జాతీయంగా దాదాపు సమంగా రాజ్యాల మధ్య శక్తి పంపిణి. డి. అంతర్జాతీయ సంబంధాలలో రాజకీయ శక్తి యొక్క ఏవిధమైన పంపిణినైనా వర్ణించే ఒక పదము.

## 5.3.1. శక్తి సమతౌల్యపు లక్షణాలు (Characteristics of Balance of Power) :

1. మొదటిగా ఈ పదము సమస్థితికి ఒక సంకేతం. సమానంగా శక్తి పంపిణిని సూచిస్తుంది. అయితే అంతర్జాతీయ రాజకీయాలలో సమతౌల్యం అనేది శాశ్వత లక్షణం కాదు.
2. రెండవ లక్షణం – శక్తి సమతౌల్యం అనేది భగవత్ప్రసాదితం కాదు. దౌత్యనీతిలో ఇది ఒక ఉపాయం మాత్రమే.
3. మూడు : శక్తి సమతౌల్యం యధాతథ స్థితిని అభిమానించినా, సమర్ధవంతంగా పనిచేయాలంటే ఎప్పటికప్పుడు మార్పులు పొందుతూ, చంచలంగా ఉండాలి.
4. నాలుగు : యదార్థంలో శక్తి సమతౌల్యం అనేది ఎక్కడా ఉండదు.

శక్తి సమతౌల్యం అనేది అంతర్జాతీయ రాజకీయాలను క్రమబద్ధం చేయటానికి అమలుచేయబడే ఒక సందేహాస్పద విధానం. మైత్రులు – ప్రతి మైత్రులు, ఆయుధీకరణ నిరాయుధీకరణ, జోక్యము – తాటస్థ్యం వంటి ప్రత్యేక సాధనాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి పరచుకొంది. అణు సంబంధిత పోటీతోను, ప్రచ్ఛన్నయుద్ధ ప్రచారాలతోను, ఆర్థిక సంబంధం మరియు సైనిక సంబంధ మద్దతుతోను శక్తి సమతౌల్యం మునపటి కంటే మరింత శక్తివంతంగాను, సాధనాపరంగాను ఆచరణలో ఉన్నది. నేటికి ఇది ప్రధానమైన సిద్ధాంత భావన. ఆయుధ నియంత్రణ, వ్యూహాత్మక స్థిరత్వ సాధన, రాజ్యాల పరస్పర నివారణ మొదలగు వాటి

ఆధునిక విశ్లేషణలో ఈ సిద్ధాంతపు ఉపయుక్తత మరింతగా పెరిగింది.

## 5. 3. 2. శక్తి సమతౌల్య భావన – అంచనా (Balance of Power-Evaluation of the Concept) :

శక్తి సమతౌల్యం చిన్న రాజ్యాల స్వాతంత్ర్యాన్ని పరిరక్షిస్తుంది. శాంతిని కాపాడుతుంది. 1871–1914 సంవత్సరాల మధ్య కాలంలో 7 యుద్ధాలను నివారించింది. బహుళ రాజ్య విధానాన్ని కొనసాగించింది. ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం అంతర్జాతీయ రంగంలో నూతన వికాసాల దృష్ట్యా శక్తి సమతౌల్యం తొందరలోనే పాతబడిపోతుందని కొందరు రచయితలు ఎ భావించారు. వర్తమానంలోను, భవిష్యత్తులోను విజయాలు సాధిస్తుందని మరికొందరు వాదించారు. జాతీయవాదం, పారిశ్రామిక నాదం, ప్రజాస్వామ్యం, అంతర్జాతీయ చట్టం అభివృద్ధి, అంతర్జాతీయ వ్యవస్థల అవతరణ వంటి నూతన కారకాలు, ఆర్థిక రంగంలో రాజ్యాలు పరస్పరం ఆధారపడటం, వలసల సరిహద్దుల అంతర్ధానం మొదలైన వాటన్నింటివల్ల శక్తి సమతౌల్యం ఒక కష్టమైన విధానంగా మారింది. ఈ పరిస్థితుల వలన Earnest Haas, Appodorai వంటి రచయితలు ఈ విధానం పాతబడిందని భావించారు. ప్రపంచ శాంతికై మరింత శ్రేష్టమైన ప్రత్యామ్నాయాలను ప్రతిపాదించారు. అంతర్జాతీయ సమాజంలో జరిగే మార్పులు శక్తికుండే వాస్తవత్వాన్ని తప్పించలేదు – అనగా శక్తి నిర్వహణకు సాధనమే శక్తి సమతౌల్యం.

శక్తి సమతౌల్యం అంతర్జాతీయ సంబంధాల మౌలికాధారంగా కొనసాగుతోందని uincy Wright, Carl Friedrich వంటి రచయితల అభిప్రాయం. సిద్ధాంత రీత్యా గర్హింపబడినప్పటికి అంతర్జాతీయ సమాజంలో రాజ్యవ్యవస్థ కొనసాగినంత కాలం, రాజ్యేతర సమీకరణలు జరిగినంతకాలం శక్తి సమతౌల్యం వాస్తవంలో అనుసరింపబడుతూనే ఉంటుంది. రాజ్యం చేసుకునే ఏ ప్రాంతీయమైన, అర్థగోళమైన, ప్రపంచ వ్యాప్తమైన మైత్రికి ఈ నాటికి శక్తి సమతౌల్య పరిశీలనే నియంత్రణాత్మక కారకంగా నిలచింది.

## 5. 4. శక్తి శూన్యత ((Power Vacuum) :

రెండవ ప్రపంచ యుద్ధానంతరం నాటి నుండి 'శక్తి శూన్యత' భావన వాడుకలోకి వచ్చింది. ఈ కాలంలో రెండు అగ్ర రాజ్యాలు అవతరించాయి. ప్రపంచంలో విభిన్న ప్రాంతాలలో తమ ప్రభావయుత స్థావరాల స్థాపనలో ఒకరినొకరు సమతౌల్య పరచటానికి నూతన ప్రక్రియల అన్వేషణ కొనసాగించాయి. 'శక్తి శూన్యత' సిద్ధాంతం ఆధారితంగా తమ చర్యలను సమర్థించుకొన్నాయి. శక్తి శూన్యతను పూరించే నెపంతో ప్రతీ అగ్రరాజ్యం తన స్వయంశక్తిని పెంచుకుని ప్రత్యర్థి శక్తిని సమతౌల్యం చేయటానికి, లేక తగ్గించే ప్రయత్నాలు చేసాయి.

ప్రచ్ఛన్న యుద్ధ సమయంలో 'శక్తి శూన్యత' అనే పదాన్ని U.S. సృష్టించింది. Great Britain, Germany, France, Spain, Portugal, Holland వంటి సామ్రాజ్యాలు విచ్ఛిన్నమైనాయి. తమ వలసలకు స్వాతంత్ర్యాన్ని అనుమతించాయి. ఈ నూతన స్వతంత్ర రాజ్యాలు తమ రాజకీయ, ఆర్థిక, సైనిక దుర్బలత్వాన్ని గుర్తించాయి. విదేశీ సహాయాన్ని ఆశించాయి. అగ్రరాజ్యాలుగా ఎదిగిన U.S., U.S.S.R. లకు ఇది ఒక సువర్ణావకాశం. రాజకీయ భద్రత, ఆర్థిక, సైనిక సహాయాల వంటి అత్యవసర అండదండలను నూతనంగా స్వాతంత్ర్యం సాధించిన చిన్నరాజ్యాలకు అందచేస్తాయి. సామ్రాజ్యాల విచ్ఛిన్నత వలన కలిగిన శక్తి శూన్యతను పూరించే ప్రయత్నాలు

జరిగాయి.

Suez కు తూర్పు ప్రాంతం నుండి ఉపసంహరించుకోవాలని Britain నిర్ణయించుకొంది. ఇదే అవకాశంగా శక్తిశూన్యత భావనకు U.S. ఒక నిర్ధారిత రూపాన్నిచ్చింది. Indian Ocean లో తన యుద్ధ నౌకల ఉనికిని సమర్ధించుకొనటానికి U.S. ఈ సిద్ధాంతాన్ని ఆవిష్కరించింది. తన నౌకలను ఉ పసంహరిస్తే ఆ సువిశాల దుర్భల ప్రాంతంలో శక్తి శూన్యత కలుగుతుందని సమర్ధించుకుంది. బ్రిటన్ దీర్ఘకాలిక ప్రయోజనాలను గాని, ప్రపంచ శాంతి భద్రతలకు గాని ఎట్టి ప్రయోజనం చేకూరదు. U.S. ఉపేక్షిస్తే USSR అవకాశాన్ని తీసుకుంటుందని వాదించింది. క్లుప్తంగా చెప్పాలంటే శక్తి శూన్యతను సాకుగా తీసుకుని ఆ ప్రాంతంలో అమెరికా తన నౌకాస్థావరాన్ని సమర్థించుకుంది.

ఆ ప్రాంతానికి అతి సమీపంలో ఉన్న India తదితర ప్రధాన సముద్రతీర రాజ్యాలు ఈ శక్తి శూన్యత సిద్ధాంతాన్ని తీవ్రంగా విమర్శించాయి, తిరస్కరించాయి. బ్రిటన్ ఉపసంహరణ వలన ఏ శక్తి శూన్యత కలగలేదని, అదే గనక జరిగితే అట్టి శూన్యతను స్థానిక శక్తులే పూరించాలి గాని విదేశీ శక్తుల వల్ల కాదు అని ఆనాటి భారత ప్రధాని ఇందిరా గాంధి 1966 May లో South East Asian దేశాల పర్యటన సందర్భంగా పేర్కొన్నారు. విదేశీ పాలకులు తమ ఆధీనంలో ఏ ప్రాంతాలనైనా వదలి వేసినపుడు వాటి రక్షణ బాధ్యతను ఆయా దేశాలే చేపట్టాలి అని 1968లో Swaran Singh అన్నారు. U.S. లో ఎగువసభ Congress కూడా ఈ సిద్ధాంతాన్ని ఆమోదించలేదు. ఇంత జరిగినప్పటికి U.S. Defence Department తన నౌకాబలాన్ని పెంచడం కొనసాగించింది. 1960 దశకం తొలిదశలోనే Congress ప్రాంతంలో శాశ్వత ప్రాతిపదికపై సైనిక స్థావరాల ఏర్పాటు అగత్యమని U.S. Defence Department పట్టుపట్టింది.

Indian Ocean ప్రాంతం నుండి వైదొలగే యోచనను Britain సవరించుకొన్నది. British Indian Ocean Ter-ritory (BIOT) నిర్మాణంలో 1965 లో బ్రిటన్లో కలసి సంయుక్తంగా రక్షణ స్థావరాల ఏర్పాటులో అమెరికా తన సహకారం అందించింది. బ్రిటన్తో ఒక ఒప్పందాన్ని అమెరికా కుదుర్చుకుంది. 50 సంవత్సరాల వరకు ఆ స్థావరాన్ని వినియోగించుకొనే హక్కులు పొందింది. స్థానిక మిత్రుల సహకారంతో అమెరికా ఆ ప్రాంతంలో చొరబడింది. Tumb and Abu Musa Islands ను ఆక్రమించటానికి అమెరికా, బ్రిటన్ల ప్రోద్బలంతో Shah of Iran తన సైనిక బలగాలను పంపించాడు. Hormuzstrait ను దారులు వారి స్వాధీనంలో ఉండేవి. Dhofar లో సామ్రాజ్య విధాన నిరసన ఉద్యమాన్ని అణచటానికి Sultanate of oman కు సైనిక బలగాలను పంపించాడు. Hormuzstrait కు దక్షిణంగా సముద్రతీరాలపై తన నియంత్రణ స్థాపించాడు. 1970 దశకం ఆరంభం నాటికి Indian Ocean కున్న అన్ని ప్రధాన ప్రవేశ మార్గాలను U.S. తన అధీనంలోకి తెచ్చుకుంది. అదేవిధంగా Atlantic Ocean కు ప్రవేశద్వారమైన Simons Town పైన, Persian Gulf కు దగ్గర రహదారి . అయిన Masirah పైన Indian Ocean ప్రాంతానికి ప్రధాన కేంద్రమైన Diego Garcia పైన, Pacific ప్రాంతానికి ప్రధాన రహదారి అయిన Malacca పైన తన ప్రాబల్యాన్ని U.S.A స్థిరంగా స్థాపించుకుంది. ASEAN రాజ్యాలపై రాజకీయ సాన్నిహిత్యాన్ని సాధించింది.

### 5.5. సారాంశము :

తాము కోరుకునే విధంగా ఆవతల వ్యక్తులు పనిచేసేటట్లు నియంత్రించగల లేక వారి మనస్సుపై,

చర్యలపై ప్రభావితం చేయగల సమర్ధతను 'శక్తి' అని యోచించారు. అనునయింపు, పారితోషకం, బెదిరింపు, బలప్రయోగం వంటి ప్రభావితాయుత సాంకేతిక యుక్తులను రాజ్యం ప్రదర్శించి తన గమ్యాలను చేరే ప్రయత్నం చేస్తుంది. శక్తి వినియోగించే పరిస్థితులను శక్తి మూలకాలన్నింటినీ తీసుకుని జాతీయశక్తి వేయబడుతుంది.

శక్తి మూలకాలు అనేక తీరనదులుగా విభజింపబడినాయి. 1. సహజ శక్తి 2. సాంఘిక శక్తి 3. భావాత్మక శక్తి. లక్ష్యాల సాధనలో ఇవన్నీ సమిష్టి వనరులుగా పనిచేస్తాయి. జాతీయ శక్తి నిరంతరం చలనం పొందుతుందే గాని జాతీ స్థిరంగా ఉండదు. ఆర్థికాభివృద్ధి కూడా ఒక రాజ్యపు శక్తి స్థాయిలో వేగవంతంగా మార్పులు తేగలదు. జాతీయ శక్తి మూల్యాంకన చేయుట చాలా కష్టమైన పని. శక్తి మూలకాలన్నీ పరస్పరం కలిసిపోయి ఉండటం ఒక ప్రధాన సమస్య. జాతీయ ప్రయోజనం అనే పదము అంతర్జాతీయ విధానంలో అత్యంత ప్రధానమైన భావన. ఒక అసాధారణ, నిరాకార, అస్పష్ట భావన. అంతర్జాతీయ ప్రవర్తన వర్ణించుటలో, భవిష్యత్తును సూచించుటలో, నిర్ధారించుటలో జరిగే ప్రయత్నాలన్నింటికి జాతీయ ప్రయోజనం అనే భావనే ప్రధాన బిందువుగా ఉంటుంది. శక్తి సమతౌల్యము సిద్ధాంతం అంతర్జాతీయ సంబంధాలకు ప్రధాన ఆధారిత సూత్రము. అది ఆధునిక అభివృద్ధికి ఈనాటి అభివృద్ధితో ముడిపడి ఉంది. అధికార సమస్థితిని, అధికార ఆధిక్యతను సూచిస్తుంది. చిన్న రాజ్యాల స్వాతంత్ర్యాన్ని పరిరక్షిస్తుంది.

## 5.6. నమూనా ప్రశ్నలు:

1. శక్తి, దాని లక్షణాలపై వ్యాసాన్ని వ్రాయండి.
2. సమతౌల్య భావనపై విమర్శనాత్మక వ్యాసాన్ని వ్రాయండి.

## 5.7 చదువదగిన గ్రంథాలు:

| | | |
|---|---|---|
| 1. Hains Morgenthau | : | Politics among Nations |
| 2. Raymond Cohen | : | International Politics - The Rule of the Game |
| 3. R.C. Macridis | : | Foreign Policy in World Politics |
| 4. Marget Light and | : | International Relations A.J.R. Groom (ed) |
| 5. John Spanier | : | Games Nations Play |
| 6. Jayantanuja Bandopadhyaya | : | North over South : A Non-western |
| 7. Mohammed Ayud (ed) | : | Control and Intervention in Third World |
| 8. Trevor Taylor | : | Approaches and Theory in International Relations. |

అనువాదం : యస్. కొండలరావు ప్రొఫెసర్ మీనా ప్రసాద్

## పాఠం - 6

# అధికారం (Authority)

**విషయ క్రమం**


6.0 లక్ష్యాలు

6.1 పరిచయం

6.2 నిర్వచనాలు

6.2.1 మిస్ ఫోలెట్

6.2.2 మోక్స్ వెబర్

6.2.3 వెల్డన్

6.2.4 ఆర్.ఎస్. పీటర్స్

6.2.5 మిచెల్స్

6.2.6 మెకైవద్

6.3 అధికారం - శక్తి మధ్య ఉన్న ప్రత్యేకతలు

6.4 అధికారం - లక్షణాలు

6.5 అధికారం - రకాలు

6.5.1 న్యాయబద్ధమైన అధికారం

6.5.2 సంప్రదాయ అధికారం

6.5.3 సమ్మోహన అధికారం

6.6 అధికారం - దృక్పథాలు

6.6.1 చట్టబద్ధమైన అధికారం

6.6.2 హోదా

6.6.3 మానవ సంబంధాలు

6.7 అధికారం - శక్తి

6.8 ముగింపు

6.9 నమూనా ప్రశ్నలు

6.10 చదవదగిన పుస్తకాలు

## 6.0 లక్ష్యం :

ఈ పాఠం చదివిన తరువాత అధికారం ఏ విధంగా అంతర్జాతీయ సంబంధాల శాస్త్రంలోనికి తీసుకురావటం జరిగింది, అధికారం రకాలు, లక్షణాల మరియు వివిధ రకాల దృక్పథాలు గురించి తెలుసుకోవచ్చు.

## 6.1 పరిచయం:

అధికారమన్న పద వివరణ వివాదాలకు, గందర గోళానికి దారితీస్తుందని హన్నా ఆరెన్ డెట్(Hannah Arendet) అన్నారు. సమాజంలో కొందరు వ్యక్తులకు నిర్బంధం, ప్రోద్బలం, బేరసారాలు వగైరా పద్ధతులను అనుసరించకుండా ఇతరులను ప్రభావితం చేయగలిగిన సామర్థ్యం ఉంటుంది. అలాంటి వారిని ప్రజలు ఎలాంటి వెనకా ముందు ఆలోచనలు లేకుండా, ప్రతిఘటించకుండా ఆమోదిస్తారు. అలాంటి వారి ప్రత్యేకమైన శక్తి సమర్ధతను అధికారం అని అంటారు. రాజకీయశక్తికి శాసన బద్ధత ఏర్పడినప్పుడు అధికారం అని అంటారు. రాజకీయ శక్తికి పదాలైన anctor, anctorilas anctor అంటే కట్టుబాట్లకు, ఆజ్ఞలకు మూలవ్యక్తి లేదా ప్రవర్ధకుడు. కావచ్చు. ఒక క్రియను అధీకృతం చేసినప్పుడు అధీకృతం చేసే వ్యక్తి గానీ వ్యక్తులు గానీ ఉంటారు. ఆజ్ఞలకు,నిర్ణయాలకు, ప్రవచనాలకు తప్పక మూలవ్యక్తులుంటారు. సామాజిక నడవడికి, శాంతి భద్రతలకు ఈ మూలవ్యక్తులు కారణమవుతుంటారు. వీరికున్న ఈ బలమే అధికారం. ఈ బలానికి సమాజం మద్దతు స్వచ్ఛందంగా కాక వేరే కారణాలవల్ల లభించినప్పుడు సమాజానికి స్థిరత్వం ఉండదు. శాంతి భద్రతలకు భంగం కలిగే అవకాశముంటుంది. శాసనబద్ధమైన శక్తిని ప్రతిఘటించడానికి వీలు లేదు. ఒకవేళ ఎదిరిస్తే శిక్ష తప్పదు. శాసనబద్ధం కానీ ఇతర అధికార స్వరూపాలను ఎదిరించవచ్చు. సమాజపరమైన అభిశంసలు మాత్రం వ్యక్తి అనుభవించవచ్చు. కానీ శాసన బద్ధమైన శిక్షలు ఉండవు.

ఒకవైపు అధికారాన్ని బలప్రయోగం, శక్తి నుంచి వేరొకవైపు నాయకత్వ ప్రభావాల నుంచి వేరు చేసేది శాసనబద్ధత. సమ్మతి పూర్వక విధేయత ఒక అధికారానికే ఉంది. ఈ విధేయత బల నికీ ప్రభావానికీ శక్తికీ లేదు. న్యాయసమ్మతమైన వ్యక్తి ని ఆమోదించడం అధికారానికి లోబడటమే. ఆమోదమనేది లొంగిపోవడానికి నూటికి నూరుపాళ్ళు ఒప్పందం కాదు. అధిక శాతం ప్రజల మద్దతు ఉన్న శాసన సముదాయానికి విధేయత ప్రకటించడం లొంగుబాటు కాదు. అది అధికారానికి ప్రజల మద్దతు సూచిస్తుంది. శాసనబద్ధమైన పాత్రను సమాజంలో నిర్వహించడమే అధికారాన్ని అనుభవించడం. ఈ అధికారానిర్వహణ సమాజాభివృద్ధికోసమనే భావన ప్రజలలో ఉన్నంతవరకూ అధికారానికి తిరుగులే దు. ప్రజలు తమ బాగోగులకోసమే అధికారానికి విధేయులుగా ఉంటారు. విధేయతకు కారణం ప్రధానంగా ప్రజల శ్రేయస్సే.

అధికారానికి కొన్ని పరిమితులున్నాయి. నైతిక విలువలు, అంతరాత్మ ప్రబోధం, సచ్ఛీలతలు అధికారానికి పరిమితులు కల్పిస్తాయి. నైతిక విలువలకు భంగం కలిగించే ఉత్వరువులు అధికారాన్ని కించపరుస్తాయి.

రాజనీతి అంతర్జాతీయ సంబంధాలు మరియు పరిపాలనాశాస్త్రాలలో అధికారం అనే భావన విశేషమైన ప్రాధాన్యతను సంతరించుకుంది. అధికారం అనే పదం రాజ్యం అనే పదానికంటే పురాతనమైందని బెట్రాండ్ డి. జోవిలిన్ పేర్కొన్నాడు. ప్రాచీన గ్రీకు తత్వవేత్తలైన సోక్రటీస్, అరిస్టాటిల్ రచనలలో అధికార భావన గురించి ప్రస్తావన ఉంది. అధికారం ముసుగులో రాజ్యం విధించిన న్యాయంతో ఏకీభవించక, ఆ రాజ్య పౌరత్వాన్ని కోల్పోవడం ఇష్టం లేక రాజ్యం విధించిన తీర్పు న్యాయసమ్మతమైందని అంగీకరించి విషం తీసుకొని సోక్రటీస్ పరమపదించాడు. రాజనీతిలో సార్వభౌమాధికారం, స్వేచ్ఛ, నైతికతలతోపాటుగా, అధికార భావన కూడా ప్రాముఖ్యతగల అధ్యయన అంశంగా సోక్రటీస్ కాలం నుంచీ గుర్తింపు లభించింది. అధికార భాషన ఆగస్టీన్, ఆక్వినాస్, మాకియవెల్లీ, హాబ్స్ లాక్, రూసోల రచనలలో ప్రముఖస్థానాన్ని ఆక్రమించింది. 20వ శతాబ్దంలో మిచెల్స్, మాక్స్వెబర్, కార్లెడిరిక్, మెకైవర్, రాబర్ట్ ఎ డాల్, రాబర్ట్ ఇ. డౌన్, జాన్.ఎ. హ్యూజెన్, ఆర్.ఎస్, పీటర్స్ వంటి శాస్త్రవేత్తలు అధికార భావన గురించి తమ రచనలలో వివరించారు.

"అధికారం'' అనే పదం ప్రాచీన రోమన్ పదాలైన ఆక్టర్ (Auctor), ఆక్టోరిటోస్ (Auctoritos) అనే పదాల నుంచి ఏర్పడింది. రోమన్ భాషలో ఆ పదాలకు సలహా, సూచన, సంప్రదింపులు అని అర్థం. ప్రాచీన రోమ్లో విజ్ఞులు అనే అనుభవజ్ఞులైన పెద్దలు సభ్యులుగా ఉన్న సెనెట్, ప్రజాసభ తీసుకున్న నిర్ణయాలను ఆమోదించడం లేదా తిరస్కరించడానికి అధికారముంది. ప్రజాసభ ఆమోదించిన శాసనాలు లేదా తీసుకున్న నిర్ణయాలు సంప్రదాయాలు, మతసూత్రాలు, నైతిక విలువలకు అనుగుణంగా ఉన్నాయో లేవో అనే అంశాన్ని సెనేట్ సభ్యులు పరిశీలించి నిర్ధారణ చేసేవారు. సెనేట్ ఆమోదం లభించిన నిర్ణయాన్ని లేదా శాసనాన్ని ఆక్టోరిటాస్ (Authority - అధికారం) గా పరిగణించేవారు. కార్ల్ ఫెడిరిక్ అధికారం గురించి ప్రస్తావిస్తూ. లి విజ్ఞతకు ప్రతిరూపమే అధికారంగా పేర్కొన్నాడు. అధికారం అనేది హేతువులు, కారణాలను వివరించగలిగే మాటలు, సామర్థ్యాన్ని కలిగి ఉన్నవారి సాధనంగా అతడు పరిగణించాడు. అధికారం అనేది చేతలు, ప్రసంగాలు, బలం ద్వారా వెల్లడవుతుంది. అధికారాన్ని వినియోగించేవారు తాము తీసుకున్న నిర్ణయాలకు గల కారణాలను ఇతరులకు వివరించగలిగే సామర్థ్యం కలిగి ఉంటారు.

## 6.2 నిర్వచనాలు (Definitions)

అధికారం అనే పదాన్ని రాజనీతిశాస్త్ర రచయితలు, ప్రభుత్వపాలన శాస్త్ర విశ్లేషకులు కింద పేర్కొన్నట్లు అనేక రకాలుగా నిర్వచించారు.

**6.2.1. మిస్ ఫోలెట్:** "అధికారం అంటే పలుకుబడి, స్వచ్ఛంద ఏకాభిప్రాయ సాధనకు రూపం''.

**6.2.2. మాక్స్ వెబర్:** "జారీ చేసిన ఒకానొక వ్యక్తుల సముదాయంతో ఆమోదించబడనున్న సంభావ్యతయే అధికారం''

**6.2.3. వెల్డన్** : సంబంధిత ప్రజల సమ్మతితో వినియోగించే శక్తియే అధికారం''.

**6.2.4. ఆర్.ఎస్.పీటర్స్** : "బలం, ప్రోత్సాహకాలు, ప్రచారం వంటి పద్ధతులకు పాల్పడకుండా వ్యక్తుల ప్రవర్తనను క్రమబద్ధీకరించే పద్ధతియే అధికారం''.

**6.2.5. మిచెల్స్** : "కొంతమంది వ్యక్తులపైన ప్రాధాన్యం వహించే సహజమైన లేదా ఆర్జించిన సామర్థ్యమే అధికారం''

**6.2.6. మాకైవర్** : "సాంఘిక వ్యవస్థలో విధానాలను నిర్ణయించడానికి, ప్రస్తుత అంశాలపై తీర్పులు ప్రకటించడానికి, వివిధ వివాద అంశాలను పరిష్కరించడానికి లేదా నాయకుడిగా వ్యవహరించడానికి లేదా ఇతరులకు మార్గదర్శకత్వం వహించడానికి అవసరమైన ప్రతిష్ఠాపిత హక్కే అధికారం''

## 6.3 అధికారం - శక్తి మధ్య ఉన్న ప్రత్యేకతలు

'అధికారం, శక్తి మధ్య ఉన్న ప్రత్యేకతలు:

(1) అధికారానికి విధేయత పొందే సామర్థ్యం ఉండగా శక్తికి ప్రభావపరిచే లేదా శాసించే సామర్థ్యముంది.

(2) అధికారం సమ్మతిపూర్వక విధేయతపై ఆధారపడి ఉంది.

(3) అధికారం హేతుబద్ధమైంది. శక్తిలో అది లోపించి ఉంటుంది

(4) అధికారంలో స్వచ్ఛందమైన లొంగుబాటు ఉంటే శక్తిలో బలవంతపు లొంగుబాటు కనబడుతుంది.

(5) అధికారానికి శాసనబద్ధతతో కూడిన - అంటే శాసనబద్ధత సమర్ధన - అధికారానికి ఉంది. శక్తికి అదిలేదు. శక్తికి శాసనబద్ధత జోడించినప్పుడు అది అధికారమవుతుంది.

అధికారాన్ని వివిధచోట్ల వివిధ రూపాలలో చూడవచ్చు. ప్రజలపై రాష్ట్రానికున్న అధికారం, తల్లిదండ్రులకు పిల్లలపై ఉన్న అధికారం, శిష్యులపై గురువుకున్న అధికారం, వైద్యునికి రోగిపై ఉన్న అధికారం లాంటివన్నీ అధికారానికి ప్రతీకలే. వీటన్నింటిలో అధికారానికి బద్దులైనవారు తమ ఇష్టపూర్వకంగా కట్టుబాట్లకు సమ్మతించినవారే. ఈ అన్నిరకాల అధికారాలలో కంటే రాష్ట్రానికి ప్రజలపై ఉన్న అధికారం సర్వోత్కృష్టమైంది.

అధికారం శక్తి స్వరూపం. ఇది ఒక వ్యక్తికి సమాజంలో తన స్థానానికున్న బాధ్యతలను సక్రమంగా నిర్వహించినప్పుడే లభిస్తుంది. రాజ్యవ్యవస్థలో అధికారాన్ని శాసన బద్ధమైన శక్తిగా గుర్తించడమైంది. అందుకే శాసనబద్ధమైన శక్తిని అధికారమనవచ్చు. బలప్రయోగం కాని ఇతర రకాలైన ప్రలోభాలుగానీ లేకుండా ఇష్టపూర్వకంగా ప్రజల విధేయతలు నుంచి ఉద్భవించినది అధికారం. అందుకే శక్తికన్న అధికారానికి ఆదరణ ప్రభావం ఎక్కువ. సమాజంలో చాలా సాంఘిక, రాజకీయ, ఆర్థిక వ్యవస్థలు అధికారం చెలాయిస్తూ ఉన్నాయి. ఇవన్నీ కూడా సమ్మతిపైనే ఆధారపడి ఉన్నటువంటివి.

ఇంకొకరి నుంచి సంక్రమించి, లేదా సంగ్రహించి అధికారాన్ని అనుభవించడం (De Facto) అధికమవుతుంది. అధికారం శక్తి ప్రత్యేక రూపానికి ఇచ్చిన మారుపేరు. మరోరకంగా చెప్పాలంటే ప్రత్యక్ష నిర్బంధం, లేదా ప్రత్యక్ష ప్రోత్సాహం లేకుండా శక్తి ఉపయోగించే చర్యలను ప్రజలు ఆమోదించడాన్ని అధికారంగా భావించవచ్చు. శక్తికి పునాదులు పటిష్ఠంగా లేనిదే ఏ రాజకీయ వ్యవస్థ కూడా దీర్ఘకాలం మనజాలదు. ఈ భావనలోనే అధికారం ప్రాధాన్యత కనిపిస్తుంది. శక్తి సంబంధాలకు శాశ్వతత్వం కల్పించడానికే కాక తక్కువ వనరులతో శక్తిని ఉపయోగించగల సామర్థ్యం . ఉండటమే అధికారమని భావించవచ్చు. నిర్బంధంగా కాక అధికారంతో పాలన సాగించడం ఆర్థికంగా సులభసాధ్యమైన విషయం. అయితే అధికారం స్థాపించడమనేది అంత సులభమైన విషయం కాదు. పాలితులచే పాలకులు చెలాయించే . అధికారాన్ని గుర్తింపజేయడానికి వ్యవస్థీకృతమైన ప్రయత్నాలు చేయాల్సి ఉంటుంది. అంటే అధికారానికి శాసనబద్ధత ఏర్పరచాల్సి ఉంటుందన్నమాట.

## 6.4 అధికారం - లక్షణాలు (Features of Authority)

జర్మన్ తత్వవేత్త మాక్స్ వెబర్ అధికారం అనే భావనకు కింది లక్షణాలు ఉంటాయని పేర్కొన్నాడు.

1. అధికారం అనేది పాలన చేసే వ్యక్తుల సముదాయానికి ప్రతీకగా ఉంటుంది.
2. పాలితుల ప్రవర్తనను ప్రభావితం చేయడానికి జారీచేసే అజ్ఞ.
3. పాలకుల ఆజ్ఞలను అమలులో ఉంచడానికి కొన్ని నిర్దేశకాలకు నిదర్శనంగా ఉంటుంది.
4. పాలకుల ఆజ్ఞలను పాలితులు పాటిస్తున్నారనే అంశాన్ని సూచిస్తుంది.
5. విధాన ఆచరణకు సంబంధించిన సమ్మతిపొంది, శాసనసభ అనుమతి పొందిన నేపద్యాన్ని కలిగి ఉంటుంది.
6. సమీకృతమైన లక్ష్యాలను సాధించడానికి క్రమానుగతంగా విభజించిన అధికారిక - అధీన కార్యచరణ ప్రక్రియ.
7. వ్యవస్థాపరమైన లక్ష్యాలను సాధించడానికి నియుక్తులైన వ్యక్తుల లేదా నిపుణుల సముదాయాలను సమిష్టిగా సమన్వయపరిచే మౌలిక చట్ట ప్రతిరూపం.
8. నిర్దిష్టమైన పరిధిలో ఉన్నత స్థాయి కార్యనిర్వాహకులు జారీచేసే అంశాలపై అనుమతికి సంబంధించింది.
9. అధీనోద్యోగుల పనితీరును పర్యవేక్షణ జరపడానికి ఉద్దేశించిన ప్రక్రియ

10. వ్యవస్థ వ్యవహారాల నిర్వహణకోసం అవసరమైన నిర్ణయాలను తీసుకోవడానికి సహేతుకమైన ప్రక్రియకు వీలు కల్పిస్తుంది.

## 6.5.అధికారం - రకాలు (Kinds of Authority)

ప్రతి సమాజంలో కొన్ని అధికార వర్గాలు ఏర్పడతాయి. అవి కొన్ని విశ్వాసాలు, నమ్మకాలు ప్రాతిపదికగా వ్యవహరిస్తాయి. అధిక సంఖ్యాకులు అల్పసంఖ్యాక వర్గాలపై అధికారం చెలాయిస్తుంటారు. పాలకులకు, పాలితులకు మధ్య వారధిలా ఉండటానికి, పాలకుల ఆజ్ఞలను సకాలంలో సమర్థవంతంగా అమలులో ఉంచడానికి సిబ్బంది ఉంటారు. మాక్స్ వెబర్ చట్టబద్ధత, పాలనావ్యవస్థ అనే రెండు అంశాలను ప్రాతిపదికగా తీసుకొని అధికార సిద్ధాంతాన్ని (Domination theory) ప్రతిపాదించాడు. ఆ సందర్భంలో అతడు అధికారాన్ని మూడు రకాలుగా పేర్కొన్నాడు. వాటిని కింది విధంగా వివరించవచ్చు.

### 6.5.1 న్యాయబద్ధమైన అధికారం (Legal Authority)

ఉన్నత పదవులలోని వ్యక్తులు నిర్దేశితమైన హక్కులు, విధుల ప్రకారం ఈ రకమైన అధికారాన్ని వినియోగిస్తారు. అధికారంలో ఉన్న వ్యక్తిని బట్టి కాకుండా, ఆ పదవికి చట్టబద్ధంగా ' ఉన్న అధికారం రీత్యా విధేయత చూపిస్తారు. న్యాయబద్ధమైన అధికారం గురించి మాక్స్ వెబర్ కింది విధంగా వివరించాడు. "న్యాయబద్ధమైన అధికార పదవిలో ఉండి, ఆ అధికార పదవి . పరిధిలో మాత్రమే వ్యవహరిస్తూ, ఆ పదవిని అనుసరించి ఆ దేశాలు జారీచేయడం ద్వారా పదవిలో ఉన్న వ్యక్తికి అధికారం సంక్రమిస్తుంది.'' న్యాయబద్ధమైన అధికారాన్నే రాజ్యాంగబద్ధమైన అధికారమని కూడా పిలుస్తారు. ఉదాహరణకు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అమలులో దేశాలలో రాజ్యాధినేత, ప్రభుత్వాధిపతులు, వారి మంత్రివర్గ సభ్యులకు 'వ్యక్తిగతమైన అధికారం ఉన్న అంటూ ఏదీ ఉండదు. వారు నిర్వహిస్తున్న పదవిని బట్టి అధికారం సంక్రమిస్తుంది. ఆయా రాజ్యాంగాలు వారి అధికారాలు, పరిమితుల గురించి లిఖితపూర్వకంగా స్పష్టీకరిస్తాయి. వారు జారీచేసే ఆజ్ఞలు వ్యక్తిగత హోదాలో కాకుండా "రాజ్యాంగ చట్టాల ప్రకారం అమలవుతాయి. వారి ఆదేశాలను ప్రజలు సహేతుకమైనవిగానూ, న్యాయబద్ధమైనవిగాను పరిగణిస్తారు. వారి ఆదేశాలను సక్రమంగా అమలులో ఉంచడానికి ఉద్యోగ బృందం (bureaucracy) ఉంటుంది. పాలకులు, 'పాలితుల మధ్య గల సంబంధాలు వ్యక్తిగత అంశాల ప్రాతిపదికపై ఏర్పడక, చట్టాల ప్రకారమే నిర్దేశించబడతాయి. క్రమానుగత శ్రేణి (Hierarchy), పదోన్నతి (promotion), సర్వీసు నిబంధనలు (service conditions), భర్తీ పద్ధతులు (recruitment methods) వంటి అంశాలను న్యాయబద్ధమైన అధికారం ద్వారా నిర్ణయించడం జరుగుతుంది.

న్యాయబద్ధమైన అధికారం అభివృద్ధి చెందుతున్న దేశాలలో కంటే అభివృద్ధి చెందిన దేశాలలో ప్రస్ఫుటంగా గోచరిస్తుంది. అయితే భారతదేశం వంటి కొన్ని వర్ధమాన ప్రజాస్వామ్య దేశాలలో 'న్యాయబద్ధమైన అధికారం 'జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ హయాంలో వారి సమ్మోహన శక్తివల్ల కూడా ప్రభావితమైందని చెప్పవచ్చు.

### 6.5.2. సంప్రదాయ అధికారం (Traditional Authority)

ఈ రకమైన అధికారం అనాధిగా వస్తున్న ఆచార సంప్రదాయాలకు అనుకూలంగా ఉంటుంది. ఇలాంటి అధికారం' నిరపేక్షమైనదికాదనీ, వ్యక్తిగత విచక్షణ ప్రకారం ప్రభావితమవుతుందని వెబర్ పేర్కొన్నాడు.''అభివృద్ధి చెందని తెగలు గల సమాజాలలో "ఈ రకమైన అధికారం వాడుకలో ఉంటుంది. ప్రభుత్వ యంత్రాంగంలో నాయకుడి బంధువులు, సేవకులు, మిత్రుల అభిప్రాయాలు చెల్లుబాటులో ఉంటాయి. నేపాల్, భూటాన్ల లో ఒకప్పుడు రాజరిక వ్యవస్థ చెల్లుబాటు అయిన రోజుల్లో ఈ రకమైన అధికారం వాడుకలో ఉండేది. సామాజిక వ్యవస్థ పట్టణీకరణ, పారిశ్రామికీకరణ దిశవైపు పయనిస్తున్న దేశాల్లో ఈరకమైన అధికారం ప్రభావం, ప్రాధాన్యత క్రమేణా క్షీణించింది.''

#### 6.5.3 సమ్మోహన అధికారం (Charismatic Authority)

ఈనాడు అనేక రాజ్యాలలో సమ్మోహన అధికారం ప్రాధాన్యతను సంతరించుకుంది. న్యాయబద్ధమైన అధికారం అమలులో ఉన్నప్పటికీ కొంతమంది రాజకీయనాయకులు రాజ్యాంగబద్ధమైన పదవులవల్ల కాకుండా తమ వ్యక్తిగత గుణగణాల ద్వారా ప్రాచుర్యం పొంది తమ అనుచరులను ఉత్తేజితపరుస్తుంటారు. అలాంటి అధికారాన్ని సమ్మోహన అధికారం అని పిలుస్తారు. సమ్మోహన అధికారం గల నాయకులు తమ ఆదర్శవంతమైన గుణాలు, ఆకర్షణీయ వ్యక్తిత్వం, చిత్తశుద్ధి, ప్రజల పట్ల అంకితభావం వంటి ప్రత్యేక గుణాల ద్వారా ప్రజలను సమ్మోహన పరుస్తారు. ఉదాహరణకు భారత జాతీయోద్యమంలో బాలగంగాధర్ తిలక్, మహాత్మాగాంధీ వంటివారు, స్వాతంత్ర్యం తరవాత రాజేంద్రప్రసాద్, జవహర్లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు, ఇందిగాంధీలుబీ ప్రాంతీయ స్థాయిలో షేక్ ఆ అబ్దుల్లా. (జమ్మూకాశ్మీర్), ఎం.జి. రామచంద్రన్ (తమిళనాడు), ఎన్.టి. రామారావు (అంధ్రప్రదేశ్) వంటి నాయకులు ఈ రకమైన అధికారానికి ప్రతీకలుగా నిలిచారు.

సమ్మోహనాధికారం ఎక్కువగా వ్యక్తిగతమైంది. కొంతవరకు సంప్రదాయ అధికారానికి దగ్గరగా ఉంటుంది. కొందరు ఇలాంటి అధికారం నాయకుడికి ఉండకూడదంటారు. ఎందుకంటే సమ్మోహనాధికారి రాజ్యాంగ సూత్రాలకు, చట్టాలకు బద్దుడై ఉండడు. వ్యక్తిగత విచక్షణ మేరకు అతడు నిర్ణయాలు తీసుకుంటాడు. స్వీయ అవసరాలు, ప్రయోజనాలమేరకు నిర్ణయాలు తీసుకుంటాడు. సమ్మోహన అధికారం, అధికారి ఒక్కరై ఉంటారు. అధికారానికి అతడు చిహ్నంగా ఉంటాడు. అధికారానికి "ఆధారం', 'సాధనం' రెండూ అతడే. పాలనాస్థిరత్వం అతడి దక్షతపై ఆధారపడి ఉంటుంది. ఒకవేళ అతడు తన అధికార బాధ్యతల నిర్వహణలో విఫలుడైతే మొత్తం వ్యవస్థ కూడా విఫలమవుతుంది. ఎందుకంటే వ్యవస్థ చట్టబద్ధత యావత్తు నాయకుడు అనుచరగణంపై ఆధారపడి ఉంటుందని డబ్ల్యు.జి. రున్సిమర్ పేర్కొన్నాడు. సమ్మోహనాధికారం కాలక్రమేణా హేతుబద్ధ, సంప్రదాయ అధికారంగా పరివర్తన చెందడానికి ప్రయత్నాలు జరుగుతాయని మాక్స్ వెబర్ భావించాడు.

పైన పేర్కొన్న మూడు రకాల అధికారాలలో న్యాయబద్ధమైన అధికారం శ్రేష్ఠమైనదనీ, ఆధునిక ప్రభుత్వాలకు ఉత్తమమైనదని వెబర్ ఉద్ఘాటించాడు.

## 6.6 అధికారం - దృక్పథాలు (Approaches of Authority)

అధికారాన్ని మూడు దృక్పథాల దృష్ట్యా పరిశీలించవలసి ఉంటుందని రాజనీతిశాస్త్ర విశ్లేషకులు భావించారు. అవి : 1. చట్టబద్ధమైన అధికారం (Legal Authority), 2. హోదా (Position or Status), 3. మానవీయ సంబంధాలు (Human Relations). వాటిని కింది విధంగా వివరించవచ్చు.

#### 6.6.1. చట్టబద్ధమైన అధికారం (Legal Authority)

అధికారం అనేది రాజ్యంలో వాడుకలో ఉన్న రాజ్యాంగ సూత్రాలు, శాసనాల ద్వారా వెల్లడి అవుతుంది. రాజ్యాంగ నిబంధనలు, శాసన అంశాలను ప్రతి ఒక్కరూ విధిగా శాసనాలను గౌరవించి, ఆచరించాలి. ప్రతి శాఖలోని ఉన్నతాధికారులు, శాఖాధిపతులు తమ శాఖలలో కొత్త వారిని నియమించుకోవడానికి, అనూహ్యమైన వ్యయాలను భరించడానికి కొంత మొత్తాన్ని వాడుకునే అధికారం కల్పించడం జరుగుతుంది. ఆ అధికారాన్ని జాగ్రత్తగా వినియోగించుకోవలసిన బాధ్యత అందరిపై ఉంది. చట్టబద్ధమైన అధికారంతో నాయకుడు. ఇతరుల ప్రవర్తనను ప్రభావితం చేసే అవకాశం ఉంటుంది. కాలక్రమేణా అది లాంఛన ప్రాయమైన అధికారంగా రూపొందవచ్చు.

**6.6.2. హోదా (Status)**

ప్రతి వ్యవస్థలో ఉద్యోగి హోదాను బట్టి ఆ వ్యక్తి అధికారం సంక్రమింస్తుంది. పై స్థాయిలో ఉన్న అధికారులకు ఎక్కువ హోదా ఉంటుంది. వారి మౌఖిక, లిఖిత పూర్వక ఆదేశాల మేరకు శాఖలోని వారందరూ ఖచ్చితంగా పాటిస్తారు. వయస్సు, అనుభవం, సీనియారిటీ, వ్యక్తిత్వం, ప్రత్యేక పరిజ్ఞానం వంటి అంశాలు ఉన్నతాధికారుల హోదా, స్థాయిలను పెంచుతాయి.

**6.6.3. మానవ సంబంధాలు (Human Relations)**

అధికారానికి మరొక దృక్పథం మానవ సంబంధాలు. ప్రభుత్వంలో వివిధ శాఖలను వివిధ హోదాలలో నిర్వర్తిస్తున్న వారందరూ తమ పైవారితోనూ, తమ కింద పనిచేసే అధీనోద్యోగులతో చక్కని మానవ సంబంధాలను నెలకొల్పుకుంటే, వ్యవస్థలోని సభ్యుల మధ్య ఎలాంటి గొడవలు, స్పర్ధలు లేకుండా వ్యవస్థలో సహకార సంఘీభావాలు వెల్లివిరుస్తాయి. వ్యవస్థలోని సభ్యులందరిలో సమ్మతి (compliance)ని సాధించడమే అధికారంగా కొందరు ఈ సందర్భంలో పేర్కొన్నారు.

## 6.7 అధికారం - శక్తి (Authority and Power) :

రాజనీతిశాస్త్రంలో అధికారం, శక్తి అనేవి రెండు స్వతంత్ర భావనలు. అయితే సాధారణ పరిభాషలో ఆ రెండింటిని అనేకమంది పర్యాయపదాలుగా పరిగణిస్తూ వాడుతున్నారు. కాని ఆరెండింటి మధ్య కొన్ని వ్యత్యాసాలు ఉన్నాయి. రాజనీతి శాస్త్ర ప్రముఖ రచయితలైన హాబ్స్, మాకియవెల్లిలు మానవజీవనంలో శక్తి ప్రాముఖ్యతను, ప్రాబల్యాన్ని గురించి మాత్రమే వివరించారు. అధికార భావన గురించి వారి రచనల్లో ఎక్కడ ప్రస్తావించలేదు శక్తి కోణం నుంచి అధికార భావనను పరిశీలించి విశ్లేషించవలసిన అవసరం లేదని కొందరు రాజనీతిశాస్త్రవేత్తలు భావించారు. ఎందుకంటే అధికారం అనేది శక్తికి సంబంధించిన అంశం కాదు. అధికారం, శక్తికి వేర్వేరు అర్థాలు ఉన్నాయి. శక్తిభావనకు బలం, ప్రోత్సాహకాలు, ప్రచారం వంటివి ప్రాతిపదికగా ఉంటాయి. అలాంటి అంశాలతో ప్రమేయం లేకుండానే వ్యక్తుల ప్రవర్తనను కొన్ని పద్ధతుల ద్వారా క్రమబద్ధీకరించేది అధికారమని ఆర్. ఎస్. పీటర్స్ పేర్కొన్నాడు. అధికారం అనేది శక్తి రకాలలో ఒకటి కాదని, అది శక్తికి అనుబంధంగా ఉంటుందని సి.జె. ఫ్రెడిరిక్ ఉద్ఘాటించాడు.

అధికారం, శక్తి అనేవి వేర్వేరు మార్గాల ద్వారా వ్యక్తుల సామాజిక ప్రవర్తనను, నిర్వహణను నియంత్రిస్తాయి. అధికారం వినియోగించేవారు తమ చర్యలపై హేతుబద్ధమైన వివరణ ఇవ్వగలిగిన సామర్థ్యాన్ని కలిగి ఉంటూ సామాజిక ప్రవర్తనను నియంత్రించగలుగుతారు: వారు అమలుచేసే విధానాలను, ఇతరుల నుంచి వారు ఆశిస్తున్న చర్యలను, విశ్వసించదగిన అంశాలతో వివరించగలిగే సామర్థ్యాలు వారికి ఉంటాయి. అందువల్ల ప్రజలు వారి అధీకృతచర్యలను ఆమోదించి మద్దతునిస్తారు. ఉదాహరణకు అమెరికా అధ్యక్షుడి అధికారాన్ని అమెరికన్లు విశ్వసిస్తారు. అతడి చర్యలు జాతీయ ప్రయోజనాలను పెంపొందిస్తాయని వారు నమ్ముతారు. ఇక శక్తి విషయంలో అలాంటి పరిస్థితి గోచరించదు. సామాజిక ప్రవర్తనను శక్తి అధికారం లాగా కాకుండా భిన్నమైన పద్ధతుల ద్వారా నియంత్రించాలని ఉద్దేశిస్తుంది. హేతుబద్ధమైన వివరణ ద్వారా కాకుండా బలం, ప్రచారం, బహుమతి ప్రదానం, ఆటంకాలు కల్పిస్తాయని భయపెట్టడం వంటి పద్ధతులు ద్వారా శక్తి వ్యక్తుల సముదాయక ప్రవర్తనను నియంత్రించడానికి ప్రయత్నం చేస్తుంది.

అధికారం - శక్తి రెండూ వేర్వేరు కారణాలవల్ల మార్పులకు గురవుతాయి. ఆ రెండింటిలో హెచ్చుతగ్గులు ఏర్పడటానికి పరిస్థితులు భిన్నంగా ఉంటాయి. వ్యక్తుల వయసు పెరుగుతున్న కొద్దీ అధికారం వారి చేతుల నుంచి యువతరానికి మారుతుంటుంది. యువతరం వారు పెద్ద వయస్సువారి నిర్ణయాలను అనేక సందర్భాలలో అవగాహన చేసుకొని ఆమోదించడానికి సంసిద్ధంగా ఉండరు. అలాగే తొందరపాటుతనం, పక్షపాత వైఖరి, భావోద్వేగాలు వంటి అవాంఛనీయ ధోరణులవల్ల అధికారం క్షీణించే అవకాశం ఉంది. అందుకు విరుద్ధంగా సంపదను కోల్పోవడం, సైనిక బలాల మద్దతు దూరం కావడం వంటి అంశాల ప్రభావంవల్ల శక్తి క్షీణిస్తుంది.

అధికారం, శక్తి అమలు విషయంలో కూడా వ్యత్యాసాలు ఉన్నాయి. అధికారం అనేది ఉన్నత పదవులలో ఉన్న వ్యక్తులు రాజ్యాంగం చట్టాలు నిర్దేశించిన పద్ధతుల ప్రకారం వ్యవహరించాలని నిర్దేశిస్తుంది. అందుకు భిన్నంగా వ్యవహరిస్తే వారిని అభిశంసనకు గురవడమో లేదా తొలగించడమో జరుగుతుంది. శక్తి విషయంలో అలాంటి పరిస్థితి ఉత్పన్నం కాదు. శక్తిని వినియోగించేవారు వ్యవస్థలోని సభ్యులపై సామధాన బేధ దండోపాయాలను ప్రయోగించి తమ దారికి తెచ్చుకుంటారు. భయానికి గురిచేయడం, బెదిరించడం, లంచాన్ని ఇవ్వడం, బహుమతులు అందించడం, ఇతర మార్గాల ద్వారా వ్యక్తుల బలహీనతలను గుర్తించి వారిని లొంగదీసుకోవడం వంటి వివిధ మార్గాల ద్వారా వారిని తమ ఆధీనంలోకి తెచ్చుకుంటారు. ఎలాంటి నియమనిబంధనలు పాటించకుండా అన్ని రకాల ప్రత్యక్ష, పరోక్ష చర్యల ద్వారా సామాజిక వ్యవస్థను తమ చెప్పుచేతలలో ఉంచుకుంటారు.

అధికారం అనేది వ్యక్తులు కొన్ని నియమనిబంధనలను గౌరవించి, పాటించినంతకాలం ప్రాబల్యతను కలిగి ఉంటుంది. సమాజంలో కొద్దిమంది నియమ నిబంధనలను అంగీకరించకపోతే అధికారం పనిచేయదు. అప్పుడు అధికారం "శక్తికి" ఆధారంగా మారుతుంది. అంటే వ్యవస్థలో అవిధేయులైనవారిపై శక్తిని వినియోగించి దారికి తెచ్చుకోవడం జరుగుతుంది.

అధికారం, శక్తికి సంబంధించిన విషయం పరిశీలించేటప్పుడు ఒక అంశాన్ని తప్పనిసరిగా దృష్టిలో ఉంచుకోవాలి. ప్రతి సమాజంలో కొద్ది సంఖ్యలో ఉన్న వ్యక్తులు మాత్రమే వ్యవస్థకు సంబంధించిన ఉమ్మడి విషయాలలో కీలకమైన నిర్ణయాలు తీసుకుంటారు. అధిక సంఖ్యాక ప్రజలు పాలనా, రాజకీయ, శాసన విషయాలపట్ల తగిన అవగాహన, నైపుణ్యం, సమయం, ఆసక్తి కలిగి ఉండకపోవడంవల్ల వారు జ్ఞానం, నైపుణ్యం, సామర్థ్యం అవగాహన గల కొద్దిమంది నిర్ణయాలను హేతుబద్ధమైనవిగా పరిగణించి, వాటికి తమ ఆమోదాన్ని తెలుపుతారు.

## 6.8 ముగింపు

అధికారం, శక్తి మధ్య పైన పేర్కొన్న వ్యత్యాసాలు ఉన్నప్పటికీ ఆ రెండింటి మధ్య కొన్ని పోలికలు లేకపోలేదు. ఆ రెండు భావనల ఉద్దేశం కొంతమేరకు ఒకటిగా ఉంటాయి. సామాజిక వ్యవస్థలోని సభ్యులందరికీ శాంతిభద్రతలను కల్పించి వారి సంపూర్ణ వికాసానికి అవసరమైన పరిస్థితులను నెలకొల్పడానికి ఆ రెండు భావనలు దోహదపడతాయి. శక్తి కొంతమేరకు "నిర్బంధ స్వభావం కలిగి ఉంటే, అధికారం" విశ్వాసం ప్రాతిపదికపై సమాజంలో చెల్లుబాటవుతుంది. సమకాలీన ప్రజాస్వామ్య రాజ్యాలలో ఆ రెండు భావనలు విశేష ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనాలకు ప్రత్యేక స్థానం ఉన్న రాజ్యాలలో అధికారం, శక్తి వినియోగం విషయంలో వాటిని కలిగి ఉన్నవారు ఎంతో సంయమనంతో వ్యవహరించి, ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు ఎలాంటి హానికలగని రీతిలో వ్యవహరించి, ప్రజల ప్రశంసలకు పాత్రులు కావాలి. అప్పుడే పౌరజీవనం ప్రశాంతంగా కొనసాగుతుంది.

## 6.9 నమూనా ప్రశ్నలు :

1. అధికారం అనగా నిర్వచించి అధికారం రకాలు వ్రాయండి.
2. అధికారం లక్షణాలు వివరించి, దాని యొక్క వివిధ దృక్పథాలు వివరింపుము.

## 6.10 చదువదగిన పుస్తకాలు :


| | | |
|---|---|---|
| K. Seshadri | : | Studies in Marxism and political science |
| Verma S.P. | : | Modern political analysis |



రచయిత

**డా. కె.వి.ఆర్. శ్రీనివాస్**

పాఠం - 7

# నిర్ణయ కల్పన సిద్ధాంతం

## (DESIGN MAKING THEORY)

**పాఠ్యాంశ విషయసూచిక**

7.0. లక్ష్యం

7.1 నిర్ణయకల్పన సిద్ధాంతం పరిచయం

7.2. నిర్ణయకల్పన సిద్ధాంతం - అభివృద్ధి

7.3 నిర్ణయకల్పన సిద్ధాంతం - స్నైడర్ నమూనా

7.4 హెరాల్డ్ లాస్వెల్ - నిర్ణయకల్పన సిద్ధాంతం

7.5 నిర్ణయకల్పన సిద్ధాంతం సమీక్ష

7.5.1 నిర్ణయకల్పన సిద్ధాంతం - ప్రాధాన్యత

7.5.2 నిర్ణయకల్పన సిద్ధాంతం విమర్శ

7.6 ముగింపు

7.7 సారాంశం

7.8 నమూనా ప్రశ్నలు

7.9 చదువదగిన గ్రంథాలు

### 7.0 లక్ష్యం :

ఆధునిక రాజనీతి విశ్లేషణలో నిర్ణయకల్పన సిద్ధాంతానికి ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. రాజకీయ దృగ్విషయాలను అవగాహన చేసికొనటానికి రూపొందించబడిన అనేక నమూనాలు, సిద్ధాంతాలలో ఇది ఒక ముఖ్యమైన నమూనాగా గుర్తింపును పొందింది. నిర్ణయకల్పన సిద్ధాంతం స్వభావాన్ని, అభివృద్ధిని, నిర్ణయకల్పన సిద్ధాంతాన్ని వివరించిన వివిధ రచయితల అభిప్రాయాలను, ఈ సిద్ధాంతం ప్రాముఖ్యాన్ని, లోపాలను గురించి చర్చించటం ఈ పాఠం యొక్క లక్ష్యం.

### 7.1 నిర్ణయకల్పన సిద్ధాంతం పరిచయం :

సాధారణంగా 'నిర్ణయకల్పన' అనేది ఒక సరళమైన (simple) ప్రక్రియగా, ఒక వ్యవస్థలో ముఖ్య కార్యనిర్వాహణాధికారి నిర్వర్తించే విధిగా భావించటం జరుగుతుంది. కాని వాస్తవానికి ఇది ఒక జటిలమైన, సంక్లిష్టతతో కూడుకొన్న ప్రక్రియ (complex and complicated process). వివిధ వ్యక్తులు, విభాగాలు ఈ ప్రక్రియలో పాలుపంచుకుంటాయి. నిర్ణయ ప్రకటన ఒక వ్యవస్థకు చెందిన ముఖ్యకార్యనిర్వహణాధికారి ద్వారా వెలువడినప్పటికి ఆ నిర్ణయాన్ని ఆయన తనకు తానుగా రూపొందించలేదు. దానిని దృష్టిలో పెట్టుకొనే నిర్ణయకల్పన సిద్ధాంతం నిర్ణయాలను రూపొందించటంలో వివిధ దశలుంటాయని, నిర్ణయకల్పన అనేది

ఎంతో సంక్లిష్టమైన ప్రక్రియ అని వివరిస్తుంది. ప్రక్రియ విశ్లేషణ ప్రాతిపదిక మీద నిర్ణయకల్పన సిద్ధాంతం ఆధారపడియున్నదని చెప్పవచ్చు. వ్యవస్థల దృక్పథం, నిర్మితులు – విధుల దృక్పథం విశ్లేషించజాలని గతిశీల సందర్భాలను విశ్లేషించగల సామర్థ్యం నిర్ణయకల్పన దృక్పథానికి ఉందని రిచర్డ్ సి. స్నైడర్ (Richard C. Snyder) అభిప్రాయపడినాడు. ఈ సిద్ధాంతం ద్వారా ఒక దేశం యొక్క జాతీయ, అంతర్జాతీయ విధానాలను గుర్తించి, విశ్లేషించటం ద్వారా రాజకీయ పురోభివృద్ధికి సంబంధించి సూచనలు చేయవచ్చు. రాజనీతి శాస్త్రంలో ప్రత్యేకంగా అంతర్జాతీయ రాజకీయాల అవగాహనకు నిర్ణయకల్పనా దృక్పథాన్ని అన్వయించవచ్చు. ప్రఖ్యాత రాజనీతి శాస్త్రవేత్త మాకియావెల్లి కూడా తన రాజనీతిశాస్త్ర సిద్ధాంతాలను వివరించటంలో ఈ దృక్పథాన్నే అన్వయించినాడు.

## 7.2. నిర్ణయకల్పన సిద్ధాంతం అభివృద్ధి :

నిర్ణయకల్పన దృక్పథం రెండు విభిన్న క్షేత్రాలలో విభిన్న మేధావులచే వివరింపబడింది. 18వ శతాబ్దంలో గణిత అర్థశాస్త్ర క్షేత్రంలో బెర్నోలి (Bernouli) నిర్ణయకల్పనను అధ్యయనం చేయటానికి సమకట్టినాడు. ఆర్థిక సిద్ధాంతాల పరంగా డొనెన్సు (Donens) నిర్ణయకల్పన భావనను అధ్యయనం చేసినాడు. ఆ తరువాత అనేకమంది మేధావులు ఆర్థికశాస్త్రంలో నిర్ణయకల్పన దృక్పథాన్ని అధ్యయనం చేసినారు. ప్రభుత్వ పాలనా శాస్త్రంలో నిర్ణయకల్పన సిద్ధాంతం ఆవిర్భవించిందని కొంతమంది మేధావులు అభిప్రాయపడినారు. అమెరికాలో ఉడ్రోవిల్సన్, జర్మన్లో మాక్స్వెబర్ ఈ దృక్పథాన్ని అభివృద్ధి చేయటానికి చాలా కృషిచేసినారు. 1938లో చెస్టర్ బెర్నార్డ్ (Chester Bernard) 1947లో హెర్బర్ట్ సైమన్ (Herbert Simon) నిర్ణయ కల్పనకు శాస్త్రీయ వివరణ ఇవ్వటానికి గణనీయమైన కృషిచేసినారు. ప్రభుత్వపాలనా శాస్త్రంలో నిర్ణయకల్పనను అధ్యయనం చేసిన వారిలో వీరిని ప్రధములుగా పేర్కొనవచ్చు. వీరు నిర్ణయకల్పనా ప్రక్రియను సక్రమంగా అవగాహన చేసికోవటానికి వ్యవస్థల మనోవైజ్ఞానిక సామాజిక దృక్కోణాలను అధ్యయనం చేయాలన్నారు.

హెర్బర్ట్ సైమన్ అభిప్రాయంలో "నిర్ణయకల్పన అనగా విధాన (నిర్ణయ) నిర్ణేతకు అందుబాటులో వున్న అనేక ప్రత్యామ్నాయాలలో నుంచి మంచి వాటిని ఎన్నుకోవటమే". ఈ నిర్వచనం ప్రకారం విధాన నిర్ణేత ముందు అనేక ప్రత్యామ్నాయాలు ఉన్నప్పటికి వాటిలో ముఖ్యమైన దానిని, అవసరమైన దానిని మాత్రమే ఎంపిక చేసికొనవలెను. నిర్ణయాలు తీసికొనేందుకు సమస్యను సమగ్రంగా అవగాహన చేసికోవటానికి ప్రయత్నం చేయవలెను. సైమన్ అభిప్రాయంలో నిర్ణయకర్తలు ఎంచుకున్న ప్రత్యామ్నాయమే విధాననిర్ణయం అవుతుంది. దీనినే సైమన్ సంతృప్తి నిచ్చే నమూనా (Satisfying model) అని పేర్కొన్నాడు. సైమన్ దృష్టిలో నిర్ణయాలు అనేవి వ్యవస్థలోని అన్ని స్థాయిలలో చేయబడతాయి. కొన్ని నిర్ణయాలు వ్యవస్థలోని అనేక మంది సభ్యులను ప్రభావితం చేస్తాయి. మరికొన్ని నిర్ణయాలు కేవలం వివరాలను తెలిపేటటువంటివిగా మాత్రమే వుండి కొంచెం తక్కువ ప్రాముఖ్యతను కలిగి ఉంటాయి. నిర్ణయం చేయు విధానకర్త యొక్క ఇష్టాఇష్టాలపై, సామాజిక పరిస్థితులపై, వ్యవస్థలోని ప్రసారాల పై నిర్ణయాకరణ ఆధారపడి యుంటుందని సైమన్ పేర్కొన్నాడు.

నిర్ణయకల్పన హేతుబద్ధమైనదా లేక హేతురహితమైనదా అన్న సందేహం ఒకటి ఉంది. నిర్వచనం ప్రకారం నిర్ణయకల్పనలో ప్రత్యామ్నాయాల నుండి ఎంపిక ప్రధానమైన విషయం. అనగా నిర్ణయకర్తలు వివిధ ప్రత్యామ్నాయాలను హేతుబద్ధంగా పరిశీలించి. వ్యయం – లాభాల విశ్లేషణ (Cost-benefit analysis) ను ప్రాతిపదికగా చేసికొని ఒక మంచి ప్రత్యామ్నాయాన్ని ఎన్నుకుంటారు. కాని కొంతమంది నిర్ణయకల్పనను హేతురహితమైన విషయంగా భావిస్తున్నారు. ఉద్రేకాలు, ఆందోళనలు, వర్గ ప్రయోజనాల వంటి హేతురహిత ప్రభావాల మీద నిర్ణయకల్పన ఆధారపడి యుంటుందని వీరి భావన. ఆ విధంగా నిర్ణయకల్పనలో హేతువు చాలా పరిమితమైన పాత్రను నిర్వహిస్తుంది.

రాజకీయ దృక్కోణంతో పరిశీలించినపుడు నిర్ణయ కల్పనలోని హేతుబద్ధ లేక హేతురహిత ప్రభావాల నిర్దిష్ట పాత్రను అంచనా వేయటం కష్టం. అందువలన నిర్ణయకల్పన కేవలం హేతుబద్ధంగా ఉంటుందని కాని లేక హేతురహితంగా యుంటుందని కాని చెప్పజాలము. నిర్ణయకల్పనా ప్రక్రియలో పాల్గొనే వ్యక్తుల సమగ్ర వ్యక్తిత్వం నిర్ణయ కల్పనా ప్రక్రియలో ప్రతిబింబిస్తుంది.

## 7.3 నిర్ణయకల్పనా సిద్ధాంతం– స్నైడర్ నమూనా :

నిర్ణయకల్పనా దృక్పథాన్ని రెండవ ప్రపంచ యుద్ధం తరువాత రాజనీతి శాస్త్రంలో ప్రవేశపెట్టిన ఘనత రిచర్డ్ సి. స్నైడర్ (Richard C. Snyder) కు దక్కుతుంది. ఆయన అంతర్జాతీయ రాజకీయాలలో విదేశాంగ విధాన రూపకల్పనకు ఈ దృక్పథాన్ని ఉపయోగించినాడు. ఆ విధంగా అంతర్జాతీయ రాజకీయాల క్షేత్రం ద్వారా నిర్ణయకల్పనా దృక్పథం రాజనీతి శాస్త్రంలో ప్రవేశించింది. అంతర్జాతీయ రాజకీయాలలో ఒక దేశపు విదేశాంగ విధానాన్ని రూపొందించే విషయాలను, సందర్భాలను స్నైడర్ అధ్యయనం చేయటం జరిగింది. ఈ పరిశోధనా ఫలితాలను స్నైడర్ 1954లో తన సహచరులతో కలిసి 'Decision Making as an Approach to the Study of International Politics' అనే గ్రంథంగా ప్రచురించినారు. పరిశోధనా వ్యాసంగంలో స్నైడర్ సామాజిక శాస్త్రభావాలను అంతర్జాతీయ సంబంధాల అధ్యయనానికి ఉపయోగించుకున్నాడు.

స్నైడర్ అభిప్రాయంలో అంతర్జాతీయ రాజకీయాలలో విదేశీ వ్యవహారాలకు సంబంధించి రాజ్యాలు నిర్ణయాలు చేస్తాయనడం సరికాదు. ప్రభుత్వ నిర్ణయమంటే వ్యక్తులు చేసిన నిర్ణయాలుగా భావించాలి. విదేశీ వ్యవహారాల విషయంలో వ్యక్తులే నిర్ణయాలు తీసికుంటూ ఉంటారు. నిర్ణయకల్పనలో వ్యక్తులే ఎక్కువ ప్రధాన పాత్రను నిర్వహిస్తూ ఉంటారు. చారిత్రక, భౌగోళిక పరిస్థితుల వంటివి నిర్ణయాలను ప్రభావితం చేస్తాయనటం సరియైన విషయం కాదు. ఆయాకారకాల ప్రభావాల స్థానాన్ని నిర్ణయకల్పన చేసే వ్యక్తులు నిర్ధారిస్తూ ఉంటారు. అందువలన నిర్ణయకల్పనలో అంతిమ నిర్ణయాన్ని వ్యక్తులే చేస్తారని భావించాలి. రాజకీయ చర్యలను వ్యక్తులు ప్రారంభిస్తారు. ఈ చర్యల గతిశీలతను పరిశీలించటానికి నిర్ణయాలు చేసిన వ్యక్తుల దృష్టితో చూడాలని స్నైడర్ అన్నాడు. వివిధ రాజకీయ పాత్రలు, సందర్భాలు, నిర్ణయకల్పనా ప్రక్రియలను అవగాహన చేసుకోవటం ద్వారానే నిర్ణయాలను విశ్లేషించి అర్థం చేసుకోవటం

సాధ్యమవుతుంది.

అంతర్జాతీయ రంగంలో విదేశీ వ్యవహారాలకు సంబంధించి నిర్ణయాలు అంతరంగిక స్థితి (Internal setting), దేశం వెలుపలి స్థితి (External Setting) మరియు నిర్ణయకల్పన ప్రక్రియ (decision making process) అను మూడు విషయాలపై ఆధారపడి ఉంటాయని స్నైడర్ వివరించినాడు. నిర్ణయాలు తీసుకునే దేశంలోని పరిస్థితిని ఆంతరంగిక పరిస్థితి అని స్నైడర్ పేర్కొన్నాడు. ఇందులో ప్రజాభిప్రాయం, ప్రజల విలువలు, సామాజిక వ్యవస్థ ముఖ్య లక్షణాలు, సమూహ నిర్మితులు, విధులు, ముఖ్యమైన సంస్థల నమూనాలు, సామాజికీకరణ మరియు అభిప్రాయ రూపకల్పన వంటి ప్రాథమిక సామాజిక ప్రక్రియలు, సామాజిక భిన్నత్వం మొదలైనవి చేరి ఉన్నాయి. ఒక దేశం వెలుపల యున్న రాజ్యాల చర్యలు, ప్రతిచర్యలు దేశం వెలుపల స్థితిలో అంతర్భాగాలుగా పరిగణింపబడతాయి. ఇక నిర్ణయకల్పనా ప్రక్రియలో భాగంగా వ్యవస్థ సామర్థ్యం, ప్రసారం మరియు సమాచార సేకరణ, ప్రేరణ గుర్తింపబడినాయి. స్నైడర్ నమూనా విదేశాంగ విధాన రూపకల్పనకు సంబంధించి సామాజిక, రాజకీయ, మనోవైజ్ఞానిక ప్రక్రియలన్నింటితోను సంబంధాలు కలిగి ఉన్నది. విదేశాంగ విధాన రూపకల్పనను ఈ కారకాలన్నీ ప్రభావితం చేస్తాయని స్నైడర్ భావించినాడు.

రాజ్యాన్ని నిర్ణయకల్పన యూనిట్టుగా నిర్ణయకర్తల అధ్యయనానికే నిర్ణయకల్పనా దృక్పథం ఉద్దేశిస్తున్నది. నిర్ణయకల్పనా సిద్ధాంతానికి జాతీయ రాజ్యమే మంచి నమూనాగా భావించబడింది. నిర్ణయకల్పనా దృక్పథం ప్రకారం రాజ్యంలోని నిర్ణయాలన్నీ నిర్ణయకర్తలే చేస్తారని భావించబడుతున్నది.

## 7.4 హెరాల్డ్ లాస్వెల్ – నిర్ణయకల్పన సిద్ధాంతం :

ఆధునిక రాజనీతిశాస్త్ర అభివృద్ధికి దోహదం చేసిన రాజనీతి శాస్త్రజ్ఞులలో హెరాల్డ్ లా స్వెల్ ఒకరు. ఆయన నిర్ణయీకరణలో విధాయక ప్రక్రియ (Functional process) ను గుర్తించటం ద్వారా నిర్ణయ కల్పనా సిద్ధాంతానికి ఒక నిర్దిష్టమైన రూపాన్ని యిచ్చినారు. ఈతని అభిప్రాయంలో నిర్ణయీకరణ ప్రక్రియలో ఏడు విధాయక దశలు (Functional stages) ఉంటాయి. అవి

### 7.4.1 విషయ సేకరణ ( Intelligence) :

విధాన రూపకల్పనలో మొదటిదశ విషయసేకరణ, నిర్ణయకర్త ఒక సమస్యకు సంబంధించి నిర్ణయాన్ని చేయాలంటే, ఆ సమస్యకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని భౌతిక వనరుల లభ్యత, మానవవనరుల అందుబాటు, అధికార యంత్రాంగం సన్నద్ధత మొఎవి – వివిధ ఏజెన్సీల ద్వారా సేకరించవలె. సేకరించిన సమాచారం నమ్మకమైనదిగా, ఆధారపడేది (depend- able) గా, సంపూర్ణంగా ఉండవలె. సమాచారం సమగ్రంగా యున్నపుడే దానిని ప్రాతిపదికగా చేసికొని విధాన నిర్ణేతలు సరియైన నిర్ణయాన్ని రూపొందించటానికి అవకాశం ఉంటుంది.

### 7.4.2 సిఫారసుచేయు (**Recommendation**) :

ఈ దశలో మొదటి దశలో సేకరించిన సమాచారం అంతా అధికార యంత్రాంగానికి అందజేయబడుతుంది. ప్రజాస్వామిక దేశాలలో వివిధ సంస్థల నుండి, ప్రజల నుండి సేకరించిన సమాచారం అధికార యంత్రాంగంలోని ఉన్నత వర్గానికి చేరుతుంది. ఈ సమాచారాన్ని పరిశీలించి, దాని ఆధారంగా ఉన్నత వర్గం సమస్యా పరిష్కారానికి వివిధ ప్రత్యామ్నాయ మార్గాల (alternatives) ను రూపొందిస్తుంది. ఆ విధంగా ఈ దశలో సమస్యా పరిష్కారానికి వివిధ ప్రత్యామ్నాయాలు విధానకర్తలకు సూచించబడతాయి.

### 7.4.3 నిర్ణయించు ( **Prescription**) :

ఈ దశలో తనకు సూచించబడిన వివిధ ప్రత్యామ్నాయ మార్గాలలో ఒక దానిని లేక కొన్నింటిని ముఖ్య కార్యనిర్వహణాధికారి (Chief-Executive) ఎన్నుకొంటాడు. దానిని ప్రాతిపదికగా చేసికొని ఒక నిర్ణయాన్ని ప్రకటిస్తాడు. వివిధ ప్రత్యామ్నాయ మార్గాలలో ఏదో ఒక దానిని ఎన్నుకొనే విశేషాధికారం (Privilege) ఒక్క ముఖ్య కార్యనిర్వహణాధికారికి మాత్రమే ఉంటుందని చెప్పవచ్చు.

### 7.4.4 ఆవాహన చేయు ( **Invocation**):

విధాన నిర్ణయం జరిగిన తరువాత, ఆ విధానాన్ని అనులుచేయటంలో చోటు చేసుకున్న మొదటి దశగా దేనిని పేర్కొనవచ్చో, ఈ దశను 'నిబంధనల అమలు' (Provisional enforcement) దశగా పేర్కొనవచ్చు. ఈ దశలో విధానం అమలుకు అవసరమైన వనరుల కేటాయింపు మరియు పరిపాలనాపరమైన అధికారాల బదిలీ చోటుచేసుకుంటాయి. ఆ విధంగా విధానాన్ని అమలుచేయటానికి అవసరమైన రంగం సిద్ధం అవుతుంది.

### 7.4.5 అమలుచేయు ( **Application**) :

ఈ దశలో విధానం అమలుకు కేటాయించబడిన వనరులను, కేటాయించబడిన పద్ధతిలో వినియోగించటం జరుగుతుంది. ఇది విధానం అమలులో వాస్తవమైన దశ. పరిపాలనలో విధానం అమలు అనేది వాస్తవ ప్రక్రియ. ఒక విధానం సమాజానికి సంబంధించిన సమస్యను పరిష్కరించటానికి సరియైనదా, కాదా లేక సమర్థమైనదా, కాదా అనేది ఆ విధానం అమలు చేయబడే తీరుపై కూడా ఆధారపడి ఉంటుంది. ఈ దశలో కొన్ని క్లిష్టమయిన సమస్యలను కూడా ఎదుర్కోవలసి ఉంటుంది.

### 7.4.6 సమీక్ష లేక మదింపు ( **Appraisal**) :

విధానాన్ని అమలు చేసిన తరువాత ఫలితాలను మదింపు చేయటమే సమీక్ష. అమలుచేయబడిన విధానాలు ఎంతవరకు లక్ష్యాన్ని సాధించాయో, ఫలితాలకు బాధ్యులు ఎవరో, ఆశించిన ఫలితం లక్షించిన సమూహాలకు (target groups) ఎంతవరకు చేరింది మొదలైన విషయాలను ఈ దశలో మూల్యాంకనం చేయటం జరుగుతుంది. ఈ మూల్యాంకన వలన విధానాలను మరింత సమర్థవంతంగా రూపొందించటానికి, అమలు చేయటానికి నిర్ణయకర్తలకు అవకాశం కలుగుతుంది.

### 7.4.7 ఉపసంహారం ( Termination) :

ఇది విధాన నిర్ణయీకరణలో చివరిదశ. సమీక్షను ప్రాతిపదికగా చేసుకొని విధానంలో అవసరమైన మార్పులు, చేర్పులు చేయటానికి ఈ దశ అవకాశం కల్పిస్తుంది. ఈ దశలో విధానకర్తలు అవసరమైతే తమకు లభించిన నూతన సమాచారాన్ని కూడా పాత నిర్ణయానికి జోడించి విధానం స్వరూప స్వభావాలను మార్చవచ్చు. విధానం మరీ లోపాలతో కూడుకొని ఉంటే ఆ విధానాన్ని ఉపసంహరించి, దాని స్థానంలో మరో క్రొత్త విధానానికి రూపకల్పన చేయవచ్చు.

ఈ విధంగా హెరాల్డ్ లాస్వెల్ నిర్ణయీకరణ ప్రక్రియలో ఏడురకాలైన విధాయక దశలుంటాయని వివరించినాడు.

## 7.5 నిర్ణయకల్పన సిద్ధాంతం సమీక్ష : -

### 7.5.1 నిర్ణయకల్పన సిద్ధాంతం ప్రాధాన్యత :

నిర్ణయకల్పన సిద్ధాంతంలో ఉన్న ముఖ్యమైన సుగుణం విధానకర్తలు లక్ష్యాన్ని సాధించటానికి లభించగల వివిధ ప్రత్యామ్నాయాల గురించి ఆలోచించటం. ఆ విధంగా లభ్యమైన వివిధ ప్రత్యామ్నాయాలలో ఒక దానిని నిర్ణయకర్తలు హేతువాదాన్ని ఆధారంగా తమ విధానంగా రూపొందిస్తారని ఈ సిద్ధాంతం వివరిస్తుంది. విదేశాంగ విధానాల తులనాత్మక అధ్యయనాన్ని నిర్ణయకల్పన దృక్పథం సులభం చేసింది. నిర్ణయకర్తల వ్యక్తిత్వాలను ప్రభావపరచే మనోవైజ్ఞానిక, పరిసరాల ప్రభావాలను అధ్యయనం చేయటంలో కూడా సహాయపడుతుంది. జాతీయ ప్రయోజనాలను నిర్దిష్టంగా నిర్వచించటంలో కూడా తోడ్పడుతుంది. వ్యక్తుల ప్రవర్తనను రాజ్యానికి సంబంధించిన విషయాలుగా అధ్యయనం చేయటానికి వీలు కల్పించింది. మనోవైజ్ఞానిక, సమాజ శాస్త్రాల నుండి భావనలను ఎరువు తెచ్చుకొనటంలో సహాయపడింది. ఇది అంతర్జాతీయ అధ్యయన దృక్పథంతో రాజకీయ దృగ్విషయాలను పరిశీలించటానికి దోహదం చేసింది.

ఇక హెరాల్డ్ లా స్వెల్ నిర్ణయకల్పన సిద్ధాంతానికి సంబంధించి, ఆయన తన సిద్ధాంతాన్ని ఒక హేతుబద్ధమైన సిద్ధాంతంగా రూపొందించినాడని చెప్పవచ్చు. ఈయన సిద్ధాంతంలో వనరులను హేతుబద్ధంగా వినియోగించటం, మరియు అధిక స్థాయిలో ఫలితాలను పొందటమనేది ప్రధాన పాత్ర వహిస్తాయి. అంతేగాక ఈయన సిద్ధాంతంలోని దశలన్నీ ఒకదానితో మరియొకటి సంబంధాన్ని కలిగి ఉంటాయి. లాస్వెల్ సిద్ధాంతంలో విధాన నిర్ణయం అనేది ఒక 'సమీకృత యూనిట్' గా భావించబడింది. ఈ పద్ధతి విధాన నిర్ణయీకరణలో పరిపూర్ణ సామర్థ్యాన్ని పెంచటానికి దోహదపడుతుంది. ఈ సిద్ధాంతంలోని ప్రతి దశలోను ఏర్పడిన సమస్యలను ఆ తరువాత దశలో సరిదిద్దే అవకాశం ఉంది. ఇది హెరాల్డ్ లాస్వెల్ సిద్ధాంతంలోని గొప్పతనంగా పేర్కొనవచ్చు.

### 7.5.2 నిర్ణయకల్పన సిద్ధాంతం విమర్శ:

నిర్ణయకల్పనా దృక్పథం యాంత్రికమైనదిగాను, అమూర్త రూపంలోను యున్నదని విమర్శకుల భావన. అనుభవవాద వాస్తవాలకు నిర్ణయకల్పనా దృక్పథం చాలా దూరంగా యున్నది. వ్యక్తుల వ్యక్తిత్వ స్వభావాలను మనోవైజ్ఞానిక శాస్త్రం సహాయంతో విశ్లేషించటానికి ప్రయత్నించింది. ఆంతరంగిక పరిస్థితులకు,

దేశం వెలుపల గల పరిస్థితులకు అవసరానికి మించి ప్రాధాన్యత యివ్వబడింది.

రాజనీతి శాస్త్రంలో విశ్వసనీయమైన సిద్ధాంత రూపకల్పనలో నిర్ణయకల్పనా దృక్పథం సఫలం కాలేకపోయింది. ఈ సిద్ధాంతం ప్రక్రియల విశ్లేషణకే ఎక్కువ ప్రాధాన్యతను యిచ్చింది కాని ఫలితాలను గురించి విచారించలేదు. కొందరు ఈ దృక్పథాన్ని హేతుబద్ధమైనదిగా పరిగణించగా, మరికొందరు హేతురహితమైనదిగా భావించినారు. ఇది సమంజసంగా లేదు. నిర్ణయకల్పనా ప్రక్రియకు సరియైన అధ్యయన పద్ధతులు కూడా రూపొందించబడలేదు. ఇక ప్రత్యేకించి లాస్వెల్ నిర్ణయకల్పన సిద్ధాంతానికి సంబంధించి, ఈయన సిద్ధాంతం హేతుబద్ధమైనదిగా పరిగణించబడినప్పటికి సమాజంలోని 'శక్తి నిర్మితుల' (Power Structures) ప్రభావాన్ని అంచనా వేయటంలో ఇది విఫలమైంది. ఉద్యోగి బృందం యొక్క స్వరూప స్వభావాలను, విధాన రూపకల్పనలో దాని పాత్రను, విధానాలను అమలుచేయటంలో అది నిర్వహించే బాధ్యతను ఈ సిద్ధాంతం పరిగణనలోనికి తీసికొనలేదని విమర్శకుల భావన. అదే విధంగా నిర్ణయకల్పన ప్రక్రియలోని ఈ ప్రతీ దశలో కూడా సమాజంలోని కొన్ని ప్రభావవర్గాలు లేక ప్రయోజనవర్గాలు నిర్ణయీకరణను ప్రభావితం చేయటానికి ప్రయత్నిస్తూ ఉంటాయి. ఉదాహరణకు వ్యవసాయరంగానికి సంబంధించిన నిర్ణయాలను భూస్వాములు, రైతుసంఘాలు, వ్యవసాయ కూలీసంఘాలు ప్రభావితం చేయటానికి ప్రయత్నిస్తూ ఉంటాయి. పారిశ్రామిక వర్గాలు, వాణిజ్య వర్గాలు కూడా ఆయా వర్గాలకు సంబంధించిన విధానాలను తమకు అనుకూలంగా మార్చుకోవటానికి నిర్ణయకర్తలపై ఒత్తిడి తీసికొని వస్తాయి. కాని ఈ వర్గాల యొక్క ప్రభావాన్ని లాస్వెల్ తన సిద్ధాంతంలో గుర్తించలేకపోవటం ఒక ముఖ్యమైన లోపమని విమర్శకులు అభిప్రాయపడినారు.

## 7.6 ముగింపు :

నిర్ణయకల్పన సిద్ధాంతం కొన్ని లోపాలను కలిగియున్నప్పటికీ, రాజకీయ దృగ్విషయాల అధ్యయనానికి ఇది ఒక క్రొత్త నమూనాను రాజనీతి శాస్త్రానికి కల్పించింది. విదేశాంగ విధాన అధ్యయనాల్లో ఈ దృక్పథం అపారమైన సేవలను అందించింది. విదేశాంగ విధాన రూపకల్పనలో అమూర్తమైన రాజకీయాల కన్నా, రాజ్యంలోని రాజకీయ పాత్రల ప్రాధాన్యతను ఈ సిద్ధాంతం వివరించింది.

## 7.7 సారాంశం :

ఆధునిక రాజనీతి విశ్లేషణలో నిర్ణయకల్పన సిద్ధాంతానికి ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. సాధారణంగా నిర్ణయాల రూపకల్పన అనేది ఒక సరళమైన ప్రక్రియగా, ఒక వ్యవస్థలోని ముఖ్య కార్యనిర్వహణాధికారి నిర్వహించే విధిగా భావించటం జరుగుతుంది. కాని వాస్తవానికి ఇది ఒక జటిలమైన, సంక్లిష్టతతో కూడుకున్న ప్రక్రియ. వివిధ వ్యక్తులు, విభాగాలు ఈ ప్రక్రియలో పాలుపంచుకుంటాయి. దానిని దృష్టిలో పెట్టుకొనే నిర్ణయకల్పన సిద్ధాంతం నిర్ణయాలను రూపొందించటంలో వివిధ దశలుంటాయని, నిర్ణయకల్పన అనేది ఎంతో సంక్లిష్టమైన ప్రక్రియ అని వివరిస్తుంది. ప్రక్రియ విశ్లేషణ ప్రాతిపదిక మీద నిర్ణయకల్పన సిద్ధాంతం ఆధారపడియున్నదని చెప్పవచ్చు.

నిర్ణయకల్పన దృక్పథాన్ని రెండవ ప్రపంచ యుద్ధం తరువాత రాజనీతి శాస్త్రంలో ప్రవేశపెట్టిన ఘనత రిచర్డ్ సి. స్నైడర్కు దక్కుతుంది. ఆయన అంతర్జాతీయ రాజకీయాలలో విదేశాంగ విధాన రూపకల్పనకు ఈ దృక్పథాన్ని ఉపయోగించినాడు. ఆ విధంగా అంతర్జాతీయ రాజకీయాల ద్వారా నిర్ణయకల్పన దృక్పథం రాజనీతి శాస్త్రంలో ప్రవేశించింది. స్నైడర్ అభిప్రాయంలో అంతర్జాతీయ రాజకీయాలలో విదేశీ వ్యవహారాలకు సంబంధించి రాజ్యాలు నిర్ణయాలు చేస్తాయనడం సరికాదు. ప్రభుత్వ నిర్ణయమంటే వ్యక్తులు చేసిన నిర్ణయాలుగా భావించాలి. విదేశీ వ్యవహారాల విషయంలో వ్యక్తులే నిర్ణయాలు తీసికొంటూ ఉంటారు. నిర్ణయకల్పనలో వ్యక్తులే ఎక్కువ ప్రధానపాత్రను నిర్వహిస్తూ ఉంటారు. అంతర్జాతీయ రంగంలో విదేశీ వ్యవహారాలకు సంబంధించి నిర్ణయాలు ఆంతరంగిక స్థితి, దేశం వెలుపలి స్థితి, నిర్ణయకల్పన ప్రక్రియ అను మూడు విషయాలపై ఆధారపడి ఉంటాయని స్నైడర్ వివరించినాడు. నిర్ణయాలు తీసికొనే దేశంలోని పరిస్థితిని ఆంతరంగిక పరిస్థితి అని స్నైడర్ పేర్కొన్నాడు. ఒక దేశం వెలుపలయున్న రాజ్యాల చర్యలు, ప్రతిచర్యలు దేశం వెలుపలి స్థితిలో అంతర్భాగాలుగా పరిగణింపబడతాయి. ఇక నిర్ణయకల్పన ప్రక్రియలో భాగంగా వ్యవస్థ సామర్థ్యం, ప్రసారం మరియు సమాచార సేకరణ, ప్రేరణ గుర్తింపబడినాయి. స్నైడర్ నమూనా విదేశాంగ విధాన రూపకల్పనకు సంబంధించి సామాజిక, రాజకీయ, మనోవైజ్ఞానిక ప్రక్రియలన్నింటితోను సంబంధాలు కలిగి యున్నది. విదేశాంగ విధాన రూపకల్పనను కారకాలన్నీ ప్రభావితం చేస్తాయని స్నైడర్ భావించినాడు. హెరాల్డ్ లా స్వెల్ నిర్ణయీకరణలో విధాయక ప్రక్రియను గుర్తించటం ద్వారా నిర్ణయ కల్పన సిద్ధాంతానికి ఒక నిర్దిష్టమైన రూపాన్ని యిచ్చినాడు. ఈతని అభిప్రాయంలో నిర్ణయీకరణ ప్రక్రియలో ఏడు విధాయక దశలుంటాయి. అవి 1) విషయసేకరణ 2) సిఫారసుచేయు 3) నిర్ణయించు 4) ఆవాహన చేయు 5) అమలుచేయు 6) సమీక్ష లేక మదింపు 7) ఉపసంహారం. ఈ ఏడు విధాయక దశల ద్వారా నిర్ణయాలు రూపొందించబడి అమలుచేయబడతాయని హెరాల్డ్ లాస్వెల్ వివరించినాడు.

నిర్ణయకల్పనా సిద్ధాంతంలో ఉన్న ముఖ్యమైన గుణం విధానకర్తలు విధాన రూపకల్పనలో వివిధ ప్రత్యామ్నాయాలను గురించి ఆలోచించటం. ఆ విధంగా లభ్యమైన వివిధ ప్రత్యామ్నాయాలలో ఒకదానిని నిర్ణయకర్తలు హేతువాదాన్ని ఆధారంగా తమ విధానంగా రూపొందిస్తారు. విదేశాంగ విధానాల తులనాత్మక అధ్యయనాన్ని నిర్ణయకల్పన దృక్పథం సులభం చేసింది. ఇక హెరాల్డ్ లాస్వెల్ నిర్ణయ కల్పన సిద్ధాంతానికి సంబంధించి, ఆయన తన సిద్ధాంతాన్ని ఒక హేతుబద్ధమైన సిద్ధాంతంగా రూపొందించినాడని చెప్పవచ్చు. ఈయన సిద్ధాంతంలోని దశలన్నీ ఒకదానితో మరియొకటి సంబంధాన్ని కలిగి యుండి, విధాన నిర్ణయం అనేది 'ఒక సమీకృత యూనిట్ గా భావించబడింది. ఈ పద్ధతి విధాన నిర్ణయీకరణలో పరిపూర్ణ సామర్థ్యాన్ని పెంచటానికి దోహదపడుతుంది.

నిర్ణయకల్పన దృక్పథం యాంత్రికమైనదిగాను, అమూర్తరూపంలోను వున్నదని విమర్శకుల భావన. ఈ సిద్ధాంతం ప్రక్రియల విశ్లేషణకే ఎక్కువ ప్రాధాన్యతను యిచ్చింది కాని ఫలితాలను గురించి వివరించలేదు. కొందరు ఈ దృక్పథాన్ని హేతుబద్ధమైనదిగా పరిగణించగా, మరికొందరు హేతురహితమైనదిగా భావించినారు. ఇది సమంజసంగా లేదు. ఇక లాస్వెల్ సిద్ధాంతానికి సంబంధించి, ఆయన నిర్ణయీకరణలో సమాజంలోని

'శక్తి నిర్మితుల' ప్రభావాన్ని, ప్రభావ వర్గాలు లేక ప్రయోజన వర్గాల పాత్రను అంచనావేయటంలో విఫలమైనాదని చెప్పవచ్చు. ఈ విధంగా నిర్ణయకల్పన సిద్ధాంతం కొన్ని లోపాలను కలిగియున్నప్పటికీ, రాజకీయ దృగ్విషయాల అధ్యయనానికి ఇది ఒక క్రొత్త నమూనాను రాజనీతిశాస్త్రానికి కల్పించినదని చెప్పవచ్చు.

## 7.8 నమూనా ప్రశ్నలు :

1. ఆధునిక రాజనీతి శాస్త్రంలో నిర్ణయకల్పన సిద్ధాంతాన్ని గురించి విమర్శనాత్మకంగా వివరింపుము.
2. హెరాల్డ్ లా స్వెల్ నిర్ణయకల్పన సిద్ధాంతాన్ని సమీక్షించుము.

## లఘువ్యాసరూప ప్రశ్నలు :

1. ఆధునిక రాజనీతి శాస్త్రంలో నిర్ణయకల్పన సిద్ధాంతం అభివృద్ధిని గురించి క్లుప్తంగా వివరింపుము.
2. నిర్ణయకల్పన సిద్ధాంతానికి సంబంధించి స్నైడర్ నమూనాను వివరింపుము.
3. నిర్ణయరూపకల్పనకు సంబంధించి హెరాల్డ్ లాస్వెల్ గుర్తించిన 'విధాయకదశ లను విశదీకరించండి.

## 7.9 చదువదగిన గ్రంథాలు :


| | | |
|---|---|---|
| 1. James C. Charlesworth (Ed.) | : | Contemporary Political Analysis |
| 2. S.P. Varma | : | Modern Political Theory |
| 3. Richard C. Snyder et.al | : | Decision - Ma king as an Approach to the Study of International Politics. |
| 4. M. Satyanarayana Rao el : al | : | రాజనీతిశాస్త్రం – ఆధునిక విశ్లేషణ |


– డా. ఐ. దోసగిరిరావు.

## పాఠం - 8

# వ్యవస్థా సిద్ధాంతం

### పాఠ్య నిర్మాణం క్రమం


8.0 లక్ష్యం

8.1 పరిచయం

8.2 వ్యవస్థ - అర్థ వివరణ

8.3 వ్యవస్థా పద్ధతి - ఆవిర్భావం

8.4 మోర్టార్ కాప్లాన్ - వ్యవస్థా సిద్ధాంతం

8.4.1 ప్రాబల్య సమతౌల్య వ్యవస్థ

8.4.2 సరళ ద్విధృవ వ్యవస్థ

8.4.3 ద్విధృవ వ్యవస్థ

8.4.4 సార్వత్రిక అంతర్జాతీయ వ్యవస్థ

8.4.5 క్రమానుగత అంతర్జాతీయ వ్యవస్థ

8.4.6 అత్యంత సరళీకృత ద్విధృవ వ్యవస్థ

8.4.7 అంతర్జాతీయ సామనస్య వ్యవస్థ

8.4.8 అస్థిరత్వ వర్గ వ్యవస్థ

8.4.9 అసంపూర్ణ అణ్వస్త్ర, విస్తరణ వ్యవస్థ

8.5 వ్యవస్థా సిద్ధాంతం - సమీక్ష

8.6 ముగింపు

8.7 నమూనా ప్రశ్నలు

8.8 సంప్రదించిన గ్రంథాలు


### 8.2 పరిచయం

అంతర్జాతీయ సంబంధాల అధ్యయనానికి వ్యవస్థా పద్ధతి చాల ముఖ్యమైందిగా పరిగణింపబడుతోంది. ఇది 20వ శతాబ్దంలో సామాజిక శాస్త్రంలో వచ్చిన ప్రవర్తనా వాద విప్లవ ఫలితంగా ఆవిర్భవించిన ప్రధాన సిద్ధాంతాలలో ఒకటి. నిజానికి 'వ్యవస్థాపద్ధతి' కాక 'వ్యవస్థా విశ్లేషణ' అన్నది 'Systems Analysis' అనే ఆంగ్లపదానికి తెలుగు అనువాదంగా పేర్కొనవచ్చు. నిఘంటువు ప్రకారం వ్యవస్థా పద్ధతి అంటే ఒక క్రమపద్ధతి కాక ఒక నిర్దిష్ట విధానం అని అర్థం, కానీ ఈ పదం సామాజిక

శాస్త్రాలలో వివిధ రకాలుగా వివిధ రచయితలచే నిర్వచించబడింది.

## 10.3 వ్యవస్థ - అర్థవివరణ :

లుడ్విగ్ వాన్ బార్తలాన్ని 'వ్యవస్థ' పరస్పర సంబంధమున్న అంశాల కూడలి (a set of elements Standing in interaetion) అని నిర్వచించినాడు. వివిధ విషయాల మధ్య వాటి వైఖరుల మధ్య సంబంధాన్ని కలిగిఉన్న అమరికను వ్యవస్థ (a set of object together with relationship between the objects and a between their attributes) అని హాక్ మరియు ఫాజన్ భావించినారు. క్రాన్ ఫెర్రి అభిప్రాయంలో "సంపూర్ణతను కలిగిఉండి వివిధ భాగాలు, వాటి వైఖరుల సమ్మేళనా ఫలితంగా ఏర్పడినదే" (a system is a whole which m is compounded of many parts an ensemble of attributes) వ్యవస్థ అనేది పరస్పర ఆధార భూతమైన భాగాలను కలిగియుండి, దానికి బయట పరిసరాలకు మధ్య ఒక నిర్దిష్టమైన సరిహద్దును కలిగి ఉండాలని గాబ్రియల్ ఆల్మండ్ మరియు పావల్ భావించినారు.

ఈ నిర్వచనాలనుబట్టి 'వ్యవస్థ' అనే దానికి ఈకింది లక్షణాలుండాలని చెప్పవచ్చు. అవి :

1. వ్యవస్థ అనేది పరిపూర్ణమైనదిగా (Comprehensive) ఉండాలి.

2. వ్యవస్థలోని వివిధ అంశాల మధ్య ప్రతిస్పందన లేదా పరస్పర సంబంధం (Interaction) అనేది ఉండాలి.

3. వ్యవస్థకు, పరిసరాలకు మధ్య నిర్దిష్టమైన సరిహద్దు ఉండాలి.

## 8.3 వ్యవస్థా పద్ధతి - ఆవిర్భావం :

వ్యవస్థా వ్యవస్థా సిద్ధాంతానికి అధ్యక్షులుగా జీవశాస్త్రజ్ఞులను (Biologists) పేర్కొనవచ్చు. వాస్తవానికి 'వ్యవస్థ' అనే భావన మొట్టమొదట సారిగా **1920** దశకంలో లుడ్విగ్ వాన్ బార్తలాన్ఫీ' అనే జీవ శాస్త్రజ్ఞుని రచనలలో గోచరిస్తుంది. ఈ తరువాత కాలక్రమేణా రెండవ ప్రపంచ యుద్ధం తరువాత సామాజిక శాస్త్రాలలో ఇది ముఖ్యమైన స్థానాన్ని సంపాదించుకుంది. సామాజిక శాస్త్రాలలో ఆది మొదట మానవ శాస్త్రంలోను, ఆతరువాత ' వరుసగా ఒక ముఖ్య సిద్ధాంతంగా సమాజ శాస్త్రంలోను, మనోవైజ్ఞానిక శాస్త్రం, రాజనీతి శాస్త్రాలలోను, అన్వయించబడి రూపుదిద్దుకుంది. మానవ శాస్త్రంలో ఈ సిద్ధాంతాన్ని అభివృద్ధి చేసిన ఘనత ఎమిలిడర్క్ -క్లైఫ్ బ్రౌన్, బ్రానిస్లా మలినోవిస్కీలకు చెందుతుంది. మానవ శాస్త్రం నుండి ఇది రాజనీతి శాస్త్రానికి రాబర్ట్ కె. మెర్టన్ మరియు టాల్కోట్ పార్సన్స్ అనే ఇద్దరు ప్రముఖ సామాజిక శాస్త్రవేత్తల రచనల ద్వారా ప్రవేశించింది. రాజనీతి శాస్త్రంలో దీన్ని " డేవిడ్ ఈస్టన్, గాబ్రయల్ ఆల్మండ్ "అనే రచయితలు వివరించి ప్రాచుర్యంలోనికి తీసికొని వచ్చారు. రాజనీతి శాస్త్రంలో ఈస్టన్ వివరించిన వ్యవస్థా సిద్ధాంతాన్ని సాధారణ వ్యవస్థల సిద్ధాంతం' లేదా 'ఉత్పాదక ఉత్పాదిత సిద్ధాంతం (Input and output Theory)'గా పేర్కొనగా, ఆల్మండ్ సిద్ధాంతాన్ని -నిర్మితులు - విధుల విశ్లేషణ (Structuret Functional Analysis)గా పేర్కొన్నారు. రాజనీతి శాస్త్రం నుండి ఈ సిద్ధాంతం 'అంతర్జాతీయ సంబంధాల' లోకి ప్రవేశించింది. 'అంతర్జాతీయ సంబంధాల'లో దీనిని 'జెమ్స్ రాసెనౌ (James Rosenau), 'పిత్రిమ్ సొరొకిన్ ' (Pitrim Sorokin), ఛార్లెస్ మెక్లిలాండ్ (Charles Mecleland), కెన్నెత్ బౌల్డింగ్ (Kenneth Boulding), మోర్టాన్ ఎ. కాప్లాన్ (Mortion A. Kaplan) వంటి వారు వివరించి ప్రాచుర్యంలోకి తీసికొనివచ్చారు.

## 8.4 మోర్టాన్ కాప్లాన్ - వ్యవస్థా సిద్ధాంతం

'అంతర్జాతీయ సంబంధాల'లో వ్యవస్థా సిద్ధాంతాన్ని అన్వయించి దానికొక ప్రత్యేక స్థానాన్ని కల్పించిన వ్యక్తి మోర్టాన్ ఎ.

కప్లాన్ - ఈతని అభిప్రాయంలో పరస్పర సంబంధాన్ని కలిగిఉన్న అంశాలతోకూడి ఉంది. పరిసరాలనుండి నిర్దిష్టంగా వేరు చేయబడి, పరిసరాల ఆటుపోటు (disturbances)లకు తట్టుకొని మనగలిగే దానిని 'వ్యవస్థ' అని చెప్పవచ్చు.

వ్యవస్థా సిద్ధాంతాన్ని అంతర్జాతీయ సంబంధాలకు అన్వయించినప్పుడు, అంతర్జాతీయ సమాజంలో మనకు గోచరించే వ్యవస్థను 'అంతర్జాతీయ వ్యవస్థగా పరిగణించవచ్చు. కప్లాన్ అభిప్రాయంలో అంతర్జాతీయ వ్యవస్థ కన్నా అంతర్జాతీయ నటులతో కూడుకొని ఉంటుంది. అంతర్జాతీయ నటులను రెండు రకాలుగా విభజింపవచ్చును. అవి 1. జాతీయ నటులు (National Actors), 2. ఆధిక్య జాతీయ నటులు (Super National Actors). జాతీయ నటులను తిరిగి రెండు రకాలుగా విభజింపవచ్చును. అవి 1. వర్గనటులు (Bloc Actors), 2. సార్వత్రిక నటులు (Universal Actors) 'ఆమెరికా, ఫ్రాన్సు, బ్రిటన్, ఇటలీ, ఇండియా వంటి రాజ్యాలను జాతీయ నటులుగా పేర్కొనవచ్చు. నాటో (NATO), సీటో (SEATO), ఒపెక్ (OPEC) వంటి రాజ్యాల కూటములను వర్గనటులుగా పేర్కొనవచ్చును. నానా జాతి సమితి, ఐక్యరాజ్యసమితి వంటివి సార్వత్రిక నటుల క్రిందికి వస్తాయి.

కప్లాన్ అభిప్రాయంలో అంతర్జాతీయ నటులను అంతర్జాతీయ వ్యవస్థ యొక్క మూలకాలు(Elements)గా పరిగణించవచ్చును. అందువలననే జాతీయ నటులయొక్క అంతర్గత వ్యవస్థ, స్వభావం, అంతర్జాతీయ వ్యవస్థ యొక్క స్వరూప, స్వభావాలను నిర్దేశించగా, అంతర్జాతీయ వ్యవస్థ యొక్క ప్రవర్తన జాతీయనటుల ప్రవర్తనా సరళిని ప్రభావితం చేస్తూ ఉంటుంది. అంతేకాకుండా, ఈ అంతర్జాతీయ నటుల మధ్యఉన్న వివిధ రకాలైన పరస్పర సంబంధాలను ఆధారం చేసుకొని విభిన్న అంతర్జాతీయ వ్యవస్థలు ఏర్పడుతూ ఉంటాయి. (ఈ విధంగా కప్లాన్ ఆరు రకాలైన అంతర్జాతీయ వ్యవస్థలను అంతర్జాతీయ సమాజంలో గుర్తించాడు. వీటిని గురించి వివరంగా తన 'అంతర్జాతీయ రాజకీయాలలో వ్యవస్థ ప్రక్రియ' (Systems and Processin International Politics 1957) - అన్న గ్రంథంలో వర్ణించాడు. వీటిలో మొదటి రెండు వాస్తవ రూపం ధరించగా, మిగిలిన నాలుగు అంతర్జాతీయ వ్యవస్థలు భవిష్యత్తులో ఆచరణలోకి వస్తాయని కప్లాన్ భావించాడు. అవి:

**8.4.1** ప్రాబల్య సమతౌల్య వ్యవస్థ (Balance of power systems)

**8.4.2** సరళ ద్వి ధృవ వ్యవస్థ (Loose Bi - Polar System)

**8.4.3** దృఢ ద్వి ధృవ వ్యవస్థ (Tight Bi - Polar System)

**8.4.4**సార్వత్రిక అంతర్జాతీయ వ్యవస్థ (Universal Actor System or Universal International System)

**8.4.5** క్రమానుగత అంతర్జాతీయ వ్యవస్థ (Hierarchical International System)

**8.4.6** ఏక నిషిద్ధ వ్యవస్థ (Unit veto System)

**8.4.1 ప్రాబల్య సమతౌల్య వ్యవస్థ :**

**18, 19**వ శతాబ్దంలో పాశ్చాత్య ప్రపంచంలో నెలకొని ఉన్న వ్యవస్థను ప్రాబల్య సముతౌల్య వ్యవస్థగా కప్లాన్ పరిగణించారు. ఈ అంతర్జాతీయ వ్యవస్థలో పాల్గొనే అంతర్జాతీయ నటులుగా 'జాతీయ నటులు మాత్రమే ఉంటారు. మిగిలిన తరగతులకు చెందిన "అంతర్జాతీయ నటులకు ఈ వ్యవస్థలో స్థానముండదు. ది అయితే జాతీయ నటులలో **5** లేదా **6** రాజ్యాలు ప్రధాన జాతీయ నటులు (Essential National Actors) గా పరిగణింప బడతాయి. ఉదా?నకు మొదటి ప్రపంచ యుద్ధానికి ముందు ఇంగ్లండ్, ఫ్రాన్స్, జర్మనీ, ఆస్ట్రియా గేరీ సామ్రాజ్యం, ఇటలీ, అమెరికా వంటి రాజ్యాలు ప్రధాన జాతీయ నటులుగా వ్యవహరించేవి. కప్లాన్ అభిప్రాయం ప్రకారం ప్రాబల్య సమతౌల్య వ్యవస్థ ఆరు ప్రధాన సూత్రాలు ఆధారంగా వ్యవహరిస్తుంది. అవి :

1. ప్రతి ప్రధాన జాతీయ నటుడు అంతర్జాతీయ రంగంలో తన శక్తి సామర్థ్యాలను పెంపొందించు కోవడానికి, ప్రయత్నం

చేయాలి. ఈ ప్రయత్నాలు సంధి, సంప్రదింపుల ద్వారా జరగాలే కానీ యుద్ధం ద్వారా మాత్రం కాదు.

2. తన ప్రయోజనాలను పరిరక్షించుకోవడం ప్రతి జాతీయ నటుని ప్రధాన బాధ్యత. ఈ బాధ్యతను నిర్వర్తించటానికి రా ప్రతిరాజ్యానికి శక్తి అవసరము. కాబట్టి ప్రతిరాజ్యం, అవసరం అయితే యుద్ధం ద్వారా కూడ తన శక్తి సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి ప్రయత్నం చేయాలి.

3. ఏదైనా యుద్ధంలో ప్రధాన జాతీయ నటుడు ఓడిపోయినపుడు, పోరాటాన్ని అంతటితో ఆపాలి. అంతేగాని, ప్రధాన జాతీయ నటున్ని అంతర్జాతీయ సమాజం నుండి తొలగించటానికి ప్రయత్నం చేయకూడదు. ఉకు **1870-71** ఫ్రాంకో - ప్రష్యన్ యుద్ధంలో ఫ్రాన్స్ ఓడిపోయినప్పటికీ, జర్మనీ ఫ్రాన్స్ను తన వలస రాజ్యంగా మార్చడానికి కాని, లేదా ఫ్రాన్స తన రాజ్యంలో అంతర్భాగంగా చేసుకోవడం ద్వారా ప్రపంచ పటం నుండి దానిని తొలగించటానికి కానీ ప్రయత్నం చేయలేదు.

4. ప్రతి జాతీయ నటుడు అంతర్జాతీయ రంగంలో కొన్ని రాజ్యాలు ఒక కూటమిగా ఏర్పడి మిగిలిన రాజ్యాల పై ఆధిపత్యం చెలాయించే పరిస్థితిని వ్యతిరేకించాలి.

5. ప్రతి జాతీయ నటుడు అంతర్జాతీయ సమాజంలోని ఏఇతర జాతీయ నటుడు ప్రాబల్యాన్ని పెంపొందించుకొని, తద్వారా ఆధిక్య జాతీయ నటుడుగా (Super National Actor) గా రూపాంతరం చెందటానికి ప్రయత్నించటాన్నినిరోధించాలి.

6. ఓడిపోయిన లేదా పరాజితుడైన ప్రధాన జాతీయ నటులు తిరిగి అంతర్జాతీయ వ్యవస్థలో ప్రవేశించడానికి అదే విధంగా చురుకైన పాత్రను నిర్వహించటానికి అనుమతించాలి.

ఈ ప్రాబల్య సమతౌల్య వ్యవస్థ **18, 19**వ శతాబ్దాలలో అంతర్జాతీయ సమాజంలో ఒక సుస్థిరమైన వ్యవస్థగా నెలకొని ఉన్నప్పటికీ, కొన్ని పరిస్థితుల కారణంగా అది అస్థిరత్వానికి లోనయ్యే అవకాశాలున్నాయి. ప్రధాన జాతీయనటులు ప్రాబల్య సమతౌల్య సిద్ధాంత సూత్రాలకు అనువుగా వ్యవహరించక పోవడం ఒక జాతీయ నటుడు ఆధిక్య జాతీయ నటుడుగా అభివృద్ధి చెందటానికి ప్రయత్నించడం, కొన్ని జాతీయ నటుల నిర్ణయీకరణ వ్యవస్థలు దెబ్బతినడం మొదలైన పరిస్థితులు కారణంగా ప్రాబల్య సమతౌల్య వ్యవస్థ అస్థిరత్వానికి లోనయ్యే అవకాశముంది. : ప్రాబల్య సమతౌల్య వ్యవస్థ ఎప్పుడైనా అస్థిరత్వానికి లోనైప్పుడు అది ఇంకో రకమైన అంతర్జాతీయ వ్యవస్థగా రూపాంతరం చెందుతుంది. ఒక ప్రపంచ యుద్ధం కాని, అంతర్జాతీయ రంగంలో నియంతృత్వ రాజ్యాల ఆవిర్భావం కాని ఇటువంటి మార్పును త్వరితం చేయటానికి దోహద పడతాయి.

కప్లాన్ అభిప్రాయంలో ప్రాబల్య సమతౌల్య వ్యవస్థ అస్థిరత్వానికి లోనై విచ్ఛిన్నమైనప్పుడు, అది యింకొక రకమైన అంతర్జాతీయ వ్యవస్థగా ఆవిర్భవిస్తుంది. సాధారణంగా ప్రాబల్య సమతౌల్య వ్యవస్థ విచ్ఛిన్నమైనప్పుడు అది ద్వి ధృవ వ్యవస్థకు దారి తీస్తుందని అతను భావించినాడు. ఈ వ్యవస్థలో అంతర్జాతీయ సమాజంలోని వివిధ రాజ్యాలు రెండు ప్రధాన రాజ్యాల ఆధిపత్యంలో రెండు వర్గాలుగా చీలిపోతాయి. దీనినే ద్వి ధృవ వ్యవస్థ. చెన్నవచ్చును. ఈ వ్యవస్థ రెండు రకాలు ఉంటుంది. అవి :

1. సరళ ద్వి ధృవ వ్యవస్థ (Loose Bi-polar System)

2. దృఢ ద్విధృవ వ్యవస్థ (Tight Bi Polar System)

**8.4.2 సరళ ద్విధృవ వ్యవస్థ :** నిన్న మొన్నటి వరకు ఉన్న అంతర్జాతీయ సమాజాన్ని సరళ ద్వి ధృవ వ్యవస్థగా సరిగణించవచ్చు. ఈ వ్యవస్థలో అంతర్జాతీయ సమాజంలో ఉన్న వివిధ రాజ్యాలు రెండు అగ్ర రాజ్యాల (Super Powers) ఆధిపత్యంలో రెండు కూటములుగా చీలిపోగా, కొన్ని రాజ్యాలు ఏకూటమికి చెందకుండా రాజ్యాలుగా ఉన్నాయి. వాస్తవానికి ఈలశీన రాజ్యాల

అస్థిత్వం వందనే "ఈ వ్యవస్థను సరళ ద్వి ధృవ వ్యవస్థగా పేర్కొనడం జరిగింది. ఈ సరళ ద్వి ధృవ వ్యవస్థ ప్రాబల్య సమతౌల్య వ్యవస్థ నుండి కొన్ని విషయాలలో విభేదిస్తుంది. అవి

(1) ప్రాబల్య సమతౌల్య వ్యవస్థలో జాతీయనటులు మాత్రమే ఉండగా, సరళ ద్వి ధృవ వ్యవస్థలో జాతీయ నటులు, ఆధిక్య జాతీయ నటులు - రెండూ ఉంటాయి.

(2) ఆదిక్య జాతీయ నటులు తిరిగి నాటో, సామ్యవాద కూటమి వంటి కూటమి నటులుగాను, ఐక్యరాజ్యసమితి వంటి సార్వత్రిక నటులుగాను విభజింపబడి ఉంటాయి.

(3) ఈ వ్యవస్థలో పాల్గొనే వివిధ అంతర్జాతీయ నటుల లక్ష్యాలు ఒకే విధంగా ఉండవు. కాబట్టి ఈ వ్యవస్థపట్ల వివిధ అంతర్జాతీయ నటుల వైఖరి ఒకే విధముగా ఉండదు. ఉదాహరణకు నాటో వర్గం సామ్యవాద రాజ్యాల కూటమి ప్రాబల్యాన్ని తగ్గించటానికి ప్రయత్నం చేస్తూ ఉంటే, సామ్యవాద రాజ్యాల కూటమి నాటో రాజ్యాల కూటమి యొక్క ప్రాబల్యాన్ని తగ్గించడానికి ప్రయత్నం చేస్తూ యుంటుంది. అదే సమయంలో అలీన . రాజ్యాలు ఈ రెండు కూటముల మధ్య వైరుధ్యాలను, విభేదాలను తగ్గించడానికి, తద్వారా అంతర్జాతీయ ఉద్రిక్తలను తగ్గించి, శాంతి భద్రతలను నెలకొల్పడానికి ప్రయత్నం చేస్తూ ఉంటాయి. అదే విధముగా సార్వత్రిక నటుడుగా పేర్కొనబడిన ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ శాంతిని రాజ్యల మధ్య సుహృద్భావాన్ని పెంపొందించటానికి కృషి చేస్తూ ఉంటుంది. ఆ విధంగా ఈ వ్యవస్థలో ఉన్న వివిధ అంతర్జాతీయ నటులు వివిధ రకాలుగా వ్యహరిస్తూ ఉంటాయి. అదే విధంగా ఈ వ్యవస్థకు సంబంధించిన సూత్రాలు కూడా ఈ వ్యవస్థలోనున్న వివిధ రకాలైన అంతర్జాతీయ నటులకు విభిన్నంగా అన్వయింపబడతాయి.

ఈ వ్యవస్థలో ఉన్న వర్గనటుల ప్రాబల్యం వలన, ఐక్యరాజ్యసమితి, అలీనారాజ్యాల అస్థిత్వం వలన, వీటికి తగినంత ప్రాధాన్యత లేకపోవటం వలన సరళ ద్విధృవ వ్యవస్థ స్వాభావికంగా కూడా అస్థిరత్వాన్ని కలిగి ఉంటుంది. ఈ అస్థిరత్వం కారణంగా సరళి ద్విధృవ వ్యవస్థ మిగిలిన ఏ ఇతర అంతర్జాతీయ వ్యవస్థగానైనా దృఢ ద్విధృవ వ్యవస్థగా గాని లేక సార్వత్రిక అంతర్జాతీయ వ్యవస్థగా గానీ లేక క్రమానుగత అంతర్జాతీయ వ్యవస్థగా గాని లేక ఏక నిషిద్ధ వ్యవస్థగా గాని మార్పు చెందవచ్చునని కప్లాన్ అభిప్రాయపడ్డారు.

**8.4.3 దృఢ ద్విధృవ వ్యవస్థ :** సరళ ద్విధృవ వ్యవస్థ విచ్ఛిన్నమైపుడు సాధారణంగా దృఢ ద్విధృవ వ్యవస్థ ఏర్పాటు కావడానికి దోహదం చేస్తుంది. సరళ ద్విధృవ వ్యవస్థ దృఢ ద్విధృవ వ్యవస్థ కొన్ని సామాన్య లక్షణాలను కలిగి ఉన్నప్పటికీ మరికొన్ని విషయాలలో ఈ రెండు విభిన్నంగా ఉంటాయి. సరళి ద్విధృవ వ్యవస్థలో వలె, దృఢ ద్వి ధృవ వ్యవస్థలో అంతర్జాతీయ సమాజంలోని వివిధ రాజ్యాలు రెండు అగ్రరాజ్యాల ఆధిపత్యంలో రెండు వర్గాలుగా ఏర్పడినప్పటికీ వ్యవస్థలో అలీన దేశాలకు స్థానం లేక పోవటం పరుష ద్విధృవ వ్యవస్థ ముఖ్య లక్షణంగా పేర్కొన వచ్చు. వాస్తవానికి అలీన రాజ్యాలకు ఈ వ్యవస్థలో స్థానం లేక పోవటం వలన దీనిని దృఢ ద్విధృవ వ్యవస్థగా పేర్కొనడం జరిగిందని చెప్పవచ్చు. అదే విధంగా ఈ వ్యవస్థలో సార్వత్రిక నటులు సాధారణంగా ఈవ్యవస్థ అదృశ్యంకావటం జరుగుతుంది. ఒకవేళ అవి ఉన్నప్పటికీ వాటికి పెద్దగా ప్రాముఖ్యత ఉండదు. ఎందుకంటే అలీన రాజ్యాలకు ఈవ్యవస్థలో స్థానం లేక పోవటంతో, సార్వత్రిక నటుల అభిప్రాయాలకు అనుగుణంగా, వాటి లక్ష్యాలకు కట్టుబడి వాటిని బలపరచే ఏవర్గానికి చెందని రాజ్యాలు లేక పోవటంతో అంతర్జాతీయ సమాజంలో వాటి విలువ కూడ చాలవరకు తగ్గిపోతుంది. అందువలననే సార్వత్రిక నటులు ఉన్నప్పటికీ వాటికి ఎటువంటి గుర్తింపు, ప్రాధాన్యత ఉండదు.

దృడ ద్విధృవ వ్యవస్థలో రాజ్యాలు క్రమాను గతంగా వ్యవస్థీకృతం అయినప్పుడే ఈ వ్యవస్థకు స్థిరత్వం అనేది ఉంటుంది. లేకపోతే అది ఆస్థిరత్వానికి లోనై, సరళ ద్విధృవ వ్యవస్థగా మార్పు చెందటానికి అవకాశం ఉంటుందని, . కాప్లాన్ అభిప్రాయపడ్డారు.

**8.4.4 సార్వత్రిక అంతర్జాతీయ వ్యవస్థ :** సార్వత్రిక అంతర్జాతీయ వ్యవస్థ అనేది కప్లాన్ అభిప్రాయంలో సరళ ద్వి ధృవ వ్యవస్థ నుండి అభివృద్ధి చెందడానికి అవకాశముంది. సరళ ద్వి ధృవ వ్యవస్థలోని ఐక్యరాజ్యసమితి వంటి సార్వత్రిక నటుడు తన విధులను విస్తృత పరచుకొని, శక్తి సామర్థ్యాలను పెంపొందించుకున్నప్పుడు ఈ వ్యవస్థ ఆవిర్భవిస్తుంది. ఈ వ్యవస్థలో సార్వత్రిక నటుడు అతిశక్తివంతంగా ఉండి, అంతర్జాతీయ సమాజంలోని వివిధ రాజ్యాల మధ్య యుద్ధాలను నిరోధించి, వివాదాలను పరిష్కరించగలిగే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. కానీ అదే సనయంలో వివిధ రాజ్యాలకు స్వతంత్ర రాజ్యాలుగా గుర్తింపు ఉంటుంది. ఒక విధంగా చెప్పాలంటే సార్వత్రిక అంతర్జాతీయ వ్యవస్థ అనేది ఒక సమగ్రమైన అంతర్జాతీయ వ్యవస్థగా పేర్కొనవచ్చు. ఈ వ్యవస్థలో వివిధ రాజ్యాలు నిర్వహించవలసిన రాజకీయ, ఆర్థిక, న్యాయ, పరిపాలనా సంబంధమైన విధులను నిర్వహించడానికి అవసరమైన యంత్రాంగాన్ని అంతర్జాతీయ వ్యవస్థ కలిగి ఉంటుంది. ఈ వ్యవస్థ పరిధిలోనే సార్వత్రిక నటుని ఆధ్వర్యంలో జాతీయ నటులు (రాజ్యాలు) తమ లక్ష్యాలను సాధించుకోవలసి ఉంటుంది. అదే విధంగా రాజ్యాలు తమ జాతీయ యోజనాల కంటే అంతర్జాతీయ ప్రయోజనాలకే ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వవలసి ఉంటుంది. అంతేకాకుండా రాజ్యాల మధ్య వివాదాలు ఉన్నప్పుడు యుద్ధాలకు తలపడకుండా సార్వత్రిక నటుని ఆధ్వర్యంలో శాంతియుతంగా వాటిని పరిష్కరించుకొనవలసి ఉంటుంది.

సార్వత్రిక అంతర్జాతీయ వ్యవస్థ ఎంత ఆదర్శప్రాయంగా ఉన్నప్పటికీ అంతర్జాతీయ సమాజంలో ఉన్న వివిధ రాజ్యాలను లొంగదీసుకొని, వాటిని తన అదుపు, ఆజ్ఞలలో పెట్టుకోగల శక్తి సామర్థ్యాలను కలిగి ఉండటం కష్టమైన విషయం. అందువల్లే ఈవ్యవస్థలో - అస్థిరత్వానికి అవకాశం చాలా ఎక్కువ.

**8.4.5 క్రమానుగత అంతర్జాతీయ వ్యవస్థ :** క్రమానుగత అంతర్జాతీయ వ్యవస్థలో, అంతర్జాతీయ రంగంలో ఉన్న ఒక జాతీయ నటుడు అంతర్జాతీయ సమాజంలోని మిగిలిన రాజ్యాలను ఆక్రమించుకొని ఒకే రాజ్యాంగా ఆవిర్భవిస్తుంది. ఇటువంటి వ్యవస్థ రెండు రకాలుగా ఏర్పడవచ్చు అవి :

1. ప్రత్యక్ష క్రమానుగత అంతర్జాతీయ వ్యవస్థ (Directive -- hierarchical International System)

2. పరోక్ష క్రమానుగత అంతర్జాతీయ వ్యవస్థ (Non-Directive -- hierarchical International System)

ప్రత్యక్ష క్రమానుగత అంతర్జాతీయ వ్యవస్థలో నాజీ జర్మని వంటి ఒక జాతీయ నటుడు ప్రపంచంలోని మిగిలిన రాజ్యాలను యుద్ధం ద్వారా జయించి తన ఆధిపత్యంలో ఒకే రాజ్యంగా ఆవిర్భవించడం జరుగుతుంది. కాని పరోక్ష క్రమానుగత అంతర్జాతీయ వ్యవస్థలో అంతర్జాతీయ సమాజంలోని జాతీయ నటులు ఏదో ఒక రాజ్యాన్ని తమను పాలించమని, ప్రజాసవామ్య బద్ధంగా కోరడం జరుగుతుంది. అనగా అంతర్జాతీయ సమాజంలోని రాజ్యాలు ఏదో రాజ్యం యొక్క ఆధిపత్యాన్ని తమకి తాముగా అంగీకరించడం జరుగుతుంది.

ప్రత్యక్ష క్రమానుగత అంతర్జాతీయ వ్యవస్థ బలప్రయోగం ఆధారంగా వచ్చినందున, వివిధ జాతుల, సమూహాల మధ్యనున్న విభేదాలు, వైరుధ్యాల కారణంగా కొంత అస్థిరత్వానికి లోనవుతుంది. అదే క్రమానుగత అంతర్జాతీయ వ్యవస్థలో ఇటువంటి అస్థిరత్వం తక్కువగా వుండే అవకాశం వుంది.

**ఏక నిషిద్ధ వ్యవస్థ (Unit Veto System) :**

ఏక నిషిద్ధ అంతర్జాతీయ వ్యవస్థలో ఆయుధాల ప్రాముఖ్యత ఎక్కువగా ఉంటుంది. ఈ వ్యవస్థలో ప్రతి రాజ్యం అంతర్జాతీయ సమాజంలోని ఏ ఇతర రాజ్యమైన తనను నాశనం చేయటానికి ప్రయత్నం చేసినపుడు, ఆ రాజ్యం నాశనం చేయటానికి ముందే ఆశత్రు రాజ్యాన్ని నాశనం చేయగలిగే పరిస్థితిలో ఉంటుంది. ఈ వ్యవస్థ ఒక విధంగా హాబ్స్ వర్ణించిన ప్రాకృతిక వ్యవస్థను పోలియుంటుంది. ప్రతిరాజ్యం వశిబ్స్ వర్ణించిన ప్రాకృతిక వ్యవస్థను పోలియుంటుంది. ప్రతిరాజ్యం ప్రయోజనం

అంతర్జాతీయ సమాజంలోని ఇతర రాజ్యాల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉంటుందనే భావన ఆధారంగా ఈ వ్యవస్థను ఊహించడం జరిగింది. అంతర్జాతీయ సమాజంలో ఉన్న అన్ని రాజ్యాలు అణ్వాయుధాలను కలిగియున్నప్పుడు ఇటువంటి వ్యవస్థ రూపొందటానికి అవకాశముంటుంది ఇటువంటి వ్యవస్థలో సార్వత్రిక నటులు కాని, ఆధిక్య జాతీయ నటులు కాని ఉండే అవకాశం లేదు.

పైన వివరించిన ఆరురకాలైన అంతర్జాతీయ వ్యవస్థలను కాప్లాన్ 1950 దశకంలో అంతవరకు జరిగిన అంతర్జాతీయ సంఘటలను ఆధారంగా రూపొందించారు. కానీ 1960 దశకంలో అంతర్జాతీయ రంగంలో ఎన్నో గుణాత్మకమైన, 'పరిమాణాత్మకమైన మార్పులు చోటు చేసుకొన్నాయి. ఈ మార్పులకు అనుగుణంగా కాప్లాన్ నాలుగు క్రొత్త అంతర్జాతీయ వ్యవస్థలను, తన 'అంతర్జాతీయ వ్యవస్థల పరిశోధన - కొన్ని సమస్యలు' (Some problems of International Systems Research (1966)) అన్న వ్యాసంలో రూపొందించాడు. అవి :

1. అత్యంత సరళీకృత ద్వి ధృవ వ్యవస్థ (The very loose Bi-Polar System)
2. అంతర్జాతీయ సౌమనస్య వ్యవస్థ(The Detente System)
3. అస్థిరత్వ వర్గ వ్యవస్థ (Unstable Bloc System).
4. అసంపూర్ణ అణ్వస్త్ర, విస్తరణ వ్యవస్థ (Incomplete Nuclear Diffusion System).

**1. అత్యంత సరళీకృత ద్వి ధృవ వ్యవస్థ :** ఈ వ్యవస్థలో అంతర్జాతీయ రంగంలో ఉన్న రెండు కూటముల మధ్య నిరాయుధీకరణ, ఆయుధాల నియంత్రణకు నిరంతరం చర్చలు కొనసాగుతూ ఉంటాయి. అంతేగాక అంతర్జాతీయ సమాజంలోని రాజ్యాలు రెండు కూటములుగా విడిపోయి ఉన్నప్పటికీ, వర్గ కూటమి నిర్మాణం బలహీనంగా ఉండి, వర్గాలు మాత్రం కొనసాగుతూ ఉంటాయి. ఈ వర్గాలు సార్వత్రిక వ్యవస్థ (Universal Organisation) ఆధ్వర్యంలో వ్యవహరిస్తూ 'అలీన రాజ్యాల మద్దతును పొందటానికి ప్రయత్నం చేస్తూ ఉంటాయి. వర్గాల మధ్య వైషమ్యాలు చాల తక్కువ స్థాయిలో ఉండటం వలన దీనిని అత్యంత సరళీ కృత ద్వి ధృవ వ్యవస్థ అని పిలవడం జరిగింది.

**2. అంతర్జాతీయ సౌమనస్య వ్యవస్థ :** ఈ వ్యవస్థలో అంతర్జాతీయ సమాజంలో ఉన్న మెరికన్ (పెట్టుబడి దారీ రాజ్యాల) కూటమి, రష్యా ఆధిపత్యంలో ఉన్న సామ్యవాద రాజ్యాల కూటమి, తమ మధ్యనున ఉద్రిక్తతలను తగ్గించుకోవడానికి కృషిచేస్తాయి. అంతర్జాతీయ వ్యవహారాలలో ఈ రెండు కూటముల మధ్య పోటీ ఉన్నప్పటికీ, అది ఈ రెండు కూటముల మధ్య తీవ్రమైన సంఘర్షణలకు దారి తీసేదిగా ఉండదు. అంతర్జాతీయ రంగంలో సామరస్య వాతావరణాన్ని పెంపొందించడానికి వీలుగా ఈ రెండు వర్గాలు నిరాయుధీకరణ, ఆయుధాల నియంత్రణ వంటి విషయాలపై ఒక అంగీకారానికి రావడానికి ప్రయత్నం చేస్తూ ఉంటాయి. ఈ ప్రయత్నాలకు అనువుగా ఈ రెండు వర్గాలకు (ఆంగ్లో అమెరికన్ కూటమి, సామ్యవాద రాజ్యాల కూటమి)- చెందిన రాజ్యాలు తమ మధ్య సత్సంబంధాలను నెలకొల్పుకోవడానికి ప్రయత్నాలు చేస్తాయి. అదే సమయంలో ఐక్యరాజ్యసమితి.. అంతర్జాతీయ వ్యవస్థకూడ అంతర్జాతీయంగా ఉద్రిక్తతలను తగ్గించి సుహృద్భావ వాతావరణాన్ని పెంపొందిచడాని ్న తన వంతు కృషిని కొనసాగిస్తుంది.

**3. అస్థిరత్వ వర్గ వ్యవస్థ :** ఇది ఒక విధంగా సౌమనస్య అంతర్జాతీయ వ్యవస్థకు వ్యతిరేకమైంది. ఈ వ్యవస్థలో. అగ్రరాజ్యాలైన (Super Power) అమెరికా, రష్యాల మధ్య ఉద్రిక్తతలు పెరిగి, చాలా తీవ్రస్థాయిలో ఉంటాయి. రెండు వర్గాల మధ్య సామరస్యం కొరవడి ఆపనమ్మకం పెరిగిపోతుంది. ఈ రెండు వర్గాల మధ్య నిరాయుధీకరణ, ఆయుధాల నియంత్రణ వంటి ఒప్పందాలకు అవకాశముండదు. అగ్రరాజ్యాలైన అమెరికా, రష్యాలు మిగిలిన రాజ్యాల అంతర్గత వ్యవహారాలలో జోక్యం చేసుకోవటానికి

ప్రయత్నం చేస్తూ ఉంటాయి. ఐక్యరాజ్య సమితి వంటి అంతర్జాతీయ వ్యవస్థ ఉన్నప్పటికీ దాని పాత్ర చాల పరిమితంగా ఉంటుంది.

**4. అసంపూర్ణ అణ్వాస్త్ర విస్తరణ వ్యవస్థ :** ఈ వ్యవస్థలో అమెరికా, రష్యాలతో పాటు సుమారు 15, 20 రాజ్యాలు అణ్వాయుధాలను కలిగి ఉండి, ఇతర రాజ్యాల దురాక్రమణను నిరోధించగలిగే స్థాయిలో ఉంటాయి. అంతర్జాతీయ రంగంలో అగ్రరాజ్యాలు, చిన్న రాజ్యాలు కూడ వివిధ అంశాల మీద ఒప్పందాలను కుదుర్చుకొనే పరిస్థితి ఉంటుంది.

## 8.5 వ్యవస్థా సిద్ధాంతం - సమీక్ష :

అంతర్జాతీయ సంబంధాల అధ్యయనంలో వ్యవస్థా సిద్ధాంతం చాలా ప్రాచుర్యాన్ని పొందింది అంతర్జాతీయ దృగ్విషయాల అధ్యయనంలోను, విశ్లేషణలోను, ఇది ఒక సమగ్ర ధృక్పథాన్ని పెంపొందించటానికి దోహదం చేసింది. అంతర్జాతీయ రంగంలోని సంఘటనలను ఏదో ఒక ప్రత్యేక శాస్త్రానికి సంబంధించిన ధృక్పథంతో కాక వివిధ శాస్త్రాల అంతర్వర్గీయ అధ్యయనాన్ని (inter disciplinary study) ఇది బాగా ప్రోత్సహిస్తోంది. అందువల్ల అంతర్జాతీయ సంఘటనలను సమగ్రంగా అధ్యయనం చేయటానికి వ్యవస్థా సిద్ధాంతం ద్వారా వీలుపడుతుంది.

వ్యవస్థా సిద్ధాంతానికి ఇంతటి ప్రాధాన్యత ఉన్నప్పటికీ ఇది విమర్శలకు అతీతం కాదు. ఈ సిద్ధాంతాన్ని విమర్శకులు వివిధ రకాలుగా విమర్శించారు. వాస్తవానికి 'అంతర్జాతీయ వ్యవస్థ' అన్నపదమే కొన్ని సాంకేతిక పరమైన సమస్యలకు అవకాశం కల్పిస్తోది. అదెలాగంటే, ప్రపంచంలోనున్న వివిధ రాజ్యాలు ఒకే అంతర్జాతీయ వ్యవస్థను రూపొందిస్తున్నాయా? లేక అంతర్జాతీయ వ్యవస్థలలో పాలు పంచుకుంటున్నట్లు భావించవచ్చా? ఈ రోజుని మనం సామ్యవాద రాజ్యాల వ్యవస్థ, పశ్చిమ, ఐరోపా రాజ్యాల వ్యవస్థ, ఆగ్నేయాసియా రాజ్యాల వ్యవస్థ వంటి పదాలను వింటూ వుంటాము. అయితే వీటిని పరిపూర్ణమైన వ్యవస్థలుగా పరిగణించవచ్చా? లేక వీటిని అంతర్జాతీయ వ్యవస్థలో భాగంగా పరిగణించాలా? కొంతమంది అభిప్రాయంలో అంతర్జాతీయ వ్యవస్థ అనే దానినే మనం వ్యవస్థగా పరిగణించాలి. మిగిలిన వాటిని ఉపవ్యవస్థ (Sub System)లుగా పరిగణించారే తప్ప, వాటిని వ్యవస్థలుగా భావించకూడదు. ఈ ఉపవ్యవస్థలనే 'స్టాన్లీ జోక్ మాన్' 'పాక్షిక అంతర్జాతీయ వ్యవస్థ' (Partial international System)లుగా పేర్కొన్నాడు. ఈ విధంగా గర్జాతీయ వ్యవస్థ నిర్మాణానికి సంబంధించి రచయితల మధ్య కొంత సందిగ్ధత నెలకొంది.

వ్యవస్థా సిద్ధాంతానికి సంబంధించిన ఇంకొక సాంకేతికపరమైన సమస్య ఏమంటే, వ్యవస్థకు సంబంధించిన- అంశం (Unit) లేక నటులు (Actors), ఎవరైతే గుర్తించాలి? అనేది. అంతర్జాతీయ వ్యవస్థ నటులుగా రాజ్యాలను గుర్తించారా? లేక విప్లవ సంస్థల అధినేతలను కూడ గుర్తించవచ్చా? లేక ప్రభుత్వ నిర్వహణలో పాలు పంచుకొనే వ్యక్తులను పరిగణించారు అనేది కాక సమస్య, సాధారణంగా అంతర్జాతీయ వ్యవస్థలో నటులుగా గుర్తిస్తున్నప్పటికీ, రాజ్యాలు అనేవి అంతర్జాతీయ రంగంలో ప్రభుత్వాల ద్వారాను, ప్రభుత్వాలు అనేవి చివరకు వ్యక్తుల ద్వారాను, వ్యక్తుల సమూహాల ద్వారాను ప్రాతినిధ్యం వహించబడతాయి. అనగా అంతర్జాతీయ వ్యవస్థ నిర్వహణలో పాలుపంచుకొని, అంతర్జాతీయ వ్యవస్థ-ప్రవర్తనను ప్రభావితం ప్రాతినిధ్యం వహించే వ్యక్తులేగాక, పాలస్తీనా విమోచనోద్యమం (PLO) అధినేత అయిన యూపర్ అరాఫత్ వంటి వ్యక్తులు కూడ అంతర్జాతీయ వ్యవస్థ నిర్వహణలో పాల్గొంటూ వ్యవస్థ ప్రవర్తనను ప్రభావితం చేస్తూ ఉంటారు. అందువల్లనే అంతర్జాతీయ వ్యవస్థ నటులుగా ఎవరిని గుర్తించాలి? అనే దానికి సంబంధించిన ఎంతో సంధిగ్ధత నెలకొని ఉంది.

వ్యవస్థా సిద్ధాంతానికి సంబంధించిన ఇంకొక సమస్య అంతర్జాతీయ సమస్యకు, వాని పరిసరాలకు సంబంధించింది. వ్యవస్థ పరిసరాలు అన్నప్పుడు వ్యవస్థకు బయటనున్న ప్రదేశాన్ని పరిసరాలుగా అంతరిక్షాన్ని (Outer Speace) తీసికోవలసి ఉంటుంది. కానీ, సామాజిక శాస్త్ర విద్యార్థులుగా అంతరిక్షాన్ని అంతర్జాతీయ వ్యవస్థ పరిసరాలుగా పరిగణించడం సరికాదు. అందువల్లే దీనికి సంబంధించి రచయితల మధ్య రెండు భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. కొంతమంది రచయితల

అభిప్రాయంలో అంతర్జాతీయ వ్యవస్థ పరిసరాలంటే, అంతర్జాతీయ రంగంలో రాజ్యాల ప్రవర్తనను ప్రభావితం చేసిన సంఘటనలుగా తీసికోవటం జరిగింది. మరికొందరి అభిప్రాయంలో అంతర్జాతీయ రంగంలో సంభవించిన ఏ సంఘటనలను విధాన నిర్ణేతలు గుర్తించటం జరిగిందో వాటినే అంతర్జాతీయ వ్యవస్థ పరిసరాలుగా పరిగణించాలి. ఈ విధంగా అంతర్జాతీయ వ్యవస్థ పరిసరాలకు సంబంధించి రచయితల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

ఇక మోర్టాన్ ఎ. కప్లాన్ వ్యవస్థా సిద్ధాంతానికి సంబంధించి కూడ కొన్ని విమర్శలు వ్యక్తమయ్యాయి. 'కప్లాన్ వివరించిన ఆరు అంతర్జాతీయ వ్యవస్థల సాధ్యా సాధ్యాలకు సంబంధించి విమర్శకులు నిశితంగా విమర్శించారు. కప్లాన్ వ్యక్తీకరించిన మొదటి, రెండు నమూనాలు ప్రాబల్య సమతౌల్య వ్యవస్థ, సరళ ద్వి ధృవ వ్యవస్థ - అంతర్జాతీయ రంగంలో ఆచరణలోనికి వచ్చినప్పటికీ, మిగిలిన నాలుగు వ్యవస్థలు వాస్తవ రూపం ధరించడానికి సంబంధించి విమర్శకులు సందేహాలు వ్యక్తం చేశారు. కప్లాన్ అభిప్రాయంలో సరళ ద్వి ధృవ వ్యవస్థ అనంతరం దృఢ ద్వి ధృవ వ్యవస్థ అమలులోకి రావలసి ఉంది. అటువంటి వ్యవస్థ అంతర్జాతీయ సమాజంలో రావాలంటే అంతర్జాతీయ సమాజం నుండి అలీన రాజ్యాలు అదృశ్యం కావలసి ఉంది. కానీ ప్రస్తుత పరిస్థితులను పరిశీలించినప్పుడు అలీన రాజ్యాల సంఖ్య, వాటి ప్రాధాన్యత రోజు రోజుకు పెరుగుతున్నదే తప్ప తగ్గే సూచనలు కన్పించడంలేదు. ఈ కారణంగా దృఢ ద్వి ధృవ వ్యవస్థ ఆచరణలోకి వచ్చే అవకాశాలు దగ్గరలో కన్పించడం లేదని విమర్శకుల అభిప్రాయము.

కప్లాన్ భావించిన అంతర్జాతీయ వ్యవస్థల పురోగమనానికి (Progression)కు సంబంధించి కూడ విమర్శకులు విమర్శించారు. కప్లాన్ మొదటి వివరించిన ఆరు అంతర్జాతీయ వ్యవస్థలలో ఏక నిషిద్ధ వ్యవస్థ తప్పించి, మిగిలిన ఐదు వ్యవస్థలు ఒక దాని నుంచి ఇంకొకటి ఆవిర్భవించవచ్చునని ఊహించారు. ఉదాహరణకు ఆతని అభిప్రాయంలో సార్వత్రిక అంతర్జాతీయ వ్యవస్థనుండి క్రమానుగత అంతర్జాతీయ వ్యవస్థ అనేది రూపుదాల్చవలసి ఉంది. క్రమానుగత అంతర్జాతీయ వ్యవస్థ ఆవిర్భవించడమంటే సామ్రాజ్య వాదం, వలసవాదం అంతర్జాతీయ సమాజంలో చోటు చేసుకోవడమే: కానీ, ప్రస్తుత పరిస్థితులను పరిశీలించి నప్పుడు సామ్రాజ్య వాదానికీ, వలస వాదానికి వ్యతిరేకంగా వ్యక్తమవుతున్నా ప్రజాభిప్రాయున్ని పరిగణించినప్పుడు సామ్రాజ్య వాదం, వలస వాదం తిరిగి, అంతర్జాతీయ సమాజంలో చోటు చేసుకోవటం కష్టమని చెప్పవచ్చు.

## 8.6 ముగింపు :

అదే విధంగా కప్లాన్ తన వ్యవస్థ సిద్ధాంతాన్ని ఎంత క్రమబద్ధంగా వివరించినప్పటికీ కొన్ని విషయాలను పూర్తిగా వదలి పెట్టారు. కప్లాన్ తన సిద్ధాంతంలో రాజ్యాల ప్రవర్తన విషయాలను పూర్తిగా వదిలి పెట్టారు. కప్లాన్ తన సిద్ధాంతంలో రాజ్యాల ప్రవర్తనను ప్రభావితం చేసే కారణాలను గురించి కానీ, రాజ్యాలు అంతర్జాతీయ రంగంలో వర్గాలుగా వ్యవహరించటానికి ప్రయత్నం చేయలేదు. ఆ విధంగా కప్లాన్ అంతర్జాతీయ వ్యవస్థల వర్గీకరణకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాడు. కానీ, రాజ్యాల ప్రవర్తనకు, ఆ ప్రవర్తనను ప్రభావితం చేసిన కారణాల గుర్తింపుకు, వాటి విశ్లేషణకు ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వలేదు. ఆ కారణంగానే కప్లాన్ సిద్ధాంతం కొంతవరకు అసంపూర్ణమైందని విమర్శకులు విమర్శించటానికి అవకాశం కలిగింది.

## 8.7 నమూనా ప్రశ్నలు

1. వ్యవస్థా సిద్ధాంతం ఆవిర్భావం మరియు లక్షణాలను వివరింపుము?

2. మోర్టాన్ కాప్లాన్ వివరించిన వ్యవస్థా సిద్ధాంతాన్ని వివరింపుము?

## 8.8 సంప్రదింపు మరియు చదవాల్సిన గ్రంథాలు


1. Q. Write - The Study of Investment on Relations
2. Vinay Kumar Malhotra - International Relations
3. Mahendra Kumar - International Relations



రచయిత

**డా॥ కె.వి.యస్. శ్రీనివాస్**

రాజనీతిశాస్త్ర విభాగం

పాఠం - 9

# ప్రసార సిద్ధాంతం

# (Communications Theory

**9.0.లక్ష్యం :**

ఆధునిక రాజనీతి విశ్లేషణలో, ప్రసార సిద్ధాంతానికి, ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. రాజకీయ వ్యవస్థ పనితీరును. సమర్ధతను ప్రభావితం చేయటంలో సమాచార ప్రసరణ ప్రాధాన్యతను ఈ సిద్ధాంతం వివరిస్తుంది. అంతేకాక శాస్త్ర సాంకేతిక రంగాలలో వచ్చిన విప్లవాత్మకమైన మార్పులకు అనుగుణంగా ప్రకృతి శాస్త్రాలలో, ప్రసార ఇంజనీరింగ్ లో చోటు చేసుకున్న పరిణామాలను, భావనలను రాజకీయ దృగ్విషయాల అధ్యయనానికి అన్వయించటానికి ఈ సిద్ధాంతం ఉపకరించింది. 'ప్రసారం' అంటే ఏమిటి? రాజనీతి శాస్త్రంలో ప్రసార సిద్ధాంతం ఏవిధంగా అభివృద్ధి చెందింది. రాజకీయ వ్యవస్థలో సమాచార ప్రసరణకు సంబంధించిన వివిధ భావనలను, రాజకీయ వ్యవస్థ సమర్ధతను ప్రభావితం చేయటంలో సమాచార ప్రసరణకున్న ప్రాధాన్యతను వివరించటం ఈ పాఠం యొక్క లక్ష్యం.

**పాఠ్యాంశ విషయ సూచిక:**


9.1 ప్రసార సిద్ధాంతం- పరిచయం

9.2 ప్రసారం - అర్ధవివరణ

9.3 ప్రసారసిద్ధాంతం-ప్రాతిపదిక

9.4 ప్రసారసిద్ధాంతం- ప్రాధమిక భావనలు

9.5 సమాచార ప్రసారం- దాని పరిణామాలు

9.6 నిర్ణయకల్పన ప్రక్రియ

- 9.6.1. విరామం
- 9.6.2. చొరవ
- 9.6.3. లాభం
- 9.6.4 స్పందిత సమాచారం.

9.7 రాజకీయ విశ్లేషణలో ప్రసార సిద్ధాంతం

9.8 ప్రసార సిద్ధాంతం- సమీక్ష

- 9.8.1 ప్రసారసిద్ధాంతం-ప్రాధాన్యత
- 9.8.2 ప్రసార దృక్పధం- లోపాలు

9.9. సారాంశం

9.10. నమూనా ప్రశ్నలు

9.11 చదువదగిన గ్రంథాలు

## 9.1 ప్రసార సిద్ధాంతం - పరిచయం:

శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిన ఫలితంగా ప్రకృతి శాస్త్రాలలో చోటు చేసికున్న పరిమాణాలను, సిద్ధాంతాలను, అనుభవాలను రాజనీతి శాస్త్రజ్ఞులు రాజకీయ దృగ్విషయాల అధ్యయనానికి అన్వయించటం ప్రారంభించినారు. మానవ జీవనానికి సంబంధించిన సమస్యలను ప్రకృతి శాస్త్రాల విజ్ఞానం సహాయంతో పరిష్కరించటానికి కృషి చేసినారు. ప్రసార ఇంజనీరింగ్ సాధించబడిన ప్రగతిని కొంత మంది సామాజిక శాస్త్రవేత్తలు సామాజిక దృగ్విషయాల అధ్యయనానికి అనువర్తించటానికి ప్రయత్నించినారు. రాస్ అష్బీ (Ross Asuby), నార్బర్ట్ వీనర్ (Norbert Weiner), జార్జ్ మిల్లర్ (George A.Miller), కారల్‌రీయిష్ (Karl Deutscu) వంటి సామాజిక శాస్త్రవేత్తలు రాజకీయ దృగ్విషయాలను ప్రసారం (Communication), అంతర్గత సమాచార ప్రసరణం (Cybernetics) లతో అనుసంధానం చేయప్రయత్నించినారు. ప్రముఖ గణిత శాస్త్రవేత్త నార్బర్ట్ వీనర్ మొదటిసారిగా స్వయంచరిత యంత్రాలను (automatic machines), మానవులను, రాజకీయవ్యవస్థలను నిర్దేశించే సాధారణ సంభావ్యతల (general probabilities) ను అధ్యయనం చేయటానికి సంకల్పించినాడు. ఆయన అభిప్రాయంలో ఈ మూడు వ్యవస్థలు ప్రసారం, నియంత్రణ సూత్రాలపైనే ఆధారపడి పనిచేస్తుంటాయని అభిప్రాయపడినాడు. వీనర్ ఈ ప్రక్రియను అంతర్గత సమాచార ప్రసరణ (cybernetics) గా పేర్కొన్నాడు. ఈ అంతర్గత సమాచార ప్రసరణ ప్రక్రియ స్పందిత సమాచార ప్రక్రియ (feedback) కు ఎక్కువ ప్రాధాన్యతనిస్తుందని అభిప్రాయ పడినాడు. ఇదే సమయంలో రాసే ఆష్బీ అంతర్గత సమాచార ప్రసరణ సూత్రాన్ని అన్ని రకాలైన యంత్రాలకు, మానవులకు, నిర్జీవ వ్యవస్థలకు (inanimate) అన్వయించినాడు. అదే పంథాలో కెన్నెత్ బౌల్డింగ్ స్పందిత సమాచార ప్రసరణ, అంతర్గత సమాచార ప్రసరణ సూత్రాల ప్రాతిపదికనే వ్యక్తులు వ్యవహరిస్తారని వివరించినాడు. కాని వీరి అధ్యయనాలు ఒక క్రమ పద్ధతిలో జరగలేదు. వీటికి భిన్నంగా కారలే డూయిష్ మొట్టమొదటి సారిగా ప్రసారం, అంతర్గత సమాచార ప్రసరణలను ఒక క్రమ పద్ధతిలో వివరించినాడు. ఆయన తాను రచించిన ' The Nerves of Government' అనే గ్రంథంలో స్వయం చరిత యంత్రాలకు, మానవ వ్యవస్థలకు, సామాజిక మరియు ముఖ్యంగా రాజకీయ వ్యవస్థలకు మధ్య గల సారూప్యతలను పేర్కొన్నాడు.

## 9.2. ప్రసారం- అర్థవివరణ

ప్రసారమనగా ఒకరి ఆలోచనలు మరియొకరి ఆలోచనలను ప్రభావపరచటమని చెప్పవచ్చు. ఒకరి ఆలోచనలను మరొకరి ఆలోచనలు వివిధ ప్రక్రియల ద్వారా ప్రభావపరిచే అవకాశాలున్నాయి. వ్యక్తిగతంగా మాట్లాడి మరొకరి ఆలోచనలను ప్రభావితం చేయవచ్చు. వ్యక్తులతో సంబంధం కల్పించుకోకుండా కూడా వారి ఆలోచనలను ప్రభావితం చేయవచ్చు. వ్రాత పూర్వకమైన సందేశాల ద్వారా కాని, టెలిఫోన్, వైర్లెస్ లేదా వార్తాహరుని ద్వారా కాని మన భావాలను తెలియజేయవచ్చు. కొన్ని సమయాలలో A అనే వానితో మాట్లాడటం ద్వారా B అనే వ్యక్తి ఆలోచనలను ప్రభావపరచవచ్చు. ఆ విధంగా ఒకరితో మరియొకరు సంబంధాలు ఏర్పరచుకోవడానికి అనేకమైన మార్గాలు ఉన్నాయి. ఈ

మార్గాలు, మాధ్యమాలు, ప్రసార సాధనాలనే ప్రసారంగా పేర్కొనటం జరుగుతున్నది. తోటివారల ప్రవర్తనలను, పరిసరాలను ప్రభావపరిచే మానవ ప్రవర్తనల విషయలే ప్రసారంలో అంతర్భాగాలుగా ఉంటాయి.

తొలుత ప్రసార సిద్ధాంతానికి అంతర్గత సమాచార ప్రసరణ ప్రాతిపదికగా యుండేది. అంతర్గత సమాచార ప్రసరణను ఇంగ్లీషు భాషలో cyber netics అని అంటారు. దీనికి kubernetes అనే గ్రీకు పదం మూలం. గ్రీకు భాషలో బరేనెట్స్ అంటే చోదకుడు (steerman or driver) అని అర్థం. స్వయంచరిత యంత్రాలు పనిచేసే ప్రక్రియపై అంతర్గత సమాచార ప్రసరణ సిద్ధాంతం ఆధారపడి యున్నది. స్వయంచరిత యంత్రాలు బయటి వారి ప్రసక్తి లేకుండా అంతర్గతంగా సమాచారాన్ని పొంది విధుల నిర్వహణలో స్వయం నియంత్రణతో ప్రతిస్పందిస్తూ ఉంటాయి. ఉదా: ఎయిర్ కండీషనర్లు, రిఫ్రిజరేటర్లు మొ.వి. ఈ యంత్రాలు తమకు తాముగా సమాచారాన్ని పొంది, స్పందించి స్వయంగా తమ పనులను తాము నిర్వర్తిస్తుంటాయి. ఈ విధమైన ఉదాహరణల ప్రాతిపదికగా ప్రసార సిద్ధాంతకర్తలు వ్యక్తులు, సంఘాలు, రాజకీయ వ్యవస్థలు పరిసరాల నుండి స్వీకరించే ప్రభావాలకు స్పందించి స్వయంచరిత సూత్రం ఆధారంగా కార్యకలాపాలను నిర్వర్తిస్తుంటాయని అభిప్రాయపడినారు.

## 9.3 ప్రసార సిద్ధాంతం- ప్రాతిపదిక :

వ్యక్తులు, సంఘాలు, రాజకీయ వ్యవస్థలు ఆయా వ్యక్తుల మధ్య చోటు చేసికొనే ప్రసారాలు, అనుభూతులు, ఊహాలు ఆధారంగానే రూపొందించబడి మనగలుగుతాయని ఈ సిద్ధాంతకర్తల భావన. ఈ భావనే ప్రసార సిద్ధాంత కర్తలను రాజకీయ దృగ్విషయాలను ప్రసార దృక్పధం నుండి అధ్యయనం చేయటానికి ప్రోత్సహించింది వారు 'ప్రసారాన్ని' రాజకీయ వ్యవస్థకు కీలక క్షేత్రంగా భావించినారు. ప్రసారాలు రాజకీయ వ్యవస్థను సమీకృతం చేయటమేగాక దాని అభివృద్ధికి కూడా దోహదం చేస్తాయి. ప్రసారం ప్రజా సమూహాలు కలిసికట్టుగా ఆలోచించటానికి, పరిశీలించటానికి, చర్యన్ముఖులను చేయటానికి తోడ్పడుతుందని వీనరే వివరించినాడు. కాలానుగుణంగా ప్రభుత్వం తీసికోనే నిర్ణయాలు సరియైన సమయంలో ప్రజలకు చేరటం ద్వారానే ప్రజలు శాసనబద్ధులుగా వ్యవహరించగలుగుతారు. ప్రజల స్పందనను ప్రభుత్వానికి తెలియజేసే ప్రసార సాధనాలు కూడా ఉండటం వలననే ప్రభుత్వ నిర్ణయాలకు ప్రజలు ఏవిధంగా స్పందిస్తున్నారో ప్రభుత్వాలు తెలిసికోవటానికి సాధ్యమవుతున్నది. తమలో తాము పరస్పరం సమాచారాన్ని పొందటానికి వీలైన సాధనాలు కూడా ప్రజలకు అందుబాటులో ఉండాలి. కారలేడూయిష్ దృష్టిలో "ప్రసార సాధనాల సమ్మేళనమే రాజకీయ వ్యవస్థ". ఒక నిర్ణీత కాలపరిమితిలో సమాచార సేకరణ, ఎంపిక, ప్రసరణ, నిల్వల కొరకు అభివృద్ధి చేయబడిన ప్రసార వ్యవస్థే రాజకీయ వ్యవస్థ.

ఆ విధంగా కారలే డూయిష్ అభిప్రాయంలో ప్రసార సిద్ధాంతం రాజకీయ వ్యవస్థ అనేది ఒక దేశం యొక్క ఆంతరంగిక, బహిర్గత విషయాలకు సంబంధించిన నిర్ణయకల్పన వ్యవస్థ అనే భావనపై ఆధారపడి యున్నది. ప్రసార ప్రక్రియలన్నీ నిర్ణయ కల్పన యంత్రాంగం ద్వారానే నిర్వహించబడతాయి.

ఫలితాల కన్నా నిర్ణయకల్పన ప్రక్రియకే కారలేడూయిష్ ప్రాధాన్యత యిచ్చినాడు. ప్రసారాన్ని నిర్ణయ కల్పన ప్రక్రియలో ఒక ప్రాధమిక అంశంగా భావించినాడు. ఆయన రాజకీయ వ్యవస్థను ప్రసార సమ్మేళనంగా వివరించినాడు.

## 9.4 ప్రసార సిద్ధాంతం-ప్రాధమిక భావనలు:

ప్రసార సిద్ధాంతం ప్రభుత్వాన్ని విభిన్నమైన సమాచార సరఫరాలపై ఆధారపడిన నిర్ణయకల్పనా వ్యవస్థగా భావిస్తుంది. ఈ సిద్ధాంతాన్ని సరిగా అవగాహన చేసికోవాలంటే దీనికి సంబంధించిన కొన్ని ప్రాధమిక భావనలను అర్ధంచేసికోవాలి. ఇవి ముఖ్యంగా రెండు రకాలు: 1)నిర్వహణాత్మక నిర్మితులు (operating stuctures) కు సంబంధించిన భావనలు 2) సమాచార ప్రసరణకు, ప్రసార ప్రక్రియలకు సంబంధించిన భావనలు.

మొదటి రకానికి సంబంధించిన భావనల విషయంలో నిర్వహణాత్మక నిర్మితులు పనిచేసే తీరుకు సంబందించిన నమూనాను రూపొందించటానికి డూయిష్ ప్రయత్నించినాడు. దేశం అంతర్గత, విదేశీ పరిసరాల నుండి సమాచారాన్ని స్వీకరించే వ్యవస్థ గురించి ఆయన చర్చించినాడు. సమాచార స్వీకరణలో అవలోకన (scanning), సమాచార ఎంపిక, సమాచార విశ్లేషణ వంటి అనేక విషయాలు మిళితమై ఉ ంటాయి. పాత అనుభవాలు, విలువలు, జ్ఞాపకాల ప్రాతిపదికన సమాచారం స్వీకరించబడుతుంది. ఆ సమాచారం ఆధారంగా వ్యవస్థ నిర్ణయాలు చేసే దశను చేరుకుంటుంది. కాని నిర్వహణ వ్యవస్థ ఇంతటితో పూర్తికాదు. ఇంకా చాలా నిర్మితులు నిర్ణయకల్పనా స్థాయిలో తీసికున్న నిర్ణయాలను అమలు పరిచే బాధ్యతను, సమాచారాన్ని అందించే బాధ్యతను కలిగి ఉంటాయి. వ్యవస్థ పనితీరుకు సంబంధించిన సమాచారాన్ని తిరిగి నిర్వహణ యంత్రాంగానికి చేరవేయటం ద్వారా మరల క్రొత్తగా నిర్ణయ కల్పనా ప్రక్రియకు దోహదం చేస్తాయి.

ఇక సమాచార ప్రసరణకు, ప్రసార ప్రక్రియలకు సంబంధించిన భావనలు కూడా చాలా ముఖ్యమైనవి.ప్రసారం అనేది సాధనాలు (Channels), భారం (Load), భారసామర్ధ్యత (Load Capacity%) ల మీద ఆధారపడి యుంటుంది. వివిధ ప్రక్రియలు,మాధ్యమాల ద్వారా సమాచారాన్ని రాజకీయ వ్యవస్థకు చేరవేసే వాటిని 'సాధనాలు' అని పిలుస్తారు. ఏదైనా ఒక నిర్ణీత సమయంలో సమాచారాన్ని స్వీకరించగల సమర్ధతను 'భారం' అని పేర్కొంటారు. ఏదైనా ఒక సాధనం ద్వారా ప్రసారమయ్యే సమాచారం యొక్క పరిమాణం భారానికి సంబంధించినదై యుంటుంది. సమాచారం యొక్క పరిమాణం సమయం, స్వభావాలను బట్టి మారుతూ ఉంటుంది. ఉదాహరణకు ఏదైనా ఒక దేశంపై దండయాత్ర జరిగినపుడు శతృదేశం యొక్క సైన్యాల స్వభావాన్ని గురించి, కదలికలను గురించిన సమాచార సేకరణ భారాన్ని అధికం చేస్తుంది. రాజకీయ వ్యవస్థకు సమాచారాన్ని చేరవేయగల సాధనాల సమర్ధతే భార సామర్ధ్యత'. సమాచార సేకరణకు లభ్యమయ్యే సాధనాల సమర్ధత భార సామర్ధ్యతను ప్రభావితం చేస్తుంది. భార సామర్ధ్యత అనేక ఇతర విషయాల మీద ఆధారపడి యుంటుంది.

## 9.5 సమాచార ప్రసారం దాని పరిణామాలు:

యంత్రాలు ఏ విధంగా అయితే శక్తి (energy) ఆధారంగా పనిచేస్తాయో అదేవిధంగా రాజకీయ వ్యవస్థ సమాచారం. ప్రసరణ ప్రాతిపదికగా తన విధులను నిర్వహిస్తుంది. ఇంధనం, సమాచారం రెండూ చర్యలను ప్రారంభింప జేస్తాయి. కానీ ఈ రెంటి ప్రభావం ఆయా వ్యవస్థలలో ఒకే రకంగా యుండదు. విద్యుత్ ఇంజనీరింగ్లో యంత్రం యొక్క పనితీరు దానికి సరఫరా చేయబడిన శక్తికి అనుగుణంగా యుంటుంది. కాని రాజకీయ వ్యవస్థలో సమాచార ప్రసరణ ప్రభావం సమాచార నిష్పత్తికి అనుగుణంగా యుండదు, సమాచార ప్రసరణ ప్రభావం వివిధ వ్యక్తులపై వివిధ రకాలుగా యుంటుంది. వ్యక్తి యొక్క ప్రతిస్పందన అతని మనఃస్థితిపైన, అతని అంతఃకరణ (sub-conscious mind) లో నిక్షిప్తమైన గతకాలపు సమాచారంపైన ఆధారపడి యుంటుంది. దీనిని దృష్టిలో పెట్టుకొనే కారలే డూయిష్ సమాచారం (Information) అంటే 'వివిధ విభాగాల మధ్య చోటు చేసికొన్న క్రమమద్ధమైన సంబంధం'గా నిర్వచించాడు.

సమాచారం యొక్క ప్రభావం ఆ సమాచారాన్ని స్వీకరించిన వ్యక్తి యొక్క సమతాస్థితి (equilibrium) మీద, సమాచారాన్ని సరిగా ఎంపిక చేయటం (selectivity) మీద ఆధారపడి యుంటుంది. సమతాస్థితి స్థిరత్వానికి సూచిక. ఉదాహరణకు నాలుగు కాళ్ళు సమంగా యున్న బల్ల స్థిరత్వాన్ని కలిగి యుంటుంది. అట్లా గాక అసమానంగా యున్నప్పుడు సమతుల్యాన్ని కోల్పోయి, అస్థిరత్వంగా యుంటుంది. అదేవిధంగా వ్యక్తులు, రాజకీయవ్యవస్థ కూడా సమతుల్యం, అసమతుల్యాలను ఎదుర్కొంటూ ఉంటాయి. మానసిక ఆరోగ్యం సరిగ్గా యున్న సాధారణ పరిస్థితులలో వ్యక్తులు సంతులనం కలిగి ఉంటారు. అట్లా కాక మానసికస్థితి ఉద్వేగం,ఉద్రేకాలకు లోనై ఆందోళనతో కూడి యున్నపుడు అతని స్థితి అస్థిరంగాను, అసమతుల్యంగాను యుంటుంది.

సమాచారాన్ని స్వీకరిస్తున్న వ్యక్తి సంతులన స్థితిలో లేనపుడు సమాచారం అతనిలో తీవ్రమైన ప్రతిస్పందనలను కలుగజేస్తుంది. కొన్ని సమయాలలో ఈ ప్రతిస్పందన హింసాత్మకంగా కూడా యుండవచ్చు. కాని అదే సాధారణ పరిస్థితులలోనైతే వ్యక్తి వ్యతిరేకాత్మకమైన, మనస్థాపాన్ని కలిగించే సమాచారాన్ని కూడా చాలా హుందాగా స్వీకరించగలుగుతాడు. సరియైన ఎంపిక ద్వారా తగిన నిర్ణయాలను చేయగలుగుతారు. ఈ ప్రవర్తనా సరళిపైనే రాజకీయ వ్యవస్థ పనితీరు కూడ ఆధారపడి ఉంది. రాజకీయ వ్యవస్థలో విదేశీ దురాక్రమణల వలన గాని, అంతర్గత అలజడుల వలన కాని సంతులన పరిస్థితి లేనపుడు స్వీకరించబడే సమాచారం అత్యధిక ప్రభావాన్ని కలుగజేస్తుంది. అందువలన మంచి రాజకీయ వ్యవస్థ సరియైన సంతులన స్థితిని కలిగి ఉండాలి. అటువంటప్పుడే రాజకీయ వ్యవస్థ పరిసరాల నుండి– అంతర్గతంగా కాని, ఇతర దేశాల నుండి కాని– స్వీకరింపబడే సమాచారానికి సరియైన పద్ధతిలో స్పందించగలుగుతుంది. సరియైన నిర్ణయాలు చేయటం ద్వారా సమర్థంగా వ్యవహరించగలుగుతుంది.అటువంటి స్థిరమైన సంతులన పరిస్థితి లేనపుడు చిన్న చిన్న విషయాలకు కూడా దాని ప్రతిస్పందన అసాధారణంగా, అనూహ్యంగా యుంటుంది.

సమాచారాన్ని స్వీకరించే సందర్భంలో అవసరమైన సమాచారాన్ని ఏరుకోవటాన్ని ఎంపిక' (Selectivity) అని అంటారు. వస్తున్న సమాచారంలో కొంత కాని, పూర్తిగా కాని రాజకీయ వ్యవస్థ స్వీకరించవచ్చు. కొన్ని సందర్భాలలో ఆ వచ్చిన సమాచారాన్ని తిరస్కరించవచ్చు. ఈ సందర్భంలోనే కారలే డూయిష్ తాళం, తాళం చెవి ఉదాహరణను ఇచ్చినాడు. సాధారణమైన తాళాన్ని అన్ని తాళంచెవులతో తీయవచ్చు. కాని సంక్లిష్టమైన తాళాన్ని దానికి సరిపడే తాళంచెవితో మాత్రమే తెరువగలం. వ్యక్తులు,రాజకీయ వ్యవస్థల స్థితి కూడా ఈవిధంగానే యుంటుంది. వస్తున్న సమాచారం నుండి కొంత సమాచారాన్ని మాత్రమే స్వీకరిస్తారు. అందువల్ల సమాచారం ప్రభావం స్వీకరించే వారి ఎంపిక ప్రాతిపదికపై ఆధారపడి యుంటుంది.

## 9.6 నిర్ణయకల్పన ప్రక్రియ :

సమాచారాన్ని స్వీకరించిన తరువాత అవసరమైన లక్ష్యాలను సాధించటానికి కృషి చేయాలి. లక్ష్యాలను సాధించవలెనన్న తగిన నిర్ణయాలను రూపొందించవలె. ఈ నిర్ణయాకరణ ప్రక్రియ అనేది విరామం (Lag). చొరవ (Lead) మరియు లాభం (Gain) అనే భావనలతో కూడుకొని యుంటుంది.

### 9.6.1 విరామం :

సమాచారం చేరినప్పటి నుండి నిర్ణయాలు, చర్యలు తీసుకోవటానికి మధ్య గల సమయాన్ని 'విరామం' (Lag) అంటారు. రాజకీయ వ్యవస్థలోని ఒక స్థాయికి సమాచారం అందటానికి, నిర్ణయ కర్తలు నిర్ణయాలు చేసి అమలు ప్రారంభించడానికి పట్టే సమయమే విరామం. లక్ష్యానికి సంబందించిన సమాచారం అందటానికి, దానికి ప్రతిస్పందనగా వ్యవస్థ చేపట్టే చర్యల ప్రారంభానికి మధ్యగల సమయాన్ని విరామమని కారలే డూయిష్ పేర్కొన్నారు.

### 9.6.2 చొరవ :

అందిన సమాచారానికి ప్రతి స్పందనగా ఎంత త్వరగా, సమయోచితంగా రాజకీయ వ్యవస్థ చర్యోన్ముఖమవుతుందన్న విషయాన్ని 'చొరవ' అని అంటారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఎంత త్వరగా కార్యక్రమాలను ప్రారంభిస్తున్న విషయమే చొరవ (Lead), ఎదురు కాబోయే సవాళ్లను ముందుగా ఊహించి రాజకీయ వ్యవస్థ ఎంత త్వరగా చర్యలు తీసుకుంటుందన్న విషయాన్ని చొరవ ద్వారా తెలుసుకోవచ్చు.

### 9.6.3 లాభం :

ముందుగా చర్యలు ప్రారంభించటం వల్ల రాజకీయ వ్యవస్థ పొందే ప్రయోజనాలే "లాభం" (Gain). రాజకీయ ప్రవర్తనలో వాస్తవంగా చోటు చేసికున్న మార్పులే లాభం. చొరవ, లాభం రెండూ ఒకే విషయాన్ని సూచిస్తుంటాయి. రాజకీయ వ్యవస్థ ముందుచూపుతో వ్యవహరించగల సమర్ధతనే చొరవగా చెప్పవచ్చు. మంచి సామర్ధ్యంగల రాజకీయ వ్యవస్థ సమాచారాన్ని స్వీకరించే ప్రక్రియను పటిష్ఠపరచుకొని, విరామాన్ని తగ్గించుకొన, త్వరితగతిని చర్యలకు ఉపక్రమించటం ద్వారా మంచి ఫలితాలను సాధించగలుగుతుంది. అందిన సమాచారానికి, ప్రారంభించిన చర్యలకు విరామం అధికంగా ఉన్నట్లైతే రాజకీయ వ్యవస్థ సరిగా

విధులను నిర్వర్తించ లేక పోతున్నదని చెప్పవచ్చు.

### 9.6.4 స్పందిత సమాచారం :

రాజకీయ వ్యవస్థ నిర్ణయాల పట్ల ప్రజలు, పరిసరాల ప్రతిస్పందనను తెలియజేసే ప్రక్రియను 'స్పందిత సమాచారం' (Feed back) అంటారు. రాజకీయ వ్యవస్థ మనుగడకు, లక్ష్యాన్ని సాధించటానికి స్పందిత సమాచారం అత్యవసరం అని కారలే డూయిష్ అభిప్రాయం. స్పందిత సమాచారం ద్వారా రాజకీయ వ్యవస్థ తాను ఆశించిన లక్ష్యానికి ఎంత దూరంలో యున్నది తెలిసికొంటుంది. తాను తీసికొన్న నిర్ణయాల పట్ల ప్రజల, పరిసరాల ప్రతిస్పందనను బట్టి తన నిర్ణయాలలో తగిన మార్పులు, చేర్పులు చేయటానికి అవకాశం కలుగుతుంది. జాతీయ అంతర్జాతీయ రాజకీయాలలో లక్ష్య నిర్దేశనకు కూడా స్పందిత సమాచారం సహాయకారిగా యుంటుంది.

స్పందిత సమాచార ప్రక్రియలో వ్యతిరేకాత్మక (Negative) మరియు విపులీకరణ (Amplifying) అను రెండు రకాలున్నాయి. ప్రభుత్వ నిర్ణయాలకు సంబంధించి పరిసరాల నుండి వ్యతిరేకమైన సమాచారాన్ని పంపినపుడు అది వ్యతిరేకాత్మక స్పందిత సమాచారం (Negative Feedback) అవుతుంది. ప్రభుత్వ విధానాలకు సంబంధించి ప్రజలనుండి వ్యతిరేకత వ్యక్తమైనపుడు వాటికి తగిన విధంగా మార్పులు, చేర్పులు చేయబడతాయి. అలాంటి విధానాలు భవిష్యత్తులో రూపొందకుండా ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు తీసికుంటుంది. రెండు శత్రురాజ్యాలు పరస్పర వ్యతిరేకంగా ఆయుధీకరణ విధానాన్ని అనుసరిస్తున్నపుడు. వెలువడే సమాచారాన్ని విపులీకరణ స్పందిత సమాచారం (Amplifying Feed-back) అంటారు. ప్రతిరాజ్యం తన శత్రురాజ్యం కంటె మిన్నగా ఆయుధీకరణ విధానాన్ని అనుసరించాలని భావిస్తుంది. శత్రురాజ్యం సముపార్జించుకున్న ఆయుధాలకు సంబంధించి సమాచారం అందగానే తన ఆయుధీకరణను పెంపొందించుకుంటుంది. తద్వారా రెండు రాజ్యలమధ్య ఎడతెగని ఆయుధాల పోటీ చోటు చేసుకుంటుంది. ఇటువంటి సందర్భాలలో అందే సమాచారాన్ని 'విపులీకరణ స్పందిత సమాచారం' అని అన్నారు. ఈ రెండు రకాలైన స్పందిత సమాచార పద్ధతుల ద్వారా రాజకీయవ్యవస్థ తన నిర్ణయ రూపకల్పనలో అవసరమైన మార్పులు, చేర్పులు చూస్తూ కొనసాగుతుంది .

### 9.7 రాజకీయ విశ్లేషణలో ప్రసార సిద్ధాంతం :

మానవ శరీరానికి రక్తప్రసరణ ఎంత అవసరమో రాజకీయ వ్యవస్థకు సమాచార ప్రసరణ కూడ అంతే అవసరం. రక్తప్రసరణ ద్వారా శరీరానికి పటిష్ఠత చేకూరుతుంది. అలాగే సమాచారప్రసరణ ద్వారా రాజకీయ వ్యవస్థ సమర్ధవంతమైన మనుగడను కొనసాగిస్తూ యుంటుంది. అందువలననే ప్రసార సిద్ధాంతం ప్రభుత్వనిర్ణయ కల్పన వ్యవస్థ, సమాచార ప్రసారం ప్రాతిపదికపై ఆధారపడి యుంటుందని వివరిస్తున్నది. రాజకీయ వ్యవస్థ నెరవేర్చవలసిన విధులన్నీ సమాచార ప్రసారం ప్రాతిపదికగానే నిర్వర్తించబడుతుంటాయి. కుటుంబ యజమాని, పాఠశాల ఉపాధ్యాయులు, మతనాయకులు ప్రజలకు విలువలను బోధిస్తుంటారు. ప్రభావవర్గాలు, రాజకీయ పార్టీలు ప్రజల డిమాండ్లను, విధాన సిఫారసులను రాజకీయ వ్యవస్థకు ప్రసారం చేస్తుంటాయి. ప్రభుత్వానికి చెందిన మంత్రులు, పార్లమెంటు సభ్యులు అందించిన సమాచారం ఆధారంగా

శాసనవర్గాలు శాసనాలను రూపొందిస్తుంటాయి. సమాజంద్వారా, ప్రభుత్వానికి సంబంధించిన వివిధ అంగాల ద్వారా లభ్యమయ్యే సమాచారం ప్రాతిపదికగా పాలకులు తమ విధులను నిర్వర్తిస్తుంటారు. అదే విధంగా వివాదాలలోని కక్షిదారులు, ఉన్నత న్యాయస్థానాలు అందజేసే సమాచారాన్ని ఆధారం చేసికొని న్యాయవ్యవస్థ తీర్పులు చెబుతుంది. ఇవన్నీ ప్రసార విధుల ప్రాధాన్యతను తెలియజేస్తున్నాయి.

## 9.8 ప్రసార సిద్ధాంతం సమీక్ష :

### 9.8.1 ప్రసార సిద్ధాంతం ప్రాధాన్యత :

ఆధునిక రాజనీతి విశ్లేషణలో ప్రసార సిద్ధాంతానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. వివిధ రాజకీయ వ్యవస్థలను తులనాత్మకంగా అంచనా వేయటానికి ఈ సిద్ధాంతం ఎంతగానో ఉపకరిస్తుంది.

1) ప్రసార సిద్ధాంతం సహాయంతో ప్రజాస్వామిక, సంపూర్ణాధికార (Totalitarian) రాజ్యాల మధ్యభేదాన్ని గుర్తించవచ్చు. ప్రజాస్వామిక రాజకీయ వ్యవస్థలలో వివిధ మార్గాల ద్వారా సమాచార ప్రసరణకు స్వేచ్ఛ యుంటుంది. కాని సంపూర్ణధికార రాజ్యాలలో ఇటువంటి స్వేచ్ఛ యుండదు.

2) ప్రసారదృక్పథం ద్వారా సాంప్రదాయక, ఆధునిక రాజకీయ వ్యవస్థల మధ్యగల భేదాలను వివరించవచ్చు. ఆధునిక రాజకీయ వ్యవస్థలో ప్రసారనిర్మితులు విస్తృతమైనవిగా అభివృద్ధి చెంది ఉంటాయి. సాంప్రదాయక రాజకీయ వ్యవస్థలో రాజకీయ ప్రసార విధులను కుటుంబం, రక్తసంబంధీకులు, గ్రామీణ వర్గాలు నిర్వహిస్తు ఉంటాయి.

3) ప్రసారదృక్పథం సమాజం యొక్క సమైక్యత, అభివృద్ధిని సూచిస్తుంది. ప్రసార సంబంధాలు, సమాచార ప్రసరణ సమాజంలోని సమైక్యతకు దోహదం చేస్తాయి. ప్రసార సాధనాలు ఎక్కువైన కొలది రాజకీయ వ్యవస్థకు ఎక్కువ సమాచారం. లభిస్తుంది. వివిధ మూలాల నుండి సరఫరా అయ్యే సమాచారం ప్రజల మధ్య అవగాహనకు, సమైక్యతాభివృద్ధికి దోహదం చేస్తుంది.

4) ప్రసారదృక్పథం రాజకీయ వ్యవస్థ ప్రగతిశీల స్వభావాన్ని అధ్యయనం చేయటానికి బాగా ఉ పకరిస్తుంది. సాధారణ వ్యవస్థల సిద్ధాంతం వలె గాక ప్రసార దృక్పథం ద్వారా రాజకీయ వ్యవస్థ గతిశీలతను (%ుఎఙఖుఎఱఅఎం%) బాగా అధ్యయనం చేయవచ్చు. వ్యవస్థాసిద్ధాంతం రాజకీయ వ్యవస్థ రూపొందించే నిర్ణయాల ప్రభావం ప్రజల మీద, వివిధ ప్రభుత్వాంగాల మీద ఏవిధంగా ఉందో తెలిసికోవటానికి అవసరమైన నిర్మితులను గురించి అలోచించలేదు. కాని ప్రసారదృక్పథపు నమూనాలో నిర్ణయాల ప్రభావాన్ని గ్రహించుటకు రాజకీయ వ్యవస్థలోనే నిర్మితులుంటాయి. గనుక ముందు జాగ్రత్త చర్యలు తీసికొనే అవకాశాలున్నాయి.

5) ప్రసారదృక్పథం వ్యవస్థ వృద్ధికి చెందిన దృగ్విషయాన్ని అధ్యయనం చేయటంలో సహాయపడుతుంది. డూయిష్ దృష్టిలో వృద్ధి అనగా వస్తువుల ఉత్పత్తి, జనాభ పెరుగుదల, తద్వారా పరిస్థితులను తట్టుకోవటానికి ప్రభుత్వం సన్నద్ధం కావటం. ఈ విధమైన ప్రగతిని ప్రభుత్వ నిర్ణయాలతో మాత్రమే సాధించవచ్చు. అందువలననే ప్రసారనమూనాలో నిర్ణయ కల్పన ప్రధానమైన విషయం. వ్యవస్థ పరిమాణాత్మక వృద్ధిని అధ్యయనం చేయటమేగాక తరువాత జరిగే మార్పుల అధ్యయనాలకు కూడ

ప్రసారదృక్పథం ఎసహాయకారిగా యుంటుంది.

## 9.8.2 ప్రసారదృక్పథం లోపాలు: -

ప్రసారదృక్పథానికి ఎంతటి ప్రాధాన్యత యున్నప్పటికి ఈ సిద్ధాంతం కొన్ని విమర్శలకు గురైంది. అవి:

1) ప్రసారదృక్పథం మానవ ప్రవర్తనను యాంత్రిక స్వభావమైనదిగా భావిస్తుంది. మానవ ప్రవర్తన స్థిరమైన స్వభావాన్ని కలిగి యుండదు. కాబట్టి ప్రకృతిశాస్త్రాలు, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్కు సంబంధించిన సూత్రాల ద్వారా మానవ ప్రవర్తనను అవగాహన చేసికోజాలము.

2) ప్రసార సిద్ధాంతం ఎక్కువగా నిర్ణయీకరణ ప్రక్రియకే ఎక్కువ ప్రాధాన్యత యిచ్చింది. కాని నిర్ణయీకరణ ఫలితాలను గురించి పెద్దగా పట్టించుకోలేదని విమర్శకుల భావన.

3) సామాజిక, ప్రకృతి వ్యవస్థల మధ్య సారూప్యతలను వెతకటం సాధ్యపడే విషయంకాదు. ప్రకృతి శాస్త్రాల భావనలను సామాజిక శాస్త్రాలకు అన్వయించటంలో మాటలు, భావాలు మొదలైన విషయాలలో కష్టాలు ఎదురయ్యాయి. అందువలననే కారలే డూయిష్ నమూనా సంక్లిష్టతను సంతరించుకున్నదని విమర్శకులు విమర్శించినారు.

## 9.9 సారాంశం :

ఆధునిక రాజనీతి విశ్లేషణలో ప్రసార సిద్ధాంతానికి ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. రాజకీయ వ్యవస్థ పనితీరును, సమర్ధతను ప్రభావితం చేయటంలో సమాచార ప్రసరణ ప్రాధాన్యతను ఈ సిద్ధాంతం వివరిస్తుంది. అంతేగాక శాస్త్రసాంకేతిక రంగాలలో వచ్చిన విప్లవాత్మకమైన మార్పులకు అనుగుణంగా ప్రకృతి శాస్త్రాలలో, ప్రసార ఇంజనీరింగ్లో చోటు చేసికున్న పరిణామాలను, భావనలను రాజకీయ దృగ్విషయాల అధ్యయనానికి అన్వయించటానికి ఈ సిద్ధాంతం ఉపకరించింది.

ప్రసారమనగా ఒకరి ఆలోచనలు మరియొకరి ఆలోచనలను ప్రభావపరచటమని చెప్పవచ్చు. వ్యక్తులు, సంఘాలు, రాజకీయ వ్యవస్థలు ఆయావ్యక్తుల మధ్య చోటు చేసికొనే ప్రసారాలు, అనుభూతులు, ఊహలు ఆధారంగానే రూపొందించబడి మనగలుగుతాయని ఆ సిద్ధాంత కర్తల భావన. వారు ప్రసారాన్ని రాజకీయ వ్యవస్థకు కీలక క్షేత్రంగా భావించినారు. ప్రసారాలు రాజకీయ వ్యవస్థను సమీకృతం చేయటమేగాక దాని అభివృద్ధికి కూడ దోహదం చేస్తాయి. కారలే డూయిష్ అభిప్రాయంలో "ప్రసార సాధనాల సమ్మేళనమే రాజకీయ వ్యవస్థ" ప్రసార ప్రక్రియలన్నీ రాజకీయ వ్యవస్థకు సంబంధించిన నిర్ణయ కల్పన యంత్రాంగం ద్వారానే నిర్వహించ బడతాయి.

యంత్రాలు ఏ విధంగా అయితే శక్తి ఆధారంగా పనిచేస్తాయో అదే విధంగా రాజకీయ వ్యవస్థ సమాచార ప్రసరణ ప్రాతిపదికగా తన విధులను నిర్వహిస్తుంది. సమాచారం యొక్క ప్రభావం ఆ సమాచారాన్ని స్వీకరిస్తున్న రాజకీయ వ్యవస్థ సమతాస్థితి. మీద ఆధారపడి యుంటుంది. రాజకీయ వ్యవస్థ సంతులన పరిస్థితిలో లేనపుడు స్వీకరించబడిన సమాచారం అత్యధిక ప్రభావాన్ని కన్పరుస్తుంది. సమాచారాన్ని

స్వీకరించిన తరువాత, అవసరమైన లక్ష్యాలను సాధించటానికి తగిన నిర్ణయాలను రూపొందించలె. ఈ నిర్ణయీకరణ ప్రక్రియ అనేది విరామం, చొరవ, లాభం మరియు స్పందిత సమాచారం అనే భావనలతో కూడి యుంటుంది.

## 9.10 నమూనా ప్రశ్నలు :

1) ఆధునిక రాజనీతి విశ్లేషణలో ప్రసార సిద్ధాంతం ప్రాధాన్యతను వివరించుము.

2) ప్రసారం అనగా నేమి? ప్రసార సిద్ధాంతాన్ని విమర్శనాత్మకంగా సమీక్షించుము.

### లఘు వ్యాసరూప ప్రశ్నలు

1) ఆధునిక రాజనీతి విశ్లేషణలో ప్రసార సిద్ధాంతం ఏవిధంగా అభివృద్ధి చెందింది?

2) ప్రసార సిద్ధాంతానికి సంబంధించిన ప్రాధమిక భావనలను వివరించుము?

3) రాజకీయ వ్యవస్థ పని తీరును సమాచార ప్రసారం ఏవిధంగా ప్రభావితం చేస్తుంది?

4) ప్రసార సిద్ధాంతంలో స్పందిత సమాచారం ప్రాధాన్యతను గూర్చి వ్రాయుము.

## 9.11 చదువదగిన గ్రంథాలు


| | | |
|---|---|---|
| 1) Charlesworth (Ed) | : | ContemporaryPolitical Analysis |
| 2) S.P. Varma | : | Modern Political Theory |
| 3) Karl W. Deutscu | : | The Nerves of Government |
| 4) M.Satyanarayana Rao etal | : | రాజనీతి శాస్త్రం : ఆధునిక విశ్లేషణ. |


డా|| ఐ. దోశగిరిరావు

**పాఠం - 10**

# అనుసంధాన సిద్ధాంతాలు

## పాఠ్య నిర్మాణం క్రమం

10.1 లక్ష్యాలు

10.2 అనుసంధాన సిద్ధాంతం - పరిచయం

10.2.1 అనుసంధాన సిద్ధాంత ప్రయోజనాలు

10.3 సమాఖ్యావాదం

10.3.1 సమాఖ్య వాదం - ఒకపరిశీలన

10.4 అంతర్ ప్రభుత్వవాదం

10.4.1 సాంఘికవాదం

10.5 నియో ఫంక్షనలిజం

10.5.1 నియో-ఫంక్షనలిజం యొక్క పరిమితులు

10.6 నియో - రియలిజం (నయా-యదార్థవాదం)

10.7 ఇతర సమకాలీన సిద్ధాంతాలు

10.7.1 సమాజవాదం (Confedealism)

10.7.2 పరస్పరం ఆధారపడటం (interdependence)

10.8 సారాంశం

10.9 అభ్యాసాలు

10.10 సంప్రదించిన మరియు చదవదగిన గ్రంథాలు

## 10.1 లక్ష్యం:

విద్యార్థులు ఈ పాఠ్యాంశాన్ని అభ్యసించడం ద్వారా అంతర్జాతీయ అనుసంధాన పద్ధతులను మరియు ప్రక్రియలను గూర్చి తెలుసుకుంటారు. అలాగే అనుసంధాన సిద్ధాంతాలను మరియు దృక్పధాలను అద్యయనం చేసే యంత్రాంగాలను మరియు ప్రక్రియలను అవగాహన చేసుకుంటారు. సమాఖ్యవాదం, అంతర్ ప్రభుత్వవాదం మరియు సాంఘిక వాదాల మధ్యగల వ్యత్యాసాలను గుర్తించగలుగుతాడు. అలాగే అనుసంధానానికి సంబంధించిన కొన్న సమకాలీన సిద్ధాంతాలు కూడా ఉన్నాయని తెలుసుకుంటాడు.

## 10.2 పరిచయం :

అంతర్జాతీయ సమైక్యత లేదా అనుసంధానం అనేది వివిధ దేశాలు తమ తమ జాతీయ సరిహద్దుల గుండా అడ్డంకులను తొలగించే స్వేచ్ఛా వాణిజ్యం, ప్రజల స్వేచ్ఛాసంచారం పెంపొందించే ప్రక్రియగా చెప్పవచ్చు . అది అంతర్జాతీయ సంఘర్షణను, ఉద్రిక్తతను తగ్గించేందుకు దారితీసేదిగా ఉండాలి. అనుసంధాన సిద్ధాంతాలు ఏకీకరణ యొక్క చలనతత్వాన్ని మరియు పర్యవసానాల యొక్క స్థూల ధృక్పథాన్ని ప్రదర్శిస్తాయని చెప్పవచ్చు. యూరోపియన్ అనుసంధాన సిద్ధాంతాలు పరిమితమైన ప్రాంతీయ అమరిక పై ఆధారపడి, క్రమబద్ధమైన సంభావనలతో కూడిన వివరణ ఇస్తూ, వాటి మధ్య పెరిగిన పరస్పర చర్యల యొక్క నమూనా తర్కం మరియు చిక్కులను ప్రతిభింబిస్తాయి. ఈ విధమైన అన్వేషణ యూరోపియన్ యూనియన్ యొక్క వాస్తవమైన మరియు పరిశీలించదగిన అంశాలను దాటి ముందుకు వెళ్తుంది. అలాగే ప్రతి దేశం యొక్క రాజ్యాంగం లోని మౌలిక అంశాలను అర్థం చేసుకొని క్రమబద్ధమైన రీతిలో ముందుకు తీసుకుపోయేలా చూస్తారు. వాస్తవమైన చర్యల యొక్క అంశాలను సంగ్రహిస్తూ, వివరిస్తూ, అవసరమైన చోట సరిహద్దు లేదా నియంత్రిత చర్యలను అంచనా వేస్తుంది. వివిధ విజ్ఞాన పరిమితుల ప్రాతిపదికపై అనేక సంఖ్యలలో యూరోపియన్ అనుసంధాన సిద్ధాంతాలు ఏర్పడి ఉన్నాయి. వాటిలో కొన్ని యూరోపియన్ యూనియన్ యొక్క స్వభావాన్ని (Conceptualize) వ్యవస్థీకరణం చేసే ప్రయత్నం చేసాయి.

కొన్ని అనుసంధాన ప్రక్రియ స్వభావాన్ని గొప్పగా సిద్ధాంతీకరించే కృషిని చేశాయి. మరికొన్ని యూరోపియన్ యూనియన్ ప్రత్యేకమైన చర్యలపై దృష్టిని సారించాయి. అందులో ప్రత్యేకంగా విధాన పరమైన మరియు నిర్ణయాకరణతో ముడిపడినవి. భావనాపరమైన మరియు విశ్లేషణాత్మక దృష్టి కలిగిన అభ్యాసాలు ఎన్ని ఉన్నప్పటికీ, ఈ సిద్ధాంతాలన్ని ఉమ్మడి లక్ష్యం నమ్మదగిన వివరణను కనుగొని అందించడం . అదికూడా తెలివైన, గ్రహించగలిగే మరియు విశ్వసించే ఆధారాలతో కూడిన పరిశీలించదగిన కార్యకలాపాలకు సంబందించినవై ఉండాలి. కాని ఈ శోధనలో జ్ఞానం, జ్ఞానం యొక్క భావన (notion) అలాగే ఆజ్ఞానం వద్దకు చేరుకునే మార్గాలు మరియు అటువంటి ప్రత్యేక జ్ఞానాన్ని పరిశీలించేందుకు లేదా మూల్యాంకనం చేసేందుకు మేధావి.

### 10.2.1 అనుసంధాన సిద్ధాంత ఆవశ్యత

ఒక అద్యయన విషయంగా సిద్దాంతాల యొక్క దశ మరియు పురోగతి అనేవి క్రమశిక్షణ యొక్క పరిపక్వత, సృజనాత్మకత మరియు శాస్త్రీయ స్వభావాన్ని సూచిస్తాయి. యూరోపియన్ అనుసంధాన సిద్ధాంతాల అత్యున్నత (లేదా సమృద్ధి) దశ తెలియజేసేది ఏమిటంటే యూరోపియన్ స్కాలర్లు 20వ శతాబ్దపు అత్యంత ప్రాధాన్యత గలిగిన సంక్షిప్తంగా అర్థం చేసుకొనే ప్రయత్నం చేశారు. ఈ ప్రయత్నాన్ని యూరోపియన్ ఇంటిగ్రేషన్ సిద్ధాంతాల విస్తృతి సూచిస్తుంది. తద్వారా యూరోపియన్ అధ్యయనాలకు ఖచ్చితమైన స్వభావం మరియు అధ్యయన ఆరోగ్యాన్ని కలిగించాయి. ఈ సిద్ధాంతాలు యూరోపియన్ యూనియన్ యొక్క మానసిక నిర్మాణానికి సహాయపడుతూ, భాగస్వాముల మధ్య అంతర్ అనుసంధానం, నమూనా మరియు భవిష్యత్తు దిశకు సంబందించిన స్వభావాన్ని మరియు పోకడలను వివరిస్తాయి. అందుకే, సిద్ధాంతాలు విద్యాసంబంధమైన అద్యయనంలో- చాలా ముఖ్యమైనవి మరియు ఉపయోగకరమైన విధులను నెరవేరుస్తాయి. వాటి ఉపయోగాలను విస్తృతంగా తిరిగి క్రింది విధంగా తెలియ చేయవచ్చు.

1. సిద్ధాంతాలు మేధోపరమైన ఆలోచనల క్రమాన్ని (Intellectual Framework) అందిస్తాయి. తద్వారా క్రమబద్ధమైన విశ్లేషణం చేయడానికి మరియు అద్యయనం చేసే సబ్జెక్టు మూల్యాంకనం చేయడం ద్వారా అవగాహనను పదును పెట్టవచ్చు.

2. సిద్ధాంతాలు పరిశోధనను మరింత విశ్వసనీయతను మరియు క్రమబద్ధతను కలగజేస్తాయి. అలాగే పరిశీలనను నిర్మిస్తాయి, తద్వారా పరిశీలన మరియు వివరణలో నిర్దేశకత్వం మరియు స్థిరత్వం కలుగుతుంది.

3. అనుసంధాన సిద్ధాంతాల అధ్యయనం వలన తర్కాన్ని గ్రహించేందుకు మేధోపరమైన నిర్మాణం జరిగి, తర్కం యొక్క పరిణామాన్ని, సంస్థ స్వభావాన్ని మరియు గమనాన్ని మార్పు గమనాన్ని స్వీకరించడానికి వీలవుతుంది. కాని ఇది ఇంద్రియాల ద్వారా మార్చలేము. యూరోపియన్ యూనియన్ నిర్వచించని మరియు కనిపించని అంశాల అన్వేషణను సులభతరం చేశాయి సిద్ధాంతాలు. అందువలన సిద్ధాంతాలు లేకుండా జ్ఞానం సంకుచితంగా మారుతుంది, అది కేవలం సమాచార సేకరణ మాత్రమే అవుతుంది.

4 ప్రతి సిద్ధాంతం. భిన్నమైన అంతరదృష్టి మరియు మేధోపరమైన ఉపకరణాలు బహుకరించడమే కాకుండా ఇచ్చిన తేది చెప్పిన విషయం యొక్క విశ్లేషణ మరియు మూల్యాంకనం చేయడానికి వీలుంటుంది, అలాగే తెలిసిన పరిస్థితులు పునరావృతం కాకుండా, భవిషత్తు దిశను గ్రహించుకోవడానికి వీలవుతుంది.

5. అనుసంధాన సిద్ధాంతాల పట్ల అవగాహన ఏర్పడటంవల్ల వాస్తవికత మరియు ఎంపిక మీద ఆధారపడిన భావనలతో పోలిక ఏర్పడి, నిజ జీవితంలో భావనల ప్రామాణికతను పరిక్షించడంలో సహాయ పడుతాయి.

6. వివిధ రకాల దృక్కోణాలను ప్రదర్శించడం మరియు ఇతరులు చేసే ప్రతి విమర్శలోను పాలు పంచుకోవడంద్వారా అనుసంధాన సిద్ధాంతాలు మాతన, భావనల అభివృద్ధిలో మరిఉ కొత్త కార్యక్షేత్రాల కాలక్రమాలలో సాధనంగా మారి అభివృద్ధికి ఉపకరిస్తుంది.

7. సామాజిక వాస్తవికతను గ్రహించడంలో సిద్ధాంతాలు ఉపయోగపడతాయి. ఏకీకరణ సిద్ధాంతాలు ఈయులను ఆకృతి చేసిన బహుళ పరస్పర చర్యలు మరియు ప్రక్రియల కారణాన్ని వివరిస్తాయి. ఈ ప్రక్రియలో వారు ఈ ప్రక్రియలకు దారితీసిన సూత్రప్రాయమైన ప్రశ్నలను సంధించారు. వాస్తవానికి ఇది మేధోపరమైన ఆవరణ, సిద్ధాంతం యొక్క మాండలికం, అధ్యయనం యొక్క పరిధి మరియు దృష్టి (సూక్ష్మ లేదా స్థూల) ఆధారంగా విభిన్నంగా ప్రదర్శించబడుతుంది. ఏదేమైనా ఈ ప్రక్రియలో వారు సామూహిక మానవ సంస్థ యొక్క స్వభావం మరిఉ ప్రయోజనాలపై ఉపయోగకరమైన అంతర్దృష్టులను అందిస్తారు. సామాజిక పరస్పర చర్య యొక్క పరిధి మరియు లోతును మరియు అటువంటి సంఘాల భవిష్యత్తును ఆకృతి చేసే అంశాలు.

8. మేధోపరమైన స్థానాలు మరియు విచారణ పంక్తులు వంటి సిద్ధాంతాలు మెరుగైన సంస్థను మరియు విజ్ఞాన సముపార్జనను మరియు మేధోపరమైన అవగాహనలను ఎనేబుల్ చేస్తాయి. విశేషమేమిటంటే, వారు తీర్పు మరియు ఎంపిక కోసం మూల్యాంకన ప్రమాణాలు అందిస్తారు. ఇది పరిశీలన, విశ్లేషణ మరియు వివరణలను రూపొందించడం మరియు నిర్దేశించడం ద్వారా సరైన వైఖరిని సూచించడానికి ఉపయోగపడుతుంది. విచారణ మరియు అనుసరించిన సిద్ధాంతం యొక్క వివరణ యొక్క మేధో మరియు తాత్విక ప్రాంగణానికి అనుగుణంగా ఒకరి స్వంత మరియు ఇతరుల చర్యలను నిర్ధారించడంలో కూడా ఇవి సహాయపడతాయి.

9. సమగ్ర మేధో మరియు సామాజిక డొమైన్‌లో ఇచ్చిన సామాజిక ప్రక్రియ యొక్క స్వభావాన్ని గుర్తిస్తుంది. మరియు దాని సైద్ధాంతిక అంచనాలకు అనుగుణంగా అభివృద్ధి దశను గుర్తించడం వలన సమీకృత సిద్ధాంతాలు గ్రహణ అవగాహన మరియు చర్యను అందిస్తాయి.

10. తరచుగా వచ్చే పరిణామాలు మరియు యూరోపియన్ యూనియన్‌లోని బహుళ పౌరసత్వం మరియు సార్వభౌమాధికారం మొదలైన అంశాలు ఖచ్చితమైన వర్గీకరణను ధిక్కరిస్తాయి. ఎందుకంటే చారిత్రక సమాంతరాలు లేవు. అలాగే ఇప్పటికి ఉన్న ఆలోచనలు మరియు పరిభాషల యూరోపియన్ యూనియన్ యొక్క సారాంవాన్ని గ్రహించడానికి సరిపోవు. ముఖ్యమైన రాజకీయ చరరాశులను గుర్తించడం మరియు వాటి పరిస్పర సంబంధాన్ని వివరించడం ద్వారా సంక్లిష్ట వాస్తవికతను గ్రహించడంలో సిద్ధాంతాలు సహాయపడతాయి. ఇది పరస్పర అనుసంధాన సూత్రాల శ్రేణిలోని సంఘటనలకు క్రమబద్ధమైన వివరణను

అందిస్తుంది. యూరోపియన్ యూనియన్‌లోని వర్గాల మారుతున్న స్వభావాన్ని, దాన్ని సారాంశాన్ని ప్రభావితం చేయటానికి సహాయపడుతుంది.

## 10.3 సమాఖ్యావాదం :

ఫెడరలిజం చాలా సుదీర్ఘకాలం నుంచి, అధికారాన్నిపెంచుకోవడానికి మార్గదర్శక సూత్రంగా మరియు వివిధ స్థాయిలలోని ప్రభుత్వాల మధ్య ప్రజాస్వామ్య అనుసంధానాలను సమర్థవంతంగా వ్యవస్థీకృతం చేస్తున్నా అంతర్జాతీయంగా ఆచరిస్తున్న సిద్ధాంత రూపం ప్రత్యేక రాష్ట్రాలు మరియు ఇతర రాజకీయాలను ఒక విస్తృత పరిధిలో ఏకంచేసే రాజకీయ సంస్థ యొక్క విధానం. ప్రతి ఒక్కరు తమ స్వంత సమగ్రతను కాపాడుకోవడానికి అనుమతిని ప్రసాదించే రాజకీయ వ్యవస్థగా సమాఖ్యావాదాన్ని చెప్పవచ్చు. ఫెడరలిజాన్ని అంతర్జాతీయంగా సార్వత్రిక ఆమోదం ఉన్నప్పటికీ, విశ్వవ్యాప్తంగా అంగీకరించబడిన నిర్వచనం మాత్రం లేదు. ఎందుకంటే ఫెడరిలిజం అనేది ఒకే ఆధారం నుంచి లేదా గొప్ప నిర్మాణం నుంచి ఏర్పాటు చేయబడింది మాత్రం కాదు. సమాఖ్య రాజ్యాలు ఆచారణలో భిన్నమైన సమష్టి నమూనాలను మరియు ఏర్పాట్లను అనుసరిస్తున్నాయి. అయినప్పటికీ సమాఖ్య రాజకీయ వ్యవస్థకు విస్తృతంగా ఆపాదించబడిన ఖచ్చితమైన లక్షణాలు కొన్ని ఉన్నాయి. వాటిని ఈక్రింది విధంగా పేర్కొనవచ్చు.

1. **లిఖిత రాజ్యాంగం :** సమాఖ్య సంబంధాన్ని శాశ్వతంగా ఏర్పాటు చేసేది లేదా నిర్ధారించేవి మాత్రం యూనియన్ ఒడంబడిక లేదా ఒక వ్రాత ప్రతి . సాధారణంలో ఈ విషయాలను రాజ్యాంగంలో పొందుపరుస్తారు. అందుకే సమాఖ్య లక్షణాలలో ముఖ్యమైనది లిఖిత రాజ్యాంగంగా చెప్పవచ్చు. అన్ని ముఖ్యమైన సమాఖ్య అంశాలను రాజ్యాంగం వివరిస్తుంది.

2. **అధికారాల విభజన :** సమాఖ్య వ్యవస్థ నియమాలను సఫలీకృతం కావాలంటే కేంద్రం - రాష్ట్రాల మధ్య అధికార విభజన అనివార్యమైనది. అందుకే అధికారాల విభజనను ముఖ్య సమాఖ్య లక్షణంగా పిలుస్తారు. ప్రభుత్వ విధానాలను నిర్ణయించే రాజకీయాధికారం సమాఖ్య మరియు ప్రాంతీయ ప్రభుత్వాల మధ్య విభజించబడుతుంది.

3. **న్యాయవ్యవస్థ స్వతంత్ర :** ఏదైనా అంశంపై సమస్య మరియు ప్రాంతీయ ప్రభుత్వాల మధ్య వివాదాలు తలెత్తితే, వీటిని పరిష్కరించే సమస్య ఏర్పాటుయే స్వతంత్ర న్యాయవ్యవస్థ. ఈ పని చాలా ముఖ్య మనది న్యాయశాఖ అందుకు తగిన స్థాయిని కలిగి ఉంటుంది . మూడవ ప్రభుత్వాంగంగా పిలువ బడుతూ, రాజ్యాంగం, చట్టాల గురించి సమగ్ర వాఖ్యానాలు చేస్తుంది.

4. **రెండు ప్రభుత్వాలు స్థాయిల ప్రభుత్వాలు :** సమాఖ్యావాదం ప్రకారం రెండు స్థాయిలలో ప్రభుత్వాలు ఉంటాయి. ఫెడరల్ ప్రభుత్వం కేంద్రాన్ని, తమ ప్రభుత్వం రాష్ట్రన్ని సూచించే ఏర్పాట్లు రాజ్యాంగ బద్ధంగా ఏర్పాటు చేయబడి ఉంటుంది.

5. **రాజ్యాంగం యొక్క ఆధిపత్యం :** ఫెడరలిజం యొక్క మరొక మౌలిక లక్షణం రాజ్యాంగం యొక్క ఆధిక్యత. ఒప్పందంలో భాగంగా ఏర్పడిన రాజ్యాంగాన్ని పొందుపరుస్తారు. కాబట్టి సమాఖ్య మరియు ప్రాంతీయ ప్రభుత్వాలు రాజ్యాంగ ఆధిక్యతను కోరుకుంటాయి.

సమాఖ్య విధానంలో ఏర్పాటు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అధికారాన్ని మరియు సంబంధాలను ఒకరు ఎక్కువ మరియు మరొకరు తక్కువ అని కాకుండా, అలాగే ప్రభుత్వ విధానాల మీద ఇద్దరికి అర్హతలను అప్పగించడం జరుగుతుంది. జాతీయ మరియు అంతర్జాతీయ ప్రాముఖ్యతగల అంశాలకు సమాఖ్యలో కేంద్రం బాధ్యత వహిస్తే, ప్రాంతీయ ప్రభుత్వాలు స్థానిక భాగస్వామం వంటి అంశాలకు బాధ్యత వహిస్తుంది. అమెరికా సంయుక్త రాష్ట్రాలు, స్విటర్జాండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా వంటి దేశాలు చాలా సమాఖ్య రాజ్యాలను ఏర్పాటు చేసుకున్నాయి. యూరప్‌లో కూడ చాలా మంది స్టేట్స్ మెన్ మరియు

స్కాలర్లు ఫెడరలిజం పునాదుల మీద యూరప్ రాజ్యాలు నిర్మాణం కావాలని ఆశించారు. కాని అది ఆచరణకు నోచుకోలేదు. ఈ శబ్దాలు ఎక్కువగా చివరి ఫలితం కంటే నిర్మాణ ప్రక్రియకు అధిక ప్రాధాన్యతను ఇవ్వడం వలన యూరప్ లో సమాఖ్యావాదం సాధ్యపడలేదు.

ఐరోపాలో ఫెడరజంను ప్రవేశపెట్టడాన్ని సమర్ధించారు. రాజకీయంగా మరియు సిద్ధాంతా పరంగా సంకుచిత జాతీయవాదం నుంచి, అలాగే రెండు ప్రపంచ యుద్ధాల ద్వారా కోల్పోయిన కీర్తిని కాపాడటానికి ప్రయత్నించారు. అయినప్పటికీ, సమాఖ్య మార్గాల్లో యూరప్ ను నిర్మించాలనే ఆశయం అంత తేలికైన పనికాదు. 1954లో ప్రతిపాదించే ఐరోపా సమాఖ్య ఆశయంతో ప్రతిపాదించబడిన యూరోపియన్ డిఫెన్స్ కమ్యునిటి (EDC) లేకపోవడంతో ఈ విషయ అర్ధమయింది. తర్వాత అనేక పరిణామాలు చోటుచేసుకొని దశాబ్దాల తర్వాత యూరోపియన్ పార్లమెంటులో ఫెడరలిజానికి మద్దతునిచ్చే వారి సంఖ్య చాలా బలంగా పెరిగింది.

ఫెడరలిజం ఆలోచనలు బలంగా వినిపించిన మరియు కనిపించిన సందర్భాలు యూరప్ ఖండంలో కొన్ని ఉన్నాయి. ఏకైక యూరోపియన్ చట్టం-1986 తర్వాత ఇంటర్ గవర్నమెంటల్ సమావేశం 1990-91 చర్చలు, మాస్ట్రిచ్ ఒడంబడిక - 1992 మరియు 21వ శతాబ్దం ప్రారంభంలో యూరోపియన్ రాజ్యాంగం మార్చి జరిగిన చర్చలలో ఫెడరలిజం స్ఫూర్తి కనబడింది. కాని ఫెడరలిజం మద్దతుదారులు మాత్రం యూరోపియన్ యూనియన్లో అప్పటికే ఉన్న ఫెడరలిజం యొక్క ప్రాథమిక అంశాలను చూస్తారు. అవి

1. EU సంస్థలు మరియు సభ్య రాజ్యాల మధ్య అధికారాల విభజన

2. ఒప్పందాలు రాజ్యాంగంవలె పనిచేయడం మరియు EU యొక్క ప్రతి అంగం సామర్థ్యాలను ప్రత్యేకంగా పేర్కొనడం

3. యూరోపియన్ కోర్ట్ ఆఫ్ జస్టిస్ సభ్యరాజ్యాల ఒప్పందాల మరియు సమస్యల పట్ల సుప్రీం - కోర్టు లేదా ఫెడరల్ కోర్టులాగా వ్యవహరించడం

4. ప్రత్యేకంగా కాకపోయినప్పటికీ, పబ్లిక్ పాలసీ పై బాధ్యతలు మరియు ముఖ్యంగా ఆర్థిక మరియు ద్రవ్య పరమైన అంశాలకు సంబంధించి ప్రధాన సమస్యలపై EU యొక్క సామర్థ్యాలను పెంచడం

5. యూనియన్ పౌర సత్వాన్ని అంగీకరించడం మరియు అనుబంధ సూత్రంగా EU చట్టబద్ధతను గుర్తించడం మరియు ఉన్నత రాజకీయ సూత్రాన్ని అమలు చేయడం .

అయినప్పటికీ, EUలో పెరిగిన పోటీ సామర్ధ్యాలు. EVని ఒక సమాఖ్యగా కాకుండా చేశాయని విమర్శకారులు పేర్కొంటున్నారు. సభ్య రాజ్యాలు ఇప్పటికీ చాలా అంశాలపై సమర్థవంతమైన నియంత్రణను కలిగి ఉన్నాయి. EV చాలా అంశాల్లో చట్టబద్దంగా బలవంతంగా చేయలేదు. అంతేకాక ప్రత్యేకంగా ఫ్రెంచ్ మరియు డచ్ దేశాల్లో 2005 మే మరియు జూన్ నెలల్లో జరిగిన ప్రజా యూరోపియన్ రాజ్యాంగ ఒప్పందం జరిగిన రెఫరెండం ద్వారా యూరోపియన్ సంస్థల యొక్క చట్టబద్దత ఇంకా ప్రశ్నార్థకమవుతుంది. యూరప్ సమాఖ్య గమ్యానికి ఇంకా చాలా దూరంలోనే ఉంది.

### 10.3.1 ఫెడరలిజం : ఒక మూల్యాంక పరిశీలన

ఫెడరలిజం కోసం ఆచరణ సాధ్యంకాని అనుభవాలు సాదించడానికి కొన్ని పరిమితులను గమ్యాలు ఏర్పాటుచేశాయి. వాటిని తెలుసుకొని ఉండాలి.

1. ఫెడరలిస్టుల మధ్య దాని రూపం మరియు యూరప్‌కు రాజ్యాంగం యొక్క రాతప్రతి వ్యూహాలపై పరిష్కరించబడని విభేదాలు కొంత మంది ఫెడరలిస్టులు రాజీ పడకుండా ఉండగా, మరికొందరు దాని ఆకృతి మరియు అభివృద్ధిని సూచిస్తున్నారు.

2. రాజ్యాంగ పరమైన ఏర్పాట్లతో ముందు గానే ఆక్రమించడం

3. పౌర సమాజంలో నిరంతర ప్రచారాలు లేదా అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజాప్రతిస్పందనను ప్రేరేపించడంలో వైఫల్యం చెందడం.

## 12.4 అంతర్ ప్రభుత్వవాదం (Intergovernmentalism)

ప్రపంచంలోని రాజ్యాలు తమ సార్వభౌమాధికారాన్ని నిలుపుకుంటూ నిర్దిష్టరంగాలలో సహకరించుకోవడవడానికి అంతర్జాతీయ, సంస్థలలో నిర్ణయం తీసుకునే పద్ధతి మరియు ఏకీకరణ సిద్ధాంతాన్ని అంతర్ ప్రభుత్వ వాదంగా చెప్పవచ్చు. అధికారాన్ని అధికారికంగా అప్పగించే అత్యున్నత సంస్థలకు బిన్నంగా అంతర్ ప్రభుత్వ సంస్థలలో రాజ్యాలు ఇతర ప్రతినిధులు (నటులు)తో అధికారాన్ని పంచుకోకుండా వారి ఏకాభిప్రాయంతో నిర్ణయాలు తీసుకుంటాయి. యూరోపియన్ యూనియన్‌లోని కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ పూర్తిగా అంతర్ ప్రభుత్వ సంస్థకు ఒక ఉదాహరణ, అయితే కమీషన్, యూరోపియన్ పార్లమెంటు మరియు యూరోపియన్ కోర్ట్ ఆఫ్ జస్టిస్ అత్యున్నతమైన నిర్ణయం తీసుకునే విధానాన్ని సూచిస్తాయి. యూరోపియన్ ఏకీకరణ అధ్యయనానికి సైద్ధాంతిక విధానంగా, 1960 ల మధ్య కాలంలో అంతర ప్రభుత్వ వాదం (Iranga verrrantarim) అభివృద్ధిచేయబడింది. అంతర ప్రభుత్వవాదం అనేది వాస్తవికత మరియు నియోరియలిజం నుండి వేరుగా ఉంటుంది. ఎందుకంటే ఇది అంతర్జాతీయ రాజకీయాలతో సంస్థ గతీకరణ యొక్క ప్రాముఖ్యతను మరియు ప్రభుత్వ ప్రాధాన్యతలపై దేశీయ రాజకీయాల ప్రభావాన్ని గుర్తించింది.

అంతర్ ప్రభుత్వవాదం కేవలం యూరోపియన్ యూనియన్ రాజకీయాలకే సంబంధించినది కాదు. అంతర్జాతీయ ద్రవ్య సంస్థల పరిధి లోపల జరిగే నిర్ణయీకరణకు సంబంధించినది. అంతర్జాతీయ సంస్థలు అనేవి, వివిధ ఉమ్మడి ఆలోచనలు పంచుకోవడానికి, సంప్రదింపులు జరుపడానికి ఉపయోగపడతాయి. సాధారణంగా అంతర్జాతీయ ఒప్పందాల ప్రాతిపదికగా ఏర్పడే ఈ సంస్థలు పన్నులు విధించే అధికారాన్ని మాత్రం కలిగి ఉండవు. కాకపోతే సభ్యత్వం మాత్రం స్వచ్ఛమైనదిగా ఉ ంటుంది. అంతర్ ప్రభుత్వవాదం ప్రకారం యూరోపిన్ అనుసంధానంలో పాల్గొనే రాజ్యాలకు వివిధ వ్యయాలు మరియు ప్రయోజనాలతో సంబంధం ముడిపడి వుంటుంది. EU ఎక్కువగా అనుసంధానానికి సంబందించి సందేశాలతో చర్చలకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తుంది. అదీ ముఖ్యంగా జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి సంబంధించినది. EUలో సహకారం అనేది సంరక్షణాత్మకమైనది మరియు వ్యవహారాలకు సంబంధించి, ఉమ్మడి సమస్యలకు సమాధానంలు ఉమ్మడి పరిష్కారాలే అనే నానుడితో ముడిపడి వుంటుంది.

**స్టాన్లీ హాఫ్మన్ :**

అమెరికన్ విద్యావేత్త అయిన స్టాన్లీ హాఫ్ మూడ్ కొరకు అంతర్ ప్రభుత్వవాద దృక్పథానికి పునాది వేశాడు. 1970వ దశాబ్దంలో ఆ తర్వాత వచ్చిన రాజ్య కేంద్రీకృత ఏకీకరణ లేదా అనసంధాన సిద్ధాంతాలన్నీ ఇతని రచనల నుండి రూపొందించబడినాయి.

### 12.4.1 సాంఘికవాదం ( Consociationalism)

రాజ్యం కేంద్రీకృతంగా చర్చించబడే మరొక వైవిద్య నమూనాయే సాంఘికవాదం, లేదా సంఘటిత వాదం. రాజకీయశాస్త్రవేత్తలు సాంఘికరాజ్యాన్ని జాతి, మత లేదా భాషా పరమైన ప్రధాన అంతర్గత విభజనలను కలిగిఉంటుందని పేర్కొన్నారు. ఆరెండ్ లిజ్‌ఫార్ట్‌చే అభివృద్ధి చేయబడిన సాంఘికవాదం ఉన్నతవర్గాలతో కూడిన ఒక మహాకూటమి ద్వారా పరస్పర చర్చల ద్వారా ఏర్పడే విజయవంతమైన పాలనను ఊహించింది. ప్రభుత్వ స్థిరత్వం, అధికార భాగస్వామ్య ఏర్పాట్ల మనుగడ ప్రజాస్వామ్య మనుగడ మరియు హింసను నివారించడం సాంఘికవాదం యొక్క లక్ష్యాలు సాంఘిక వాదం కొన్నిసార్లు

కార్పోరేటిజం మరియు ఏకాభిప్రాయ ప్రజాస్వామ్య సమన్వయ వ్యవస్థలకు ఉదా. స్విట్జర్లాండ్లో సాదృశ్యంగా కనిపిస్తుంది. కొంతమంది పండితులు సాంఘికవాదాన్ని కార్పోరేటిజం యొక్క రూపంగా భావిస్తారు. ఆర్థిక కార్పొరేటిజం అనేది వర్గ సంఘర్షణను నియంత్రించడానికి రూపొందించబడిందని మరికొందరు పేర్కొన్నారు. అయితే సాంఘికవాదం మాత్రం జాతి మరియు మతపరమైన మార్గాలలో సామాజిక విచ్ఛిన్నతను పునరుద్ధరించడం ఆధారంగా అభివృద్ధి చెందింది.

**సాంఘికవాద పుట్టుక మూలాలు :**

17 వ శతాబ్దంలో న్యూ ఇంగ్లాండ్ జరిగిన కాన్ఫడరేషన్లో మొదటిసారిగా సాంఘికత(కన్సోసియేషన్) గురించి చర్చించబడింది. ఆ తరువాత రాజకీయశాస్త్రవేత్త అయిన ఆరెంజ్ లిజ్ఫార్ట్ చేత సాంఘికవాదం మొదట విద్యాపరంగా చర్చించబడింది. ఏది ఏమైనప్పటికి రాజకీయ అభ్యాసకులు పదేపదే మరియు అకడమిక్ నిపుణులు ఒకరికొకరు స్వతంత్రంగా సంవత్సరాలక్రితం కనిపెట్టిన వారిని మాత్రమే కనుగొన్నాను అని లిజ్ఫార్ట్ పేర్కొన్నారు. సిద్ధాంతపరంగా నెదర్లాండ్స్ లో రాజకీయ వసతి గురించి లిజ్ఫార్ట్ యొక్క పరిశీలనలనుండి సాంఘికవాదం చేర్చబడింది. దీని తరువాత లిజ్ఫార్ట్ జాతిసంఘర్షణ నియంత్రణకు సాధారణీకరించిన సాంఘిక విధానం కోసం వాదించాడు. ఈ సిద్ధాంతం లిజ్ఫార్ట్ ప్రకారం, స్థిరమైన ప్రజాస్వామ్యానికి కీలకమైన సామాజిక ప్రముఖుల పాత్ర, వారి ఒప్పందం మరియు సహకారంపై దృష్టిపెడుతుంది. సాంఘిక ప్రజాస్వామ్యం యొక్క ఈ ప్రాథమిక అధ్యయనం ఆధారంగా జాస్మిక్ గారి మరియు బ్రెండన్ ఓలియరీ 1917 లో సాంఘిక వాదాన్ని మొదటిసారిగా నెదర్లాండ్స్లో ఉపయోగించారు.

**సాంఘికవాదం ముఖ్యలక్షణాలు :**

ఆరెంజ్ లిజ్ఫార్ట్ ప్రకారం సాంఘిక ప్రజాస్వామ్యాల యొక్క నాలుగు ముఖ్య లక్షణాలను గుర్తించారు. వాటిని క్రింది విధంగా చెప్పవచ్చు.

1) మహాకూటమి ప్రతి స్తంభంలోని ఉన్నతవర్గాలు సమాజ ప్రయోజనాల కోసం పరిపాలించటానికి కలిసివస్తారు, ఎందుకంటేవారు సహకరించకపోవడం యొక్క ప్రమాదాలను గుర్తించారు.

2) పరస్పర వీటో మెజారిటీ పాలనను నిర్ధారించడానికి సమూహాల మధ్య ఏకాభిప్రాయం అవసరం. పరస్పరం అంటే మైనారిటీ మెజారిటీని విజయవంతంగా అడ్డుకునే అవకాశం లేదు. ఏదో ఒక విషయంపై ఒక వర్గం మరొకరిని అడ్డుకుంటే, ఆ తర్వాతివారు ప్రతిఫలంగా మాజీని అడ్డుకునే అవకాశం ఉంది.

3) అనుపాత జనాభా ప్రాతిపదికన ప్రాతినిధ్యం ఉంటుంది. మొత్తం సమాజంలో ఒక స్తంభం 30% మందిని కలిగి ఉంటే, వారు పోలీసు దళంలో పౌరసేవలో మరియు సమాజంలోని ఇతర జాతీయ మరియు వేరు విభాగాలలో 30% స్థానాలను ఆక్రమిస్తారు.

4) సెగ్మెంటల్ స్వయంప్రతిపత్తి వ్యక్తిత్వం యొక్క భావాన్ని సృష్టిస్తుంది. అలాగే విభిన్న సాంస్కృతిక ఆధారిత కమ్యూనిటీ చట్టాలను అనుమతిస్తుంది.

**సాంఘిక విధానాలు తరచుగా ఈ లక్షణాలను కలిగి ఉంటాయి.**

- సంకీర్ణ క్యాబినెట్లు, కార్యనిర్వాహక అధికారాన్ని పార్టీల మధ్య పంచుకుంటారు, ఒకదానిలో అన్నీ కేంద్రీకరించబడవు. ఈ క్యాబినెట్లో చాలా వరకు భారీ పరిమాణంలో ఉన్నాయి, అంటే పార్లమెంటరీ మెజారిటీకి అవసరం లేని పార్టీలను కలిగి ఉంటాయి.

- ఎగ్జిక్యూటివ్ మరియు లెజిస్లేటివ్ మధ్య అధికార సమతుల్యత బీ వికేంద్రీకృత మరియు సమాఖ్య ప్రభుత్వం ఇక్కడ (ప్రాంతీయ) మైనారిటీలకు గణనీయమైన స్వాతంత్ర్యం ఉంటుంది.
- ఉభయసభలలో ఒక పార్టీ మెజారిటీ సాధించడం చాలా కష్టంగా ఉన్న ఉభయ సభలు అసంబద్ధం. సాధారణంగా ఒక గది ప్రాంతీయ ప్రయోజనాలను మరియు ఇతర జాతీయ ప్రయోజనాలను సూచిస్తుంది.
- దామాషా ప్రాతినిధ్యం (చిన్న మైనారిటీలు కూడా ప్రాతినిధ్యం పొందేందుకు అనుమతించడం).
- మైనారిటీలకు ప్రాతినిథ్యం వహించే ఆర్గనైజ్డ్ మరియు కార్పోరేటిస్ట్ ఆసక్తి సమూహాలు.
- మైనారిటీల అనుమతి లేకుండా రాజ్యాంగాన్ని మార్చకుండా ప్రభుత్వాన్ని నిరోధించే దృఢమైన రాజ్యాంగం.
- న్యాయసమీక్ష, మైనారిటీలు అన్యాయంగా భావించే చట్టాలకు వ్యతిరేకంగా న్యాయస్థానాలను ఆశ్రయించడానికి వీలు కల్పిస్తుంది.
- ప్రత్యక్ష ప్రజాస్వామ్యం యొక్క అంశాలు, మైనారిటీలు చట్టాలు రూపొందించడానికి లేదా నిరోధించడానికి అనుమతిస్తాయి.

**ప్రభుత్వ రంగంలో దామాషా ఉపాధి**

- ఒక తటస్థ దేశాధినేత, కేవలం ఆచార వ్యవహారాలతో కూడిన చక్రవర్తి లేదా పరోక్షంగా ఎన్నుకోబడిన అధ్యక్షుడు, ఎన్నికైన తర్వాత అతని లేదా ఆమె పార్టీ అనుబంధాన్ని వదులుకునే వ్యక్తి.
- ప్రజాభిప్రాయ సేకరణలు మైనారిటీలు చట్టాన్ని నిరోధించడానికి మాత్రమే ఉపయోగించబడతాయి. దీనర్థం వారు తప్పనిసరిగా పేరుల చొరవ అని మరియు నిర్బంధ ఓటింగ్ లేదని అర్థం.
- క్యాబినెట్‌లోని మంత్రుల మధ్య సమానత్వం, ప్రధానమంత్రి మాత్రమే ప్రాథమిక ఇంటర్ బ్యాంక్, ఇక్కడ నిపుణులు కాదు రాజకీయ నాయకులు.
- ఒక స్వతంత్ర సెంట్రల్ బ్యాంక్, ఇక్కడ నిపుణుల కాదు రాజకీయ నాయకులు ద్రవ్య విధానాలను రూపొందించారు.

**అనుకూల పరిస్థితులు**

లిజ్‌ఫార్ట్ అనేక అనుకూలమైన పరిస్థితులను కూడా గుర్తిస్తాడు, వీటిలో సాంఘీక వాదం విజయవంతమవుతుంది. అతను కాలక్రమేణా ఈ పరిస్థితుల స్పెసిఫికేషన్‌ను కొంతవరకు మార్చాడు. మైకేల్ కెర్ అబ్జెక్ట్ యొక్క అత్యంత ప్రముఖమైన అనుకూల కారకాలను ఇలా సంగ్రహించాడు.

- జాతి సంఘాల సెగ్మెంటల్ ఐసోలేషన్
- బహుళ శక్తి సమతుల్యత
- అన్ని సంఘాలకు సాధారణ బాహ్య బెదిరింపుల ఉనికి
- రాష్ట్రానికి విపరీతమైన విధేయతలు
- ఎలైట్ వసతి సంప్రదాయం

- సామాజిక ఆర్థిక సమానత్వం

- తక్కువ జనాభా పరిమాణం పాలసీ లోడ్‌ను తగ్గిస్తుంది.

సెగ్మెంటల్ పార్టీలతో కూడిన మితమైన బహుళపార్టీ వ్యవస్థ సాంఘికవాదం యొక్క విజయానికి ఈ పరిస్థితులు అనివార్యమైనవి లేదా సరిపోవు అని లిజ్‌ఫార్ట్ నొక్కిచెప్పారు. ఇది రినీస్ వాన్ షెండెలెన్ "పరిస్థితులు ప్రస్తుతం ఉండవచ్చు మరియు లేకపోవచ్చు, అవసరమైనవి మరియు అనవసరమైనవి, స్వల్ప పరిస్థితులో లేదా ఎటువంటి పరిస్థితులు ఉండకపోవచ్చు'' అని నిర్ధారించారు.

జాన్ మెక్‌గారీ మరియు బ్రెండన్ ఓ లియరీ వాదించారు, ప్రజాస్వామ్య సాంఘిక అధికార భాగస్వామ్య స్థాపనకు మూడు షరతులు కీలకం. సంఘర్షణ నియంత్రణలో పాల్గొనడానికి ఉన్నతవర్గాలు ప్రేరేపించబడాలి. ఉన్నత వర్గాలు తప్పనిసరిగా డిఫరెన్షియల్ విభాగాలకు నాయకత్వం వహించాలి. మరియు శక్తియొక్క బహుళ సమతుల్యత ఉండాలి, కానీ ముఖ్యంగా ఉపసంస్కృతులు స్థిరంగా ఉండాలి. మైఖేల్ కెర్, ఉత్తర ఐర్లాండ్ మరియు లెబనాన్‌లో అధికార భాగస్వామ్య ఏర్పాట్లలో బాహ్యనటీనటుల పాత్రపై తన అధ్యయనంలో, మెక్ గారీ మరియు ఓ లియరీ యొక్క జాబితాకు సానుకూల బాహ్య నియంత్రణ ఒత్తిళ్ల ఉనికి, రాష్ట్రం నుండి కాని వాటి వరకు అంతర్గత ప్రముఖులకు వారి అంగీకారం మరియు మద్దతు కోసం తగినంత ప్రోత్సాహకాలు మరియు ఉద్దేశాలను అందించే రాష్ట్ర నటులు.

**ప్రయోజనాలు**

ఒక సాంఘిక స్థితిలో మైనారిటీలతో సహా అన్ని సమూహాలు రాజకీయ మరియు ఆర్థిక దశల్లో ప్రాతినిధ్యం వహిస్తాయి. సంఘర్షణ నిర్వహణకు సమీకృత విధానాల కంటే లోతుగా విభజించబడిన సమాజాలలో ఇది మరింత వాస్తవికమైన ఎంపిక అని సాంఘికవాద మద్దతుదారులు వాదించారు.

**విమర్శలు :-**

సాంఘికవాదం యొక్క ఈ కొత్తవిస్తరణపై అనేక విమర్శలు వచ్చాయి. ఇది ఇప్పటికే ఉన్న విభజనలను సంస్థాగతీకరించడం మరియు లోతుగా చేయడం, మనుగడ కోసం బాహ్య మద్దతుపై తీవంగా ఆధారపడి ఉండటం, మరియు వివాదాలను తాత్కాలికంగా స్తంభింపజేస్తుంది కానీ వాటిని పరిష్కరించడం లేదని విమర్శించబడింది. ఈ ఒప్పందాల బాహ్యనియంత్రణ యొక్క స్పష్టమైన ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకొని, చాలా మంది పండితులు ఈ రాష్ట్ర నిర్మాణ ప్రాజెక్టులను లోతుగా దూకుడుగా వర్ణించారు. దాని జనాభా పట్ల పాలక శ్రేష్టుల యొక్క జవాబుదారీతనం మరియు ఖాతాదారులు రాజకీయాలను పెంపొందించడం అనేది పునరావృతమయ్యే ఆందోళన. ఈ డైనమిక్స్ లోతైన విభజనల పరిష్కారానికి అడ్డంకులుగా సూచించబడ్డాయి. అవి ఉపశమనానికి ఉద్దేశించబడ్డాయి. మరిన్ని విమర్శల ప్రకారం, సంఘటితాలు కొన్ని సమయాల్లో "పెళుసుగా ఉండే స్థితులు'' పరిస్థితులను ప్రోత్సహించాయి. వీటిని రాష్ట్ర నిర్మాణం నిరోధించడానికి ఉద్దేశించబడింది.

## 10.5. నియో ఫంక్షనలిజం.

నియో ఫంక్షనలిజం అనేది 1950వ దశాబ్దం చివరలో మరియు 1960లలో ఒక సైద్ధాంతికతను అందించడానికి ఒక ఉదాహరణగా ఆవిర్భవించింది . యూరోపియన్ ఏకీకరణ కోసం అవసరమైన సంక్లిష్టపు క్రమవివరణను ఈ సిద్ధాంతం పట్టించుకుంది. మరొక అర్థంలో చెప్పాలంటే నియో ఫంక్షనలిజం అనేది ప్రాంతీయ సమైక్యత సిద్ధాంతం. ప్రపంచీకరణను తక్కువ చేసి చూపెడుతూ, దాని స్థానంలో తిరిగి ప్రాంతీయతను (అనగా భూభాగాన్ని) ప్రవేశపెడుతుంది. నియోఫంక్షనలిజం అనేది 1958 లో ఎర్నెస్ట్ బి. హాస్ తన Ph.D లో భాగంగా అభివృద్ధి చేసిన మొదటి యూరోపియన్ ఏకీకరణ (అనుసంధాన)

సిద్ధాంతంగా పరిగణించబడుతుంది. మొదట అమెరికన్ పండితులచే అభివృద్ధి చేయబడిన ఈ సిద్ధాంతం, ప్రారంభ రోజులలో నియో ఫంక్షనలిజం విధాన పరమైన కఠినత్వాన్ని ప్రదర్శించింది. మరియు ఆదర్శమైన ఫెడరలిస్టు ఉద్యమం యొక్క ఆదర్శవాదాన్ని తిరస్కరించింది . సుప్రా జాతీయ నమూనా యొక్క విద్యుక్త రూపాలను కూడా తిరస్కరిస్తుంది. ఆదేవిధంగా రాజ్య వ్యవస్థను చెడుగా భావించలేదు. కాని సమకాలీన యుగంలో బాహ్యజీవితానికి అవసరంగా మరియు అసంబద్ధంగా మారింది.

నియో ఫంక్షనలిజం, అనేది జాతీయ రాజ్యానికి సంబంధించిన ఒక వ్యూహంగా మరియు సిద్ధాంతంగా, అంతేకాక క్రమంగా దానికి సంబంధించిన దృఢత్వాన్ని కోల్పోతు చెప్పబడుతున్న సిద్ధాంతంగా వివరించబడింది. అనుసంధాన లేదా ఏకీకరణ ప్రక్రియలో స్థాపక యూనిట్ల నిర్మాణ రూపాన్ని గురించి తెలిపే నమూనా మాత్రం కాదు. నియోపంక్షనలిస్టులు, క్లాసికల్ పంక్షనలిస్టులతో పాక్షికంగా ఏ వ్యూహం దృష్ట్యా ఏకీభవించారో కానీ దాని నమూనాను మాత్రం కాదు. సమాజంలో శాంతి మరియు పురోగతిని పెంపొందించడానికి క్లాసికల్ ఫంక్షనలిజం సరిపోదని నియో పంక్షనలిస్టులు భావించారు. పంక్షనలిజం గూర్చి ఎక్కువగా ప్రచారాన్ని చేసింది డెవిడ్ మిత్రాని, వేగంగా మారుతున్న సమాజంలో కోసం (1) సంక్షేమ నియమం, (2) ఉమ్మడి పాలన, (3) విధుల పరమైన సంస్థలను సమర్థత కోసం రాజకీయ రహితమైన సాంకేతిక రంగాలలో ప్రతిపాదించాడు.

నియో పంక్షనలిజమ్ మొదటిసారిగా ఎర్నెస్ట్ బి. హెూస్ చేత ప్రతిపాదించబడింది. కాని ఈ సిద్ధాంతం పంక్షనలిజమ్ నమ్మకాన్ని మాత్రం కలిగి లేదు. ఒకరంగం మరొక రంగంతో ఏకీకరణ పొందడానికి సూత్రాల కంటే అభిరుచులు ప్రభావాన్ని చూపుతాయని పేర్కొన్నారు. అలాగే ప్రాంతాలు మరియు రాజ్యాల మధ్య అనుసంధానానికి తక్కువ రాజకీయాలు ఎక్కువ ప్రభావాన్ని చూపే రక్షణ, కరెన్సీ వంటి ఎక్కువ రాజకీయ సున్నితమైన అంశాలు ఏకీకరణకు ఆటంకమని పంక్షనలిస్టులు పేర్కొన్నారు.

**నియో పంక్షనలిజం సైద్ధాంతిక వాదనలు**

నియోపంక్షనలిజం ప్రాంతీయ ఏకీకరణ ప్రక్రియను గూర్చి వివరిస్తుంది, అలాగే మూడు కార్య కారకాలు ఎలా పరస్పరం సంఘర్షణ చెందుతాయి అనే దానిని తెల్పుతుంది.

ఒకటి - దేశాల మధ్య పెరుగుతున్న పరస్పర ఆర్థిక ఆధారపడటం

రెండు - వివాదాలను పరిష్కరించడానికి మరియు అంతర్జాతీయ చట్టపరమైన పాలనలను నిర్మించడానికి సంస్థాగత సామర్థ్యం.

మూడు - జాతీయ స్థాయిలో నియంత్రణ పాలనలను భర్తీచేసే సూపర్ నేషనల్ మార్కెట్ నియమాలు

ప్రారంభ నియోఫంక్షనలిస్ట్ సిద్ధాంతం జాతీయవాదం మరియు జాతిరాజ్యాల యొక్క ప్రాముఖ్యతలో క్షీణతను ఊహించింది. కాని ఈ సిద్ధాంతం క్రమంగా ఎన్నుకోబడిన అధికారులు, ఆసక్తి సమూహాలు మరియు రాజ్యాలలోని చాం. అనేక వాణిజ్య ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రాజకీయ మరియు మార్కెట్ ఏకీకరణ ద్వారా ఉన్నతమైన అత్యున్నత స్థాయిలో ఉత్తమంగా సంతృప్తి చెందుతుందని అంచనా వేసింది. ఎర్నెస్ట్ బి. హెన్రీ మూడు మెకానిజన్లను సిద్ధాంతీకరించాడు, అవి ఏకీకరణను ముందుకు నడిపిస్తాయని భావించాడు అతడు. వాటిని ఈ క్రింది విధంగా పేరొన్నాడు.

1. **సానుకూల స్పిల్ ఓవర్ ప్రభావం** : ఆర్థిక రంగంలో రాజ్యాలమధ్య ఏకీకరణం, అలాగే అది ప్రారంభించిన రంగంలో ఏకీకరణ యొక్క ప్రోత్సాహకాలను పూర్తిగా సంగ్రహించడానికి, తదుపరి రంగాలతో ఏకీకరణకు బలమైన ప్రోత్సాహకాలను సృష్టిస్తుంది.

2. పెరిగిన లావాదేవీల సంఖ్య మరియు చర్చల తీవ్రత పెరుగుతున్న ప్రాంతీయ సమైక్యతతో చేతులు కలిపి పనిచేస్తుంది. ఇది ప్రాంతీయ ప్రభుత్వాల సూచన లేకుండా పనిచేసే సంస్థల సృష్టికి దారి తీస్తుంది.

3. నియోఫంక్షనలిస్ట్ ఆలోచనలో ఒక ముఖ్యమైన సంబంధిత జాతీయ రాజ్యాలలోని బహుత్వ సమాజం అని ముందుగా గుర్తించడం ద్వారా ఆ దేశీయ విదేయతలలో బదిలీ యొక్క యంత్రాంగాన్ని భాగా అర్థం చేసుకోవచ్చు. నియోపంక్షనలిస్టులు ఏకీకరణ ప్రక్రియ వేగం పుంజుకున్నప్పుడు, ఆసక్తి సమూహాలు మరియు సంఘాలు తమ విధేయతలను జాతీయ సంస్థలనుండి అతీతమైన యూరోపియన్ సంస్థల వైపు బదిలీ చేస్తాయని పేర్కొన్నారు.

4. సాంకేతిక స్వయంచాలకత (టెక్నోక్రాటిక్ ఆటోమేసిటి) దీని ప్రకారం ప్రక్రియను పర్యవేక్షించడానికి ఏర్పాటైన అత్యున్నత సంస్థలు మరింత శక్తివంతంగా పనిచేస్తాయని పేర్కొన్నారు. అలాగే సభ్యదేశాలకు మరింత స్వయం ప్రతిపత్తి ఉన్నందున, అవి తదుపరి ఏకీకరణను స్పాన్సర్ చేయడంలో ముందుంటాయని నియోఫంక్షనలిజం వివరించింది.

### 10.5.1 నియో పంక్షనలిజంపై విమర్శలు (లేదా) పరిమితులు

ఆ ప్రాంతీయ సమైక్యత చాలా లోతైన అంతర్దృష్టి కలిగి ఉన్నప్పటికీ, యూరోపియన్ కమ్యూనిటీల వాస్తవికతను పరిగణనలోనికి తీసుకోవడంలో విఫలమైందని నియోపంక్షనలిజం అనుభవం రీత్యా విస్తృతంగా విమర్శించబడింది అనియు ఈ సిద్ధాంతం ప్రగతిశీల రాజకీయ ఏకీకరణను అంచనా వేస్తుంది, అయితే అలాంటి అభివృద్ధి 1970లలో జరగలేదు. 1970వ దశాబ్దం మరియు 1980 ప్రారంభంలో పశ్చిమ ఐరోపాలో ప్రాంతీయ సమైక్యత లేకపోవడం లేదా నెమ్మదిగా సాగడం కూడా విమర్శలకు కారణం అయింది.

1960ల మధ్యలో అప్పటి ఫ్రాన్స్ అధ్యక్షుడు చార్లెస్ డి గాల్ ప్రకటించిన ఖాళీకుర్చీ నేతృత్వంలోని యూరోపియన్ సంస్థలపై ఫ్రెంచ్ బహిష్కరణ విధానం రాజకీయ నాయకుల ప్రవర్తనను ఏకీకరణ ప్రక్రియకు అడ్డంకులుగా గుర్తించడానికి దారితీసింది. నియోపంక్షనలిస్టులు డిగాల్ మనల్ని తప్పుగా నిరూపించారు అనే భావాన్ని కూడా అంగీకరించారు.

## 10.6 నియో రియలిజం (నయా వాస్తవికవాదం / యదార్థవాదం)

**రియలిజం పుట్టుక** : రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో, అంతర్జాతీయ సంబంధాల స్వభావాన్ని మరియు దాని ఆధిపత్యాన్ని వివరించడానికి హాన్స్ జె. మోర్గాంతో వాస్తవికతను / రియలిజాన్ని చాలా చక్కగా ప్రతిపాదించాడు. అంతర్జాతీయ స్థాయిలో కొందరి ఆదేశాలను మరియు గొడవలను నిర్ధారించడానికి, అనువైన వాతావరణాన్ని సృష్టించడానికి విస్తృతమైన అధికారం గల సంస్థ ఏదీ లేదని రియలిజం భావించింది. కానీ స్వీయ ఆసక్తిగల రాజ్య కారకాలు హేతుబద్ధంగా మరొకరి స్వీయ రక్షణ కోసం పరితపించే చర్యలతో అంతఃచర్య జరుపుతుంది. కాని రాజ్యవ్యవస్థను రద్దు చేసే ఏదైనా ప్రణాళిక లేదా సంస్థల ఏర్పాటు వ్యర్థమైన కసరత్తు అవుతుంది. అయినప్పటికీ 1950ల చివరినుండి రియలిజం సిద్ధాంత కారకాలు శాస్త్రీయత పరస్పరం ఆధారపడటం చేత వడపోయబడినాయి. అయినప్పటికీ, 1970వ దశాబ్దం నుండి రియలిజం పునరుజ్జీవనం పొంది నయా రియలిజంగా కొన్ని మార్పులతో నూతనంగా ఏర్పడింది.

### నియోరియలిజం (లేదా) స్ట్రక్చరల్ రియలిజం

నియోరియలిజాన్ని గూర్చి మొదటిసారిగా కెన్నెత్ వాల్ట్జ్ తన థియరీ ఆఫ్ ఇంటర్నేషనల్ పాలిటిక్స్‌లో(1979) వివరించాడు. నయా ఉదారవాదంతో పాటు, అంతర్జాతీయ సంబంధాలలో అత్యంత ప్రభావవంతమైన సమకాలీన సిద్ధాంతలలో నియోరియలిజం మరొకటి. ఈ రెండు దృక్కోణాలు 1960ల నుండి 1990ల వరకు అంతర్జాతీయ సంబంధాల సిద్ధాంతాన్ని ఆధిపత్యం చేశాయి. నియోరియలిజం ఉత్తర అమెరికన్ పొలిటికల్ సైన్స్ డిసిప్లీన్ నుండి ఉద్భవించింది. అంతర్జాతీయ

సంబంధాల సిద్ధాంతంగా నియోరియలిజం అధికార రాజకీయాల చరిత్రను నొక్కి చెబుతుంది అలాగే పోటీ మరియు సంఘర్షణలను శాశ్వత లక్షణాలుగా చూస్తుంది. సహకారం కోసం పరిమిత సామర్ధ్యాన్ని కోరుకుంటుంది. అంతరాతీయ సంస్థ యొక్క అరాచక రాజ్యాలు మరియు వీటి ఉద్దేశాలు మరియు భద్రత గురించి ఖచ్చితంగా చెప్పలేము కాబట్టి నియోరియలిజం వారిని రాజకీయాల్లో పాల్గొనడానికి ప్రేరేపిస్తుంది.

**సిద్ధాంత వివరణ :**

నిర్మాణాత్మక వాస్తవికత అంతర్జాతీయ నిర్మాణం యొక్క స్వభావాన్ని, దాన్ని క్రమబద్ధీకరణ సూత్రాన్ని, వ్యవస్థ యూనిట్లు అయిన రాజ్యాలను మరియు సామర్ధ్యాల పంపిణీ ద్వారా నిర్వచించబడుతుంది. కాలక్రమేణా ఏదైనా అర్థవంతమైన మార్పుతో స్వతంత్ర చరరాశిగా పరిగణించబడుతుంది. అంతర్జాతీయ నిర్మాణం యొక్క అరాచక క్రమ సూత్రం వికేంద్రీకరించబడింది. అంటే అధికార కేంద్రానికి అధికారం లేదు. ఈ వ్యవస్థలో ప్రతి సార్వభౌమరాజ్యం అధికారికంగా సమానంగా ఉంటాయి. ఈ రాజ్యాలు అహంభావం యొక్క తరం ప్రకారం పనిచేస్తాయి అంటే రాజ్యాలు తమ స్వంత ప్రయోజనాలను కోరుకుంటాయి, అలాగే ఇతర రాజ్యాల ప్రయోజనాలకు తమ ఆసక్తి అణిచి వేయవు అని నియోరియలిజం భావిస్తుంది.

రాజ్యాలు అవసరాల సారూప్యంగా పరిగణించబడతాయి. కాని ఆ అవసరాలను సాధించే సామర్థ్యాలలోకాదు. అలాగే సామర్థ్యాల పరంగా రాష్ట్రాల స్థానం తద్వారా స్థానం సామర్ధ్యాల పంపిణీని నిర్ణయిస్తుంది. సామర్థ్యాల నిర్మాణాత్మక పంపిణీ ఇతర రాజ్యాలు చేసే సాపేక్ష లాభాలు మరియు ఇతర రాష్ట్రాలపై ఆధారపడే అవకాశం గురించి భయాల ద్వారా రాజ్యాల మధ్య సహకారాన్ని పరిమితం చేస్తుంది. సాపేక్షా శక్తిని పెంచుకోవాలనే ప్రతి రాజ్యం యొక్క కోరిక మరియు సాపేక్ష సామర్ధ్యాలు ఒకదానికొకటి అడ్డు పడుతాయి, ఫలితంగా శక్తి సమతుల్యత ఏర్పడుతుంది. ఇది అంతర్జాతీయ సంబంధాలను రూపొందిస్తుంది. రాష్ట్రాలు తమ శక్తిని సమతుల్యం చేయడానికి రెండు మార్గాలున్నాయి. ఒకటి అంతర్గత సమతుల్యత రెండవది బాహ్య సమతుల్యత ఆర్థికవృద్ధిని పెంచడం మరియు (లేదా) సైనిక వ్యయాన్ని పెంచడం ద్వారా రాజ్యాలు తమ స్వంత సామర్ధ్యాలను పెంచుకోవడం ద్వారా అంతర్గత సమతుల్యత ఏర్పడుతుంది. అలాగే ఎక్కువ శక్తిని కలిగిఉన్న రాజ్యాలు ఇతరులతో పొత్తులలోనికి ప్రవేశించినప్పుడు బాహ్య సమతుల్యత ఏర్పడుతుంది. నియోరియలిజం రాజ్యాలను "బ్లాక్ బాక్స్"లు చూస్తుంది. ఎందుకంటే అంతర్జాతీయ వ్యవస్థల యొక్క నిర్మాణ యూనిట్లు మరియు దాని లోని బ్లాక్ బాక్సుల ప్రత్యేక లక్షణాలు సాదారణం కాకుండా నొక్కి చెప్పబడినాయి.

అంతర్జాతీయ వ్యవస్థలోని గొప్ప శక్తుల ద్వారా నిర్వచించబడిన సామర్థ్యాల పంపిణీలో మార్పుల ప్రకారం తప్పనిసరిగా మూడు సాధ్యమైన వ్యవస్థలు ఉన్నాయని నియోరియలిస్టులు వాదించారు. యూని పోలార్ వ్యవస్థలో ఒకే ఒక గొప్ప శక్తి ఉంటుంది, బైపోలార్ సిస్టమ్‌లో రెండు గొప్ప శక్తులు ఉంటాయి. అలాగే మల్టిపోలార్ సిస్టమ్‌లో రెండు కంటే ఎక్కువ గొప్ప శక్తులు ఉంటాయి. బహుళ వ్యవస్థ కంటే బైపోలార్ వ్యవస్థ స్థిరంగా ఉంటుందని నియోరియలిస్టులు వాదించారు. ఎందుకంటే గొప్ప శక్తి వలన యుద్ధం మరియు దైహిక మార్పులకు అవకాశం ఎక్కువ అని నియోరియోలిస్టులు భావించారు. పొత్తులను ఏర్పరచడానికి అదనపు గొప్ప శక్తులు లేనందున అంతర్గత బ్యాలెన్సింగ్ ద్వారా మాత్రమే సమతుల్యత ఏర్పడుతుందని వీరి నమ్మకం. బైపోలార్ వ్యవస్థలో బాహ్య సమతుల్యత కంటే, అంతర్గత సమతల్యత మాత్రమే ఉన్నందున తప్పుడు లెక్కలకు అవకాశం ఉంది. తద్వారా గొప్పశక్తి వల్ల యుద్ధానికి అవకాశం తక్కువగా ఉంటంది. ఎందుకంటే అది ఒక సరళీకరణ మరియు సైద్ధాంతిక ఆదర్శం కావడం చేత అలా జరుగుతుందని నియోరియలిస్టుల నమ్మకం.

(ఎమ్యులేషన్) మరియు పోటీ ప్రక్రియలు అనేవి రాజ్యాలు పైన పేర్కొన్న మార్గాలోల ప్రవర్తించడానికి దారితీస్తాయని నియోరియలిస్టులు వాదించారు. ఎమ్ములేషన్ రాజ్యాలు విజయవంతమైన రాజ్యాల ప్రవర్తనలన అవలంభించడానికి దారి

తీస్తుంది. ఉదా. యుద్ధంలో గెలవడం వంటివి. అయితే పోటీరాజ్యాలు తమ భద్రత మరియు మనుగడను సాధ్యమైనంత ఉత్తమమైన మార్గాల ద్వారా అప్రమత్తంగా ఉండి, నిర్ధారించుకోవడానికి దారి తీస్తుంది. అంతర్జాతీయ, వ్యవస్థ యొక్క అరాచక స్వభావం మరియు రాజ్యాలు తమ అవసరాల కోసం ఇతర రాజ్యాలపై లేదా సంస్థలపై ఆధారపడే అసమర్ధత కారణంగా రాజ్యాలు స్వయం సహాయంలో నిమగ్నమై ఉండాలి.

నియోరియలిస్టులకు సామాజిక నిబంధనలు చాలావరకు అసంబద్ధంగా కనిపిస్తాయి. కాని ప్రమాణాలను సంభావ్యంగా మరియు ముఖ్యమైనవిగా భావించే మరికొంతమంది సాంప్రదాయిక వాదులకు ఇది విరుద్ధంగా ఉంటుంది. అంతర్జాతీయ వ్యవస్థలలో స్వతంత్రంగా వ్యవహరించే మరియు రాజ్యాల మధ్య సహకారాన్ని సులభతరం చేసే అంతర్జాతీయ సంస్థల సామర్ధ్యంపై నియో రియలిస్టులు కూడ సందేహిస్తున్నారు.

## 10.7 ఇతర సమకాలీన సిద్ధాంతాలు

యూరోపియన్ ఏకీకరణ ప్రక్రియను వివరించడానికి ప్రధాన సిద్ధాంతాలతో పాటు, మరికొన్ని ఇతర సిద్ధాంతాలు కూడా యురోపియన్ యూనియన్ రూపొందడానికి కావల్సిన సిద్ధాంతపరమైన సమాచారాన్ని మరియు విలువైన సూచనాత్మక సలహాలను అందించాయి. అటువంటి సిద్ధాంతాలను ఈ క్రింది విధంగా పేర్కొనవచ్చు.

**10.7.1 కాన్ఫెడరిజం (సమఖ్య వాదం)** : కాన్ఫెడరలిజం అనేది సూక్ష్మమైన సిద్ధాంతంకాదు. దాని నిర్మాణ క్రమం అనేది అంతర్ ప్రభుత్వవాదం యొక్క రూపాంతరంగా కనిపిస్తుంది. ఈ సిద్ధాంతం ప్రకారం సమాజం మరియు రాజ్యం మధ్య సంబంధం పరిమితమైనది. కాని అది అర్థవంతమైన భాగస్వామ్యం ఏకాభిప్రాయం ద్వారా మాత్రమే జాతీయ స్వయం ప్రతిపత్తిని రక్షించుకుంటూ పాలన జరపాలని కోరుకుంటుంది. వైవిద్యంలో ఐక్యత అనే సూత్రం ద్వారా పాలన జరగాలని కోరుకుంటుంది. కాని అదే సమయంలో ప్రాంతీయ రాజ్యాంగీకరణ మరియు సమాజ నిర్మాణ పక్రియ కోసం పరిమితులకు కాకుండా అవకాశాలకు ప్రాముఖ్యతను ఇవ్వాలంటుంది.

నిర్మాణాత్మకంగా చూసినట్లయితే ఫెడరలిజంతో పోలిస్తే కాన్ఫెడరలిజం భిన్నంగా ఉంటుంది. ఫెడరలిజం రాజ్యంలోని యూనిట్లను నొక్కిచెబితే, కాన్ఫెడరలిజం యూనియన్‌లోని రాష్ట్రాల మధ్య కుదిరిన ఒప్పందానికి ప్రాధాన్యతను ఇస్తుంది. ఫెడరలిజంలో సభ్యరాజ్యాలు స్వచ్ఛందంగా, ఒక బంధంగా కలిసిపోయి భాగస్వామ్య ఒప్పందాలన్ని పాటిస్తూ ముందుకు వెళ్తాయి. రాజ్యం యొక్క గుర్తింపు లక్షణాలను కాపాడుకుంటూనే ఒక ఉమ్మడి రూపాన్ని ప్రదర్శిస్తాయి. ఈ విధమైన నిర్మాణ చట్రంలో కేంద్రప్రభుత్వం స్థాయి సభ్య రాజ్యాల ప్రభుత్వాలకు అధీనంగా ఉంటుంది. అలాగే సభ్య రాజ్యాలు బదలాయించిన అధికారాలను మాత్రమే కేంద్ర స్థాయి ప్రభుత్వం చలాయిస్తుంది. సభ్యరాజ్యాల న్యాయాధికార పరిధిలో కేంద్రస్థాయి ప్రభుత్వం ప్రవేశించదు. అలాగే జోక్యం చేసుకోదు. అయినప్పటికి కాన్ఫెడరలిజం చట్టపరమైన వ్యక్తిత్వాన్ని కలిగి ఉంటూ, "నిజమైన వ్యక్తిత్వాన్ని" పెంపొందించుకోవడానికి కావలసిన స్వంత శక్తిని ప్రదర్శిస్తుంది. అందువలన, సమాఖ్య నిర్మాణ క్రమం అనేది సభ్య యూనిట్లు గుర్తింపు తగ్గిపోకుండా విధులకు, సార్వభౌమాధికారానికి నష్టం వాటిల్లకుండా ప్రతీ సభ్యునికి ప్రాముఖ్యతను ఇస్తూ ప్రత్యేక ప్రాంతీయ నియమావళిని స్థాపిస్తుంది. అలాగే కాన్ఫెడరలిజం పరస్పర ఉమ్మడి ప్రయోజనాల కోసం అవసరమైన అధికార సాధనకు అనుమతిస్తుంది. అంతేకాక గుత్తాధిపత్యం లేదా శక్తి యొక్క ఆధిపత్యాన్ని నిరోధిస్తుంది.

యూరోపియన్ సమాజం కాన్ఫెడరలిజంతో దగ్గరి పోలికను కలిగి ఉన్నట్లు కొందరు భావించారు. రాబర్ట్ స్టాన్‌లీ మరియు హాఫ్‌మాన్‌లు పేర్కొనట్లు యూరోపియన్ సమాజంలోని, కేంద్ర సంస్థలకు కమ్యూనిటి కాన్ఫెడరేషన్ నమూనా యొక్క అధ్యయనాన్ని ఇక్కడ ఆపాదించవచ్చు. వాటి ప్రకారం ఎ) ఎక్కువగా అంతర్ ప్రభుత్వ పరమైన ఏర్పాట్లు బి) వివరణాత్మకమైన నెట్‌వర్క్ నిర్మాణం కంటే ఉమ్మడి నెట్‌వర్క్ పై ఎక్కువ దృష్టిని కేంద్రీకరించాలి (C) జాతీయ వైవిధ్యాన్ని మరియు దాని విశాలత్వాన్ని కాపాడటానికి సంసిద్ధతను స్పష్టం చేయుట.

**12.7.2 ఇంటర్‌డిపెండెన్స్ థియరీ (పరస్పర ఆధారపడే సిద్ధాంతం)**

**ఆవిర్భావం :** ఇంటర్‌డిపెండెన్స్ ఆలోచనల పాఠశాల 1970వ దశాబ్దంలో ఒక ప్రముఖ సిద్ధాంతంగా మారింది. అంతర్జాతీయ సంబంధాలు మరియు అంతర్జాతీయ వ్యవస్థలో సంక్లిష్టంగా మారిన పరస్పర ఆధారపడటం అనేదాన్ని (ఇంటర్ డిపెండెన్స్‌ను) అనే పరిస్థితిని వివరించే సిద్ధాంతంగా చెప్పవచ్చు. ప్రపంచ రాజకీయ వ్యవస్థ అంతర్జాతీయ స్వభావాన్ని వివరించడానికి 1970లలో రాబర్ట్ కియోహాన్ మరియు జోసెఫ్‌నైలు రూపొందించిన భావన యూరోపియన్ సమాజంలో ని జాతీయ ప్రభుత్వాలు నిర్వహించే పాత్ర పెరగడం కూడా ఈ భావనకు తోడ్పడింది. "కాంప్లెక్స్ ఆఫ్ ఇంటర్‌డెపెండెన్స్ అనే పదాన్ని రేమండ్ లెస్లీ బ్యూల్ 1925లో ఆర్థిక వ్యవస్థలు, సంస్కృతులు మరియు జాతుల మధ్య కొత్త క్రమాన్ని వివరించడానికి ఉపయోగించాడు. రాజకీయ వాస్తవికతపై వారు చేసిన విమర్శలలో పరస్పరం సంక్లిష్టంగా ఆధారపడటం గూర్చి విశ్లేషణాత్మక నిర్మాణంతో వారు చర్చించారు. రాబర్ట్ కియో హాన్ మరియు జోసెఫ్‌నైలు వివిధ రాజ్యాల మధ్య ఏర్పడుతున్న పరస్పర సంక్లిష్ట చర్యలు మరియు రాజ్యాలు పరస్పరం ఆధారపడటం మూలంగా అంతర్జాతీయ రాజకీయాలు ఇప్పటికీ ఎలా మారిపోయాయో అనే అంశాలను వారు అన్వేషించారు. యూరప్‌తోపాటు అంతర్జాతీయంగా వివిధ రాజ్యాలు మరియు సమాజాల విద్య వివిధ రకాలైన మరియు సంక్లిష్టమైన బహుళజాతి సంబంధాలు మరియు పరస్పరం ఆధారపడటం పెరిగాయని సిద్ధాంతకర్తలు గుర్తించారు. అయితే సైనిక శక్తి మరియు శక్తి సమతుల్యత తగ్గతూనే ఉంది. కాని అవి చాలా అవసరం. ఇంటర్‌డిపెండెన్స్ భావనలను రూపొందించడంతో, కియోహాన్ మరియు నై రాజకీయాల్లో రాజకీయం పాత్రను మరియు అంతర్జాతీయ కారకాల ప్రతినిధుల మధ్య సంబంధాలను విశ్లేషించడంలో పరస్పర ఆధారపడటం మరియు సాధారణ ఆధారపడటం అనే అంశాలను ప్రత్యేకించి వేరు చేశారు.

విశ్లేషణ నుండి, సంక్లిష్టంగా పరస్పర ఆధారపడటం అనేది మూడు లక్షణాల ద్వారా వర్గీకరించబడుతుంది. అవి :

1. ఇంటర్ స్టేట్, ట్రాన్స్ గవర్నమెంటల్ మరియు ట్రాన్స్ నేషనల్ రిలేషన్స్ లో సమాజాల మధ్య చర్య యొక్క బహుళ మార్గాల ఉపయోగం.

2. మారుతున్న ఎజెండాలు మరియు ప్రాధాన్య సమస్యల మధ్య అనుసంధానంతో సమస్యల క్రమానుగతంగా లేకపోవడం, మరియు

3 . అంతర్జాతీయ సంబంధాలలో సైనికశక్తి మరియు బలవంతపుశక్తిని క్షీణింప చేసే లక్ష్యాన్ని కలిగి ఉండటం.

అందువల్ల, ఒక విధాన సాధనంగా సైనికశక్తి క్షీణించడం, ఆర్థిక మరియు ఇతర పరస్పర ఆధారపడడంలో పెరుగుదల రాష్ట్రాల మధ్య సహకారం యొక్క సంభావ్యతను పెంచుతుందని కియోహాన్ మరియు నై వాదించారు. అంతర్జాతీయ రాజకీయాల్లో రాజకీయ వాస్తవిక సిద్ధాంతానికి ఒక ముఖ్యమైన సవాలుగా మారడానికి 1970లలో సిద్ధాంతకర్తల పని తెరపైకి వచ్చింది. ఇది ఉదారవాదం (అంతర్జాతీయ సంబంధాలు), నయా ఉదారవాదం మరియు ఉదారవాద సంస్థాగతవాదం అని వర్గీకరించబడటం ప్రస్తుత సిద్ధాంతకర్తలకు పునాదిగా మారింది. ఉదారవాదం యొక్క సాంప్రదాయిక విమర్శలు తరుచుగా రాజకీయ వాస్తవికత యొక్క విమర్శలతో పాటు నిర్వచించబడతాయి. వారిద్దరూ రాష్ట్రాల మధ్య సంబంధాల సామాజిక స్వభావాన్ని మరియు అంతర్జాతీయ సమాజంలోని సామాజిక ఫాబ్రిక్‌ను విస్మరిస్తారు.

నయా ఉదారవాద ఆర్థికశాస్త్రం, చర్చలు మరియు అంతర్జాతీయ సంబంధాల సిద్ధాంతాన్ని స్పష్టం చేయాల్సిన అవసరం పెరగడంతో, కియోహాన్ ఇటీవల తనను తాను కేవలం ఒక సంస్థాగత వాదిగా అభివర్ణించుకున్నాడు. ఈ సిద్ధాంతం యొక్క ఉద్దేశ్యం సమకాలీన అంతర్జాతీయ సంబంధాల సిద్ధాంతంలో సామాజిక దృక్కోణాలను అభివృద్ధి చేయడం. ఉదారవాద, నయా ఉదారవాద మరియు ఉదారవాద సంస్థాగత సిద్ధాంతాలు అంతర్జాతీయ రాజకీయాలను ప్రభావితం చేస్తూనే ఉన్నాయి అలాగే అవి రాజకీయ వాస్తవికతతో సన్నిహితంగా ముడిపడి ఉన్నాయి.

## 10.8 సారాంశం

ఈ పాఠ్యాంశంలో మనం యూరోపియన్ యూనియన్ ప్రక్రియకు సంబంధించిన మరియు దాని నేపథ్య సమాచారాన్ని వివరించే సిద్ధాంతాలను గూర్చి చర్చించడం జరిగింది. ఈ సిద్ధాంతాలు వివిధ రకాలైన విజ్ఞాన ప్రతిపత్తులపై లేదా కేంద్రాలపై ఆధారపడి వాఖ్యానించబడినాయి / చెప్పబడినాయి. అందులో కొన్ని సిద్ధాంతాలు యూరోపియన్ యూనియన్ స్వభావాన్ని వ్యవస్థీకృత స్వభావాన్ని సంభావీకరించే ప్రయత్నాన్ని చేశాయి. మిగిలిన సిద్ధాంతాలు యూరోపియన్ యూనియన్ ఏకీకరణ/ అనుసంధాన స్వభావాన్ని గూర్చి సిద్ధాంతీకరించే నేపథ్యానికి సంబంధించినవి. మరికొన్ని సిద్ధాంతాలు యూరోపియన్ యూనియన్ యొక్క ప్రత్యేక అంశాలకు సంబందించిన చర్యలపై దృష్టి పెట్టినాయి, ఈ సిద్దాంతాలలో ముఖ్యమైనవి సమాజవాదం, అంతర్ ప్రభుత్వ వాదం, సాంఘిక వాదం, నిమోరియలిజం, సమైఖ్య వాదం, కాన్ఫెడరలిజం మరియు పరస్పర ఆధారపడటం (ఇంటర్ డిపెండెన్సీ) వంటివి ఉన్నాయి.

## 10.9 మాదిరి పరీక్ష ప్రశ్నలు :

**I. వ్యాసరూప ప్రశ్నలు**

1. అనుసంధాన/ ఏకీకరణ సిద్ధాంతాల ఉపయోగాలు మరియు యూరోపియన్ ప్రాధాన్యతను చర్చించండి.
2. "యూరోపియన్ అనుసంధాన ప్రక్రియ యొక్క సిద్దాంతమే సమస్య'' విమర్శనాత్మకంగా పరిశీలించండి.
3. యూరోపియన్ యూనియన్ యొక్క సిద్ధాంతమే అంతర్ ప్రభుత్వవాదం -- చర్చించండి.
4. యూరోపియన్ ఏకీకరణ సిద్ధాంతమైన నియోపంక్షనలిజాన్ని విమర్శానాత్మకంగా పరిశీలించండి.

**II. సంక్షిప్త సమాధాన పశ్నలు**

1. నియో-రియలిస్టు సిద్ధాంత ప్రక్రియను చర్చించండి.
2. సమైక్యవాదంపై ఒక వ్యాఖ్య వ్రాయుము.
3. పరస్పర ఆధారపడడం గూర్చి ఒక వ్యాసం వ్రాయుము.

## 10.10 సంప్రదింపు మరియు చదవాల్సిన గ్రంథాలు

1. Theorising European Integration (2001) -N chay ssochoon Dimitris
2. The Government and Politics of the European union (2003), Nugent Neill
3. Theories of European Integration (2000) Rosarnod, Ben.

రచయిత
*డా॥ ఆకుల సోమనర్సయ్య*
సహాయ ఆచార్యులు
కాకతీయ ప్రభుత్వ కళాశాల, హన్మకొండ

## పాఠం - 11

# మార్క్సిస్టు దృక్పథం

### పాఠ్య నిర్మాణం క్రమం

11. మార్క్సిస్టు దృక్పథం

11.0 లక్ష్యం

11.1 పరిచయం

11.2 మార్క్సిస్టుల 4 దృక్పథాలు

11.2.1 సమాజాన్ని సంపూర్ణ దృష్టితో అధ్యయనం చేయాలి

11.2.2 చారిత్రక భౌతివాదం మార్క్సిస్టు వాదనకు మూలం

11.2.3 వర్గప్రాతిపదిక మీద మార్క్సిస్టు విశ్లేషణ ఆధారపడి ఉంది

11.2.4 బడుగు వర్గాల విముక్తి కోసం మార్క్సిస్టు తన విశ్లేషణ కొనసాగించారు

11.3 వరల్డ్ సిస్టమ్స్ థియరీ

11.4 గ్రామ్సి సిద్ధాంతాలు

11.5 క్రిటికల్ థియరీ

11.6 నూతన మార్క్సిస్టు వాదము

11.7 సారాంశము

11.8 నమూనా ప్రశ్నలు

11.9 చదవదగిన పుస్తకాలు

### 11.0 లక్ష్యం :

ఈ పాఠం చదివిన తరువాత మార్క్సిస్టు దృక్పథం ఎలా ఆవిర్భవించింది? మరియు కారల్‌మార్క్స్ యొక్క భావాలు ఏ విధంగా ప్రపంచాన్ని ప్రభావితం చేశాయో తెలుసుకోవచ్చు.

### 11.1 మార్క్సిస్టు దృక్పథం

19వ శతాబ్దపు శాస్త్రవేత్త అయిన కార్ల్ మార్క్స్ రచనలు వివిధ సామాజిక శాస్త్రాలను ప్రభావితం చేశాయి/చేస్తున్నాయి. దీనికి కారణం మార్క్స్ రచనలు వివిధ అంశాలని విశ్లేషించాయి. మార్క్స్, అతని సహచరుడైన ఫ్రెడరిక్ ఎంగెల్స్ తమ రచనల ద్వారా ఆర్థిక అంశాలకు ప్రాధాన్యతనిచ్చి విశ్లేషణ చేశారు. అంతేకాక వర్గమనేది సంఘానికి, ప్రపంచానికి కూడా ప్రాతిపదిక అని విశ్వసించారు.

వ్యక్తులందరూ సమానమేనని, పెట్టుబడిదారీ, సామ్రాజ్యవాద ధోరణుల వలన ఏర్పడిన వర్గ సమాజంలో పీడిత ప్రజానీకం

ఎక్కువైంది కాబట్టి సమసమాజం నిర్మించబడాలని, చివరికి వర్గరహిత సమాజము, ఇది ప్రపంచమంతటా వ్యాపించాకే, రాజ్యరహిత ప్రపంచము ఏర్పడితే వ్యక్తి స్వేచ్ఛగా జీవించగలుగుతాడని మార్క్స్ కలలు కన్నాడు. రాజ్యం . పెట్టుబడిదారీ వర్గానికి మద్దత్తుగా నిలబడి, ప్రజలను పీడించడానికి ఉపకరిస్తోంది కాబట్టి, రాజ్యం కూడా అంతరించాలన్నది ఇతని వాదన.

మార్క్స్ తదనంతరం, అతని సిద్ధాంతాలను బాగా ఆకళింపు చేసుకున్న వ్లాదిమిర్ లెనిన్ రష్యాలో బోల్షివిక్ విప్లవానికి, సోషలిస్టు ప్రభుత్వ స్థాపనకు, సోవియట్ యూనియన్ అవతరణకు పునాది అయినాడు. **1917**లో బోల్షివిక్ విప్లవం జరిగిన వెంటనే పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రతీకలైన అమెరికా, జపాన్ వంటి రాజ్యాలు రష్యాపై దాడి చేయటం, విప్లవకారులకి, వారిని వ్యతిరేకిస్తున్న ప్రతి విప్లవకారులకి మధ్య దాదాపు **1920** వరకూ ఘర్షణ చెలరేగటం సంక్షిప్తంగా సోవియట్ చరిత్ర. ఈ విప్లవాలు, ప్రతి విప్లవాల తర్వాత **1924** నాటికి లెనిన్ మరణానంతరం, సోవియట్ యూనియన్ "స్టాలినిస్ రష్యాగా రూపాంతరం చెందుతుంది. లెనిన్ అనుయాయువు అయిన జోసెఫ్ స్టాలిన్ తన నిరంకుశ ధోరణులతోను, విపరీత విధానాలతోను సోవియట్ యూనియన్ను శక్తివంతమైన రాజ్యంగా మలచాడు. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత స్టాలిన్ విధానాల ఫలితంగా తూర్పు ఐరోపా రాజ్యాలన్నీ సోషలిస్టు రాజ్యాలుగా, సోవియట్ సాటిలైట్లుగా మారినాయి. **1949** నాటికి సోషలిస్టు ప్రభుత్వం చైనాలో కూడా అవతరించడంతో ప్రపంచంలో సోషలిస్టు వ్యాప్తి వేగంగా జరుగుతున్నట్లు కనపడసాగింది.

ప్రచ్ఛన్న యుద్ధం యొక్క ఆశయము, లక్ష్యము ఈ సోషలిస్టు వ్యాప్తిని నివారించడం, సోవియట్ల ఆధిపత్యాన్ని త్రోసిపుచ్చడం) మానవ హక్కుల భంగం తరచుగా జరిగిన కారణంగా, ఆర్థిక వ్యవస్థ అనుకున్నంతగా ఆధునీకరించ బడని కారణంగా ఇంకా అనేక ఇతర కారణాలుగా చివరికి సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమైంది. ఈ దుర్ఘటనతో అమెరికన్ ప్రజాస్వామ్యము, పెట్టుబడిదారీ వ్యవస్థ, సోషలిస్టు సామ్యవాద వ్యవస్థ మీద విజయం సాధించిందని ఆఫ్ హిస్టరీ (చరిత్ర ముగిసిందని) తీర్మానించారు.

సోవియట్ యూనియన్ పతనమై ప్రస్తుత కాలానికి **(2007) 17** సంవత్సరాలు ముగిసింది. ఈ కొద్ది సమయంలో స్టాలినిస్టు దురాగతాలతో ముడిపడిన సోషలిస్టు ప్రభుత్వాలు కనుమరుగైనాయి. చైనా, క్యూబా, ఉత్తర కొరియా, . వియత్నాంలలో సోషలిస్టు వ్యవస్థ కొనసాగుతోంది. ప్రపంచీకరణ కారణంగా పెట్టుబడిదారీ వ్యవస్థ, మార్కెట్ వ్యవస్థ, ప్రపంచాన్ని మరింతగా శాసిస్తున్నాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను, దాని ఒడిదుడుకులను విశ్లేషణకు మార్క్సిస్టుల ఆలోచనలు మరింత సహాయం చేస్తాయన్నది నిర్వివాదాంశం. **1987**లో జరిగిన మార్కెట్ల పతనం, దాని దుష్పరిణామాలు, **1990**వ దశకంలో ఆగ్నేయాసియాల్లో, దూర ప్రాచ్యంలోను వచ్చిన ఆర్థిక దుస్థితి, పెట్టుబడుల ఉపసంహరణ దాని వలన పెరిగిన నిరుద్యోగం, అంతరించిపోయిన ప్రజల కొనుగోలు శక్తి మొదలైన సమస్యలు అర్థం చేసుకోవాలంటే మార్క్సిస్టు పదజాలం, భావజాలం కూడా అవసరమని విజ్ఞులు అభిప్రాయపడుతున్నారు. దాదాపు **125** సంవత్సరాల లి క్రితమే మార్క్స్ పెట్టుబడిదారీ వ్యవస్థ కొన్ని పరస్పర విరుద్ధ భావాలతో మనుషులకి తప్పక సమస్యలు సృష్టిస్తుందని, స్వభావ సిద్ధంగా ఆ వ్యవస్థకిది సాధారణమే అని తీర్మానించాడు. క్యాపిటలిస్టు వ్యవస్థ బడుగు వర్గాలను, శ్రామిక వర్గాలను వారి అవసరాలను పట్టించుకోదని, పైపెచ్చు పీడిస్తుందని విశ్లేషించాడు. ఒకపక్క క్యాపిటలిస్టు వ్యవస్థ లక్షణాలను ఎంతో నిశితంగా పరిశీలించగలిగిన మార్క్స్, దాని ప్రగతిని, గతిని విశ్లేషించడంలో పొరబాట్లు చేశాడన్నది మార్క్సిస్టు సిద్ధాంతంపై గల పెద్ద విమర్శ. అతని ఆలోచనల ప్రకారం క్యాపిటలిస్టు వ్యవస్థ కుప్పకూలిపోయి, సోషలిస్టు స్థాపన జరగాలి. అది చరిత్రలో సాధ్యపడినట్లుగా కనపడటం లేదనడానికి **20**వ శతాబ్దపు ప్రపంచ రాజకీయాలు సాక్ష్యం. అయితే మార్క్సిస్టు రచనలు ఈ క్రింది విషయాన్ని స్పష్టం చేశాయి. అవి ఈ రోజుకీ, కాలానికీ వర్తించటం, వాటి విశ్లేషణా శక్తికి, మేధాశక్తికి నిదర్శనం. మార్క్సిస్టులు "ప్రపంచ రాజకీయాలను అర్థం చేసుకోవాలంటూ ప్రపంచ వ్యాప్తంగా గల క్యాపిటలిస్టు వ్యవస్థను అధ్యయనం చేయాలని, యుద్ధాలు, ఒప్పందాలు, అంతర్జాతీయంగా విత్తం యొక్క మార్పిడి, ఋణాలకు సంబంధించిన రాజకీయాలు అర్థం కావాలంటే క్యాపిటలిజం, దాని స్వరూప స్వభావాలు అర్థం కావాలని ప్రతిపాదిస్తారు.'' ఇది ఉదారవాదులు కాని, వాస్తవవాదులు కాని అంతగా ప్రస్తావించని కొత్త విషయం. అంతేకాక, క్యాపిటలిస్టు వ్యవస్త నిరంతరం

సంపదని సృష్టిస్తూ, సృష్టించిన దాన్ని పెంచుకుంటూ వెళ్ళటానికి గల కారణం, బీదలని, శ్రామికులని పీడించి కూడబెట్టిన సొమ్మేనని గూడా వీరి వాదన.

## 11.2 మార్క్సిస్టుల 4 దృక్పథాలు :

మన శాస్త్రాన్ని అధ్యయనం చేయడానికి మార్క్సిస్టులు నాలుగు దృక్పథాలను రూపొందించారు. వాటిని ప్రత్యేకంగా - అర్థం చేసుకునే ముందు, మార్క్సిస్టు వాదం లక్షణాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి :

1. వీరి వాదనలో సమాజము, ప్రపంచము సంపూర్ణ / సమగ్ర దృష్టితో అధ్యయనం' చేయబడాలి కాని, చరిత్ర అర్థశాస్త్రము, రాజనీతి శాస్త్రం ఇత్యాధిగా విభజించి అధ్యయనం చేయడం అసంపూర్ణ విశ్లేషణ అవుతుంది. AP సామాజిక ప్రపంచాన్ని ఏదో ఒక దృష్టి కోణంతోనే చూడటం అసమంజసం. ప్రపంచ రాజకీయాల పట్ల అవగాహన ఏర్పడాలంటే ప్రస్తుతం మనం ఏర్పరచుకున్న వివిధ సామాజిక శాస్త్ర విభాగాలను, వాటి పరిధులకు అతీతంగా, అధ్యయనం చేయాలి. అదీ సమగ్ర దృష్టితో.

2. చారిత్రక భౌతికవాదం మార్క్సిస్టు వాదనలకు మూలాధారం. చరిత్రగతిలో వచ్చే మార్పులన్నీ అర్థవ్యవస్థ యొక్క ప్రగతిని బట్టి, భౌతికవాదం నుంచీ ఏర్పడతాయి. ఆర్థిక ప్రగతి వలన సమాజంలో మార్పు ఏర్పడుతుంది. బడుగు వర్గాలకు కావలసిన అభివృద్ధి ఒనగూడుతుంది. ఉత్పత్తి సాధనాలు సామాజిక, రాజకీయ, మేధాపరమైన -మార్పులు తీసుకురాగలుగుతాయి. రాజ్యంలోని చట్టపరమైన, రాజకీయపరమైన, సాంస్కృతికపరమైన సంస్థలు వాని పద్ధతులు ఆ రాజ్యంలోని శక్తిసామర్థ్యాల పంపకాన్ని బట్టి, అర్థ వ్యవస్థను బట్టి ఏర్పడతాయి.

3. వర్గ ప్రాతిపదిక మీద మార్క్సిస్టు విశ్లేషణ ఆధారపడి ఉంది. చాలా ప్రాచుర్యంలో ఉన్న మార్క్స్ ఉవాచ "ఇప్పటివరకూ జరిగిన చరిత్ర అంతా వర్ణ పోరాటం యొక్క చరిత్రయే", బూర్జువా వర్గాలకు, శ్రామిక వర్గాలకు మధ్య విభేదాలు క్యాపిటలిస్టు వ్యవస్థ లక్షణాలు.

4. బడుగువర్గాల విముక్తి కోసం మార్క్స్ తన విశ్లేషణ కొనసాగించాడు. తన సిద్ధాంత సారాంశం పీడిత ప్రజానికానికి విముక్తి కలిగించడం ఎలా, సమసమాజాన్ని, వర్గ రహిత సమాజాన్ని ప్రైవేటు ఆస్తి లేని సమాజాన్ని స్థాపించడం ఎలా, -సాంఘిక పరివర్తనకు పాటుపడేది ఏ విధంగానని. మార్క్సిస్టు సిద్ధాంతాలు నాలుగు రకాలుగా విభజించబడ్డాయని ఇందాక తెలుసుకున్నాం. అవి ఈ క్రింది విధంగా ఉన్నాయి :

## 11.3 వరల్డ్ సిస్టమ్స్ థియరీ (అంతర్జాతీయ వ్యవస్థా సిద్ధాంతం) :

"లెనిన్, హాబ్సన్ రోసా లగ్జెంబర్గ్, బుఖారిన్ హిల్ఫర్డింగ్ వంటి మేధావులు సామ్రాజ్యవాదాన్ని గురించి చేసిన విమర్శనాత్మక - పరిశీలనలు ఈ సిద్ధాంతానికి ప్రాతిపదికలు. వీరిలో మార్క్సిస్టు సూత్రాలైన చారిత్రక భౌతిక వాదాన్ని, వర్గ విశ్లేషణను లెనిన్ పూర్తిగా అంగీకరించాడు. కాని మార్క్స్ సమకాలీన క్యాపిటలిస్టు వ్యవస్థకు 20వ శతాబ్దపు క్యాపిటలిస్టు వ్యవస్థకు వ్యత్యాసాలున్నవని, రెండవ రక్తపు వ్యవస్థ ఏకస్వామ్య పెట్టుబడిదారీ వ్యవస్థగా పరిగణించాలని అన్నాడు. క్యాపిటలిస్టు వ్యవస్థ ప్రపంచాన్ని అభివృద్ధి చెందిన, ఆధిపత్య ధోరణులు గల ప్రధాన అంతర్భాగంగా దోపిడీకి గురి అవుతున్న - భాగం) తృతీయ ప్రపంచ రాజ్యాలుగాన్ను రెండుగా చీల్చిందని లెనిన్ వాదన. ఆంగ్లంలో దీనిని క్లోర్ - ప్రధాన " పెరిఫరీ అంచు, ప్రాధాన్యత లేని భాగం " అని సంబోధిస్తున్నారు. ఇతని అభిప్రాయాలను దక్షిణ అమెరికా శాస్త్రవేత్తలు మరింతగా చర్చించి డిపెండెన్సీ సిద్ధాంతంగా (పరస్పరాధారిత సిద్ధాంతం) తీర్మానించారు. పీడించే రాజ్యాలు, పీడింపబడే రాజ్యాలు లేదా దోపిడీ చేసే రాజ్యాలు, దోపిడీ చేయబడే రాజ్యాలు ఒకరిపై ఒకరు ఆధారపడితేనే ప్రపంచ వ్యవస్థ కొనసాగుతోంది.

లెనిన్ తరువాత ఈ సిద్ధాంతానికి ప్రాముఖ్యత నిచ్చిన వ్యక్తి ఇమ్మాన్యువల్ వాలర్‌స్టీన్, ఇతను సామ్రాజ్యవాద, ప్రపంచ

వ్యవస్థ అని ఆర్థిక ప్రపంచ వ్యవస్థ అని రెండు వ్యవస్థలుగా చరిత్రని విభజించాడు. ఇంటిలోనూ పెరిఫరీ నుంచీ కోర్కి వనరులు సరఫరా చేయబడతాయని విశ్లేషించాడు. క్యాపిటలిస్టు వ్యవస్థ ప్రపంచమంతా వ్యాపించాక పెట్టుబడిదారుడు లాభాల ఆపేక్షలో శ్రామికుల వేతనాలు తగ్గించి వేస్తాడని, తక్కువ వేతనం శ్రామికుడి కొనుగోలు శక్తిని తగ్గిస్తుంది ఫలితంగా వస్తువుల అమ్మకాలు జరగక, నిలవ ఉండిపోయి క్యాపిటలిస్టుకు నష్టం కలిగిస్తాయి. మాంద్య స్థితి, సంక్షోభం ఏర్పడతాయి. ఈ సంక్షోభం కొత్త, మెరుగైన వ్యవస్థకు నాంది పలుకుతుందని వాలర్ స్టీన్ వాదన. ప్రచ్ఛన్న యుద్ధం ముగియటం కొత్త వ్యవస్థకు నాంది కాబోతుందని, అమెరికా ఇటీవల చేస్తున్న యుద్ధాలు క్షీణ దశకు చేరుకుంటున్న అమెరికా శక్తికి నాంది, నిదర్శనాలని ఇతడి అభిప్రాయం.

వాలర్‌స్టీన్ వాదనలని విమర్శిస్తూ జెనెట్ అబు లుగోడి ప్రస్తుతం రచనలు చేస్తోంది. యూరపు ప్రపంచ వ్యవస్థకు ఒకప్పుడు పెరిఫరీ''అని, మధ్య ప్రాచ్యం ప్రధాన అంతర్భాగంగా ఉండేదని, ప్రపంచానికి యూరప్లే ప్రధాన భాగమని విశ్లేషించడం, ఇతర ప్రాంతాల చరిత్రని విస్మరించడమన్నది లుగోడ్ ప్రధాన వాదన.

## 11.4 గ్రామ్సి సిద్ధాంతాలు :

**1891-1937** మధ్య కాలంలో జీవించి అతి చిన్న వయసులో మరణించిన గ్రామీ కొన్ని ప్రధానమైన ప్రశ్నలను లేవనెత్తాడు. బాగా అభివృద్ధి చెందిన క్యాపిటలిస్టు రాజ్యాలలో మార్క్స్ విప్లవం వచ్చి సోషలిస్టు వ్యవస్థ ఏర్పడుతుందని అన్నాడు. అతడు చెప్పినట్లుగా పశ్చిమ యూరపులో ఎందుకు విప్లవం రాలేదు? మార్క్సిస్టు విశ్లేషణలో లోపమెక్కడుంది? ఒక్క జవాబుగా గ్రామ్ ("ఆధిపత్య సిద్ధాంతాన్ని హెగెమోనిని వాడతాడు. అంతర్జాతీయ వ్యవస్థలో అమెరికాని, దక్షిణ (ఆసియాలో భారతదేశాన్ని హెగెమోన్లుగా ప్రస్తావిస్తున్నారని మీరు గుర్తించాలి.

ఆధిపత్యం (శక్తి) యొక్క వినియోగం ద్వారా కొనసాగుతుంది. కొన్నిసార్లు శక్తి బలవంతంగాను మరికొన్ని సార్లు రాజా అంగీకారంతోను వినియోగించబడుతుంది. గ్రామ్ వాడిన పదాలు కోయేర్షన్, (కన్ సెంట్లు).

బలవంతం లేదా బలప్రయోగం మరియు అంగీకారం లేదా ఆమోదం, ఆధిపత్యం గల రాజ్యాల విలువలు, నైతిక సూత్రాలు, రాజకీయ, సాంస్కృతిక అలవాట్లు పద్ధతులు పెరిఫరీలోని రాజ్యాల, సంఘాల ఆమోదంతో వారిలో వ్యాపిస్తాయి. దీనికి చక్కటి మాధ్యమమే పౌరసమాజం,

సివిల్ సొసైటీ, పైన పేర్కొన్నట్లు దక్షిణ ఆసియాలో భారతదేశం ఆధిపత్య రాజ్యమైతే మన సరిహద్దు రాజ్యాలలో మన విలువలు (రిపబ్లికన్, ప్రజాస్వామ్య, లిఖిత రాజ్యాంగము, స్వేచ్ఛ, లౌకిక వ్యవస్థ) ఎక్కడ అవలంభించబడుతున్నాయి? బంగ్లాదేశ్ యుద్ధ కాలానికి భారత్‌కు ఆధిపత్య ధోరణి ఉండి ఉండవచ్చు. అటు తర్వాత మతఛాందస వాదనలో పరోక్ష యుద్ధాన్ని ప్రేరేపించే సరిహద్దు రాజ్యాలపై భారత్కు ఆధిపత్యం ఎక్కడిది? మార్క్సిస్టులైనా, వాస్తవవాదులైనా అంతా పాశ్చాత్యులే. మనకి విదేశస్తులే. వారి ఆలోచనలని మనం పూర్తిగా అంగీకరించలేము. అంగీకరించకూడదు కూడా.

గ్రామ్ సీ రచనలను, సిద్ధాంతాన్ని, విశ్లేషించి, సమకాలీన ప్రపంచానికి ఆపాదించిన కెనాడియన్ రచయిత రాబర్ట్ కాక్స్ గ్రామ్, మార్క్సిస్టు రచనలను ప్రశ్నించినట్లే కాక్స్ ప్రస్తుతం వరకూ గల దృక్పథాలను, సిద్ధాంతాలను ఈ క్రింది విధంగా ప్రశ్నించి క్రిటికల్ థియరీ - విమర్శనాత్మక సిద్ధాంతానికి పునాది వేశాడు. జ్ఞానం అనేది మార్పుకు లోనవుతుంది. దేశ కాల పరిస్థితులను బట్టి, సందర్భాన్ని బట్టి దాని ఉపయోగిత, నిరుపయోగిత ఏర్పడతాయి. కాబట్టి శాస్త్ర పరిజ్ఞానం - కాని, విజ్ఞానం కాని, సిద్ధాంతాలు కాని ప్రతిపాదించబడినప్పుడు అవి ఎవరు చెప్పారు, ఎందుకు ప్రస్తావించారు, ఏ ప్రయోజనాన్ని ఆశించి వేశారు, ఏ సందర్భంలో ప్రస్తావించారు అన్న ప్రశ్నలు వేయాలంటాడు కాక్స్, వాస్తవవాదాన్ని, నూతన వాస్తవవాదాన్ని ఈ ప్రశ్నల ఆధారంగా విశ్లేషించి, ఇవి ప్రతిపాదించిన వారు అమెరికన్లు, వాటి ఉపయోగం అమెరికన్లదే. వారి చర్యలను సమర్థించేందుకు ఈ వాదనలు, ధోరణులు ప్రారంభించబడ్డాయని కాక్స్ అభిప్రాయం. మార్క్సిస్టుల వలె ఇతను కూడా

సిద్ధాంతాలు చివరికి సంఘాలను, రాజ్యాలను దోపిడీ నుంచి విముక్తికి దోహదం చేయాలని, అందుకు విమర్శనాత్మక సిద్ధాంతం సరైనదని ప్రకటిస్తాడు.

**11.5 విమర్శనాత్మక సిద్ధాంతం :**

నాజీ దురాగతాలకు తాళలేని వామపక్ష జర్మన్ యూదు జాతీయులు 1920లు, 30లలో జర్మనీ విడిచి అమెరికాకి వలసపోయారు. వీరే (ఫ్రాంక్ఫర్ట్ స్కూలుగా ప్రాచుర్యం పొందారు. బ్రూక్స్ హెూర్కి మర్ థియోడర్ అడార్ హైర్‌బర్ట్ మార్కుసె, జురన్ హేబర్ మాన్లు ఇందులో ప్రసిద్ధులు. వీరిలో గ్రామీ చే ప్రభావితులైన కొందరు అర్థ వ్యవస్థను విశ్లేషిస్తే మరికొందరు ''భద్రత ' అన్న భావనకి సైనిక పరమైన నిర్వచనాలను అంతర్జాతీయ పక్కనబెట్టి, మానవ, పర్యావరణ, మానసిక, సామాజిక, భద్రతలను కూడా ప్రస్తావించాలని వాదించసాగారు. అంటే విముక్తి అన్న భావనకు నీరు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చారు.

పర్యావరణాన్ని అభివృద్ధి పేరిట దోపిడీ చేశారని, కాబట్టి ప్రకృతిని కాపాడాలంటే ఉద్యమించాలని, అభివృద్ధి అంటే ఏమిటి, అది ఎవరికి ఉపయోగం, ఎవరికి ప్రయోజనాలను చేకూరుస్తుంది మొదలైన అంశాలను లేవనెత్తారు. యూరపులో గ్రీన్ పార్టీ (పర్యావరణ పరిరక్షణకై పోరాడి, పచ్చదనాన్ని పెంపొందించే పార్టీ) వీరి అభిప్రాయాలను స్వీకరిస్తోంది.

వీరిలో ఆండ్రూ లింకేటర్ కూడా ప్రముఖుడు. సార్వభౌమ రాజ్యాల రాజకీయ సరిహద్దులు అవి పాటించే నైతిక విలువల వలన ఇప్పటికే ప్రపంచానికి హాని జరిగిందని, విముక్తి కలగాలంటే సరిహద్దులను విస్మరించటం, స్వదేశీ, విదేశీ భేదాలను పక్కనపెట్టి, సార్వభౌమాధికారం పెంపొందించిన నష్టాన్ని, సంకుచితత్వాన్ని తొలగించాలని, ఇందుకు యూరోపియన్ లేటర్ యూనియన్ ఒక చక్కని ఉదాహరణ అని, రాజ్య వ్యవస్థ వెస్ట్ఫాలియా యుగాంతానికి చేరిందని లింక్ ప్రచురిస్తున్నాడు.

## 11.6 నూతన మార్క్సిస్టు వాదము

ఇంతకు ముందు చదివిన ఫ్రాంక్ఫర్ట్ స్కూలు రచనలు, రాబర్ట్కక్స్, ఆండ్రూ లింక్లోటర్లు నూతన మార్క్సిస్టులే. వీరి అభిప్రాయంలో (మనం మననం చేసుకునేందుకు సంక్షిప్తంగా) :

(ఎ) దేశకాల పరిస్థితులకు అనుకూలంగా సమాజము రూపొందించబడుతుంది. అంతర్జాతీయ వ్యవస్థ శక్తివంతమైన రాజ్యాలు వాటి ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలకు అనుకూలంగా రూపొందించబడుతోంది.

(బి) సామాజికమైన ప్రతి అంశము (మార్పుకు లోనవదగినదే. అంతర్జాతీయ సంబంధాలు కూడా ఒక స్థాయిలో

సామాజిక సంబంధాలే కనుక, మార్పుకు లోనవదగినవి.

(సి) ప్రపంచ రాజకీయాలు, వ్యవస్థ అన్నీ నిర్మితమైనవి. మానవ ప్రయత్నం ద్వారా రూపొందించబడినవి. కాబట్టి విశ్లేషణ చేసే అంశానికి (రాజ్యానికి విశ్లేషకుడికి రాజకీయ నాయకుడు, రాజనీతి శాస్త్రజ్ఞుడు, నిపుణుడు) తేడా లేదు. క్రిటికల్ థియరీ అధ్యయనం చేసేవారికి విజ్ఞానమంతా పరిశీలకుడి దృష్టికోణం నుంచి రూపొందించబడిందే. పరిశీలకుడి దృష్టి అతని సాంఘిక స్థితిగతుల ప్రభావంతో ఏర్పడినవి. రాబర్ట్ కాక్స్ తదితరుల అభిప్రాయంలో సమాజాన్ని, ప్రపంచాన్ని మెరుగుపరచాలనే ఉపయోగకరమైన విజ్ఞానం. ఉన్న సమస్యల నుంచి విముక్తి కలిగించే విజ్ఞానం అవసరమైనది. వీరు రాజ్యం, రాజ్య వ్యవస్థనే కాక, శక్తిని, ఆధిపత్యాన్ని క్యాపిటలిస్టు రాజ్యలు తృతీయ ప్రపంచ రాజ్యాలపై ఏ విధంగా పెత్తనం చెలాయిస్తున్నవి, వాటి నుంచి విముక్తి లభించే మార్గాలేవి అని శోధిస్తూ, పరిశీలిస్తూ ఉంటారు.

## 11.7 సారాంశం

ఈ వివిధ వాదనలలో మన దేశపు విద్యార్థులకు ప్రస్తుతంలోని ప్రపంచీకరణను అర్థం చేసుకునేందుకు ఉపకరించే

వాదన, వ్యక్తిగత స్థాయిలో నూతన మార్క్సిస్టు వాదన. రాజ్యస్థాయిలో వాస్తవవాదం అని చెప్పవచ్చు. ఎందుకంటే, భారత దేశం ఇప్పుడిప్పుడే శక్తి సముపార్జనకై ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. అయితే అవి ఇతర శక్తివంతమైన రాజ్యాలు, సామ్రాజ్యవాద ధోరణుల పంథాను అనుకరించే ప్రమాదం కనపడుతోంది. బుద్ధుని కాలం నుంచీ గాంధీ యుగం వరకు అహింసను బోధించిన దేశం, దురాక్రమణను నీతిని తప్పి ప్రవర్తించటము చేయగలదా?! ప్రస్తుతం అంతర్గత వ్యవహారాలలో దేశంలోని రాజకీయ పక్షాలు, శిష్టవర్గాలు రూపొందించే విధానాలు అనేక సందర్భాలలో హింసను ప్రోత్సహించేవిగాను, అనాలోచితంగాను కనపడతాయి. ఉదా : జమ్మూ కాశ్మీర్ పట్ల, పంజాబ్ పట్ల పార్టీల, కేంద్ర ప్రభుత్వం యొక్క విధివిధానాలు.

సామాజిక శాస్త్రాలు మనిషి ప్రగతి కోసం, మానవతా ధోరణులు పెరగటం కోసం, మంచి పౌరులని, మంచి సంఘాన్ని, మంచి రాజ్యాన్ని, మంచి ప్రపంచాన్ని సృష్టించటం కోసం అధ్యయనం చేయబడాలి. శాస్త్ర ప్రగతి సమాజాన్ని, ప్రపంచాన్ని అర్థం చేసుకొనేందుకు ఉపయోగపడాలి. పైన చదివిన వివిధ ధోరణులు అందుకు ఎంతో కొంత సహాయపడతాయి.

## 11.8 నమూనా పరీక్షా ప్రశ్నలు

I. **ఈ క్రింది ప్రశ్నలకు 40 పంక్తులలో సమాధానాలు వ్రాయండి**

1. మార్క్సిస్టు ధోరణుల యొక్క ఉపయోగితపై వ్యాఖ్యానించండి.
2. వాస్తవవాద లక్షణాలను వివరించి, దానికి, నూతన వాస్తవవాదానికి గల తేడాలను వివరించండి.
3. ఉదారవాదం, ఆదర్శవాదంపై వ్యాసం వ్రాయండి.
4. భారత విదేశాంగ విధానం ఏ అధ్యయన దృక్పథాలకు దగ్గరగా ఉందో విశ్లేషించండి.

II. **ఈ క్రింది ప్రశ్నలకు 20 పంక్తులలో సమాధానాలు వ్రాయండి**

1. వాస్తవవాదులు
2. క్రిటికల్ థియరీ
3. ఇమ్మాన్యువల్ వాలర్
4. నూతన ఉదారవాదం
5. నూతన మార్క్సిస్టులు.

## 11.10 చదవదగిన పుస్తకాలు


1. John Baylis and Steve Smith - The Globalization of World Politics. An introduction to International Relations. New Delhi: Oxford University Press Indian Edition 2005.
2. Ken Booth - Critical Security Studies and World Politics. Viva Books Pvt. Ltd. (First Indian Edition 2005) New Delhi.
3. Kenneth Waltz - Man, the State and War, New York: Columbia University Press 1959.
4. Robert Jackson & Georg Sorensen - Introduction to International Relations Theories and Approaches. (Revised expanded edition 2003) O.U.P. New Delhi
5. Stephen Walt - International Relations: one world, many theories Foreign Policy 100 : 29-46.



రచయిత

**డా॥ కె.వి.యస్. శ్రీనివాస్**

రాజనీతిశాస్త్ర విభాగం

పాఠం - 12

# శాంతి భద్రతల పరిరక్షణలో ఐక్యరాజ్యసమితి పాత్ర

## (Role of UN in Peace - Keeping)

12.0 లక్ష్యం :-

ఐక్యరాజ్య సమితి 1945వ సంవత్సరములో రెండో ప్రపంచయుద్ధం చివరి దశల్లో ఆవిర్భవించింది. ఇది 20వ శతాబ్దంలో ఆవిర్భవించిన రెండవ బహుళ ప్రయోజన అంతర్జాతీయ సంస్థ. దీని పరిధి, సభ్యత్వం ప్రపంచవ్యాప్తంగా విస్తరించినవి. కాగా, మొదటి సంస్థ 1919లో వెర్సైల్స్ సంధి ద్వారా ఆవిర్భవించిన నానాజాతి సమితి (League of Nation) ఐక్యరాజ్యసమితి శాసనం (Charter) ప్రకారం "రాబోవు తరాలను యుద్ధ ప్రమాదాల నుంచి రక్షించడం, మానవహక్కుల పట్ల నమ్మకాన్ని పెంపొందించటం అంతర్జాతీయ సంధి మొదలగు ప్రక్రియల ద్వారా ప్రకటించబడే కర్తవ్యాలను నిర్వర్తించడానికి, నియమావళిని కాపాడేందుకు కావలసిన వాతావరణాన్ని పరిస్థితిని కల్పించడం, సాంఘిక పురోగతితో కూడిన జీవన ప్రమాణాలను కల్పించడం". వంటివి ఐక్యరాజ్య సమితి యొక్క ముఖ్య లక్ష్యాలు. అయితే ఇది ఆచరణలో కష్టమైన విషయమన్నది సుస్పష్టం.

ఒకవైపు రెండవ ప్రపంచయుద్ధానంతరం ఆఫ్రికా, ఆసియా మధ్య ప్రాచ్య దేశాల స్వాతంత్ర్యం ఐక్యరాజ్యసమితి యొక్క రాజకీయ, ఆర్థిక, సాంఘిక పరిధిని, స్వభావాన్ని పెంచగా మరోవైపు అమెరికా, సోవియట్ రష్యాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం ఐక్యరాజ్యసమితి యొక్క రక్షణ వి ధులను దాదాపు 45 ఏళ్ళు ప్రభావితం చేసింది. (ఈ ప్రభావం సోవియట్ రష్యా విచ్ఛిన్నమయ్యే. వరకు కొనసాగింది). ఈ ప్రచ్ఛన్నయుద్ధం 1990లో ముగియటంతోనే సరికొత్త సవాళ్ళు, సమస్యలు సమితికి ఎదురయ్యాయి.

ఐక్యరాజ్యసమితి ఒక వ్యవస్థగా ఏర్పడిన 50 ఏళ్ళలో శాంతిభద్రత పరిరక్షణ విధులను నిర్వర్తించటంలో కృషిచేసి అందరి దృష్టిని ఆకర్షించింది. నిజానికి ఐక్యరాజ్యసమితి శాసనంలో శాంతి పరిరక్షణకు సంబంధించి ఎటువంటి ప్రస్తావన లేదు.

ఐక్యరాజ్యసమితి శాసనంలోని ఆరవ అధ్యాయం (ఛాప్టర్ 6) అంతర్జాతీయ వివాదాలను చర్చలు, మధ్యవర్తిత్వం, న్యాయస్థాన తీర్పుల ద్వారా పరిష్కరించుకోవాలని సూచిస్తుంది. అయితే అటువంటి చర్చలు విఫలమైనపుడు ఏడవ అధ్యాయం ప్రకారం బలప్రయోగం ద్వారా ఆర్థిక, సైనికపరమైన ఆంక్షలు ద్వారా దురాక్రమణ చేసే దేశాన్ని నిలువరించవచ్చు.

ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణ చర్యల్లో ముఖ్యంగా దురాక్రమణలు నివారించటం, వివాదాలు శాంతియుతంగా పరిష్కరించి అవి యుద్ధాలుగా మారకుండా నిలవరించటం వంటి అంశాలు ఇమిడి ఉన్నాయి. అయితే వీటన్నిటి వెనుక ఒక ప్రత్యేక సిద్ధాంతం అంటూ లేదు. ఇవన్నీ అవసరం నుండి పుట్టినవే. ఆ అవసరం ఒక సమస్యను పరిష్కరించటానికి అవసరమైన ఆచరణ యోగ్యమైన పరిష్కారాన్ని సూచించటం.

శాంతి పరిరక్షణ చర్యలు అనే పదం చాలా కాలం తర్వాత ప్రాచుర్యంలోకి వచ్చింది.

ఐక్యరాజ్యసమితి చేసే పనులు ఆచరణలోకి వచ్చిన తర్వాత, శాంతి పరిరక్షణ అంటే సైనిక ఉద్యోగులచే అంతర్జాతీయ వివాదాలను పరిష్కరించి, శాంతి భద్రతలను కాపాడే చర్యగా నిర్వచించబడింది. అయితే ఈ పరిష్కారం బలప్రయోగం లేకుండా జరుగుతుంది. ఈ శాంతి పరిరక్షణ చర్యలన్నీ స్వచ్ఛందంగా, సహకారంతో చేయబడతాయి. అంటే, శాంతిపరిరక్షణలో సైనికులు పాల్గొన్నప్పటికీ సాయుధ చర్యలేమీ ఉండవు.

శాంతి రక్షణ చర్యలు ముఖ్యంగా యుద్ధ విరమణ, సైనిక బలగాల విరమణ, శత్రుదేశాల మధ్య సంధి కుదర్చడం వంటి అంశాల్లో తీసుకోబడతాయి. అయితే ఈ శాంతి పరిరక్షణ చర్యలు సరళంగా ఉండి వివిధ సందర్భాల్లో వివిధ రకాలుగా ఉపయోగపడేటట్లు ఉంటాయి. ముఖ్యంగా వివాదాల పరిష్కార చివరి దశ వరకు అనేక రకాలుగా ఉంటాయి. శాంతి పరిరక్షణ చర్యలు సంపూర్ణ సైనిక చర్యలుగా ఉండవు. రాజకీయ లేదా పాలనాపరమైన విధుల కొరకు సైనికేతర ఉద్యోగి బృందం ఉంటుంది. ఉదా. కాంగో ఆపరేషన్ (1960) నమీబియా స్వాతంత్ర్యం (1989).

మొదట్లో, సమితి శాసనంలో ప్రస్తావించబడని సైనికబృంద ఉపయోగం విషయంలోని చట్టబద్ధతపై అనేక ప్రశ్నలు ఉదయించాయి. అయితే, ప్రస్తుతం ఈ శాంతి పరిరక్షణ చర్యలన్నింటికీ ఆధారం కేవలం అనుమతే కాదని ఐక్యరాజ్యసమితికి, ముఖ్యంగా భద్రతామండలికి, శాసనం ద్వారా సంక్రమించిన విశిష్ఠ అధికారాలనే ఏకాభిప్రాయం వ్యక్తమవుతుంది.

**విషయసూచిక :**

12.0 లక్ష్యం

12.1 శాంతి పరిరక్షణ చర్యలు – ముఖ్య లక్షణాలు

12.2 శాంతి పరిరక్షణ మరియు శాంతి సాధన

12.3 ఆచరణలో శాంతి పరిరక్షణ

12.4 ప్రచ్ఛన్న యుద్ధ కాలంలోని వివిధ శాంతి పరిరక్షణ చర్యలు

12.4.1 ఐక్యరాజ్య సమితి శాంతి పర్యవేక్షక సంస్థ

12.4.2 ఐక్యరాజ్య సమితి మొదటి అత్యవసర ఫోర్స్

12.4.3 కాంగోలో ఐక్యరాజ్యసమితి ఆపరేషన్

12.4.4 సైప్రస్ లో ఐక్యరాజ్యసమితి, శాంతి పరిరక్షణ ఫోర్స్

12.4.5 ఐక్యరాజ్య సమితి యుద్ధ విరమణ పరిశీలక ఫోర్స్

12.5 ప్రచ్ఛన్న యుద్ధానంతరం తీసుకున్న శాంతి పరిరక్షణ చర్యలు

12.6. శాంతి పరిరక్షణ చర్యలు – సవాళ్ళు

12.7 సారాంశం

12.8 నమూనా ప్రశ్నలు

12.9 చదువదగిన గ్రంథాలు

## 12.1 శాంతి పరిరక్షణ చర్యలు - ముఖ్య లక్షణాలు (Basic Characteristics of Peace Keeping Operations):

శాంతి పరిరక్షణ చర్యల ముఖ్య లక్షణాలు మరియు శాంతి పరిరక్షణకు ఆచరించవలసిన నియమాలు వంటి విషయాల్లో ఏకాభిప్రాయం ఉంది. అవి :

1) మొదటి ముఖ్యలక్షణం శాంతి పరిరక్షణ చర్యలు కేవలం వివాదగ్రస్త రాజ్యాల అనుమతితో మాత్రమే అమలుపరచబడతాయి. ఈ అనుమతి కేవలం చర్యల అమలుకేకాక చర్య తీసుకొనే పద్ధతి విషయంలో కూడా అవసరమే. అంతేకాక శాంతిపరిరక్షణలో పాల్గొనేదేశాల విషయంలో కూడా వివాదగ్రస్త దేశాలను సంప్రదించవలసి ఉంటుంది. అయితే అన్నింటికన్నా ముఖ్యమైనది ఈ శాంతి పరిరక్షణ చర్యలు దేశాల అంతర్గత విషయాల్లో జోక్యం కలుగజేసుకోకుండా ఉండాలి. అంతేకాక ఈ చర్యలు ఏ ఒక్క దేశానికి వ్యతిరేకంగానో అనుకూలంగానో ఉండకూడదు.

2) శాంతి పరిరక్షణ చర్యల్లో నిష్పాక్షికత అనేది మౌలిక లక్షణం. నిష్పాక్షికత అనేది చర్యలను సమర్థవంతంగా అమలుపరచడానికి అవసరం. వివాదగ్రస్త రాజ్యాలు వారి వంతు సహకారాన్ని శాంతి పరిరక్షణ దళాలను స్వేచ్ఛగా అనుమతించడం ద్వారా, వారికి కావలసిన సౌకర్యాలు కల్పించడం ద్వారా అందించాలి. ఇటువంటి సహకారం అన్నిటికన్నా ముఖ్యమైనది.

3) శాంతి పరిరక్షణ దళాలకు బలప్రయోగంచేసే హక్కు లేదు. కేవలం ఆత్మరక్షణకు అదీ చివరి ప్రయత్నంగా మాత్రమే బలప్రయోగం చేయవచ్చు. వివాదగ్రస్త దేశాలలోని ఏ దేశమైనా శాంతి పరిరక్షణ దళాలకు సహకరించటానికి సుముఖంగా లేకపోతే ఆ దేశం శాంతి పరిరక్షణ చర్యలను వ్యతిరేకించవచ్చును.

4) భద్రతా మండలి బాధ్యతలో భాగంగా అంతర్జాతీయ శాంతి భద్రతలను కాపాడే విషయంలో శాంతి పరిరక్షణ చర్యలను మండలి చేపడుతుంది. అంటే, అంతర్జాతీయ సమాజం అనుమతి లేనిదే ఎటువంటి చర్య చేపట్టే అవకాశం లేదు. వివాదగ్రస్త రాజ్యాలు శాంతి పరిరక్షణ చర్యలకు అనుమతించే విధంగా ఒప్పించటం భద్రతమండలి విధుల్లో ముఖ్యమైనది.

5) ఏదైనా ఒక వివాదగ్రస్త దేశం తమ సహకారాన్ని అందించటానికి నిరాకరిస్తే ప్రధాన కార్యదర్శి (సెక్రటరీ జనరల్) జోక్యం చేసుకొని భద్రతామండలి యొక్క నిరవధిక సహాయాన్ని అర్థించవచ్చు. ఈ సమయంలో సరైన వివరణ ఇవ్వనిచో శాంతి పరిరక్షణ చర్యలు వివాదస్పదమవ్వటమే కాక భద్రతామండలి లేదా వివాదగ్రస్త దేశాలు సహకారం / అంగీకారం కోల్పోవచ్చు.

6) సభ్యదేశాలు సైనిక బలగాలను స్వచ్ఛందంగా పనిచేయుటకు లేదా సహకారాన్ని అందించటానికి పంపిస్తాయి. ఈ బలగాలు (సెక్రటరీ జనరల్) ఆజ్ఞలను పాటించటమేగాక భద్రతామండలికి నివేదికను పంపిస్తాయి.

7) సైనిక పర్యవేక్షణ మిషన్ (Military Observer Mission) లో పనిచేసే వారు నిరాయుధులుగా

ఉంటారు. శాంతి పరిరక్షణ దళాలు మాత్రం తేలికపాటి ఆయుధాలు కలిగిఉంటాయి. అయితే వీళ్ళు ఆ ఆయుధాలను కేవలం ఆత్మరక్షణకు వినియోగించటానికే అధికారం ఉంటుంది.

8) సైనిక బలగాలు ఆయుధాలను వినియోగించటంలో ఉన్న అడ్డంకి కేవలం వారి నిష్పాక్షికత ప్రశ్నార్థకం కాకుండా ఉండటానికే. 9) చివరిగా శాంతిపరిరక్షణ చర్యలకు ఆర్థికబలం అవసరం. శాంతి పరిరక్షణ చర్యల్లో అవసరమైన ధనాన్ని చేకూర్చటం అత్యంత వివాదస్పద అత్యల్ప తృప్తికర విషయం. ప్రస్తుతం శాంతి పరిరక్షణ చర్యలకు అవసరమైన ధనాన్ని సభ్యదేశాలు అందించాలి. ఒకవేళ సభ్యదేశాలు కనుక ధనాన్ని అందించకపోతే శాంతి పరిరక్షణకు అవసరమైన బలగాలను పంపించే ప్రభుత్వాలకు / దేశాలకు ప్రధాన కార్యదర్శి ధనాన్ని చెల్లించలేడు. అంటే బలగాలను పంపే దేశాలు ప్రమాదకర పరిస్థితుల్లో సేవనందించే సైనికులను పంపటమేకాక అత్యధికంగా ధన సహాయాన్ని చేయవలసి ఉంటుంది.

## 12.2 శాంతి పరిరక్షణ మరియు శాంతి సాధన (Peace Keeping and Peace Making) :

శాంతి పరిరక్షణ చర్యలు సాధారణంగా వివాదాల పరిష్కారంలో అన్ని చర్యలు లేదా పద్ధతులు శాశ్వత శాంతిని నెలకొల్పడంలో విఫలమయిన తర్వాత మాత్రమే అవసరమవుతాయి. వీటిని శాంతిని సాధించే పద్ధతులని అంటారు. వివాదాల పరిష్కారంలో సాధారణంగా భద్రతా మండలి పరిధిలో బహుపాక్షిక చర్యలు, సభ్యదేశాల మధ్య ద్వైపాక్షిక చర్చలు, ప్రధాన కార్యదర్శి జోక్యం వంటి పద్ధతులు అనుసరించబడతాయి.

అన్ని శాంతి పరిరక్షణ చర్యలు పాక్షికమైనవే. కేవలం శాంతి పరిరక్షణ చర్యలే వివాదాలను పరిష్కరించలేవు. వాటి విధులు ముఖ్యంగా రెండు. అవి

1) దురాక్రమణలను నిలువరించడం ద్వారా శాంతి స్థాపనకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడం.

2) శాంతి స్థాపనలో శాంతి పరిరక్షకులు ప్రతిపాదించిన తాత్కాలిక లేదా శాశ్వత చర్యల అమలును పర్యవేక్షించటం. అయితే రెండు సందర్భాల్లో శాంతి పరిరక్షణ చర్యలు దీనికి అనుగుణంగా లేవు. అని కొరియాలో (1950) పర్షియన్ గల్ఫ్ (1990 – 91) ఈ రెండు సందర్భాల్లోను శాంతి సాధించే మార్గాలన్నీ మూసుకుపోకుండానే, శాంతి పరిరక్షణ చర్యలు మొదలయినవి. ఎటువంటి పరిస్థితులలోనూ, శాంతి సాధనా ప్రయత్నాలు పూర్తవకుండా, శాంతి పరిరక్షణ చర్యలు మొదలుకాకూడదు. ఇది ఆదర్శవంతమైన శాంతి పరిరక్షణ మార్గం. శాంతి పరిరక్షణ చర్యలు రెండు రకాలుగా ఉంటాయి.

**1) పర్యవేక్షణ చర్యలు** : వీటిలో నిరాయుధ అధికారులు పాల్గొంటారు.

**2) శాంతి పరిరక్షణ దళాలు** : వీటిలో తేలికపాటి ఆయుధాలు కలిగిన సైనికులు ఉంటారు.

అయితే ఈ ఏర్పాటు ఎప్పుడూ ఒకలాగ ఉండదు. పర్యవేక్షణ అధికారులు కొన్నిసార్లు లేదా కొన్ని ప్రత్యేక సందర్భాల్లో ఆయుధాలు కలిగి ఉంటారు. అలాగే శాంతి పరిరక్షణ దళాలు లేదా సాయుధ దళాలకు నిరాయుధ పర్యవేక్షకులు సహకరిస్తుంటారు.

ఐక్యరాజ్యసమితి శాంతి పర్యరక్షణ దళాలను "బ్లూ హెల్మెట్స్" అని కూడా పిలుస్తారు. వీరి సేవలు

ప్రపంచ వ్యాప్తమై ఉంటాయి. సాంప్రదాయంగా వస్తున్న విధులతోపాటు ప్రచ్ఛన్న యుద్ధానంతరం శాంతి పరిరక్షణ బలగాల విధులు మరింతగా పెరిగాయి. ఇవి 1990 నుండి ప్రపంచవ్యాప్తంగా నికరాగ్వా, ఎరిట్రియా (Eritrea) కంబోడియా వంటి అనేక దేశాలలో ఎన్నికలను పర్యవేక్షించడం, ఎల్. సాల్వడార్ (El Salvador) అంగోలా (Angola) పశ్చిమ సహారా (Western Sahara) వంటి దేశాలలో శాంతి చర్చలను ప్రోత్సహించటం, సామాలియా (Somalia) దేశంలో కరవు సమయంలో ఆహారాన్ని అందించటం వంటి కార్యక్రమాలను చేపట్టాయి. ఐక్యరాజ్యసమితి శాసనంలో పేర్కొనబడినట్లు సమైక్య భద్రతా చర్యలు తీసుకోవటంలో ఐక్యరాజ్యసమితి పూర్తిగా సఫలం కానప్పటికీ, 1988లో దానికి ప్రదానం చేయబడిన నోబెల్ శాంతి బహుమతి శాంతి పరిరక్షణ దళాలకు గుర్తింపు తెచ్చిపెట్టింది.

## 12.3 ఆచరణలో శాంతి పరిరక్షణ (Peace Keeping in Practice) :

సిద్ధాంతపరంగా శాంతి పరిరక్షణ చర్యలను అధ్యయనం చేసిన తర్వాత వాటి ఆచరణను విశ్లేషించటం అవసరం. ఏ లక్ష్యంతోనైతే ఐక్యరాజ్యసమితి స్థాపించబడిందో ఆ లక్ష్యాలు కొంతవరకు నెరవేరాయని చెప్పవచ్చు. ఐక్యరాజ్యసమితి ఒక ప్రతిష్టాత్మక సంస్థగాను మేధోపరమైన చర్చలు జరిపి శాసనాలను జారీచేసే సంస్థగాను పేరొందినప్పటికీ ఒక నిర్దిష్ట దృక్పధం (Selective Approach) లేనటువంటి సంస్థగా విమర్శింపబడుతోంది. వీటో హక్కు శాశ్వత సభ్యులైన అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, చైనా వంటి దేశాలకు విశేషాధికారాలను ఇస్తోంది. ఈ శాశ్వత దేశాలు తమ దేశ ప్రయోజనాలకు అనుకూలంగా ఉన్న చర్యలను మాత్రమే ఆమోదిస్తున్నాయి. సొమాలియా (Somalia), బోస్నియా (Bosnia), ఆఫ్ఘనిస్తాన్ (Afganistan), రువాండా (Rwanda), యెమెన్ (Yemen) వంటి దేశాలో విఫలమయిన ఐక్యరాజ్యసమితి క్రమంగా తన ఇమేజ్ని కోల్పోతుంది. దానికితోడు ఇరాక్ పట్ల అనుచిత ప్రవర్తన దానికున్న మంచి పేరును క్షీణింపజేస్తోంది.

ఐక్యరాజ్యసమితిలో సైనిక వ్యయాన్ని అన్ని దేశాలు సమానంగా భరించటం లేదు. బ్రిటన్, ఫ్రాన్స్ వంటి దేశాలు మినహా అత్యవసర పరిస్థితుల్లో కూడా అనేక ధనిక, శక్తివంతమైన దేశాలు అతి తక్కువ ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నాయి. బోస్నియా విషయంలో చూస్తే అమెరికాకు చెందిన 650 దళాలను బోస్నియాలోను, అనేకమంది పర్యవేక్షక బృందాలు అంగోలా, పశ్చిమ సహారాలోనూ నియమించగా, జపాన్ 50 దళాలను మొజాంబిక్ దేశంలో జర్మనీ కేవలం అయిదుగురు పోలీసులను పశ్చిమ సహారాలోను కొద్దిమంది సైనిక పర్యవేక్షకులను జార్జియాలోనూ నియమించాయి. మధ్య ప్రాచ్య దేశాలు కూడా పెద్దగా సహకరించలేదు. కువైట్, సౌదీ అరేబియాలు ఆపరేషన్ డెసర్ట్ స్టార్మ్ (Operation Desert Storm, 1991) కు ఆర్థిక సహాయాన్ని అందిస్తామని చెప్పినప్పటికీ ప్రస్తుతం ఆ దేశాల తరఫున ఒక్క సైనికుడు కూడా పనిచేయటంలేదు. దీనికి విరుద్ధంగా కొన్ని పేద దేశాలు తమ వంతు సహాయాన్ని చేశాయి. దక్షిణ ఆసియా ఖండంలోని భారతదేశం, పాకిస్తాన్ మరియు బంగ్లాదేశ్ కలిపి ప్రపంచ వ్యాప్తంగా 20 శాతం (ఐక్యరాజ్యసమితి) బలగాలను కలిగి ఉండగా జాంబియా దేశం, అమెరికా, జర్మనీ, జపాన్ మూడు దేశాలు కలిపి పంపిన బలగాలు కంటే ఎక్కువ దళాలను పంపింది. శాంతి పరిరక్షణ చర్యలు ఎక్కువగా నిధుల

కొరత సమస్యను ఎదుర్కొంటున్నాయి.

## 12.4 ప్రచ్ఛన్న యుద్ధకాలంలోని వివిధ శాంతి పరిరక్షణ చర్యలు ( Various Peace Keepng Operations during the Cold War Period) :

ఐక్యరాజ్యసమితి స్థాపించబడిన నాటి నుండి అనేక శాంతి పరిరక్షణ చర్యలు చేపట్టింది. ఈ చర్యలు ఐక్యరాజ్యసమితి కార్యకలాపాల్లో విశిష్ఠమైనవయినందువల్ల వీటి గురించి అధ్యయనం చేయటం ఎంతో అవసరం.

ఐక్యరాజ్యసమితి 45 ఏళ్ళ కాలంలో వివాదాల పరిష్కారంలో శాంతి పరిరక్షణ చర్యలు చేపట్టని కీలక సందర్భాలు. ఉన్నాయి. బెర్లిన్, క్యూబా, క్షిపణి సమస్యలను పరిష్కరించటంలో ఐక్యరాజ్యసమితి పాత్ర నామమాత్రం కాగా (Peripheral Role) కాగా, అగ్రరాజ్యాల ప్రయోజనాలతో సంబంధం కలిగిన చెకొస్లోవేకియా, హంగరీ, లాటిన్ అమెరికా వివాదాల్లో ఐక్యరాజ్యసమితి అంత చిన్న (Marginal Role) పాత్ర పోషించింది. అలాగే కొన్ని ఆసియా, ఆఫ్రికా దేశాలు వివాద పరిష్కారంలో ఐక్యరాజ్యసమితి పాత్రను పూర్తిగా మినహాయించాయి. ఉదాహరణకు టిబెట్పై చైనా దురాక్రమణ, చైనా–భారతదేశం, చైనా– సోవియట్ సరిహద్దు వివాదాలు, చైనా – భారతదేశ యుద్ధం, కంపూచియాలో వియత్నాం చర్యలు, వియత్నాంకు వ్యతిరేకంగా చైనా తీసుకున్న చర్యలు మొదలైనవి.

అయితే కొన్ని మినహాయింపులున్నప్పటికీ, ఐక్యరాజ్యసమితి శాసనం లక్ష్యాల కనుగుణంగా అంతర్జాతీయ శాంతి భద్రతలపై శాంతి పరిరక్షణ చర్యలు ప్రపంచం మొత్తం వ్యాపించబడ్డాయి.

ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణ ఒక సైనిక చర్యగా 1956లో గాజా స్ట్రిప్, సినయ్ (Sinai) ప్రాంతాలలో స్థాపించబడిన ఐక్యరాజ్యసమితి అత్యవసర బలగం (UN Emergency Force) తో మొదలయింది. దానికి ముందు సమితి యొక్క శాంతి పరిరక్షణ చర్యలు కేవలం పర్యవేక్షక బృందాలు, . కమీషన్ల ఏర్పాటుకే పరిమితమయ్యాయి. ఉదా : 1947లో బాల్కన్లో, 1947లో ఇండోనేషియాలో, 1949లో జమ్మూకాశ్మీర్లో కాల్పుల విరమణ సమయంలో, 1958లో లెబనాన్, 1963–64లో యెమన్, 1965లో డొమెనికన్ రిపబ్లిక్లో.

### 12.4.1 United Nations Truce Supervision Organisation (ఐక్యరాజ్య సమితి శాంతి పర్యవేక్షక సంస్థ ) :

**అరబ్ – ఇజ్రాయిల్ వివాదం 1948 :**

తమ స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్న ఇజ్రాయిల్ను అరబ్ దేశాలు అన్నివైపుల నుండి ముట్టడించాయి. అరబ్బులను జెరుసలేం వైపు పంపిన తరువాత ఇరువర్గాలు కాల్పుల విరమణకు ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ సమయంలో వీటిని పర్యవేక్షించటానికి UNTSO స్థాపించబడింది. ఇది ముఖ్యంగా ఇజ్రాయిల్ మరియు అరబ్ దేశాలైన ఈజిప్ట్, జోర్డాన్, లెబనాన్, సిరియా మధ్య సామరస్యాన్ని పర్యవేక్షించటం ద్వారా పాలస్తీనాలో

మొదటి అరబ్–ఇజ్రాయిల్ వివాదాన్ని పరిష్కరించాయి.

**UN MOGIP – భారత్ పాకిస్థాన్లలో ఐక్యరాజ్యసమితి సైనిక పరిశీలన సమూహము ( United Nations Miltary Observer Group in India and Pakistan (1949):**

భారత, పాకిస్తాన్ దేశాల మధ్య జమ్మూ కాశ్మీర్ వివాదాన్ని పరిష్కరించటానికి, వాటి మధ్య కాల్పుల విరమణకు పర్యవేక్షించటానికి గాను జనవరి 1949లో ఒక ఒప్పందాన్ని ఏర్పాటు చేయటం జరిగింది. అదే UNMOGIP దాదాపు పద్నాలుగు నెలలు కొనసాగిన యుద్ధం చివరకు 1965లో ముగిసింది. ఈ బృందంలో పదిహేను దేశాలకు చెందిన పర్యవేక్షకులు పాల్గొన్నారు. ఈ బృందం ఇప్పటికి కీలకపాత్రని పోషిస్తూఉంది.

**రాజ్యసమితి మొదటి అత్యవసర ఫోర్స్– First United Nations Emergency Force 1956–57):**

సినాయ్ (Sinai) పై జరిగిన దురాక్రమణకు అణచడానికి గాను ఐక్యరాజ్యసమితి ద్వారా నవంబర్ 1956లో UNEF I ఏర్పాటు చేయబడింది. ఇందులో పది దేశాలకు చెందిన ఐక్యరాజ్యసమితి సైనికులు పర్యవేక్షకులుగా ఉండి నవంబర్ 1956 నుండి జూన్ 1957 వరకు ఆరు నెలల పాటు తమ సేవలందించారు.

**12.4.3 కొంగోలో ఐక్యరాజ్య సమితి ఆపరేషన్ ( %ONUC - United Nations Operation in Congo–1959):**

వలసదారుల ఒత్తిడి పెరిగిన తరువాత, 1959లో బెల్జియం కాంగో స్వతంత్ర రాజ్యంగా ప్రకటించబడింది. దీనిద్వారా కాంగో బెల్జియం నుండి విముక్తి పొందింది. అయితే ఈ క్రమంలో దాదాపు 25,000 సాయుధ సైనిక బలగం అఖిల బెల్జియం ఆఫీసర్స్ క్రింద పనిచేయుటకు (శాంతిభద్రతలు కాపాడటానికి) నియమించబడ్డారు. అయితే పదోన్నతులు లేకపోవడంతో సైనికులలో హోదా విషయంలో అసంతృప్తి రగులుకొని అది క్రమంగా తిరుగుబాటుగా రూపుదిద్దుకొంది. ఈ సంఘటన 1960 జూలైలో లియోపోల్విల్లె (Leopold Ville) సైనిక శిబిరం (Garrison) లో మొదలై క్రమంగా ఇతర పట్టణాలకు పాకింది. బెల్జియం పాలకుల పట్ల వ్యతిరేకత మొదలై అత్యవసర సేవల వ్యవస్థ కుప్పకూలిపోయింది.

ఈ పరిస్థితిని అదుపు చేయటానికి బెల్జియం ప్రభుత్వం బలగాలను పంపింది. కాంగో ప్రభుత్వం ఐక్యరాజ్యసమితి సహాయాన్ని ఆర్జించింది. వెనువెంటనే ఇంతకు ముందెన్నడూ పంపనటువంటి పెద్ద సంఖ్యలో దాదాపు 20,000 సైనికులతో %ూచీఖజ% నెలకొల్పబడింది. ఈ బృందం అంతర్గత శాంతిని, సుస్థిర ప్రభుత్వాన్ని నెలకొల్పడంలో సఫలమవడంతో జూన్ 1964లో ఈ బృందం వెనుకకు మళ్ళింది.

**12.4.4 సైప్రస్ లో ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణ ఫోర్స్ (UNFICYP- United Nations Peace - Keeping Force in Cyprus 1964) :**

సిప్రస్ ద్వీపాలను బట్టోమన్ సామ్రాజ్యం బ్రిటన్కు 1878లో అప్పగించిన తర్వాత అవి బ్రిటన్

అధీనంలోనే ఉన్నాయి. అయితే రెండవ ప్రపంచ యుద్ధానంతరం వచ్చిన మార్పుల కారణంగా గ్రీకు ప్రజలు బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం (గొరిల్లాయుద్ధం) జరిపి 1959 నాటికి స్వాతంత్ర్యం పొందారు. టర్కీ మైనారిటీ వర్గానికి గ్రీకు ప్రజలకు మధ్య 1963లో తీవ్ర పోరాటం జరిగి అది క్రమంగా టర్కీ, గ్రీస్ మధ్య పూర్తిస్థాయి యుద్ధంగా మారింది. ఈ సమస్యను పరిష్కరించటానికి 1967లో UNFICYP ఏర్పాటు చేయబడింది. దీని ఫలితంగా 1974 వరకు కాల్పుల విరమణ ప్రకటించబడింది.

అదే సమయంలో గ్రీక్ సైనికాధికారుల ప్రభుత్వాన్ని కూలదోయటం టర్కీ దళాలు దాదాపు సగం సిప్రస్ ద్వీపాన్ని ఆక్రమించుకోవటంతో సిఫ్రస్ ద్వీపం రెండు భాగాలుగా విడిపోయింది. ఇక్కడ ఐక్యరాజ్యసమితి బలగాలు ఇప్పటికీ పనిచేస్తున్నాయి.

**12.4.5 ఐక్యరాజ్యసమితి యుద్ధ విరమణ పరిశీలక ఫోర్స్ ( UNDOF : United Nations Disengage ment Observer Force 1974) :**

సిరియా ఇజ్రాయిల్ మధ్య 1973లో జరుగుతున్న యెమ్ కిప్పూర్ (Yomkippur) యుద్ధాన్ని ఆపటానికి మే 31 1974న ఒక కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. దీనిని పర్యవేక్షించటానికి UNDOF ని గోలాన్ హైట్స్ ప్రాంతానికి (Golan Heights Area) కి తరలించారు. UNDOF కార్యక్రమాలు నేటికీ కొనసాగుతున్నవి.

**లెబనాన్ లో ఐక్యరాజ్యసమితి యొక్క మధ్యంతర సైన్యం ( United Nations Interim Force in Leba- non 1978 (UNIFIL) :**

Tel Aviv పట్టణానికి దగ్గర 1978లో పాలస్తీనా విమోచన సంస్థ (Palestine Liberation Organisation, PLO) జరిపిన కమాండో దాడిలో అనేకమంది ఇజ్రాయిల్ పౌరులు మరణించారు. ఈ దాడిని తిప్పికొట్టటానికి ఇజ్రాయిల్ దక్షిణ లెబనాన్ను ఆక్రమించుకొంది. ఈ సమయంలో ఇజ్రాయిల్ సేనలు లెబనాన్ నుండి ఉపసంహరించుకోవటాన్ని పర్యవేక్షించటానికి ఏప్రిల్, జూన్ 1978 మధ్య UNIFIL ఏర్పాటు చేయటం జరిగింది. అయితే తీవ్రవాదులు మళ్ళీ దాడి చేయటంతో ఏప్రిల్ 1982లో ఇజ్రాయిల్ తిరిగి లెబనాన్ను ఆక్రమించుకొంది. UNIFIL ఉద్యోగులు ఆపటానికి తీవ్ర ప్రయత్నం చేసినప్పటికీ ఇజ్రాయిల్ సేనను పాలస్తీనా విమోచన సంస్థ (PLO) మద్దతుదారులను రాజధాని పట్టణమైన (Beirut) వరకు తరిమి కొట్టాయి. ఐక్యరాజ్యసమితి సంప్రదింపులు, ఒత్తిడి ఫలితంగా తిరిగి ఇజ్రాయిల్ తన సేనలను ఉపసంహరించుకొంది.

**UNITAG (United Nations Transition Assistance Group 1989-90) :**

నైరుతీ ఆఫ్రికాను 1890లో జర్మనీ స్వాధీనపరచుకొన్నప్పుడు నానాజాతి సమితి జోక్యం చేసుకొని ఆ ప్రాంతాన్ని తిరిగి 1920లో దక్షిణ ఆఫ్రికాకు అప్పగించింది. అలాగే అమెరికా జోక్యంతో దక్షిణ ఆఫ్రికా, క్యూబా మరియు అంగోలా దేశాల మధ్య శాంతి నెలకొనటంతో నమీబియాకు 1988లో స్వాతంత్ర్యం లభించింది. అంతకు ముందు ఈ దేశం దక్షిణ ఆఫ్రికా స్వాధీనంలో ఉండేది. UNITAG నమీబియా నుండి

క్యూబా సేనల ఉపసంహరణకు పర్యవేక్షించటమేకాక ఆ దేశంలో స్వేచ్ఛాయుత ఎన్నికలు జరిగేలా చూడటానికై ఐక్యరాజ్యసమితి ద్వారా ఏర్పాటు చేయబడింది.

**UN AVEMI, UN AVEM - 11, UN AVEM III, - United Nations Angola Verification Mission 1989 :**

అంగోలాలో ఐక్యరాజ్య సమితి ద్వారా 90 రోజులపాటు సేవలందించడానికి గాను మూడు ఐక్యరాజ్యసమితి మిషన్ (Mission) లు ఏర్పాటు చేయటం జరిగింది. UN AVEM - 1:

ఈ బృందం జనవరి 1989 నుండి మే 1991 వరకు అంగోలాలో క్యూబాసేనల ఉపసంహరణను గమనించాయి. అంగోలా అంతర్యుద్ధ సమయంలో ఈ సేనలు సోవియట్ రాజకీయ పార్టీకి మద్దతు పలికాయి.

**UN AVEM - II** :

ఈ బృందం జూన్ 1991 నుండి ఫిబ్రవరి 1995 మధ్య కాలంలో వివిధ రాజకీయ వర్గాల మధ్య కాల్పుల విరమణను, పర్యవేక్షించటానికి మరియు స్వేచ్ఛాయుత ఎన్నికలు జరిగేలా చూడటానికి ఏర్పాటు చేయబడింది.

**UN AVEM - III :**

ఈ బృందం ఫిబ్రవరి 1995లో ఏర్పాటు చేయబడింది. ఈ బృందం అక్కడ పనిచేస్తున్న ఐక్యరాజ్యసమితి దళాల పనిని విస్తరించటానికి, శాంతిని నెలకొల్పటంలో అంగోలా ప్రభుత్వానికి సహకరించటానికి నియమింపబడింది.

**UNIIMOG : ఇరాన్ ఇరాక్లలో ఐక్యరాజ్యసమితి పరిశీలనా బృందం - United Nations Iran - Iraq - Military Observer Group 1988-91) :**

ఇరాన్, ఇరాక్ మధ్య 1980లో రగులుతున్న వివాదం చివరికి 1988లో ఐక్యరాజ్యసమితి జోక్యంతో ముగియటంతో ఆ కాల్పుల విరమణ జరగటంతోపాటు శాంతి చర్చలు మొదలయ్యాయి. *%ఖచీ×మీా+%* ఆగస్టు 1988లో ఏర్పడి ఫిబ్రవరి దేశాలలో 1991లో ఐక్యరాజ్యసమితి లక్ష్యాలు నెరవేరకముందే తన కార్యకలాపాలు ముగించింది. అప్పటినుండి గల్ఫ్ యుద్ధ కాలం వరకు చిన్న చిన్న పోరాటాలు జరిగాయి.

## 12.5 ప్రచ్ఛన్న యుద్ధానంతరం తీసుకున్న శాంతి పరిరక్షణ చర్యలు (Peace Keeping measures After Cold War):

ప్రచ్ఛన్న యుద్ధానంతరం అంతర్జాతీయ శాంతిభద్రతలు నెలకొల్పడంలో ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణ చర్యలు ముమ్మరంగా పెరిగాయి. 1988లో ఐదు శాంతి పరిరక్షణ దళాలు ఏర్పాటు కాగా 1992లో నాటికి ఆ సంఖ్య 11కు పెరిగింది. 1995 నాటికి 16కు పెరిగింది. ఇదే సమయంలో అందులో పనిచేసే సైనికుల సంఖ్య 9, 570 నుండి 62,000కు పెరగగా, సివిల్ పోలీసు పర్యవేక్షకుల సంఖ్య 25 నుండి 1,169 కు పెరిగింది. ఈ దళాలను పంపే దేశాల సంఖ్య 26 నుండి 74కు పెరిగింది. ఐక్యరాజ్యసమితి

శాంతి పరిరక్షణకై జారీచేసే వార్షిక బడ్జెట్ 230 మిలియన్ డాలర్ల నుండి 3.6 బిలియన్ డాలర్లకు పెరిగింది.

అయితే ఐక్యరాజ్యసమితి సంఖ్యాపరంగా కన్నా నాణ్యతపరంగా ఎంతో ప్రగతి సాధించిందని చెప్పవచ్చు. ప్రస్తుత కాలంలో వివిధ దేశాల మధ్య, దేశంలో వివిధ ప్రాంతాల మధ్య పెరిగే వివాదాలు పరిష్కరించబడ్డాయి. ఇటువంటి ఘర్షణ సమయాల్లో జాతీయ భద్రతాదళాలు కాక పారామిలటరీ దళాలు రంగప్రవేశం చేస్తాయి. దీనివల్ల అనేకమంది సామాన్య పౌరులు నష్టపోతున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వాలు కుప్పకూలిపోవటం, వివిధ ప్రభుత్వాంగాల కార్యకలాపాల్లో ప్రతిష్ఠంబన ఏర్పడటం జరుగుతుంది. అందువల్ల మానవతా దృక్పథం దృష్ట్యా అంతర్జాతీయ సమాజం జోక్యం అవసరమవుతుంది. ఈ పరిస్థితే ఐక్యరాజ్యసమితిపై ఒత్తిడి పెరగటానికి కారణమవుతుంది. ఐక్యరాజ్యసమితి శాంతిస్థాపనలో అనేక చర్యలు తీసుకోవటం తప్పనిసరి అవుతుంది. అటువంటి చర్యల్లో ముఖ్యమైనవి సైనిక బలగాల ఉపసంహరణ, జాతీయ అనుసంధానాన్ని (National Reconciliation) ప్రోత్సహించటం, సమర్థవంతమైన ప్రభుత్వాలను ఏర్పరచటం, ఎన్నికల నిర్వహణ మరియు పర్యవేక్షణ మొదలగునవి. ఈ చర్యలు లేదా కార్యకలాపాలు ఖరీదైనవే కాక సంక్లిష్టంగాను, అపాయకరంగాను ఉంటాయి.

**ఐక్యరాజ్య సమితి ఇరాక్– కువాయిట్ పరిశీలన బృందం (UNIKOM - United Nations Iraq - Kuwait Observation Mission 1990):**

1990 ఆగస్టు 2న ఇరాక్ కువైట్ పై దండయాత్రచేసి కొద్దిరోజుల్లో దాన్ని పూర్తిగా ఆక్రమించుకొంది. ఐక్యరాజ్యసమితి భద్రతామండలి ఈ ఆక్రమణను ఖండించింది. ఇరాక్ తన దళాలను జనవరి 15, 1991 లోపు ఉపసంహరించుకోవాలని సూచించింది. అయితే ఈ హెచ్చరిక గడువుతేదీ దాటటం, సద్దాం హుస్సేన్ నుండి ఎటువంటి స్పందన రాకపోవడంతో సంకీర్ణ దళాలు వంద గంటలు యుద్ధానంతరం ఇరాకీ దళాలపై ఆధిపత్యాన్ని పొందాయి. ఈ పరిమాణం తర్వాత ఏర్పడిన కాల్పుల శ్రీవిరమణకు పర్యవేక్షించటానికి గాను *%ఖచీ×ఖూవీ%* ఏర్పాటు చేయడం జరిగింది.

**సోమాలియాలో ఐక్యరాజ్యసమితి కార్యకలాపాలు UNOSOM - I, UNOSIM - II, United Nations Op- Peration in Somalia from April 1992 to April 1993 and May 1993 to March 1995) :**

1991లో జనరల్ మొహమ్మద్ సయ్యద్ బరె 21 ఏళ్ళ పాలన అంతమవటంతో వివిధ జాతుల మధ్య ప్రచ్ఛన్నయుద్ధం మొదలై సోమాలియా దేశాన్ని కుదిపివేసింది. తరువాతి సంవత్సరానికల్లా దాదాపు 30,000 మంది మరణించటమేకాక 4 1/2 మిలియన్ల ప్రజల కరువు కోరల్లో చిక్కుకున్నారు. ఈ పరిస్థితుల్లో 1992లో సామాలియా దేశంలో పాక్షిక కాల్పుల విరమణను పర్యవేక్షించడానికి మరియు ప్రజల ఆహార పదార్థాలు ఇతర అత్యవసర సరఫరాను, సహాయాన్ని అందించే ఐక్యరాజ్యసమితి దళాలకు ఎటువంటి ఆటంకాలు కలుగకుండా చూడటానికి గాను మొదటి మిషన్ అయిన UNISOMI ను ఏర్పరిచారు. ఆహార సరఫరాను ఆటంకపరిచే సాయుధ ముఠాలను నిరోధించటానికి గాను యూనిఫైడ్ టాస్క్ ఫోర్స్ (UNITAF)

ను అత్యధిక అమెరికా దళాలతో ఏర్పరచటం జరిగింది. ఈ మిషన్ ఏప్రిల్ 1993లో అధికారికంగా ముగిసింది. రెండవ ఐక్యరాజ్యసమితి మిషన్ మొదలైంది.

రెండవ మిషన్ అనేక లక్ష్యాలతో మొదలైంది. వీటిలో ముఖ్యమైనవి UNITAF చర్యలను విస్తరించటం, మానవతా సాయాన్ని అందించేందుకు అవసరమైన వాతావరణాన్ని కల్పించటం, సోమాలియాలో శాంతి భద్రతలను తిరిగి నెలకొల్పటం మరియు తమ దేశ ఆర్థికరంగాన్ని అంతర్గతశక్తిని (Infrastructure) పునర్నిర్మించుకోవటంలో మరియు పునర్వ్యవస్థీకరించుకోవటంలో సోమాలియా ప్రజలకు సహకరించటం. అయితే ఈ ఐక్యరాజ్యసమితి మిషన్లు రెండూ విఫలమాయ్యాయి. మార్చి 1995లో ఐక్యరాజ్యసమితి దళాల ఉపసంహరణ నాటికి ఆ దేశాలలో ప్రజాస్వామిక ప్రభుత్వం ఏర్పడలేదు. సాయుధ వేర్పాటు వాదులు నేటికీ అనేక ప్రాంతాలలో పాలన కొనసాగిస్తున్నారు.

**బోస్నియా – హెర్జిగోవినాలలో ఐక్యరాజ్యసమితి మిషన్ – అంతర్జాతీయ పోలీస్ ఫోర్స్ (UNMIBH - United Nations Mission in Bosnia and Herzegovina/ International Police Task Force 1995):**

ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ పోలీస్ టాస్క్ పోర్స్ (International Police Task Force. IPTF) గా 1995లో క్రొయేషియా, బోస్నియా, హెర్జిగోవినా మరియు యుగోస్లేవియా గణతంత్ర సమాఖ్య (Federal Republic of Yugoslavia) దేశాల మధ్య కుదిరిన ఒప్పందం అనుగుణంగా ఏర్పడింది. అదే కాలక్రమంలో యునైటెట్ నేషన్స్ మిషన్ ఇన్ బోస్నియా అండ్ హెర్జిగోవినా (UNMIBH) గా రూపాంతరం చెందింది. ఈ దళం యొక్క ప్రధాన లక్ష్యాలు 1) స్థానిక పోలీస్ మరియు న్యాయవ్యవస్థల పునర్నిర్మాణంలో సహకరించటం, 2) మానవ హక్కుల ఉల్లంఘన సంఘటనల్లో విచారణ జరిపి నిందితులను పూర్వ యుగోస్లేవియాకు అప్పగించటం, 3) మానవతా సాయం పర్యవేక్షించి బాధితులకు పునర్నిర్వాసం కల్పించటం, 4) దేశ అంతర్గత శక్తిని (Infrastructure) పునర్నిర్మాణంలో సహాయమందించటం, 5) ఎన్నికలకు ఏర్పాట్లు చేయటం, జూన్ 21, 2000 నుండి గడువు పొడిగించడం జరిగింది.

**మధ్య ఆఫ్రికా రిపబ్లిక్లో ఐక్యరాజ్యసమితి పరిశీలనా బృందం (MINURCA - United Nations Verifica- tion Mission in the Central African Republic 1996):**

మధ్య ఆఫ్రికాలో సైనిక బలగాల తిరుగుబాటు, జీతభత్యాలు చెల్లించకపోవటంవల్ల పెరిగిన ఉద్రిక్తతల వల్ల 1996లో ఆ దేశం క్లిష్ట పరిస్థితుల నెదుర్కొంది. ఈ సమస్యను పరిష్కరించటానికిగాను అంతర్ ఆఫ్రికా దళాన్ని (Inter African Force) ఏర్పాటు చేయటానికి జనవరి 25, 1997న బాంగయ్ (Bangui) లో ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఈ దళం బృందం శాంతిభద్రతలను కాపాడటంలోనూ, నెలకొల్పడంలోనూ నిమగ్నమై ఉంటుంది.

అయితే ఏప్రిల్ 1998లో ఫ్రాన్స్ తన దళాలను ఉపసంహరించుకోవటంతో ఐక్యరాజ్యసమితి MINURCA ను రంగంలోకి దింపింది. నిజానికి MISAB దళం తమ కార్యకలాపాలను కొనసాగించటానికే మొగ్గుచూపింది. అయితే ఫ్రాన్స్ తన దళాలను ఉపసంహరించుకోవటానికే నిర్ణయించుకుంది. అయినప్పటికీ

MINURCA దేశ ఆర్థిక స్థితిని మెరుగుపరచటంలో, కొత్త అధ్యకుని, ఎన్నికలు నిర్వహించటంలో, సంస్కరణలను చేపట్టటానికి అవసరమైన రక్షణను, సుస్థిరతను సాధించటంలో విజయం సాధించింది. ఈ మిషన్ (MINURCA) ఫిబ్రవరి 15, 2000న ముగిసింది.

**కొసావోలో ఐక్యరాజ్యసమితి మధ్యంతర పాలన (UNMIK - United Nations Interim Administration in Kosova, 1999):**

యుద్ధంచే నష్టపోయిన ఈ ప్రాంతంలో ప్రజలు స్థానిక ప్రభుత్వాలను ఏర్పరచుకోవడానికి అవసరమైన ప్రభుత్వాన్ని ఏర్పరచటానికై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి జూన్ 1999లో %ఖచీవీ×ఖ% ను నెలకొల్పింది. ఈ %ఖచీవీ×ఖ% ముఖ్య లక్ష్యాలు. ప్రజా ప్రభుత్వాన్ని నెలకొల్పటం, యుద్ధసహాయక చర్యలను సమన్వయపరచటం, దేశ పునర్నిర్మాణంలో సహకారం అందించటం, శాంతి భద్రతల పరిరక్షణ, యుద్ధసమయంలో దేశం వదలి వెళ్ళిన ప్రజలను తిరిగి కొసావో రప్పించటం, మానవ హక్కులను

## 12.6 శాంతి పరిరక్షణ చర్యలు - సవాళ్ళు (Challenges of Peace Keeping Operations):

ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న వివాదాల పరిష్కారంలో ఐక్యరాజ్యసమితి జోక్యం అవసరమవటం, కార్యకలాపాలు సంఖ్యాపరంగా పెరగటం, అనేక సందర్భాల్లో సంక్లిష్టమైన అపాయకరమైన పరిస్థితుల్లో పనిచేయాల్సి రావటం వంటి అనేక అంశాలు అనేక వ్యవస్థాపరమైన సమస్యలను సృష్టించాయి. మొదటగా, ఐక్యరాజ్యసమితి ఇంత విస్తృత చర్యలు చేపట్టే విధంగా స్థాపించబడలేదు. దాని ఫలితంగా సంపూర్ణ పునర్ వ్యవస్థీకరణ అవసరమైంది. ఈ పునర్ వ్యవస్థీకరణ పద్ధతులు, ఉద్యోగి బృందం వంటి అన్ని విషయాల్లో అవసరమైంది.

ఇక రెండవ సమస్య అనేక దేశాల నుండి ఎదురవుతున్న వ్యతిరేకత. ఏమాత్రం విజయం సాధించని అంశాల్లో లేదా పరిస్థితులలో పనిచేయటానికి తమ దళాలను పంపటానికి అనేక దేశాలు నిరాకరిస్తున్నాయి. ఈ వ్యతిరేకత వల్ల అత్యవసర పరిస్థితులలో అవసరమైన బలగాలు లేకపోవటం లేదా దళాలు రావటంలో జాప్యం జరుగుతోంది. (ఉదా: రువాండా).

వివాదగ్రస్త దేశాల మధ్య ఒప్పందం కుదర్చటం, లక్ష్యాలు స్పష్టంగా తయారుచేయటం, లక్ష్యాల సాధనకు నిర్ధిష్టమైన సమయాన్ని నిర్ణయించటం వంటి చర్యల ద్వారా దళాలను పంపే దేశాలకు నమ్మకం కలిగించటం ద్వారా ఈ సమస్యను అధిగమించవచ్చు. పై సమస్యలతో పాటు దళాల ఉపసంహరణ కూడా ముఖ్యమైన సమస్యే. సభ్యదేశాలు దళాలను స్వచ్ఛందంగా పంపుతాయి కాబట్టి వాటి ఇష్టానుసారం దళాలను ఉపసంహరించుకునే అవకాశం ఉంది. దీనికి నిధుల కొరత ఒక కారణం కాగా ధన సహాయ విషయంలో వివాదగ్రస్త దేశాల మధ్య భేదాభిప్రాయం తలెత్తడం కొన్ని సందర్భాల్లో ఐక్యరాజ్యసమితి బలగాలు తమ పరిధులు దాటి ప్రవర్తించటం వల్ల వారిని ఉపసంహరించి అదనపు బలగాలను పంపడం వల్ల పెరిగే వ్యయం వంటి అనేక అంశాలు దళాలు ఉపసంహరణకు కారణమవుతాయి.

## 12.7 సారాంశము

ఐక్యరాజ్యసమితి ఒక వ్యవస్థగా ఏర్పడిన 50 ఏళ్ళలో శాంతిభద్రత పరిరక్షణ విధులను నిర్వర్తించటం కృషి చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. ఐక్యరాజ్యసమితి చేసే పనులు ఆచరణలోకి వచ్చిన తర్వాత, శాంతి పరిరక్షణ అంటే సైనిక ఉద్యోగులచే అంతర్జాతీయ వివాదాలను పరిష్కరించే, శాంతి భద్రతలను కాపాడే చర్యగా నిర్వచించబడింది. ముఖ్యంగా యుద్ధవిరమణ, సైనిక బలగాల విరమణ, శత్రు దేశాల మధ్య సంధి కుదర్చడం వంటి అంశాల్లో తీసుకోబడతాయి. శాంతి పరిరక్షణ చర్యలకు ఆర్థిక బలం అవసరం. ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణ దళాలను 'బ్లూ హెల్మెట్స్' అని కూడా పిలుస్తారు. వీరి సేవలు ప్రపంచవ్యాప్తమై ఉంటాయి. సాంప్రదాయంగా వస్తున్న విధులతో పాటు ప్రచ్ఛన్న యుద్ధానంతరం శాంతి పరిరక్షణ బలగాల విధులు మరింతగా పెరిగాయి. ఏ లక్ష్యంతోనైతే ఐక్యరాజ్యసమితి స్థాపించబడిందో ఆ లక్ష్యాలు కొంతవరకు నెరవేరాయని చెప్పవచ్చు. ఐక్యరాజ్య సమితి ఒక ప్రతిష్టాత్మక సంస్థగాను మేధోపరమైన చర్చలు జరిపి శాసనాలను జారీ చేసే సంస్థగాను. పేరొందినప్పటికీ ఒక నిర్దిష్ట దృక్పధం లేనటువంటి సంస్థగా విమర్శింపబడుతోంది. కొన్ని దేశాలలో విఫలమయిన ఐక్యరాజ్యసమితి క్రమంగా తన ఇమేజ్ని కోల్పోతుంది. దానికి తోడు ఇరాక్ పట్ల అనుచిత ప్రవర్తన దానికున్న మంచి పేరును క్షీణింప చేస్తుంది.

## 12.8 నమూనా ప్రశ్నలు :

1. శాంతి పరిరక్షణ చర్యల ముఖ్య లక్షణాలను గురించి వ్రాసి, శాంతి పరిరక్షణ మరియు శాంతి సాధనాల మధ్య ఉన్న తేడాను వివరించండి.
2. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో చేపట్టబడిన వివిధ శాంతి పరిరక్షణ చర్యలను వివరించండి.
3. ప్రచ్ఛన్న యుద్ధం ముగిసిన తర్వాత తీసుకోబడిన శాంతి పరిరక్షణ చర్యలను గురించి వివరించండి.

## 12.9. చదువదగిన గ్రంథాలు :


1. Hains Morgenthau : Politics among Nations
2. Raymond Cohen : International Politics - The Rule of the Game
3. R.C. Macridis : Foreign Policy in World Politics
4. Marget Light and : International Relations A.J.R. Groom (ed)
5. John Spanier : Games Nations Play
6. Jayantanuja Bandopadhyaya : North over South : A Non-western
7. Mohammed Ayud (ed) : Control and Intervention in Third World
8. Trevor Taylor : Approaches and Theory in International Relations.


డా. కోటేశ్వరరావు

# 302PO21

# M.A. POLITICAL SCIENCE & PUBLIC ADMINISTRATION

# SEMESTER-III

PAPER - III - APPROACHES AND THEORY IN INTERNATIONAL RELATIONS

**Time: Three hours** **Maximum: 70 marks**

**Answer ALL Questions**

(4 x 15 = 60)

1. (a) Explain the meaning, nature and scope of International Politics.
   అంతర్జాతీయ రాజకీయాల అర్థాన్ని, స్వరూపాన్ని మరియు పరిధిని గూర్చి వివరించుము.

   Or

   (b) Discuss the issue of autonomy in International relations as a subject of study.
   అంతర్జాతీయ సంబంధాల అధ్యయనంలో స్వయం ప్రతిపత్తి ఒక అంశం – చర్చించండి.

2. (a) Explain the key aspects of Neo-realism in the study of International Relations.
   అంతర్జాతీయ సంబంధాల అధ్యయనంలో నయా–వాస్తవిక వాదము యొక్క ముఖ్య అంశాలను వివరింపుము.

   Or

   (b) Define 'Power' and explain its significance in International and Politics.
   'శక్తి' ని నిర్వచించి అంతర్జాతీయ రాజకీయాలలో దాని ప్రాముఖ్యతను వివరించుము.

3. (a) Explain the features of Communication theory to the study of International approach.
   అంతర్జాతీయ సంబంధాల అధ్యయనంలో ప్రసారాల సిద్ధాంతము యొక్క లక్షణాలను వివరింపుము.

   Or

   (b) What is National Power? Discuss its characteristics.
   జాతీయ శక్తి అనగానేమి? దాని యొక్క లక్షణాలను వర్ణింపుము.

4. (a) Explain the Marxian approach to the study of International relations.
   అంతర్జాతీయ సంబంధాల అధ్యయనానికి మార్క్సియన్ దృక్పథమును వివరించుము.

   Or

   (b) Write an essay on Peace Research.
   శాంతి పరిశోధన పై ఒక వ్యాసము వ్రాయుము.

5. Write short notes on any TWO of the following.
   ఈ క్రింది వానిలో ఏవైనా రెండింటికి క్లుప్తంగా సమాధానాలు వ్రాయుము.

   (2 x 5 = 10)

   (a) International peace అంతర్జాతీయ శాంతి

   (b) National interest జాతి ప్రయోజనాలు

   (c) Diplomacy దౌత్యనీతి

   (d) Power శక్తి